# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, జూలై 21, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- V నంబరు --4

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 30

**WEDNESDAY, THE 21st JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- V No. - 4**

**30 - Ashada , 1926 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరువై రెండవ రోజు )

## బుధవారము, జూలై 21, 2004

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**21-7-2004**

### విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
2. సభా సమక్షములో ఉంచిన పత్రములు
3. 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XV (15) - క్రీడలు, యువజనసేవలు

అభ్యర్థన నెం . XVI (16) – వైద్య, ఆరోగ్యం
అభ్యర్థన నెం . XII (12) – పాఠశాల విద్య
అభ్యర్థన నెం . XIII (13) – ఉన్నత విద్య
అభ్యర్థన నెం . XIV (14) – సాంకేతిక విద్య
( ప్రతిపాదించబడినవి)

4. లఘుచర్చ
రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితి గురించి

5. 2004–2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై – సాధారణ చర్చ

6. 2004–2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన
అభ్యర్థన నెం . XXXIII (33) – భారీ, మధ్య తరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XXXIV (34) – చిన్న తరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XI (11) – రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు
( ఆమోదించబడినవి)

7. ఒంగోలు కలక్టరేటులో 19-7-2004న ఆరుగురు దళితుల ఆత్మహత్య ప్రయత్నము మరియు అందులో ఒకరి మృతికి సంబంధించిన సంఘటనపై హోం శాఖా మాత్యుల ప్రకటన

----------

MR. SPEAKER : Now, Question Hour. Question No. **334.**

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## దేవాలయ భూముల కౌలుదారులకు యాజమాన్య హక్కులు

Q.No.191(334)

sri Kinjarapu Atchannaidu(Harichandrapuram), Chennamaneny Rajeswara Rao(Sirisilla), R.P. Bhanj Deo (Salur)- Will the Minister for Endowments be pleased to State :

a) Whether there is any proposal to provide ownership rights to the tenants who are cultivating the temple lands since long time ; and
b) If so, the details thereof ?

**MINISTER FOR ENDOWMENTS (SRI M SATYANARAYANA RAO) :**

Sir, answer to
a) No Sir.

b) does not arise.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానంలో లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పారు. కొన్ని ప్రశ్నలు నేను వేస్తాను వారు సమాధానం చెప్పాలి. చాలా మంది వ్యక్తులుగానీ , రాష్ట్రంలో వ్యక్తులు గానీ, చాలా సంస్థలు కానీ వారి స్వాధీనంలో ఉండి ప్రభుత్వం ఆదాయానికి నోచుకోని, లేదా తక్కువ ఆదాయం వచ్చే భూములను మార్కెట్ ధరపై ఇచ్చి యాజమాన్య హక్కు కల్పించిన విషయం వాస్తవమైనదేనా?

ఉదాహరణకు సింహాచలం భూముల విషయంలో అలాంటి ప్రక్రియ చోటు చేసుకున్నట్లయితే తద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ఎంత? సింహాచలం భూమి పరిధిలో , ఇతరత్రా దేవాలయ భూములను స్వాధీనం చేసుకున్న వ్యక్తులకు అమ్మే ప్రణాళిక ఏదైనా ప్రభుత్వానికి ఉందా? ఎందుచేతనంటే రాష్ట్రంలో చాలా దేవాలయాలకు సంబంధించిన భూములు ఉన్నప్పటికీ వాటికి ఆదాయం ఒక్క పైసా కూడా రాకపోవడం మూలంగా చాలా దేవాలయాలలో దీపం కూడా పెట్టలేని పరిస్థితి ఉంది. అయితే మనం అందరం కూడా దేవుడి భూములు దేవుడివే అంటున్నాం . అది వాస్తవం . అందులో ఎటువంటి తారతమ్యం లేదు.

అయితే నేను మంత్రి గారిని ఒక విషయం అడుగుతున్నాను. ఎన్నో సంవత్సరాలుగా అంటే దాదాపు 50,60 సంవత్సరాలుగా కౌలుదారుల అధీనంలో ఉండే దేవాలయ భూములకు ఒక్క పైసాగానీ, ఒక్క బస్తా ధాన్యం గానీ రాని భూములున్నాయి. వాటిని మీరు సర్వే చేయించి అక్కడి వారికి యాజమాన్యం హక్కులను కల్పిస్తే మన ప్రభుత్వానికి , దేవాలయాలకు ఆదాయం వస్తుంది. ఆ డబ్బును బ్యాంకులో వేసుకుని తద్వారా దేవాలయాలను సక్రమమైన పద్ధతిలో నడిపించుకోవడటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఇటుపైన దీనిని గురించి ఆలోచించాలి. గతంలో ప్రభుత్వం చాలా భూములను గురించి ఏ విధంగా చేసిందో తమకు తెలుసు. గత ప్రభుత్వంలో మంత్రి దండు శివరామ రాజు గారు ఎక్కడా కూడా ప్రభుత్వ భూమిని ఒక్క సెంటు భూమిని కూడా వృధా చేయకుండా ఆదాయాన్ని పెంచే కార్యక్రమం చేపట్టారు. దీని పై మంత్రి గారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం . సత్య నారాయణ రావు : అధ్యక్షా, నాకు ఇప్పుడు వారు వేసింది ప్రశ్నే కాదు. ఒక విధంగా నాకు సహాయం కూడా చేశారు. ఏదయితే నా ఆలోచనో, మా గవర్నమెంట్ ఆలోచనో , ఈ దేవాలయ భూములను అందరూ ఆక్రమించుకుంటే దానికి ఇప్పుడు లీజు కూడా కట్టడం లేదు. అమౌంట్ ఏ మాత్రం ఇవ్వడం లేదు. ఆ రోజులలో రాజులు గానీ, భూస్వాములు గానీ ఏ ఉద్దేశ్యంతో భూములను గుడులకు దానంగా ఇచ్చారు, ఎందుకోసం ఇచ్చారు అన్నది మనం ఆలోచించాలి. వారు ఆ విధంగా దానం ఇచ్చింది దేవాలయాలను మెయిన్టెయిన్ చేయడానికి, రెనొవేట్ చేయడానికి, అక్కడ ఉన్న అర్చకుల కొరకు ఇవ్వడం జరిగింది.

రాను రాను చాలా మంది పెద్ద మనుషులు ఆ భూములను ఆక్యుపై చేసుకుని , వాటిని వారు వాడుకుంటూ, మనకు ఆదాయం లేకుండా చేశారు. ఎప్పుడు ఏదయినా డిఫెరెన్సు ఉన్నప్పటికీ 1987 సంవత్సరంలో ఎన్ .టి. రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు, బాబుగారు అప్పుడు ఫైనాన్సో లేక రెవిన్యూ మినిస్టరుగానో ఉన్నారు. అప్పుడు 1987 సంవత్సరంలో ఒక యాక్టును పాస్ చేశారు. అందులో 82 సెక్షన్ కింద ఇటువంటి ఆక్రమించిన భూములను రికవరీ చేసుకుని, ఆదాయాన్ని పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో , సదుద్దేశ్యంతో దానిని చేశారు. అందుకు వారిని నేను అభినందించక తప్పదు. చాలా మంచి నిర్ణయం చేశారు. దానిపైన లిటిగేషన్స్ కూడా వచ్చాయి. హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. మొదట సింగిల్ జడ్జిని పెట్టారు. అక్కడ కేసు ఫెయిల్ అయింది. తర్వాత డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేశాము. అక్కడ కూడా మనకు వ్యతిరేకత వచ్చింది. దాని

తర్వాత మనం సుప్రీం కోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు మాత్రమే మనకు ఫేవర్‌గా జడ్జిమెంట్ ఇచ్చింది. ఇతర టెనెంట్స్‌కు, మన టెనెంట్స్‌కు డిఫెర్షియేట్ చేసి , చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్స్ కాబట్టి దేవుడి భూములకు ఇక్కడ ఉన్నటువంటి టెనెంట్స్‌కు సంబంధం లేదని అక్కడ డిఫెర్షియేట్ చేశారు. అందువల్ల వర్తించదన్న జడ్జిమెంట్ క్లియర్‌గా ఇచ్చారు. దాని వలన మనకు లాభం వచ్చింది. ల్యాండ్ లెస్ పూర్ కు తప్ప పెద్ద వాళ్ల వద్ద ఉన్న భూములు ఉండటానికి వీలు లేదని, వాటిని రికవరీ చేసుకునేటువంటి సౌకర్యం తప్పకుండా కలిగించాలని ఆ 82 వ సెక్షన్ లో ఉంది. దానివల్ల మంచి జరిగింది. It will come to our rescue. దానితో మీరన్నట్లుగా ఎన్నో ఒత్తిడులు ఉన్నాయి. మీ యాటిట్యూడ్ ఇతరులకు కూడా ఉంటే బాగుంటుంది. వాళ్లు వచ్చి నా మీద ఒత్తిడి చేస్తున్నారు. అయ్యా, వారిని ఏమీ చేయవద్దు. రికవరీ చేయవద్దని చెబుతున్నారు. రికవరీ చేయవద్దు అంటున్నారు. డబ్బు ఇవ్వరు. రికవరీ చేయవద్దు అంటున్నారు. ల్యాండ్ లెస్ పూర్‌కు సంబంధించి నేను ఏమీ అనను . వారు మంచి సజెషన్ ఇచ్చారు.

ఈ భూములు ఖాళీగా పోతున్నాయి. ఇవన్నీ ఆక్యుపేషన్‌లో ఉన్నాయి. దానిని మీరు ఆదాయం చేసుకుని బ్యాంకులో వేసుకుని, బ్యాంకు నుంచి వడ్డీ వస్తే దాని ద్వారా దేవాలయాలను అభివృద్ధి చేసుకోవచ్చు. బాగు చేసుకోవచ్చు. అది చాలా మంచి సజెషన్. వారు మంచి సజెషన్ చేశారు. తప్పకుండా మీ సజెషన్స్‌ను ఆలోచిస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్ . రాజేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సానుకూలంగా స్పందించినందుకు సంతోషం . కానీ ఈ సమస్య చాలా జటిలమైనది. వారు చెప్పినట్లు అనేక రకాల ఒత్తిళ్లు వచ్చి దాని మీద వచ్చిన చట్ట బద్ధమైన సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వెలుతురులోకి వచ్చినా చర్య ఎందుకు తీసుకోవడం లేదని అడుగుతున్నాను. అనేక విధాలుగా అడ్డంకులు, ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం జంకు తున్నది. వాస్తవం ఏమిటంటే 100, 200, 500 ఎకరాల భూములు ఉన్నాయి. వాటికి కౌలుదారులు పేరుకే కౌలు దారులు . వారెప్పుడూ సేద్యం చేయడం లేదు. వారు ఆ భూములను సబ్ లీజ్‌కు ఇచ్చి చేస్తున్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు దారుల లిస్ట్‌లు లేవు. వాటికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపైన ఒక టైం బౌండు ప్రోగ్రాం పెట్టుకుని ప్రతి దేవాలయ భూములను, ఆస్తులను ఎవరైతే వాస్తవంగా సాగుచేస్తున్నారో వాళ్ల రికార్డ్ తయారు చేయడం ఒక పెద్ద పనే.

బెంగాల్ లో కూడా ఈ విధంగా వాస్తవ సాగుదారుల లిస్టు తయారు చేయడానికి పెద్ద ఎత్తున ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వాస్తవ సాగుదారుల లిస్టు తయారు చేయడం మొదటి మెట్టు. ఆ తర్వాత ఆ వాస్తవ సాగుదారులు మార్కెట్ ధరకు భూమిని కొనుగోలు చేసుకోవడానికి తయారుగా ఉన్నారు. మనం సహకరిస్తే, వారికి రెండు, మూడు లేక నాలుగు వాయిదాలు ఇచ్చినట్లయితే, సన్నకారు, చిన్నకారు రైతులు, నిరుపేదలైన వారు భూములను తీసుకోగలుగుతారు. ఇది భూ సంస్కరణలలో ఒక భాగం . అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా త్వరగా ఈ వాస్తవ సాగుదారుల లిస్టు తయారు చేయడం, వారికి ఆక్షన్ పెట్టి నా, లేదా ధర నిర్ణయించినా ఫరవాలేదు. వారికి పట్టాలు చేయడం చేయాలి. ఇది భూసంస్కరణలలో ప్రబలమైన చర్య. రెండున్నర లక్షల ఎకరాలకు తక్కువ కాకుండా భూములు ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో తక్కువ కావచ్చు గానీ, ఆంధ్ర ప్రాంతంలో చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి. అనేక గ్రామాలలో కౌలు దారులకే పోరాటాలు బాగాసాగాయి. సాగుతున్నాయి. కొన్ని సందర్భాలలో గత ప్రభుత్వం కౌలు దారులకే భూములు అమ్మడానికి , వారి పొజిషన్ ను దృష్టిలో పెట్టుకుని ప్రయత్నం చేసింది. కానీ చాలా పరిమితంగా జరిగింది. సర్వసాధారణంగా రాష్ట్ర వ్యాప్త విధానంగా ప్రభుత్వం దీనిని చేపట్టాలి . ఆ విధంగా చేపట్టి ఒకటి అరా సంవత్సరాలలో రాష్ట్రంలో కౌలుదారీ రైతులకు దేవాలయ భూముల ద్వారా వచ్చే డబ్బును ప్రత్యేకంగా దేవుని డబ్బును బ్యాంకులో పెట్టి, దానిని దేవుని కొరకే ధూప దీప, నైవేద్యాల కోసం ఇష్టం వచ్చినంత ఖర్చు పెట్టుకోవచ్చు. ఇప్పుడు అలాంటిదేమీ లేదు. దేవాలయాలు శిధిలాలుగా మారుతున్నాయి. అలాంటి సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికా బద్ధంగా , పాలసీగా చేపడుతుందా?

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్) : అధ్యక్షా, మంత్రి గారు చాలా దయార్ద్ర హృదయులు. తమరి ద్వారా మనవి చేసేదేమంటే, భూమి అన్నది చాలా ప్రధానమైనది. ఇది ప్రత్యేకంగా దేవాలయ భూములకు సంబంధించింది. పెద్దలు రాజేశ్వర రావు గారు చెప్పారు. ఎవరయితే భూమిని సాగుచేస్తున్నారో వారికి సంబంధం లేకుండా వేరే ఎవరికో మరొకరిని దానిని పెట్టే పరిస్థితి అవుతోంది. ఈ విషయంలో అఖిల పక్ష కమిటీలు, అనేక రకాల నిపుణుల కమిటీలు కానీ చాలా విషయాలు రిపోర్టులు ఉన్నాయి. వాటిని ఒకసారి పరిశీలన చేసి వేలాది మంది రైతులు, నిరుపేద రైతులు ఉన్నారు. దీని వలన అంతో ఇంతో అన్నం తినడానికి , ఆదాయం పెంచుకోవడానికి, ఆత్మహత్యలకు దూరం కావడానికి రైతులు బ్రతకడానికి వీలు ఉంటుంది.

ఉ.8.40

ఈ రకమైన కౌలుదార్లు లేరని కాదు ఉన్నారు, మంత్రిగారు డజ్ నాట్ ఎరైజ్ అన్నారు, ఏదో ఫార్మల్‌గా చేప్పారని నేను భావిస్తున్నాను. దయచేసి మీరు వీళ్లకి సంబంధించిన విషయాలను పరిశీలించి న్యాయమైన వాళ్లకి ఇవ్వాల్సిందిగాకోరుతున్నాను. దేవుని నేను మొక్కద్దని అనడం లేదు. దేవునికి సంబంధించి నైవేద్యానికి సంబంధించి ఖర్చు వరకు కొంచెము ఇవ్వడానికి మీరు ఏర్పాటు చేసి ఇప్పించండి. దీని పరిష్కారానికి ఆల్ పార్టీ కమిటిని పిలిచి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయండి.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, మంత్రిగారు టెక్నికల్‌గా జవాబు చెప్పారు. వాస్తవానికి వారికి అన్నీ విషయాలు తెలుసు. ఈ మధ్య దేవాలయ భూముల రాష్ట్ర స్థాయి సదస్సు కు హాజరై న సందర్భంగా అనేక విషయాలు తెలుసుకున్నారు. 3 లక్షల 25 వేల ఎకరాలకు సంబంధించి 16 వేల మంది కౌలుకి రైతులు భూమిని సాగు చేస్తున్నారు. అసలైన చిన్న, సన్నకారు పేదలకు భూములను ఇవ్వడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించవలసిన అవసరం వుంది. అయితే బినామీ పేర్లతో దొంగతనంగా ఈ భూములను ఆక్రమించడానికి చేస్తున్న దానిపైన నిఘావేసి, ఇప్పుడు మిత్రులు రాజేశ్వరరావుగారు చెప్పినట్టు ఆఖిలపక్ష సమావేశం పెట్టి దాంట్లో స్క్రూటినైజ్ చేసి చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. పేద వాళ్లకు ఇచ్చే పరిస్థితి పరిష్కారం చేయాలి . ఈ మధ్య గుంటూరులో వేలం పాట పెడితే ఒక పేద రైతు ఆత్మహత్యకు పాల్పడింది వాస్తవమా? కాదా మంత్రిగారిని అడుగుతున్నాను. పేద రైతులు భూమిని నమ్ముకున్నటువంటి వాళ్లు , భూమిలేకపోతే బ్రతకలేని వాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లకి తప్పనిసరిగా దేవాలయ భూమిని జీవనోపాధి గడుపుకోడానికి దేవాలయాలు మెయిన్‌టైన్ అవడానికి అవకాశం చాలా వుంది. వీటిని మంత్రిగారు సానుభూతితో పరిష్కారం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. గురుమూర్తిరెడ్డి(పెందుర్తి): అధ్యక్షా, వాస్తవంగా చెప్పాలంటే మా నియోజకవర్గంలో సింహాచలం దేవస్థానం ఉన్నది. గత ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల అక్కడ ఉన్నటువంటి రైతులు పూర్తిగా దెబ్బతిన్నారు.

(అంతరాయం)

గత 9 సంవత్సరాలుగా సింహాచలం దేవస్థానం భూమి కౌలికి మీరు ఎందుకు డబ్బు కట్టించుకోలేదు. ఆ నాటి పరిస్థితి ఏమిటో చెప్పండి. ఎందుకంటే ఈ భూముల మీద సరైనటువంటి సమాధానం ఇచ్చారా? సింహాచలం భూముల విషయంలో హౌస్‌కమిటి వేసి 11 సంవత్సరాలు అయినది. పరిష్కారం చేయకపోవడంవల్లనే ప్రజలు తిరస్కరించిన పరిస్థితులు ఉన్నాయి . ఇప్పుడైన సింహచలం దేవస్థానం భూముల మీద ఒక సమగ్రమైన నివేదికను మంత్రిగారు తీసుకొచ్చి వెంటనే అక్కడ రైతులను ఆదుకోవలసిన అవసరం వున్నది. కౌలికి దాదాపుగా 10 సంవత్సరాలుగా డబ్బులు కట్టించుకోలేదు. దేవస్థానం భూములు అసలు

రైతులవా లేకపోతే దేవస్థానం వాళ్లవా తెలియని పరిస్థితి వున్నది. గత ప్రభుత్వం 578 జిఓను జారీచేసింది అది రైతులది కాదు దేవస్థానానది కాదు అటువంటి జిఓను ఇచ్చింనా. ఆ జిఓను రద్దు పర్చాలి అక్కడ ఉన్న ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ప్రజల సమస్యలపై ప్రయత్నం చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరావు:అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. నేను వాటిని అంగీకరిస్తున్నాను. నాకు చిన్న రైతుల పట్ల ఎంత సానుభూతి వున్నదో వెంకటరెడ్డిగారికి తెలుసు. వాళ్లు ఈ మధ్యనే మీటింగ్ పెడితే ఆ మీటింగ్‌ను నేను అటెండ్ చేయడం జరిగింది. అక్కడ టెక్నికల్‌గా చెప్పినా అసెంబ్లీలో కొన్ని అవస్థలు ఉంటాయి కదా? కావున అసెంబ్లీలో చెప్పేటప్పుడు బాధ్యతాగా ఉండాలి. అక్కడ చెప్పినప్పుడు వేరు ఉంటుంది. నేను తప్పకుండా సానుభూతితో ఉంటాను. చిన్న రైతుల విషయంలో మీకన్నా ఎక్కువ నాకు ఆత్రుత వుంది. వారికి తప్పకుండా సహాయం చేస్తా, ఈ భూముల విషయంలో నరసింహ య్యగారు సహాయం చేసి పెట్టండి, ఐడింటిపై చేయండి. దాంట్లో పెద్ద, పెద్ద వాళ్లు బినామీదార్ల పేర్లుపెట్టి మనకు ఇన్‌కమ్ రాకుండా చేస్తున్నారు. వేలం వేస్తే చిన్న రైతులకు తప్పకుండా సహాయం చేస్తాము దానికి మేము సిద్దంగా ఉన్నాము. రాజేశ్వరరావుగారు ఒకటి అన్నారు. మీరు వాళ్లకే అమ్ముతారా అని, తప్పకుండా ల్యాండ్‌లెస్ పర్సన్సు ఉన్నారు సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. 82 యాక్టు కూడా వున్నది. చిన్న తరహారైతులు ఎవరన్నా ఒక వేళ తీసుకుంటాము అంటే 75 శాతం మార్కెట్ వ్యాల్యుకి అమ్మడానికి సిద్దంగా ఉన్నాము, దానికి అభ్యంతరం లేదు. మీరు చాలా మంచి సూచనలు ఇచ్చారు. కాబట్టి తప్పకుండా పరిశీలిస్తాము, కూర్చొని దీనికి పరిష్కారం చేద్దాము.

శ్రీ హెచ్.అప్పయ్యదొర(టెక్కలి): అధ్యక్షా, ఇది లీగల్ పాయింట్ ఇన్‌వాల్వు అయినది . ఎస్టేట్ ఎబాలిషన్ యాక్ట్ అయినపుడు ఎక్కడైతే దేవాలయాల భూములు రాజులు గ్రాంటుగా ఇచ్చారో వాటికి సబ్‌స్క్వెంటుగా మొత్తం ఎస్టేట్ ఆ పర్టిక్యులర్ గ్రామం జిరాయితీ గ్రామం అయి దర్మిలా ఈనామ్ అందులో ఉండేటప్పుడు అదే చట్టంలో మరి వారికి పట్టాలు ఇవ్వవలసిన ఆవశ్యకత వున్నది. Date is only entitled to compensation.. అనేది సుప్రీం కోర్టు 82 డిక్లేర్ చేసింది. అటువంటి భూములు చాలా వున్నాయి. దర్మిలా ఈనామ్ ఎస్టేట్ ఎబాలిషన్ సెక్షన్ 3 ( బి) క్రింద ఎబాలిష్ అయినపుడు దర్మిలా ఈనామ్ సెక్షన్ 3 (బి ) క్రింద ఎబాలిషన్ అయిపోతుంది. రైతు వారి పట్టా వారికి ఇవ్వవలసిన అవసరం వుంది అనేది సుప్రీం కోర్టు డిక్లేర్ చేసింది. దాని సందర్భంగా చాలమంది చిన్నకారు రైతులు దర్మిలా ఈనామ్ అయినప్పటికి ఎస్టేట్ ఎబాలిషన్ యాక్టు క్రింద పూర్తిగా ఈనామ్ విలేజ్ అయినప్పుడు ఈనామ్ ఎబాలిష్ యాక్టు అప్లయి అవుతుంది, మీఅందరికి తెలుసు. కాని పార్టు ఆఫ్ ద విలేజి దర్మిలా అయిన పరిస్థితుల్లో చిన్నకారు రైతులకు పట్టా ఇవ్వవలసిన ఆవశ్యకత ఉంది. అందుకే అనాడు డిక్లేర్ అయినది 82లోనే సుప్రీంకోర్టు డిసిషన్ కుడా ఇచ్చింది. అటువంటి వాటికి పరిశీలన చేసి చిన్నకారు రైతులకు పట్టాలు ఇప్పించే ఏర్పాటు ఏమైనా చేస్తారా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, దేవాలయ యాజమాన్య హక్కులు ఎవరికి ఇవ్వకూడదు అనేటటువంటి మాట మా పార్టీఅభిప్రాయం . ఈ భూములు ప్రజలు, భక్తులు దేవాలయాల నిర్మాణం కోసం దేవాలయాల వ్యవ హారం నడిపించుకోడానికి ఇచ్చినటువంటి భూములు. ఇవి ప్రభుత్వం ఇచ్చిన భూములు కావు. ఇవి ఒక మతానికి సంబంధించినవే. ఈరోజు అనేక మంది కౌలుదార్లు ఉన్నారు. ఒకవేళ కౌలుదార్లకు భూముల ఇచ్చినట్లయితే పేదలకు పంపిణి చేయవలసిన రూల్సు ఉన్నాయి, పేద వాళ్లలో అతి పేదవాళ్లకి మాత్రమే భూములు ఇవ్వాలి కాని కౌలుదార్లు ఎవరు వుంటే వాళ్లకి ఇవ్వడానికి అవకాశం లేదు. చట్టం కూడా ఒప్పుకోదు. కాబట్టి పూరెస్టు పూర్‌కి మాత్రమే ఇవ్వాలి. అక్కడ కూడా ఆక్షన్‌లోఇవ్వాలి. ఇది కూడా రూల్సును ఉల్లఘించడమే అవుతుంది. కౌలుదార్లు ఇంతవరకు చాలామంది కౌలు ఇవ్వకుండా ఎగకొడుతున్నారు. ప్రభుత్వం కఠినంగా

అవసరం అయితే సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఆధారం చేసుకొని చట్టాన్ని మార్చి దేవాలయ భూములను స్వాధీనం చేసుకొని అవసరం అయితే ఓపెన్ ఆక్షన్ మీద, చిన్నకారు సన్నకారు రైతుల పేరు మీద పెద్దపెద్ద భూస్వాములు దగ్గర పెట్టుకొని ఆ భూములను అనుభవిస్తున్నారు. దేవాలయాల భూములు పేదలకు అందడం లేదు. దయచేసి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని ఓపెన్ ఆక్షన్ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాను. దేవాలయాల భూముల విషయంలో అన్ని మతాల వారి భూములు ఏ రకంగా విధానం అవలబిస్తున్నారో దీని విషయంలోను అదే విధానం అవలంబించాలని తప్ప పక్షపాతం చూడకూడదని నేను కోరుతున్నా ను.

ఉ.8.50

శ్రీ డి. రాజశేఖర్(కంకిపాడు): అధ్యక్షా, అర్చకుల జీతభత్యాల కోసం కొంతమంది పెద్దలను ఆశ్రయిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. కౌలు తీసుకుని అర్చకులకు కావలసినవి ఇవ్వటంలేదు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉంది. కాని దానిపై ఇప్పటివరకు యాక్షన్ తీసుకోలేదు. విజయవాడ చుట్టుప్రక్కల ఒక్కొక్క ఎకరం కోటి రూపాయల వరకు అమ్ముడవుతోంది. కోటీశ్వరులందరూ వాటిని ఆక్రమించుకుంటున్నారు. అటువంటి వారివద్ద మీరు హేండోవర్ చేసుకుంటారా? వారు కోర్టులకు వెళుతున్నారు. ఆరకంగా 30, 40 సంవత్సరాలు కంటిన్యూ చేస్తున్నారు. పేద ప్రజలైన చిన్న, సన్నకారు రైతులకు ఆక్షన్ ద్వారా ఇచ్చే ఆలోచన ఏమైనా చేస్తున్నారా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: మంత్రిగారు చెప్పినట్లు, గౌరవసభ్యులు చెప్పినట్లు ఈనాడు వాస్తవ సాగుదారుల, కౌలదారుల లిస్ట్ లేదు, మెయింటైన్ చేయటంలేదు. కౌలుదారుల లిస్ట్ ఉందని ప్రభుత్వం చెప్పినప్పటికీ అందులో 10% కూడా చిన్న, సన్నకారులు కౌలుదారులు లేరు. అందరూ పెద్దపెద్ద భూస్వాములు ఉన్నారు. మరల వాటిని సబ్‌లీజుకు ఇచ్చేవారు ఉన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వెలుతురులో, ఇప్పటివరకు ఉన్న చట్టాల వెలుతురులో ప్రత్యేకమైన జి.ఓ. ఏదైనా తీసి, కాలపరిమితి నిర్ణయించి వాస్తవ కౌలుదారుల లిస్ట్ తయారుచేయాలి. ఆ తరువాత అది అమ్మటమా, దేవాలయాలకు అప్పచెప్పటమా, ఎలా డబ్బు సంపాదించుకోవాలి అనేవి ప్లాన్ చేసుకోవటానికి సాధ్యపడుతుంది. అవసరమైతే అఖిలపక్ష కమిటీలు వేసి, ల్యాండ్ కమిషన్ వేసి వాస్తవ సాగుదారుల లిస్ట్ తయారుచేయాలి. అధికారుల మీద ఆధారపడితే తమంతట తాముగా వారు చేసే పరిస్థితిలో లేరు. ప్రభుత్వం దీనిపై తక్షణమే తగు చర్య తీసుకోవాలి.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు: దొరగారు సుప్రీంకోర్టు వ్యవహారం తీశారు. I think it is the suggestion for auction. తప్పకుండా మీ సజెషన్‌ను తీసుకుంటాను. మరల మీతో మాట్లాడతాను. దాని కొరకు ఏమిచేయాలో చేద్దాము. కిషన్‌రెడ్డిగారు, రాజేశ్వరరావుగారు, మరికొందరు కొన్ని సూచనలు చేశారు. నా అభిప్రాయాన్నే మీరు వ్యక్తంచేస్తున్నారు. You are complementing my opinion. నేను దానికొరకు ఏమిచేయాలన్నా చేస్తాను. నాకు ఒక త్రోవ చూపించండి. పెద్దపెద్దవారు చిన్నవారి పేరిట పెట్టుకుని మొత్తం ఆక్రమిస్తున్నారు. టెంపుల్స్‌కు ఇన్‌కం లేకుండా పోతోంది. కాస్త నాకు సహాయం చేసి పెట్టండి. నేను ఏమంటే అది చేస్తాను. I am ready. నాకు సూచించండి. గవర్నమెంట్ తరపునుండి ఎంక్వైరీ చేపించమంటే ఒక పెద్ద ఆఫీసర్‌ను పెట్టి ఎంక్వైరీ చేపిస్తాను. అధికారులపైన ఆధారపడవద్దని అన్నారు. మీరు చెబితే తప్పకుండా ఆలోచిస్తాము. I am verymuch concerned. నేను మీతో ఏకీభవిస్తున్నాను. వేల, కోట్ల రూపాయల భూములు ఆక్యుపేషన్‌లో ఉన్నాయి. It is really unfortunate. ఈనాడు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఉంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ క్రింద ఉన్న భూములన్నీ ఎండోమెంట్ భూములే. కల్టివబుల్ ల్యాండ్స్ కూడా ఉన్నాయి. ఈ భూములన్నీ రికవర్ చేయాలి. మీవైపు, మావైపు ఉన్న సభ్యులందరూ సహకరించాలి. మనం కూర్చుందాము. కావాలంటే ఒక మీటింగ్ పెట్టి మీ సలహాలను తీసుకుంటాను. నాకు సూచించండి, తప్పకుండా పాటిస్తాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్(మేడ్చల్): స్పీకర్ సర్, రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా దీంట్లో ఒక స్ట్రైట్ క్వశ్చన్ అడగదలచాను. కౌలుకు తీసుకుని సాగుచేసుకుంటున్న నిరుపేదలు, భూమిలేనివారి లిస్ట్ తయారుచేయటానికి మీరు ఒక కమిషన్‌ను వేయండి. You constitute a Commission. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని స్టేట్‌వైడ్‌గా సాగుచేస్తున్నవారి లిస్ట్‌ను ప్రిపేర్ చేయండి. అందుకు పాలసీ ఏవిధంగా పెట్టాలో, హక్కులు ఏవిధంగా కలుగచేయాలో, దేవాలయాల పరిస్థితి ఏమిటో తెలుసుకోవటానికి, వాస్తవంగా సాగుచేసుకుంటున్న నిరుపేదలను ఐడెంటిఫై చేయటానికి ఒక ల్యాండ్ కమిషన్‌ను వేస్తే సాధ్యపడుతుంది.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు: అసెంబ్లీకి రాకముందు మా ఆఫీసర్స్‌తో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని చెప్పటం జరిగింది. వెంకటరెడ్డిగారితో కూడా చెప్పాను. మాకు సహాయం చేయండి. ఒక్క ఆఫీసర్స్‌పైన ఆధారపడితేనే లాభం లేదు. It is a good suggestion. I am accepting to your suggestion.

## కొత్త ఇంజనీరింగ్ కళాశాలల మంజూరు

ప్రశ్న సంఖ్య.192 (544)

సర్వశ్రీ ఎమ్. వెంకటరమణారావు, గాదె వెంకటరెడ్డి (బాపట్ల)– గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) కొత్త ఇంజనీరింగ్ కళాశాలలను మంజూరు చేసేందుకు ప్రభుత్వానికి ఏదైనా విధానం ఉందా?
ఆ) అయితే, దాని వివరాలేమిటి?
ఇ) గత అయిదు సంవత్సరాలలో మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలలు ఎన్ని?

**సాంకేతిక విద్యాశాఖామంత్రి (శ్రీ నాయని నరసింహారెడ్డి):**

అ,ఆ) అవునండీ. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఎన్.ఓ.సి.ల ఆధారంగా కొత్త ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటును మంజూరుచేయడానికి ఎ.ఐ.సి.టి.ఇ. సమర్థ అధికార సంస్థ. స్థానిక అవసరాల ఆధారంగా వేర్వేరు ప్రాంతాలలో ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటుచేసేందుకు వీలు కల్పించడమే ప్రభుత్వ విధానం.
ఇ) గత అయిదు సంవత్సరాలలో మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలల సంఖ్యను ఈక్రింద తెలియచేయడమైనది:

| | | |
|---|---|---|
| 1999–2000 | --- | 13 |
| 2000–01 | --- | 05 |
| 2001–02 | --- | 71 |
| 2002–03 | --- | 39 |
| 2003–04 | --- | 18 |

శ్రీ గాదె వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ 5 సంవత్సరాలలో మొత్తం 146 కళాశాలలు ఇవ్వటం జరిగింది. మన రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి? గతంలో కంప్యూటర్ సైన్సెస్‌కు రూ.3 లక్షలు, రూ.4 లక్షలు తీసుకుని సీటు ఇచ్చేవారు. ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ కోసం రూ.2 లక్షలు, రూ.3 లక్షలు తీసుకుని ప్రైవేటు కాలేజ్‌లవారు సీట్లు ఇవ్వటం చాలా దారుణమైన విషయం. విద్య వ్యాపారం కాకూడదనే విధానానికి అందరం కట్టుబడి ఉన్నాము. అయినప్పటికీ ఈనాడు విద్య వ్యాపారం అయిపోయింది. పేదవారికి, సామాన్య మానవులకు ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో చదువుకునే

యోగ్యత రావటంలేదు. ప్రైవేట్ కళాశాలల్లో ఎన్.ఆర్.ఐ. క్వోటా, ఆ క్వోటా, ఈ క్వోటా అంటారు. ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌లలో గవర్నమెంట్ సీట్లు ఇన్ని, ప్రైవేటు సీట్లు ఇన్ని అని సీట్లు తగ్గించిన విధంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో కూడా సీట్లు తగ్గిస్తారా? ప్రతి సంవత్సరం వేలాదిమంది ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాలలనుండి బయటకు వస్తున్నారు. నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉందా? ఇప్పుడు మరల క్రొత్తగా ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటుచేయటానికి ప్రయత్నం చేస్తారా? ఏవైనా ప్రపోజల్స్ ఉన్నాయా? దీనికి గైడ్‌లైన్స్ ఏమిటి?

శ్రీ నాయని నరసింహారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో 234 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో మైనారిటీ, నాన్-మైనారిటీ కళాశాలలు ఉన్నాయి. యూనివర్సిటి కళాశాలలు-8, నాన్-మైనారిటీస్ (స్త్రీలు)-5, ముస్లిం మైనారిటీస్-31, ముస్లిం మైనారిటీస్ (స్త్రీలు)-2, క్రిష్టియన్ మైనారిటీస్-18, సిక్ మైనారిటీస్-1, లింగ్విస్టిక్ మైనారిటీస్ కాలేజ్-1, మొత్తం 234 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి: అధ్యక్షా, ఇదివరకు కంప్యూటర్ సైన్సెస్‌కు బాగా డిమాండ్ ఉండటంవల్ల రూ.2 లక్షలు, రూ.3 లక్షలు ఎన్.ఆర్.ఐ. కోటా పేరుతో తీసుకునేవారు. ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, E.E.E. లకు డిమాండ్ పెరిగింది. రేట్లు ఎక్కువ అయిపోతున్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకుని, ఆంక్షలు విధించి ఇంతకంటే ఎక్కువ వసూలుచేయటానికి వీలులేదు, చేస్తే చర్యలు తీసుకుంటామనే ఆలోచన ఏమైనా ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి: గౌరవనీయులు వెంకటరెడ్డిగారు చాలా సీనియర్ సభ్యులు. వారికి అంతా తెలుసు. 15% మేనేజ్‌మెంట్ కోటా క్రింద నిర్ణయించటం జరిగింది. ఆ 15% క్వోటాలో మేనేజ్‌మెంట్ డబ్బులు తీసుకుని చేసుకుంటూ ఉండవచ్చు. మిగతాది గవర్నమెంట్ నిర్ణయించిన ప్రకారం జరుగుతుంది. ఈ కళాశాలలకు కేంద్రప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి ఎ.ఐ.సి.టి.ఇ. అనుమతి ఇస్తుంది. అడిషనల్ కళాశాలలకు ఏమైనా అనుమతి ఇస్తున్నారా అని అడిగారు. ఇప్పటివరకు ఆ ప్రతిపాదన ఏదీ లేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పాఠశాలలే ఇవి. క్రొత్తవి ఏవీ ఇవ్వలేదు. ప్రైవేట్ కాలేజెస్‌లో ఫీజులు ఏమైనా కంట్రోల్ చేస్తారా అని అడిగారు. దాని గురించి ఆలోచిస్తాము. ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం జరగలేదు. గత ప్రభుత్వంలో జరుగుతున్న పద్ధతినే కంటిన్యూ చేస్తున్నాము. ఇప్పుడు క్రొత్త విధానమేమీ నిర్ణయం చేయలేదని తెలియచేస్తున్నాను.
ఉ.9.00

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, ఇంజనీరింగ్ కాలేజీల్లో మేనేజిమెంట్ కోటా ఫీజుక్రింద ఎంతడబ్బు తీసుకోవాలో మంత్రి గారు నిర్దిష్టంగా చెప్పలేదు. వాళ్లు తమ ఇష్టం వచ్చినంత డబ్బు ఫీజుల కింద తీసుకుంటున్నారు. కాబట్టి దాని గురించి ప్రభుత్వం నిర్దిష్టంగా నిర్ణయించిన మొత్తం ఎంతో చెప్పాలని కోరుతున్నాను. అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాలలో ఇంజనీరింగ్ కాలేజీలు స్థాపించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కాలేజీలు మంజూరు చేస్తున్నది. అయితే మా మెట్ పల్లి ,బుగ్గారం నియోజకవర్గాల మధ్య నేషనల్ హైవే 16 నందున్న యకీన్ పూర్ అనే గ్రామంలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. అయితే గౌ.సభ్యులు గాదె వెంకట రెడ్డి గారు చెప్పినట్లు ఎక్కువ డొనేషన్ వసూలు చేయాలన్న ఉద్దేశంతో, దాన్ని ఒక వ్యాపార సంస్థగా మార్చడం కోసం గత ప్రభుత్వం నక్సలైట్ల పేల్చివేత అన్న చిన్న నెపంతో దానిని రంగారెడ్డి జిల్లాకు మార్చడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం నక్సలైట్లతో చర్చలు జరుపుతున్నది కాబట్టి, ప్రస్తుతం నక్సల్స్ వయొలెన్స్ కూడా తగ్గిపోయింది కాబట్టి ఈ సంవత్సరం అడ్మిషన్లు స్టార్ట్ కాబోతున్నాయి కాబట్టి ప్రభుత్వం మళ్లీ ఈ కాలేజీని మెట్‌పల్లికి వాపసు తీసుకురావాలని కోరుతున్నాను. అదేవిధంగా గత ప్రభుత్వం చేసిన మాదిరిగా ఇలాంటి వాటికి ఈ ప్రభుత్వం అనుమతి నివ్వకుండా వుండాలని కోరుతూ మేనేజ్‌మెంట్ కోటా కింద వసూలు చేస్తున్న ఫీజు వివరాలగురించి కూడా చెప్పాలని కోరుతున్నాను.

AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker sir, through you I would like to ask the Hon'ble Minister that every year new colleges are coming up and can the Minister rise off and give me answer as to how many colleges are functioning in the rural areas and in the urban areas? What is the total number of engineering seats in the state of Andhra Pradesh? What is the number of seats increased this year? What is the increase in management quota seats? What is the policy of the Government with regard to mode of admissions for minority institutions, non-minority institutions, minority unaided institutions, minority aided institutions?

Through you, I would like to ask the Hon'ble Minister as to whether the policy for the mode of admission adopted for the engineering will it be the same policy for the other professional courses viz., engineering, pharmacy, architecture, M.B.A. and M.C.A.? I would also like to know as to how many seats were vacant last year? Out of which, how many seats were vacant in minority institutions?

I would like to submit that so many new colleges are coming up every year and we have more than 234 colleges as of now, out of which nearly 34-39 colleges are running in dispute. Inspite of having so many colleges, what is the standard of teaching? The colleges are falling short of teaching staff, there is no infrastructure, the students are complaining and that they are leaving the colleges in the mid way. The Government is coming up with so many under graduate colleges, when there is shortage of teaching staff. How many Post Graduate Colleges are there in the state? Unless and until the Post Graduate Colleges are there, learned staff is there, how can we maintain quality of education?

శ్రీ వి.నరేందర్ రెడ్డి(మహబూబాబాద్)ః అధ్యక్షా, గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థుల కోసం విద్యా సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో భాగంగా మహబూబాబాద్ డివిజన్‌లో రామప్ప ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కాలేజీలో కనీస సౌకర్యాలుకూడా ఏర్పాటు చేయకుండా, బోధనాసిబ్బందిని నియమించకుండా వున్నందువల్ల అక్కడ కాలేజీ సక్రమంగా నడవడం లేదు. అందువల్ల దానిని వరంగల్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఆ విషయమై పోయిన నెల 30 తారీఖున మంత్రిగారిని ప్రశ్నోత్తరాల సమయంలో అడగడం జరిగితే లేదండీ అన్నారు. కాని కాలేజీ వారు మాత్రం రేపు ప్రారంభమయ్యే కౌన్సెలింగ్ సమయంలో ఫస్ట్ ఇయర్‌ను అక్కడ కాకుండా వరంగల్‌లోనే ప్రారంభిస్తామని చెప్పడం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా, వారి అనుమతి లేకుండా AICTE వారే డైరెక్ట్‌గా ట్రాన్స్‌ఫర్ చేసే అధికారముందా అని అడుగుతున్నాను. ఆ కాలేజీ నా నియోజకవర్గం మరియు గౌ. మంత్రివర్యులు రెడ్యానాయక్ గారి నియోజకవర్గం మధ్య ఇద్దరి నియోజకవర్గాల పరిధిలో వున్నది. గౌ. మంత్రి వర్యులు రెడ్యానాయక్ గారు కూడా ఆ కాలేజీని అక్కడ నుండి తరలించవద్దని చెప్పినప్పటికీ ఢిల్లీ AICTE నుండి పర్మిషన్ వచ్చిందని వారు చెప్పడం జరిగింది. కాబట్టి ఈ కాలేజీని అక్కడి నుండి వరంగల్‌కు మార్చకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నరసింహా రెడ్డిః అధ్యక్షా, ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్స్ మాత్రం సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా ఇవ్వబడతాయి. గౌ.బయ్యపు రెడ్డి గారి నేతృత్వంలో ఫీజ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ నిర్ణయం ప్రకారం మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు రు.75 వేలు మిగతా వాటికి రు.22 వేలు కాలేజీకి చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు వుంది. ఆ తీర్పు ప్రకారమే ఫీజులు వసూలు చేస్తున్నారు.గౌ.సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారుఅడిగిన ప్రశ్నకు సమాధానంగా మైనారిటీ మరియు నాన్ మైనారిటీ కళాశాలల్లో సుమారు 3,500 సీట్లు మిగిలిపోయాయి. ఆ వివరాలు కూడా చెబుతాను. ఈ సంవత్సరం 30కి పైగా ఇంజనీరింగ్ కళాశాలలకు, పీజీకళాశాలలకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. జీవో నంబర్ 46, 47, 48 మేరకు అడ్మిషన్స్ జరుగుతున్నాయి. అదేవిధంగా జీవో నంబర్ 32, 33, 34లనుఅనుసరించి కాలేజీలకు అనుమతినివ్వడం జరుగుతుంది. మెట్‌పల్లి కాలేజీ గురించి గౌ.సభ్యులు రాములుగారడిగారు. తిరుమల మెడికల్ అకాడెమీ వారు తిరుమల ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించడం కోసం రాష్ట్రప్రభుత్వం నియమించిన హైలెవెల్ కమిటీ రెకమెండేషన్ మేరకు NOC ను ఇస్యూ చేయడం జరిగింది. AICTE అనుమతి మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎమ్ ఎస్ నంబర్ 75, తేది 1.8.2001 ద్వారా 2001-2002 సంవత్సరంలో

తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ, మెట్‌పల్లి వారికి అనుమతినివ్వడం జరిగింది. 19.3.2002 న పీపుల్స్ వార్ ఆ కాలేజీ భవనాన్ని పేల్చివేశారు. అందువల్ల మేనేజిమెంట్ వారు ఆ కాలేజీని హైదరాబాదు సమీపంలోని ECIL ప్లాట్ నంబర్ 23 నందు తాత్కాలికముగా నడుపుకొనుటకు 2002-2003 సంవత్సరానికి అనుమతి కోరగా AICTEకి రెకమెండ్ చేయడం జరిగింది. 2002-2003 అకడెమిక్ సంవత్సరాన్ని నల్గొండ జిల్లాలోని రంగాపూర్ గ్రామంలో పర్మనెంట్‌గా షిఫ్ట్ చేయడానికి పర్మిషన్ ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎమ్ ఎస్ నంబర్869, హయ్యర్ ఎడ్యుకేషన్, తేది 16.11.2002 ద్వారాఅనుమతివ్వడం జరిగింది. మేనేజిమెంట్ వారు తిరిగి రెండు సంవత్సరాల కోసం ECIL నందే నడుపుకోవడానికి అనుమతి కోరగా రంగారెడ్డి జిల్లాలోని కీసర మండలం, భోగారం గ్రామంలో 2004-2005 సంవత్సరాలకు షిఫ్ట్ చేసి నడుపుకోవడానికిAICTE కి రాష్ట్ర ప్రభుత్వం రెకమెండ్ చేయడం జరిగింది.

ఉ.9.10

ఆ విధంగా ఏఐసిటిఇ వారు ప్రభుత్వ సిఫారసుకు ఆమోదం తెలుపుతూ 2004–2005 లో భోగారం గ్రామంలో తిరుమల ఇంజినీరింగ్ కాలేజీని నడుపుటకు 14.5.2004 నాడు అనుమతి ఇచ్చారు. గౌరవ సభ్యులు అడిగిన రామప్ప ఇంజినీరింగ్ కాలేజీ మహబూబాబాదుకు 12 కిలోమీటర్ల దూరంలో ఇవ్వడం జరిగింది. దాన్ని మూడు కిలోమీటర్ల దూరంకు షిఫ్ట్ చేయుటకు మేనేజ్‌మెంట్ వారు కోరడం జరిగింది. ప్రభుత్వం దాన్ని పరిశీలించి షిఫ్ట్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. కాని మేనేజ్ మెంట్ వారు వరంగల్‌లో బిల్డింగ్ కడుతున్నారని, అక్కడికి షిఫ్టింగ్ చేస్తున్నట్లుగా కంప్లెయింట్ వచ్చింది. ప్రస్తుతం ఈ కాలేజీ మహబూబాబాదులో నడుస్తోంది.

శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వరరావు(పర్చూరు) : అధ్యక్షా, ఈ ఇంజనీరింగ్ కాలేజీల వల్ల వ్యక్తిగతంగా నాకు కొంచెం ఇబ్బంది కలుగుతోంది, అందువల్ల ఈ ప్రశ్న అడుగుతున్నాను. రోజుకు పది నుంచి పదిహేను, ఇరభై మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలు ఇప్పించాలని మాదగ్గరకు వస్తున్నారు. ప్రతి నిత్యం వస్తున్న ఆ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగాలు ఇవ్వలేమని చెప్పడానికి చాలా ఇబ్బంది పడుతున్నాం . గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో సుమారు రెండు వందలకు పైగా ఇంజినీరింగ్ కాలేజీలకు పర్మిషన్ ఇచ్చారు. నాలుగేళ్ల కోర్సును పూర్తి చేసుకుని బయటకు వస్తున్న ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు ప్రతి సంవత్సరం ఎంతమంది వున్నారు? వారిలో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి? వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమం ఏదైనా చేపడితే దాని మీద ఒక అవగాహన వుంటుంది, ఆ రకంగా మంత్రిగారు ఏదైనా ప్రయత్నం చేస్తారా? ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పిల్లలు చివరికి రోడ్ల మీద కన్స్యూమర్ ఐటెమ్స్‌ను అమ్ముతున్నారు, అలాగే ఇళ్లకు వెళ్లి కూడా ఈ కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌ను అమ్ముతున్నారు. వెయ్యి, రెండు వేల రూపాయలకు కూడా వీళ్లు పని చేస్తున్నారు. ఇంతవరకు బి.ఏ, ఎం.ఏ. లు చేసిన వారు క్లర్క్ ఉద్యోగాలు అడిగేవారు, ఇప్పుడు ఆ క్లర్క్ ఉద్యోగాలు కూడా చేస్తామని ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అంటున్నారు. నాలుగైదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి, చివరికి తల్లిదండ్రుల సంపాదనను కూడా అమ్ముకుని ఈ ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారు. కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వారికేమైనా తగిన ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయా? ఎంతమందికి ఉద్యోగాలు దొరికాయనే విషయంపై ఏమైనా విచారణ చేస్తారా?

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, దీంట్లో ఎంత mischievous జవాబుందో చూడండి. మా దగ్గర పదుకొండు నాడు ఎలక్షన్ కౌంటింగ్ నడుస్తోంది. పది, పదకొండు తేదీల మధ్య కాలేజీ పర్మనెంట్ షిఫ్టింగ్‌కు అనుమతి ఇచ్చారు. అంతకు ముందు టెక్నికల్ ఎడ్యుకేషన్ మీద నిర్దిష్టమైన ఆరోపణలు చేయబడ్డాయి. ఎలక్షన్ కౌంటింగ్ నడుస్తున్నా, ఆ interim period లో ఎంతో hurry- burry గా కాలేజీ షిఫ్టింగ్‌కు ఆర్డర్ ఇచ్చిన అధికారుల మీద ఏసిబి ద్వారా ఎంక్వైరీ చేయించి చర్యలు తీసుకుంటారా?

శ్రీ నాయని నరసింహారెడ్డి ః అధ్యక్షా, రాములు గారు చెప్పిన దానిపై ఎంక్వైరీ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(ఈ సందర్భంగా ఎంఐఎం సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు ఇంకా కొన్ని ప్రశ్నలు అడగడానికి తమకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు. )

మిష్టర్ స్పీకర్ ః It has been answered. దయచేసి మీరంతా కూర్చోండి. Please, take your seat. It is about a new Engineering Colleges. దానిపై మినిష్టర్‌గారు జవాబు చెప్పారు. In Question Hour, you can only get answer to the Main Question. For supplementary if it is related and if information is available, మినిష్టర్ గారి దగ్గర వాటికి సమాచారం వుంటే ఆన్సర్ చేస్తారు. you can get back in demands. బడ్జెటులో మీరు ఇంకా వివరంగా అడగండి. Now, take your seat. మినిష్టర్ గారూ, అక్బరుద్దీన్ ఓవైసీ గారు మైనారిటీ ఇంజినీరింగ్ కాలేజీలలో సీట్ల విషయం అడిగారు, మీదగ్గర సమాచారం వుంటే ఇస్తారా?

SRI AKBARUDDIN OWAISI: Not only Minority Engineering Colleges. My question is very simple. I think the Hon'ble Minister is not much prepared to give answer. He does not have the answer.

(INTERRUPTIONS)

How many seats are vacant in the State? I think last year 8000 seats remained vacant under diffierent categories and this year 10,000 seats. When they have 10,000 seats vacant very year, what is the need for coming up with new colleges. Is it not the responsibility of the Government to provide jobs after college education? Last year they have 62380 seats in 211 colleges. Now the seats are 78790 in 234 colleges. 15,000 seats are increased. Why every year they are increasing 15000 seats? There are shortage of teachers and no infrastructure is there. The Minister is uanble to give answer. How many colleges are there in rural areas and urban areas? The most important question through you is what is the mode of admission and what is the per centage between the Management and the Competent Authority. Because there was a land-mark judgment of the Constitution Bench of the Supreme court.

(INTERRUPTIONS)

What is the mode of admission the Government is adopting in Engineering Colleges? Why they have given 5% reservation for the Minorities ie., Muslim Minorities. That has not been implemented. Yesterday itself there was counselling in Osmania University for M.Tech. In spite of submitting the copy of the GO, reservation for Muslim Minority was denied. I request the Minister to hold counselling for M.Tech. once again. The judgment of the Supreme Court is not followed. In spite of the fact that the TDP has alliance with the BJP, they rendered justice to the Minority institutions by following the land-mark judgment of the Supreme Court. What is this Government doing? 75% of the seats have been snatched away. They talk about secularism. What is this?

శ్రీ నాయని నరసింహా రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడుతూ, మైనారిటీ ఇంజినీరింగ్ కాలేజీలలో 3500 సీట్లు మిగిలిపోయాయని చెప్పారు. తర్వాత వారే ఏదో పేపర్లో చదువుతూ జవాబు చెప్పారు. ఈ సీట్ల విషయంలో ప్రభుత్వం కోటా 85 శాతం, 15 శాతం మేనేజ్‌మెంట్ కోటా వుంటుందని నిర్ణయించారు. ఇంజినీరింగ్ కాలేజీలలో ఇప్పటికే చాలా సీట్లు మిగిలిపోయాయి, మళ్లీ కొత్త ఇంజినీరింగ్ కాలేజీలకు ఎందుకు పర్మిషన్ ఇస్తున్నారని అడిగారు. అది రాష్ట్ర ప్రభుత్వ కంట్రోల్‌లో లేదు. ఈ కాలేజీలకు ఎఐసిటిఇ పర్మిషన్ ఇస్తుంది .

ఉ.9.20

ఎన్ఒసి కూడా కంప్లసరీ లేదు. డైరెక్ట్‌గా ఎఐసిటియు వారికి పర్మిషన్ ఇచ్చే అధికారం ఉంది. ఎప్పుడైనా ఇవ్వవచ్చు. అడగవచ్చు, అడగకపోవచ్చు. ఎఐసిటియు పర్మిషన్ ఇస్తుంది. ఐదు శాతం రిజర్వేషన్ ఎమ్‌సెట్ ద్వారా సాంకేతిక విద్యా శాఖలో చేయడం జరిగింది. ఐదు శాతం ఇంప్లిమెంట్ చేస్తున్నాము. కౌన్సిలింగ్ ద్వారా ఫిలప్ చేస్తున్నాము. లోపాయికారి పద్ధతులు లేకుండా ఎమ్‌సెట్ ద్వారా చేస్తున్నామని తెలియ చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Government is mis-leading. What about M.Tech. counselling? It happened yesterday.

(At this stage Sri P. Sashidhar Reddy was on legs)

MR. SPEAKER: This is Question Hour. I will give you opportunity for supplementary. మీరు వినండి ఒకసారి మీరు కూర్చోండి. ఇది క్వశ్చన్ అవర్. నేను మాట్లాడేటప్పుడు మీరు కూర్చోవాలి.

SRI AKBARUDDIN OWAISI: What is the mode of admission?

MR. SPEAKER: To whatever supplementary you posed, the information available with the Government has been given to you. The main question which is supposed to be answered has been answered. For the supplementaries you posed, whatever information available with the Government has been given. If you are not satisfied with the reply you put one more specific question relating to the subject, then the Minister will come prepared on that. This is Question Hour. We have certain limitations.

Question No. 87 (193) has been postponed at the request of the Member.

Now Question No.286 (194). Minister for Transport.

SRI AKBARUDDIN OWAISI: By the time I posed the Question and the Minister replied, the academic year will be over.

MR. SPEAKER: I have called Minister for Transport.

SRI AKBARUDDIN OWAISI: 75% of the seats have been snatched away. I did not get the answer.

MR. SPEAKER: This is not the way. You are not signatory to the Main question. In spite of that I have allowed you. The information available with the Minister has been given. You can't insist on further information which is not available with the Minister because the question does not relate to it.

SRI AKBARUDDIN OWAISI: It is related to Engineering Colleges. I am not getting proper answer.

MR. SPEAKER: I am sorry. I can't allow this supplementary question.

SRI AKBARUDDIN OWAISI: 75% of the seats have been snatched away. Minority Institutions are only having 25%. Is it justifiable? We run the minority institutions. We don't get any aid from the Government.

MR. SPEAKER: The information is not available with the Minister. He will write back to you. That is the only way.

(INTERRUPTIONS)

MR. SPEAKER: You have asked four or five supplementary questions. And out of which two or three have been answered. For the remaining questions, the information is not available with the Minister. They may be important. If you are so particular, you pose the question and it will be admitted or you come in another form.

SRI AKBURUDDIN OWAISI: I thank you very much. What I would say is that there is a judgment of the Supreme Court. 75% of the seats have been snatched away from the Minority Institutions.

(INTERRUPTIONS)

There was a dispute of 50:50 per cent share between the Management and the Competent Authority. This dispute had gone to the Supreme Court. The Constitution Bench of the Supreme Court gave a land-mark judgment. Last year the Telugu Desam Party has allowed 75% seats to the Minority Institutions. This year it has been other way. 75% of the seats have been taken away.

MR. SPEAKER: What is this? You are a Senior Member. Whatever question you posed, the Minister has given reply. Is this in any way related to the Main Question? If you feel that it is related and information didn't come, the Minister will pass it on. If the information is not available now itself, you can't insist. This is not the way.

SRI AKBURDDIN OWAISI: I am asking a small question. What is the mode? Whether the Government is implementing the judgment or not? The Minister is saying one thing while the GO is different. He is mis-leading the House.
ఉ.9.30

ఆదేశాలు ఇచ్చారు. ఎంసెట్‌లో మాత్రం ఇంప్లిమెంట్ చేస్తున్నారు. మిగతా ఎక్కడైనా జరగకపోతే ఇంప్లిమెంట్ చేయించే బాధ్యత ప్రభుత్వానిదని హామీ ఇస్తున్నాను.

## ఆర్.టి.సి. బస్‌స్టేషన్లు ఏర్పాటు చేసిన ప్రదేశాలు

ప్రశ్న నెం. 194(286)

సర్వశ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి(మైదుకూరు), జి. చిన్నారెడ్డి(వనపర్తి), డి. శ్రీధర్‌బాబు(మంథని), ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ మండల ప్రధాన కార్యస్థానాల్లో 158 బస్ స్టేషన్లను నిర్మించిన విషయం వాస్తవమేనా?

బి) అవి సౌకర్యవంతమైన ప్రదేశాలలో లేనందున ఈ బస్ స్టేషన్లలో పెక్కింటిని ఉపయోగించడం లేదనే విషయం కూడా వాస్తవమేనా?

సి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణాశాఖ మంత్రి ( శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి ):**

ఎ) అవునండీ.

బి) లేదండీ. మండల ప్రధాన కార్యస్థానాలలో నిర్మించిన 238 బస్ స్టేషన్లకు గాను, 23 బస్ స్టేషన్లు మాత్రమే ఉపయోగంలో లేవు.

సి) మండల ప్రధాన కార్యస్థానాలలో నిర్మించిన 23 బస్ స్టేషన్లను ప్రయాణీకులు తక్కువగా వినియోగించుకొంటున్న దృష్ట్యా వాటిని ఉపయోగంలోకి తీసుకురావలసి వుంది. ఈ బస్‌స్టేషన్లు మండల ప్రధాన కార్యస్థానం కూడలి నుండి దూరంలో వున్నాయి. ట్రాఫిక్ పెరిగే పాయింట్లకు సమీపంలో సరైన ప్రభుత్వ భూములు లభ్యంగా లేనందున, అంతేగాక, పరిసర ప్రాంతాలు సమీప భవిష్యత్తులో అభివృద్ధి చెందుతాయని కూడా ఆశించినందువల్ల వీటిని ప్రస్తుత ప్రదేశాలలోనే నిర్మించడమయింది. ఇప్పుడు బస్‌స్టేషన్ వున్న ప్రాంతాలు నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు ఈ సప్లిమెంటరీస్ ఈ ప్రశ్నకు రెలెవెంట్‌గా అడిగితే సమాధానం వస్తుంది. I am directing the Ministers not to give the replies to the irrelevant questions.

డాక్టర్ జి. చిన్నారెడ్డి ః అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఈ దేశంలోనే ఒక ప్రత్యేకమైన స్థానం వుంది. ఈ రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్నటువంటి కొంతమంది నిర్ణయాల వలన ఆర్.టి.సి.కి చాలా పెద్దయెత్తున నష్టాలు వస్తున్నాయి. ముఖ్యంగా ఈ బస్ స్టేషన్‌ల నిర్మాణాలు ప్రజలకు అందుబాటులో లేకుండా కొంతమంది స్థానికంగా వుండే నాయకుల ఇష్టానుసారంగా ఈ బస్ స్టేషన్‌లు నిర్మించడం వలన అవి నిరుపయోగంగా వున్నాయి. వీటి పైన పెట్టినటువంటి డబ్బంతా వృధా అయిపోయి, ప్రజలపైన భారం పడుతుందనే మాట కూడా తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

తమ ద్వారా మంత్రివర్యులను కోరేదేమిటంటే రాష్ట్రంలో మొత్తం 1127 మండలాలు వున్నాయి. ఎన్ని మండల హెడ్‌క్వార్టర్స్‌లో బస్‌స్టేషన్‌లు కట్టారో చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ కట్టినటువంటి బస్ స్టేషన్‌లలో ఎన్నింటికి ప్రభుత్వ స్థలాలు ఇచ్చారు? ఎన్ని ప్రైవేటు స్థలాలలో కట్టారు? ఆ విషయం కూడా చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే పోయిన సంవత్సరం ఇచ్చినటువంటి కాగ్ రిపోర్టులో 74 బస్ స్టేషన్‌లకు గవర్నమెంట్ స్థలాలు ఇవ్వడం జరిగిందనే మాట మనవిచేశారు. ఇందులో గత సంవత్సరం కట్టినటువంటి 158 బస్‌స్టేషన్స్‌లో 17 పూర్తిగా వినియోగంలో లేవు. అందులో 47 బస్ స్టేషన్స్ అవసరానికి పనికిరాకుండా వున్నాయి. 1,2,3 బస్సులు ఆగే చోట కట్టడం జరిగింది. దాదాపు 64 బస్ స్టేషన్‌లు ఈ విధంగా నిరుపయోగంగా వున్నాయి. దీనిపైన పెట్టినటువంటి ఎక్స్‌పెండీచర్ అంతా వృధా అయింది అనే విషయం కూడా తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇలాంటి స్థలాలను ఎంపిక చేసిన అధికారుల పైన ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. నిరుపయోగంగా, వూరికి దూరంగా వున్నా కూడా కట్టాము కాబట్టి వాటిని వినియోగించడానికి బస్సులన్నిటినీ కూడా తప్పనిసరిగా బస్‌స్టాండులలో ఆగేటట్లు ఏమైనా ఆదేశాలు ఇస్తారా అనే మాట కూడా మంత్రివర్యులను కోరుతున్నాను.

దాని తరువాత ఆర్.టి.సి. ధనాన్ని వృధా చేస్తున్నారనే దానికి ఇంకొక ఉదాహరణచెబుతాను. ఈ రోజున బస్సు భవనం ఆర్‌టిసి., హెడ్ క్వార్టర్స్‌లో కడుతున్నారు. ఇది 1992లో మొదలైన నిర్మాణం. 12 సంవత్సరములు గడచినప్పటికీ కూడా ఇంకా పూర్తి కాలేదు. దీనిపైన దాదాపుగా 12.15 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది కాని ఇంకా వినియోగంలోకి రాలేదు. ఈ ఖర్చులన్నింటికి పెట్టిన డబ్బు పైన దాదాపు 7.59 కోట్ల రూపాయలు వడ్డీ కట్టడం జరిగిందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఎప్పటిలోగా ఈ భవనాన్ని కట్టడం పూర్తి చేస్తారు? వినియోగంలోకి తీసుకువస్తారు? ఈ విషయాల గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఆర్‌టిసి కార్మికులు పెళ్లిళ్లు చేసుకొనిడానికి ఒక కళ్యాణ మండపము కట్టడం జరిగింది. ఇది దాదాపు 5 కోట్ల రూపాయలతో కట్టడం జరిగింది. ఆర్‌టిసి.,లో పనిచేసే ఉద్యోగస్తులలో 80 శాతం మంది హైదరాబాదు జంట నగరాలలో కాకుండా గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్నారు. 80 శాతం మంది బయట పనిచేస్తున్నప్పుడు కేవలం 20 శాతం మంది పనిచేసే చోట ఐదు

కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం కట్టడం జరిగింది. ఇటువంటి వృధా ఖర్చును మనం ఆదా చేస్తే ఇంకా మనం మెరుగైన సేవలు ఇవ్వవచ్చు. ప్రజల పైన భారం కాకుండా, టిక్కెట్టు ధరలు పెంచకుండా ఆర్.టి.సి.ని గొప్పగా నడపడానికి అవకాశం వుందనే మాటను నేను మనవిచేస్తూ మంత్రివర్యులకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్. ఉదయభాను ః అధ్యక్షా, మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు పక్క రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఇవి చాలా మంచి బస్సులు. చాలా అందముగా వుంటాయి. మన బస్సులు హైటెక్ బస్సులు. ఇంకా కేరళ, కర్నాటక, తమిళనాడు బస్సులతో పోల్చితే మన బస్సులు చాలా బాగున్నాయి. అయితే సంస్థ నిర్వహణ పరిస్థితి అధ్వాన్నంగా వుండడం వలన, గత ప్రభుత్వంలో వున్న నియమ నిబంధనల వలన సిబ్బంది కొరత చాలా ఎక్కువగా వుంది. మండల కేంద్రాలలో నిర్మించిన బస్‌స్టేషన్స్‌లో చాలా చోట్ల మంత్రిగారు సమాధానం చెబుతూ 238 బస్ స్టేషన్స్ వున్నాయని చెప్పారు. వీటిలో సరిగా ఆర్‌టిసి కంట్రోలర్స్ లేరు. వీరు మూడు షిఫ్ట్‌లుగా ఇంతకు ముందు పనిచేసే వారు. ఇప్పుడు రిటైరైన ఉద్యోగుల స్థానంలో కంట్రోలర్స్‌ను నియమించక పోవడం వలన రాత్రిపూట కంట్రోలర్స్ ఎవరూ లేరు. బస్సు ఆగుతున్నా కూడా ఇన్‌ఫర్‌మేషన్ చెప్పే సిబ్బంది కొరత బస్ స్టేషన్స్‌లో వుండడం వలన అనేక రకాలుగా ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా అక్కడ సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడం వలన బస్‌స్టేషన్స్‌లో వున్న మైకు సెట్లు చాలా చోట్ల దొంగిలించబడ్డాయి. బస్ స్టేషన్స్‌లో వున్న సెక్యూరిటీ సిబ్బందిని గత మూడు సంవత్సరాల నుండి తొలగించి వేశారు. బస్‌స్టేషన్స్‌లో కనీసం మంచినీటి సౌకర్యాలు కాని, టాయిలెట్ సౌకర్యాలు కాని లేవు. ప్రయాణీకులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతూ వుండడం వలన వారు అనేక అసౌకర్యాలకు గురవుతున్నారు. కాబట్టి రవాణా శాఖ మంత్రిగారు దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని ఏపియస్ఆర్‌టిసి., లాభాల బాటలో పయనించేలా ఒక ప్రణాళికాబద్ధంగా ఆర్‌టిసిని నడిపించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.బి. కృష్ణార్జున చౌదరి(ఆలమూరు) ః అధ్యక్షా, చాలా చోట్ల బస్‌స్టేషన్స్ నిరుపయోగంగా వున్నవని సభ్యులు అంటున్నారు. మా మండపేట మునిసిపాలిటీ ఒక్కటే ఆర్‌టిసి కాంప్లెక్స్ లేని మునిసిపాలిటి. 1999లో మాజీ ముఖ్యమంత్రి గారు ఫౌండేషన్ స్టోన్ వేశారు కాని ఇంతవరకు కూడా బస్ స్టేషన్‌కి నోచుకోలేదు. దాదాపు 60 గ్రామాల ప్రజలు చుట్టుపక్కల నుండి మండపేటకు రావడం జరుగుతుంది. బస్ స్టేషన్ కొరకు ఎన్నిసార్లు విన్నపం చేసుకున్నా గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. కనీసం ఈ ప్రభుత్వమైనా సరే అతి త్వరలో బస్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. సీతారాం (భీమునిపట్నం) ః అధ్యక్షా, మా భీమిలి నియోజక వర్గం ఆంధ్ర ప్రదేశ్‌లో రెండవ మునిసిపాలిటీగా అవతరించింది. ఒరిస్సా నుండి, శ్రీకాకుళం నుండి, విజయనగరం నుండి అలాగే ఎన్నో వందల సిటీ బస్సులు తగరపువలస సెంటర్లో ఆగుతున్నాయి. ఈ రోజు వరకు కూడా తగరపువలసలో బస్సు కాంప్లెక్స్ లేదు. గత 20 సంవత్సరాలుగా అక్కడ బస్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తామని ప్రభుత్వాలు హామీ ఇవ్వడమే కాని ఈ రోజు వరకు నిర్మించడం జరగలేదు. ఈ ప్రభుత్వంలో నైనా తగరపువలసలో బస్ కాంప్లెక్స్ నిర్మించాలని మీద్వారా కోరుతున్నాను.
ఉ. 9.40

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్)ః అధ్యక్షా, ఇంకా కొన్ని మండలాలలో బస్ స్టేషన్స్ నిర్మాణం కాలేదు. అక్కడ కూడా నిర్మించే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా? బస్ స్టేషన్స్ ఊరి బయట కడితే, ఎక్కువ ఉపయోగంగా లేవు. ముఖ్యంగా ప్రయాణీకులకు కావలసిన కనీస వసతులు –డ్రింకింగ్ వాటర్, టాయిలెట్ సదుపాయాలు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నారు. వాటిని ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందా? ఇంతకు ముందు ఆర్.టి.సి కంట్రిబ్యూషన్‌తో బస్ షెల్టర్స్ నిర్మించే వారు. తరువాత అటువంటి ఆలోచన లేకుండా పోయింది. అటువంటిది ప్లాన్ చేస్తున్నారా?

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డిః అధ్యక్షా, ఈ నాటి ప్రశ్నతో నాకు ఊరట కలిగింది. నిన్నటి వరకూ ఈ సవాలును ఏ విధంగా ఎదుర్కోవాలనే భయం ఉండేది. చిన్నారెడ్డిగారు, ఉదయభానుగారు, కృష్ణార్జున చౌదరి గారు, సునీత గారు వేసిన ప్రశ్నలు, సూచనలు చాలా సమంజసమే కాకుండా లాభాల బాటలో నడిపిస్తాను అనే విశ్వాసం కలుగుతోంది. నిజంగానే ఒకప్పుడు చిన్నారెడ్డిగారు చెప్పినట్లు ఆర్.టి.సి చాలా ప్రసిద్ధి గాంచి, గిన్నీస్ బుక్‌లోకి ఎక్కిందని అన్నారు. అటువంటిది ఈ రోజు రు. 1000 కోట్ల నష్టంతో పేరుకుపోయింది. ఏ విధంగా దానిని అధిఘమిస్తామో అర్థం కాని పరిస్థితి ఉంది. అయినప్పటికీ ఒకవైపున మెరుగైన సేవలు అందించాలి, ఏ రకంగా కాపాడుకోవాలి అనే సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిఘమించడానికి చక్కని సూచనలు ఇచ్చారు. మీ అందరి సహకారం ఉంటే అతి త్వరలో అధిఘమించవచ్చు. బస్ స్టేషన్స్ విషయం చెప్పారు. బస్ భవన్ విషయం చెప్పారు. బస్ భవన్ కట్టి ఇంకా ఉపయెగం లోకి తేలేదని అన్నారు. త్వరలోనే పూర్తి చేసి, ఈ సంవత్సరమే ఉపయోగానికి తెస్తాము. కల్యాణ మండపం వెల్ఫేర్ స్కీములో తీసుకున్నాము. అది ఉపయెగంలో ఉంది. అందరూ వాడుకుంటున్నారు. ఎన్ని మండలాలలో బస్ స్టేషన్స్ నిర్మించారని అడిగారు. 450 పెద్ద బస్ స్టేషన్స్ ఉన్నాయి. 1999లో మండల బస్ స్టేషన్ పథకాన్ని రూపొందించి, టేకప్ చెయ్యడం జరిగింది. ఆ సందర్భంగా క్రొత్త మండలాలలో బస్‌స్టేషన్స్ 238 నిర్మించడమయింది. 5 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ప్రస్తుతం 688 మండలాలలో బస్ స్టేషన్స్ ఉన్నాయి. 1127 కు గాను 23 బస్ స్టేషన్స్ నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ఈ బస్ స్టేషన్స్ నిర్మించేటప్పుడు స్థల సేకరణను రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా చేసి 99 బస్ స్టేషన్స్‌ను నిర్మించడానికి గాను ఉచితంగా ప్రభుత్వం ఇచ్చింది. ఇంకా వివిధ డిపార్ట్‌మెంట్స్ వద్ద గల స్థలాలను – జడ్.పి ఆధీనంలో గలవి, ఎం.పి.పి, గ్రామ పంచాయతీ, ఇరిగేషన్, ఎండోమెంట్స్, ఎస్.సి కార్పొరేషన్, ఆర్ అండ్ బి, పోలీసు వీటి ద్వారా లభ్యమయ్యే 94 స్థలాలు, ఆర్.టి.సి వి 21 స్థలాలు సేకరించి, ప్రైవేటుగా దాతలు ఇచ్చినవి, కొనడం ద్వారా వచ్చినవి తీసుకుని 238 బస్ స్టేషన్స్‌ను నిర్మించడం పూర్తయింది.23 మాత్రమే నిరుపయోగంగా ఉన్నాయి. అనువయిన స్థలాలు లభించక, మండలాలలో అర కిలో మీటరు, కిలో మీటరు దూరంలో లభ్యం కావడం వల్ల, భవిష్యత్తులో అభివృద్ధి అవుతుందనే ఉద్దేశంతో నిర్మాణం చేశారు. కొన్ని అభివృద్ధి అయ్యాయి. కొన్ని అవకాశం లేనివి నిరుపయోగంగా ఉండకుండా, ఇతరత్రా స్కూల్స్‌కి కానీ వేరే వాటికి కానీ లీజుకి ఇచ్చి, అభివృద్ధి అయ్యే వరకూ వాటిని కూడా వాడుకునే ప్రయత్నం ఆర్.టి.సి చేస్తుంది. ఇంకా బస్ స్టేషన్స్ నిర్మాణం చేపడతారా అని అడిగారు. ఉచితంగా స్థలం ఇస్తే తప్పకుండా రు. 6 లక్షలతో కడతాము. 70 బస్సులు ప్రతి రోజు .......

(ఇంటరప్షన్స్)

రు. 1000 కోట్ల నష్టం ఉంది. అందరి సహకారం కావాలి. స్థల సేకరణకు ప్రయత్నం చెయ్యాలి. ఆ ప్రయత్నం జరిగితే అదనంగా బస్‌స్టేషన్స్ సౌకర్యం లభిస్తుంది. బస్సు సౌకర్యాలు లభిస్తాయి. బస్ షెల్టర్‌కు డబ్బులు ఇస్తాము. రు. 6 లక్షలు ఇస్తాము. మరొక స్కీము క్రింద రు. 10 లక్షలు ఇస్తాము. చిన్న చిన్న గ్రామాలలో రు. 50 వేలు కూడా ఇస్తాము. చిన్న చిన్న బస్‌స్టేషన్స్ రు. 30 వేలు, రు. 50 వేలతో కట్టిస్తాము. మా బాధ అది కాదు. మండల హెడ్ క్వార్టర్స్‌లో, పెద్ద గ్రామాలలో అయితే రు. 6 లక్షలు, రు. 10 లక్షలతో పథకాలు ఉన్నాయి. స్థలాలు ఇస్తే, మేము నిర్మిస్తాము.

శ్రీ బి. కృష్ణార్జున చౌదరిః అధ్యక్షా, .

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారిని చెప్పనివ్వండి.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డిః వారి వద్ద మునిసిపాలిటీలో బస్ స్టేషన్ లేదంటున్నారు. స్థలం ఇచ్చినట్లయితే కట్టిస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకర రావు(వవర్ధన్నపేట): అధ్యక్షా, ......

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు ఆన్సర్ చెప్పారు. మెంబర్స్ శాటిస్‌ఫై అయ్యారు. నెక్స్ట్ క్వశ్చన్.

**క్షురకులకు సదుపాయాలు**

ప్రశ్న నెం. 195( 1223)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్), టి. వీరభద్రం(ఖమ్మం), పి. రామయ్య(గిద్దలూరు), ఎం. అబ్దుల్ గఫూర్(కర్నూలు), సున్నం రాజయ్య(భద్రాచలం), కె. వెంకట నర్సయ్య(మధిర), జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగుడ), కె. లక్ష్మణ మూర్తి(నాగూరు),ఎం. నర్సింహ (ఇబ్రహీంపట్నం)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఆంధ్రప్రదేశ్ క్షౌర వృత్తిదారుల సంఘం నుండి 2004 జూన్‌లో కామన్ షెడ్ల నిర్మాణం, మంగలి షాపుల నిర్మాణంకోసం స్థలాల కేటాయింపు తక్కువ ధరకు విద్యుత్ సరఫరా మొదలైన వాటి కోసం అభ్యర్థిస్తూ విజ్ఞాపన ఏదయినా ప్రభుత్వానికి అందిందా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ వి. లక్ష్మీకాంత రావు):**

అ) అవునండీ
ఆ) డిమాండ్లు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ ఎం. ఎ. గఫూర్: మేము అడిగేది బాగా వినాలి. సమాజంలో అట్టడుగున గల ప్రజలు క్షురకులు. క్షురక వృత్తిలో గల వారు. ఎటువంటి సౌకర్యాలకు నోచుకోకుండా, సమాజంలో అణచివేతకు, అంటరాని తనానికి గురి అవుతున్నారు. సెగ్రిగేట్ అయి ఉన్నారు. కొన్ని రాయితీలు ప్రత్యేకంగా ఇవ్వండి అని వారు విజ్ఞాపన పత్రం ఇచ్చి చాలా కాలమయింది. పరిశీలనలో ఉందన్నారు. క్వశ్చన్ వేస్తే, పరిశీలించి, ఇస్తాము లేదా ఇవ్వలేము అని చెప్పి వారికి ఒక సందేశం పంపవచ్చును. ప్రశ్న వేస్తే, సంబంధితులకు ఆత్మవిశ్వాసం కలిగే విధంగా చెయ్యాలి. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వండి. షాప్ ప్రెమిసిస్, కరెంటు రాయితీలు ఇవ్వండి. రకరకాలుగా రాయితీలు ఇస్తున్నారు. క్షురకులకు రాయితీలు ఇవ్వండి. ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారు. మెమొరాండం ఇచ్చారు. ఏమయినా కడతారా? వారి సమస్యలు ఎప్పటి లోగా పరిష్కారం చేస్తారో చెప్పాలి.

శ్రీ వి. లక్ష్మీకాంత రావుః  గౌరవ సభ్యులు గఫూర్ గారు అడిగారు. పరిశీలనలో ఉంది. వినతి పత్రం ఇచ్చారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, మునిసిపల్, విద్యుత్ శాఖలతో సంబంధించిన విషయం. ఆ అధికారులతో చర్చించినట్లుతేనే ఏదయినా నిర్ణయం తీసుకోడానికి వీలవుతుంది. వారు ఇచ్చినది 23న డిపార్ట్మెంట్‌కు వచ్చింది.తప్పకుండా పరిశీలించి, తగిన సహాయం అందిస్తాము. ఇప్పుడు ఇస్తున్నది ఇక ముందు కూడా ఇస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః అధ్యక్షా, ఇప్పుడు ఇస్తున్నది భవిష్యత్తులో ఇస్తారా?  ఇప్పుడు ఏం అందిస్తున్నారు? మంత్రిగారు ఇంత విచిత్రంగా చెబుతున్నారు. ఇప్పుడు అందిస్తున్నది భవిష్యత్తులో ఇస్తామంటున్నారు. దీని అర్థం ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ః కొనసాగుతున్న కార్యక్రమాలు చేస్తాము అంటున్నారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః ఏమీ లేవు. వారికి కార్యక్రమాలు ఏమీ లేవు.ఇప్పుడు ఇస్తున్నది అంటే ఇప్పుడు ఏం లేదు కనుక భవిష్యత్తులో ఏమీ లేదు అని అర్థమా? వారికి కొన్ని ప్రత్యేకమైన సమస్యలున్నాయి. వివిధ శాఖలకు సంబధం ఉందంటున్నారు. సమావేశం పెట్టండి. లేదా మమ్మల్ని పిలవండి.  ఆ సంఘ ప్రతినిధులను పిలవండి. ఏదయినా పరిష్కారం చెయ్యాలి తప్ప, పరిశీలిస్తామంటే ఎట్లా?
ఉ. 9.50

శ్రీ వి. లక్ష్మీకాంత రావుః ఇప్పుడు ఇస్తున్నాము అంటే ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సహకార సంస్థ, సమాఖ్య, 1989 లో వృత్తిపరమైన అవసరాలను తీర్చడానికి స్థాపించడమయినది. దీని క్రింద చెప్పబడిన విధంగా ఆర్థిక సహాయం చెయ్యబడుతున్నది. ప్రైమరీ నాయి బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ సమాఖ్య సభ్యులకు మొదటి స్థాయిలో పనిముట్లు, ఇతర సామగ్రి కొనుక్కోడానికి రు. 2,500 నుంచి రు. 3,000 వరకు అప్పును సమాఖ్య ద్వారా ఇవ్వడం జరుగుతున్నది. 5 శాతం వడ్డీకి, 18 నెలల నుంచి 36 నెలల కాలపరిమితిలో చెల్లించాలి. మొదటి లోన్ చెల్లింపు పూర్తయిన తరువాత రెండవ లోన్ రు. 5 వేల వరకూ సభ్యునికి ఇస్తుంది. నాయి బ్రాహ్మణ పిల్లలకు డోలు, సన్నాయిలలో ట్రెయినింగ్ రంగారెడ్డి, చిత్తూరు, అనంతపూర్‌లలో ఇవ్వడం జరుగుతోంది. ప్రతి వద్ద వంద మంది విద్యార్థులకు ట్రెయినింగ్ అవుతోంది. అదే కాకుండా ఇప్పుడు కూడా దాదాపు 1000 మంది నాయి బ్రాహ్మణులకు వృత్తి చేసుకునే వారికి రు. 25 లక్షల ఖర్చుతో  టర్మ్ లోన్స్ ఇవ్వడానికి కేటాయించడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్ః ఐ యాం సారీ. సింగిల్ సప్లిమెంటరీనే గం. 9.30 తరువాత.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇటువంటి ప్రశ్న అసెంబ్లీ చరిత్రలోనే రాలేదు నాకు తెలిసి.  మొదటిసారి వచ్చింది. టైం ఇవ్వకపోవడం దురదృష్టం.

(ఇంటరప్షన్స్)

ఈ వృత్తికి సంబంధించి అడిగిన ప్రశ్నకు ఆన్సర్ సరిగ్గా రాలేదు. తమరు కాదంటే ఎట్లా? మాట్లాడవద్దు అంటే కూర్చుంటాము. సింగిల్ సప్లిమెంటరీనే అంటే పది నిమిషాలు పోరాడినా సింగిల్ సప్లిమెంటరీ ఇవ్వలేదు. ఏం సర్ ఇది? రావద్దు అంటే చెప్పండి.

పోతాము. మీకు ఇరిటేషన్ అయితే చెప్పండి. గఫూర్ గారు పది, పదిహేను నిమిషాలు పోరాడారు. అందరికీ ఇచ్చారు. మాకు ఇవ్వలేదు. ఏమిటండీ?

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ ఒక్క నిమిషం కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

మీరు ప్రశ్న అడగండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, .....

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, It is not proper,

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం కూర్చోండి. గం . 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అని మీకు తెలుసు. మనం తీసుకున్న నిర్ణయం. అందుకే వారికి అవకాశం ఇచ్చాను. ప్రశ్న వచ్చినప్పుడు మీరు లేరు. అందుకే వారికి ఇచ్చాను.

(ఇంటరప్షన్స్)

ఎవరయినా ఒకరు అడగండి.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డిః మేము అడిగేది స్పెసిఫిక్‌గా ఉంటుంది. అనవసరంగా వేస్ట్ చెయ్యము. మీరు అర్థం చేసుకోకపోతే ఎట్లా?

SRI NOMULA NARSIMHAIAH; I am extremely sorry sir. ఇబ్బందిగా మాట్లాడ వద్దు అనుకున్నా, I am forced to talk. సింగిల్ సప్లిమెంటరీ టైం లేదు అంటున్నారు. సింగిల్ సప్లిమెంటరీ కోసం విత్ ఇన్ ది టైం, గఫూర్‌గారు ఎంత సేపు అడిగినా, he failed to draw your attention. ఆయన మొఖాన ఏమయినా ఉందా? ఎందుకు he failed to draw your attention? ఈ వృత్తికి సంబంధించి ఇప్పటి వరకూ అసెంబ్లీ చరిత్రలో రాలేదు. మంగలి పని చేసే వారు. ఇది అన్‌పార్లమెంటరీ కాదు. నేను ఉన్న కాలంలో లేదు. నాకు తెలిసి అంతకు ముందు కూడా రాలేదు. మంత్రిగారు క్రొత్త కావచ్చు. పూర్తి విషయాలు అవగాహన లేకపోవచ్చు. దీని మీద చాలా రిప్రజంటేషన్స్ వచ్చాయి. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఒకటి ఉంది. 5 పైసలు కూడా అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. ఎత్తివేసే కార్యక్రమంలో ఉన్నారు. టైం చాలా వాల్యుబుల్. ఈ వృత్తిలో సగం మంది మహిళలు. కత్తి పెట్టని వారు ఎవరూ లేరు. మనందరం ఆ పర్టిక్యులర్ సెక్షన్‌ను వాడుకుంటున్నాము. ఓడ దాటాక తెప్ప తగలేసినట్లు ఉంది. మా మనవి ఏమంటే మంత్రిగారు ఒక ప్రత్యేకమైన పద్ధతిలో ఏ విధంగా వారిని ఆదుకుంటారో చెప్పాలి. వారి నుంచి కోట్లాది రూపాయలు వస్తున్నాయి. వారు గొరిగిన వెంట్రుకలకు ఎంతో డబ్బు వస్తోంది. వారి వెల్‌ఫేర్ యాక్టివిటీస్‌కు ఏం కృషి చేస్తున్నారు? ఏమీ లేదు. హౌసింగ్ కార్యక్రమం లేదు. అన్ని రకాలుగా సామాజిక అవమానాలకు గురి అవుతున్నారు. దీనికి సంబంధించి ఏం చెయ్యబోతున్నారు? రు. 5 వేలు ఇస్తాము, రు. 3 వేలు ఇస్తామంటే మాకెందుకు? వారు సిటిజన్స్. అన్ని రకాలుగా మనల్ని రాజులుగా చేసి పంపుతున్నారు. వారంతా లేకపోతే మనం ఎట్లా ఉంటాము? అడవి మనుషులుగా, సమాజానికి దూరంగా ఉండేవారము. ఖచ్చితంగా చెప్పాలి. మంత్రిగారు ప్రాపర్‌గా రియాక్ట్ కావాలని కోరుతున్నాను.

శ్రీ వి. లక్ష్మీకాంత రావుః గౌరవ సభ్యులు చెప్పినట్లు తప్పకుండా అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించినది కనుక మీటింగ్ పెడతాను. పోయిన నెల 23న మాకు వచ్చింది. మీటింగ్ పెట్టి, త్వరగా పరిశీలించి, తగిన సహాయం అందిస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః ఎట్లా కండక్ట్ చేస్తారు? ఆ సంఘానికి సంబంధించిన వారితో పెడతారా?

శ్రీ వి. లక్ష్మీకాంత రావుః త్వరలో పెడతాము అని మనవి చేస్తున్నాను. కరెక్ట్‌గా డేట్ చెప్పలేను.. వారితోసంబంధం గల వారందరినీ సంప్రదించి, అందరికీ అనుకూలమయిన డేట్ తీసుకుని అతి త్వరలో పెట్టి, పరిశీలిస్తాము.

## జంటనగరాలలో ప్రీ పెయిడ్ ఎలక్ట్రిసిటీ మీటర్లు

ప్రశ్న నెం. 196 (340)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) హైదరాబాదు నగరంలో ప్రీ పెయడ్ విద్యుత్ మీటర్లను అమర్చుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ ప్రీ పెయిడ్ మీటర్లను ఏర్పాటు చెయ్యడంలో విధి విధానాలు ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య)ః**

అ) ఆ) హైదరాబాదు నగరంలో ప్రీ పెయిడ్ మీటర్లను అమర్చే విషయంలో నిర్ణయం ఏదీ తీసుకోలేదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః అధ్యక్షా, నిర్ణయం అయితే తీసుకోలేదు అని మంత్రిగారు చెప్పారు. '' ఇకపై కరెంటుకు ముందు కరెన్సీ, రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలకు నగరంలో ప్రయోగాత్మకంగా అమలు, విద్యుత్ బిల్లులు తప్పుల తడకలు. బిల్లులు కట్టక పోతే కరెంటు కోత. వినియోగానికి మించి బిల్లుల మోత. ఇటువంటి సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు క్రొత్త ఉత్తర్వులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకూ వినియోగ దారులకు సెల్‌ఫోన్, వాహనాల పార్కింగ్‌లకు ప్రీ పెయిడ్ కార్డ్స్ ఉన్నట్లు విద్యుత్ వినియోగదారులకు కార్డులు అందుబాటులోకి రానున్నాయి. బిల్లుల చెల్లింపుపై ఏర్పడుతున్న వివాదాలకు అధికారులు ప్రీ పెయిడ్ కార్డుల మంత్రం అమలు చేసే సన్నాహాలు చేస్తున్నారు. దీనికి ఆంధ్రలో హైదరాబాదు నగరాన్ని ఎన్నుకోవడం జరిగింది ''అనేది చాలా క్లియర్‌గా గత ప్రభుత్వం ఈ ఆలోచన చేసింది. ఈ విధానం ప్రవేశపెట్టాలనే నిర్ణయం దాదాపు ఖరారు చేశారు. ఇప్పుడు మంత్రిగారు నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

ఉ 10.00

నిర్ణయం తీసుకోవాలన్నటువంటి ఆలోచన ఇంకా ఏమైనా మంత్రి గారి దగ్గర ఉన్నదా? ఒకవేళ తీసుకుంటే గతంలో హైదరాబాదు నగరంలో ఒకటికి రెండు సార్లు మీటర్లు మార్చారు. ఆ రోజు ఖరీదు చేసిన కోట్లాది రూపాయల కరెంటు మీటర్లు ఇప్పడు కూడా స్టోర్స్‌లో పడి ఉన్నాయి. ఆ కోట్ల రూపాయల నష్టం ఇప్పుడు విద్యుత్తు సంస్థ మీద ఉందా? లేక ప్రజల నెత్తిన పడుతుందా అన్నది మంత్రి గారు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రోజుకు ఒక కొత్త ప్రణాళిక చేసుకోవడం, కొత్త భారాలు వేయడం ప్రజల నెత్తిన టోపీ పెట్టడానికి చేసిన ఆలోచన తిరిగి కొనసాగించడానికి ఈ ప్రభుత్వం కూడా చూస్తున్నదా? లేక ప్రజలకు కావలసిన మంచి ఆలోచన చేస్తుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- రెగ్యులేటరీ కమిషన్ వారు ఒక తీర్పులో ఒక అబ్జర్వేషన్ చేసిన మాట వాస్తవం. "Pre-paid metres installation option in a few niche markets can be taken up by licencees in the ensuing year when each distribution company may instal a few metres in its area of operation and observe the performance. Such steps will reduce the cost of service due to reduction of metre reading, bill preparation and collection of charges. The consumers opting for the pre-paid metres need not maintain any security deposit with the licencee for electricity consumption." ఇది రెగ్యులేటరీ కమిషన్ చెప్పిన మాట. దీనిని దృష్టిలో పెట్టుకుని కొంత పరిశీలన మాత్రమే చేయడం జరిగింది. పరిశీలన చేసేటప్పుడు కొన్ని అంశాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. సింగిల్ ఫేజ్‌కు అయితే ప్రీ పెయిడ్ మీటర్ కాస్ట్ రు.3500 నుంచి 4000 ల వరకు ఉంటుంది. త్రీ ఫేజ్ రు.7000 నుంచి 10,000 వరకు ఉంటుంది అని, అది మాత్రమే కాకుండా "in addition to the pre-paid energy metres the system needs supporting components like dedicated computers and U.P.S., costing around Rs.60000/"-. అధ్యక్షా, ఇవన్నీ చూచినప్పుడు చాలా భారం కనపడుతోంది. మనకు జంట నగరాలలో మొత్తం హైదరాబాదులో ఉన్నటువంటి సర్వీసెస్ 10,97,486 ఉన్నాయి. ఈనాడు ఉన్న ఈ సర్వీసెస్‌కి ఇప్పుడు ఉన్న మీటర్స్ తీసి వేసి ప్రీ పెయిడ్ మీటర్స్ అమర్చే ఆలోచన ప్రస్తుతానికి లేదు. అంతే కాకుండా ఈ ప్రీ పెయిడ్ మీటర్స్ సిస్టమ్ ఎడాప్ట్ చేసిన స్థానాలలో వారి అనుభవాలు అంత ఆశావహంగా లేవు. అందుచేత ప్రస్తుతం ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం కాని, ఆలోచన కాని, ఇలాంటివి ఎంకరేజ్ చేయాలనే భావన కాని లేదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- గతంలో హైదరాబాదు నగరంలో కొన్ని మీటర్స్ కొత్తవి అమర్చారు. అవి ఈ రోజు వరకు కూడా ఉపయోగం లేకపోవడం వల్ల తిరిగి తీసి వేశారు. తీసి వేయడమే కాకుండా కోట్లాది రూపాయల విలువైన మీటర్లు స్టోర్స్‌లో ఉన్నాయి. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వానికి పడే భారం ప్రజల నెత్తిన పడుతుంది. శాశ్వతంగా ఫుల్‌స్టాప్ పెట్టకపోతే ఇబ్బందిగా ఉంటుంది. అందుకని మంత్రి గారు అది తీసుకువచ్చే సమస్య లేదు అన్న మాట చెబితే తప్ప సమస్య పరిష్కారం కాదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఆ రకమైన ప్రకటన చేయడానికి ఉత్సాహంగా లేము అన్న మాట స్పష్టంగా చెప్పాను. దీనిలో ఉన్న ఇబ్బందులు చెప్పాను. ఎంత కాస్ట్ అన్నది చెప్పాను. మిత్రులు రంగారెడ్డి గారు అడిగింది కొన్ని హైదరాబాదు సిటీలో క్వాలిటీ మీటర్స్ ప్రొవైడ్ చేశారు అనే మాట చెప్పారు. 6,38,457 మీటర్లు కొత్తగా అమర్చడం జరిగింది. మిగతా క్వాలిటీ మీటర్స్ 4,44,925 అమర్చవలసిన అవసరం ఉంది. ఇది గతంలో జరిగిన మాట. ప్రస్తుతం అయితే ఈ ప్రీ పెయిడ్ మీటర్స్ అమర్చే విషయం గురించి మేము ఏమీ ఆలోచించడం లేదు. అది వ్యయభరితమే కాకుండా అనుభవాలు కూడా బాగాలేవు. అంతే కాకుండా ముందు జంట నగరాలలో ప్రారంభిస్తే ఇది రాష్ట్రం మొత్తానికి ఆ పద్ధతే అమలుపరచవలసిన అవసరం ఏర్పడుతుంది. 1,49,00,352 డొమెస్టిక్ కనెక్షన్స్ ఉన్నాయి. వీటి అన్నిటికీ మార్చాలి. అలాగే ఇతర సర్వీసెస్ కూడా కలుపుకుంటే మొత్తం 1,08,00,587 ఉన్నాయి. ఇది భారీ సంఖ్యలో కోటాను కోట్ల వ్యయం అయ్యే ఈ ప్రయోగాన్ని ప్రభుత్వం ఆలోచించడం లేదు. గతంలో కొంత ఆలోచన జరిగింది. దాని పైన పెద్ద నిర్ణయాలు జరగలేదు. ఆ అబ్జర్వేషన్స్ దృష్టిలో పెట్టుకుని కొంత పరిశీలన జరిగింది. ఆ పరిశీలన అక్కడే ఆపివేయడం జరిగింది.

## జూరాల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన గ్రామాలు

L.AQ. 197( 88-G)

Smt.D.K.Aruna(Gadwal), Sri Chittem Narsi Reddy( Maktal )and Smt.Salguti Swarna Sudhakar (Amarachintha) - Will the Minister for Major Irrigation be pleased to state:

a) whether there is any action plan for the rehabilitation of submerged villages under Jurala Project in Mahaboobnagar district?

b) whether any Committee has been constituted in this regard;
c) if so, the amount spent thereon?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) Yes, Sir,
b) Yes, Sir. A Committee is constituted on 24.6.2004 to examine and report the impact of the dam on Revulapally inhabitants,
c) An amount of Rs.3507 crores has been spent on 7 Nos. of R. & R. centres for the project affected familiies under Jurala Project in Mahaboobnagar district till date.

శ్రీమతి డి.కె. అరుణ:– ఫస్ట్ దీనికి ప్రణాళిక ఏదైనా ఉందా అంటే ఉంది అని చెప్పారు. ఈ ప్రాజెక్టు క్రింద ఫుల్లీ సబ్‌మర్జ్‌డ్ 9 గ్రామాలు ఉన్నాయి. పార్ట్‌లీ సబ్‌మర్జ్‌డ్ 6 గ్రామాలు ఉన్నాయి. పూర్తిగా ముంపుకు గురైన ప్రాంతాలకు రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ సెంటర్స్ యాక్షన్ ప్లాన్ అమలు చేయడానికి అప్పట్లో మూడు కమిటీలు ఏర్పాటు చేశారు. స్టేట్ లెవల్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీ, ప్రాజెక్ట్ లెవల్ కమిటీ వేశారు. ఈ మూడు స్థాయిల కమిటీలు మూడు నెలలకు ఒకసారి యాక్చ్యుయల్‌గా రెవ్యూ చేయాలి. గత 7 సంవత్సరాల నుంచి ఆ కమిటీ సమావేశమై రెవ్యూ చేయడం జరగలేదు. 25.5.1995 లో రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ కమిటీలు సమావేశమై రు.57.17 కోట్లు మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన గ్రామాల కోసం ఆర్ ఆర్ సెంటర్స్‌కు కేటాయించారు. ఆ నిధులు ఐఏవైఎఫ్ స్కీమ్ క్రింద ఇళ్లు బీద, ధనికులు అనే భేదం లేకుండా నిర్వాసితులకు మంజూరు చేయాలని, ఎస్.సి., ఎస్.టి. ల ప్రతి కుటుంబానికి ఉచితంగా రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని, నిర్వాసితులకు అందరికీ డి.ఆర్.డి.ఏ నుంచి ఉచితంగా ఆర్థిక సహాయం చేయాలని ఉంది. నిర్వాసితుల కేంద్రాలలో టెంపుల్స్ నిర్మించాలని ఉంది. నిరుద్యోగులకు ట్రైసమ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి యూనిట్స్ నెలకొల్పాలని ఉంది. జి.ఓ.ఎమ్.ఎస్ నెం.98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని ఉంది. భూమి, ఇల్లు పోయిన వారికి 5 వేల రూపాయలు, రెండింటిలో ఒకటి కోల్పోయిన వారికి రు.1000 లు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి అని జి.ఓ.ఎమ్.ఎస్.59 ప్రకారం ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఇవన్నీ ఉండగా కేవలం రీహాబిలిటేషన్ సెంటర్స్ 7 మాత్రమే పూర్తి చేశారు. యాక్షన్ ప్లాన్ మటుకు వాటిలో పూర్తి స్థాయిలో మొదలు కాలేదు. ఎప్పుడు అమలు చేస్తారు? ఆర్థిక సహాయం ఎప్పుడు చేస్తారు? అదే విధంగా నా నియోజక వర్గంలో నర్సందొడ్డి, కంభంపాడు విలేజెస్‌ను పూర్తి స్థాయిలో ముంపు గ్రామాలుగా గుర్తించారు. ఇప్పటి వరకు మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేయడం జరగలేదు. గ్రామాలలో మట్టి రోడ్లు ఉన్నాయి. చాలా ఘోరమైన పరిస్థితిలో ఉన్నాయి. సెంటర్స్‌లో కూడా వీటి పరిస్థితి మెరుగుపరచలేదు. పార్ట్‌లీ సబ్‌మెర్జ్ అయిన గ్రామాలు ఉప్పేరు, గార్లపాడు, నాగసదొడ్డి గ్రామాలు నా నియోజక వర్గంలో ఉన్నాయి. సగం మాత్రమే ప్రకటించారు. ఆ గ్రామాల ప్రజలు అక్కడి నుంచి పోవడానికి సిద్ధంగా లేరు. నేను కోరేది ఆ గ్రామాలలో ఉన్న ప్రజలను అందరినీ 7 ఆర్ ఆర్ సెంటర్స్ క్రింద తీసుకుని ఆ గ్రామాలను పూర్తి ముంపు గ్రామాలుగా గుర్తించాలని కోరుతున్నాను. రేవుల పల్లి ఇస్యూ ఉంది. కమిటీ పంపించామని చెప్పారు.
ఉ.10.10

రేవులపల్లి గ్రామం యిస్యూ బర్నింగ్ యిస్యూ. ఆ గ్రామం ప్రాజెక్ట్‌కు డౌన్‌స్ట్రీమ్‌లో వున్నందున రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటుచేయవలసిందిగా కోరుతున్నాను. ప్రాజెక్ట్ కట్టినప్పుడు చేసిన బ్లాస్టింగ్స్ వల్ల గ్రామంలోని ఇళ్ల పునాదులు కదలడం, గోడలుపడిపోవడం వల్ల గ్రామం అధ్వాన్నపరిస్థితిలో వుంది. ఇమీడియేట్‌గా ఆ గ్రామాన్ని ఆర్ఆర్ సెంటర్‌గా ప్రకటిస్తూ జీవో యిస్యూ చేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడ ఒక హైడల్ ప్రాజెక్ట్ నిర్మా ణంలో వుంది. గ్రామంలోని వారు తమకు ఆర్ఆర్ సెంటర్ యిచ్చేవరకు ప్రాజెక్ట్ పనులు జరగనివ్వమని పట్టుపట్టడంవల్ల ప్రాజెక్ట్ పనులు జరగడం లేదు. ఈ పరిస్థితులన్నింటిని దృ ష్టిలో వుంచుకొని ఆర్ఆర్ సెంటర్ కొరకు జీవో యిస్యూ చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యురాలు మెన్షన్ చేసిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. చాలా కాలంగా ఈ యిస్యూ పెండింగ్‌లో వుంది. ఇప్పటివరకు ఏడు రిహాబిలిటేషన్ సెంటర్స్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. వీటిలో 2093 డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీస్‌ను రిహాబిలిటేట్ చేయడం జరిగింది. రిహాబిలిటేషన్ సెంటర్స్ వివరాలు నా దగ్గర వున్నాయి. ప్రస్తుతం వున్న రిహాబిలిటేషన్ సెంటర్స్‌లో రిహాబిలిటేట్ కానివారిని ఉప్పూరు విలేజ్‌లో కొంతమందిని, అదేవిధంగా గారపాడు ,నాగసదొడ్డి, రేవులపల్లి గ్రామాలకు తరలిస్తాము. డ్యామ్ తో సంబంధం వున్న విషయాలు ప్రభుత్వ దృష్టికి రాగానే 4.6.04నాడు జిల్లాలోని ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించాము. ఆతరువాత 24 తేదీనాడు ఒక కమిటీని ఏర్పాటు చేసి ఈ నాలుగు ప్రాంతాలలో పర్యటించి రిహాబిలిటేషన్‌కు కావలసిన రిపోర్ట్ యివ్వవలసిందిగా కోరాము. జాయింట్ సెక్రటరీ, ఇంటర్‌స్టేట్, ఇయన్‌సి, మేజర్ ఇరిగేషన్ మరియు సిఇ మీడియం యిరిగేషన్ కమిటీ సభ్యులు. ఈ కమిటీ జూలై 10వ తేదీన యిన్‌స్పెక్షన్ చేసింది. రిపోర్ట్ కొరకు వెయిట్ చేస్తున్నాము. రిపోర్ట్ రాగానే తప్పకుండా రిహాబిలిటేషన్ అవసరాలను గురించి మానవతా దృక్పథంతో ఆలోచించి చేస్తుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా, ప్రభుత్వం తప్పకుండా వెంటనే చేపట్టడానికి ప్రయత్నం చేస్తుంది అధ్యక్షా.

## నెల్లూరు జిల్లాలోని వేదగిరి నరసింహస్వామి దేవాలయ భూములు

ప్రశ్న నెం.198(131)

Sri Anam Ramanarayana Reddy(Rapur), Sri Adala Prabhakara Reddy(Sarvepally), Sri Polamreddy Sreenivasulu Reddy(Kovuru), Sri Anam Vivekananda Reddy(Nelloor), Sri M. Venkataramana (Thhirupathi) - Will the Minister for Endowments be pleased to state:

a) Whether it is a fact that the lands of Sri Vedagiri Lakkshmi Narasimha Swamy Temple in Nellore District are encroached upon; and
b) If so, the extent of land encroached upon and the steps taken by the Government in this regard?

MINISTER FOR ENDOWMENTS(SRI M. SATYANARAYANA RAO):

Answer:

a) No, Sir.
b) Does not arise.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి: నెల్లూరు రూరల్ మండలంలోని వేదగిరి లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం విషయం అధ్యక్షా. నెల్లూరు పట్టణానికి 140 కిలోమీటర్ల దూరంలో పెన్నానదికి దక్షిణంగా వున్న కొండమీద వెలిసిన దేవస్థానం యిది. ఈ దేవస్థానానికి 50 నుండి 60 ఎకరాల వరకు మాగాణి భూములు వున్నాయి. అదేవిధంగా 1140 ఎకరాల మెట్టభూములు నర్సింహస్వామి కొండమీద, కొండచుట్టూ వున్నాయి. గతంలో ఈ దేవస్థానపు భూములను వేలం వేయడం జరిగింది. వేలంలో మూడవ వంతు ధనాన్ని కట్టి మిగతా ధనం చెల్లింపులు చేయకుండా డిఫాల్ట్ అయిన విషయం వుంది. పూర్తిగా డబ్బుకట్టకముందే ఆయొక్క భూములను హ్యాండ్‌ఓవర్ చేయడం జరిగింది. డిఫాల్టర్స్ నుండి యిప్పటికీ ఆ భూములను స్వాధీనం చేసుకోలేదు.

ఈ విధంగా దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ దేవాలయపు మాగాణి భూములను చేపల చెరువులుగా కన్వర్ట్ చేసి రొయ్యలు పండిస్తున్నారు. సంవత్సరానికి లక్షల రూపాయల ఆదాయాన్ని పొందుతున్నారు. అదేవిధంగా 52 ఎకరాల మెట్టభూములలో మెటల్ క్వారీస్ చేస్తున్నారు. కానీ వారు దేవస్థానానికి చెల్లించేది సంవత్సరానికి రు. 6000 మాత్రమే. లారీ లోడ్ కంకర రు.3000 అవుతుంది. క్వారీస్ లీజ్‌కు తీసుకున్న వ్యక్తులు వేల లారీల కంకర అమ్ముకుంటున్నారు. అంతేకాకుండా లీజుకు తీసుకున్న వ్యక్తులు , దేవస్థానం యాజమాన్యం, నిన్న మొన్నటివరకు ట్రస్ట్ బోర్డ్‌లో వున్న వ్యక్తులు అందరూ ఒకటే అనే విషయం వాస్తవం . బినామీ పేర్లతో ఈయొక్క భూములను స్వాధీనం చేసుకొని దాదాపు 20, 30 సంవత్సరాలుగా ఈ ఆస్థులను దోపిడీకి గురిచేస్తున్నారు. దేవస్థానం వారు దేవాలయ నైవేద్యాలకు కూడా నిధులు వెచ్చించలేని పరిస్థితులు వున్నాయి. బినామీ పేర్లలో కొందరు వ్యక్తులు దేవాలయ ఆస్థులను కైంకర్యం చేస్తున్నారు. దేవాలయంలోధూప, దీప, నైవేద్యాలకు డబ్బు లేదు. ట్రస్ట్ బోర్డ్ వారు ఈ డబ్బుతో విలాసవంతమైన జీవనం గడుపుతున్నారు. ఈ భూములను వెనక్కురాబట్టే ప్రయత్నం చేస్తారా? 15,20 సంవత్సరాలక్రితం వేలం వేస్తే పూర్తి డబ్బు యిప్పటికీ రాబట్టకపోతే ఎలా? దేవాలయ పరిధిలో వున్న కంకర క్వారీలకు లైసెన్స్‌లు మంజూరు చేశారు. ఏవిధంగా మంజూరుచేయడం జరిగింది? ఇంకా లీజులోనే వున్నాయా? వీటన్నింటి గురించి చర్చించవలసిన అవసరం వుంది. ఈ దేవస్థానానికి అనుబంధంగా కొండ్లపూడిలో కోదండరామస్వామి దేవస్థానం వుంది. అక్కడ వున్న 40, 50 ఎకరాల భూమిని వీరు గుత్తాధిపత్యంలో పెట్టుకొని , పేద గిరిజనులను కూడా ఆ భూములలోనికి ప్రవేశించనీయకుండా ఆభూములను దోపిడీకి గురి చేస్తున్నారు. ఈ విషయాలకు సంబంధించి సవివరమైన వివరణ యివ్వవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం . సత్యనారాయణరావు: అధ్యక్షా, మిత్రులు రామనారాయణరెడ్డిగారు చెప్పినట్లుగా యిది చాలా పెద్ద కుంభకోణంగా కనబడుతోంది. దీనివెనుక వున్న వ్యక్తులు సామాన్యులుగా కనబడడం లేదు. నేను వారితో అంగీకరిస్తున్నాను. నేను ఎంక్వయిరీ చేపడుతున్నాను. డిటెయిల్డ్ ఎంక్వయిరీ చేసి దీనికి బాధ్యులు ఎవరైనా, మా డిపార్ట్‌మెంట్‌తో సంబంధం వున్నప్పటికీ చర్య తీసుకుంటాను. దురదృష్టవశాత్తు అంతకుముందున్న కమిటీ చైర్మన్ యివన్నీ చేశారు. ఈ మధ్య ఆ కమిటీ లేదు. వెంటనే ట్రస్ట్ బోర్డ్‌ను అపాయింట్ చేయబోతున్నాను. ఐఎఎస్ ఆఫీసర్ ద్వారా ఎంక్వయిరీ చేయించి దీనికి బాధ్యులైన వారి మీద తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ యిస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, కొంత దేవాలయ భూమిని అమ్మడం జరిగింది. 15, 20 సంవత్సరాల క్రితం అమ్మగా 1/3వ వంతు ధనం పే చేసి, మిగతా ధనం కట్టడం లేదు. వారు డిఫాల్ట్ అయినారు. ఆ భూములను యిప్పటివరకు ఎందుకు వెనక్కి తీసుకోలేదు? వారి నుండి ఆర్ఆర్ యాక్ట్ క్రింద కౌలు వసూలు చేసే అవకాశం వుందా? లేదా ఆ భూమిని వెనక్కి తీసుకుంటారా? దేవస్థానానికి సంబంధించి రెండున్నర సంవత్సరాల క్రితం వాటర్ షెడ్ ఒకటి పెట్టారు. దేవస్థానపు భూముల్లో వాటర్ షెడ్ పెట్టి, ఇదే కమిటీకి రు. 30 లక్షలు అప్పచెబితే , వారు రు. 30 లక్షలు ఖర్చు చేశారు. ఈ విధంగా నిధుల దుర్వినియోగం జరుగుతోంది.

ఉ.10.20

వాటర్ షెడ్ కాని కట్టిన చెక్ డామ్స్ కాని పూడిక తీతలు కాని అన్నీ కూడ కంకరు క్వారీలలో ఖర్చు పెట్టారు. వాటిలో మట్టి, కంకరు, మెటల్ అమ్ముకుంటూ, వాటర్ షెడ్ డబ్బులు తీసుకువెళ్లి గుంటలు తవ్విన పరిస్థితి ఉంది. ఇంత పెద్దయెత్తున కుంబకోణం జరిగింది. ఈ కమిటీ సభ్యులు కాని ఇప్పటి వరకు యాజమాన్యంలో ఉన్న వ్యక్తులు కాని చాలా గొప్పవాళ్లు. గతంలో ఉన్న మంత్రులకు, ముఖ్యమంత్రులకు పేపర్ అడ్వర్టయిజ్‌మెంట్స్ వేయిస్తారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో ఉన్న మంత్రులు అడ్వర్టయిజ్‌మెంట్సు వేయిస్తారు. రేపు మంత్రిగారు మా జిల్లాకు వచ్చినా వారి పేరున అడ్వర్టయిజ్‌మెంట్ వేయించి, ఫోటో వేయిస్తారు. ఇంతటి గొప్ప వ్యక్తులు . క్షుణ్ణంగా మంచి అధికారులతో కమిటీ వేయించాలి. లక్ష్మీనర్సింహ స్వామి దేముడిని చాలా

మంది భయంతో పూజిస్తారు. లక్ష్మీ నర్సింహ స్వామి హిరణ్యకశ్యపుని చంపగలిగాడు కాని ఈ దోపిడి చేస్తున్న దొంగలను చంపలేక ఆయన వీళ్ల చేతులలో హతమయ్యే పరిస్థితి ఏర్పడింది. వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని పూర్తి స్థాయిలో కాపాడవలసిన అవసరం ఉంది. మా నియోజక వర్గంలో కోదండ రామ స్వామి దేవస్థానం ఉంది. దాని మీద కూడా పూర్తి స్థాయిలో విచారణ చేయాలి. కోదండ రామస్వామి దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. భూబకాసురులు దగ్గర నుండి విడుదల చేయించి, దూప, దీప నైవేద్యాలకు ఆ డబ్బు ఉపయోగపడేలా చేయాలని కోరుతున్నాను. దీని మీద క్రిమినల్ చర్య తీసుకోవాలని, దీనికి సంబంధించి పూర్తి సమాచారం అందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.సత్యనారాయణ రావుః అధ్యక్షా, ఇంతకుముందే చెప్పాను. ఐఎఎస్ ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేయించబోతున్నాను. వారు చెప్పినట్లుగా డీటెయిల్డ్ ఇన్ఫర్మేషన్ తీసుకొన్నాను. వారు చెప్పిన దానిలో వాస్తవము ఉంది. చాలా అన్యాయం జరిగింది. ఐఎఎస్ ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేయించినా, అవసరం అనుకుంటే రిపోర్టు వచ్చిన తరువాత సిబిఐతోకాని పోలీసు వారితో కాని విచారణ చేయించి క్రిమినల్ యాక్షన్ తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

## రైతులకు సహకార రుణాల ప్యాకేజీ

ప్రశ్న నెం .199(75)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (నందిగామ) – గౌరవనీయులైన సహకార శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ. ప్రభుత్వం సహకార రుణాల క్రింద రైతులకు ఇచ్చిన ప్యాకేజిని మరో రెండు సంవత్సరాలు పొడిగించిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఎంత మంది రైతులు ప్రయోజనం పొందుతారు, ఆ ప్రయోజనాల వివరాలేమిటి?

**సహకార శాఖామాత్యులు (శ్రీ కె. లక్ష్మీ నారాయణ)ః**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, ఖరీఫ్ సీజన్ మొదలైంది. సహకార రంగంలో ఇంతవరకు రుణాలు రీషెడ్యూల్ చేయడం కాని కొత్తగా రుణాలు ఇవ్వడంలో కాని చాలా అస్పష్టత ఉంది. గ్రామాలలో బ్యాంకులకు వెళితే మాకు ఎటువంటి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు పల్లెబాటలో రైతుల రుణాలు రీషెడ్యూల్ చేశామని చెబుతున్నా. సహకార రంగంలో ఈ సంవత్సరం పంట రుణాల లక్ష్యం ఎంత పెట్టుకున్నారు? నాబార్డును రీఫైనాన్సు చేయమని ఎంత డబ్బు అడిగారు? నాబార్డు నుండి గైడ్‌లైన్స్ వచ్చాయా? వస్తే క్రింద బ్యాంకులకు పంపారా? ప్రయివేటు బ్యాంకులు రీఫైనాన్సు, రీ షెడ్యూల్ చేస్తున్నాయి. సహకార రంగానికి వస్తే అస్పష్టంగా ఏమి చేసే పరిస్థితి లేదు. నిన్న ఒక్కరోజు పదిహేను మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 805 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. హెల్ప్‌లైన్ క్రింద ఒకతను ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు. మీరు విధించిన మారటోరియం అనే వరం శాపం అయింది. గ్రామాలలో రూపాయి అప్పు పుట్టని పరిస్థితి ఉంది. అమ్మ పెట్టనూ పెట్టదు, అడుక్కుతిన్నివదు అన్నట్టుగా ఉంది. రైతులకు విత్తనాలు, పురుగుమందులకు అప్పు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. మీరు ఆరు నెలలు ఇచ్చారు కాబట్టి మేము అప్పు ఇచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు పల్లెబాటలో బిజీగా ఉన్నారు. కాబట్టి నాబార్డు జిఎమ్‌తో కాని, ఛైర్మన్‌తో

కాని, ఎమ్‌డితో కాని వెంటనే మాట్లాడి ఈ రాష్ట్రంలో రైతాంగాన్ని కాపాడాలి. నా నియోజక వర్గంలో పత్తి విత్తనాలు మూడు సార్లు వేయవలసి వచ్చింది. వర్షం పడక వేసిన విత్తనాలు ఎలుకలు తిన్నాయి. మూడుసార్లు వేస్తే కోపరేటివ్ బ్యాంకుకు వెళితే ఒక్క రూపాయి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. పావలా వడ్డీకి ఇస్తామన్నారు. మేము అధికారంలోకి వస్తున్నాము, మీరు అప్పులు చేయవలసిన పని లేదు. మీ ఇంటికి తెచ్చి ఇస్తారు అని చెప్పారు. ఈ లక్ష్యం బ్యాంకర్ల సమావేశంలో లక్ష్యం రు.11 వేల కోట్లు. ఆరు శాతం వడ్డీ రాయితీ ఇస్తే రు.660 కోట్లు ఇవ్వవలసి ఉంది. బడ్జెట్‌లో దీనికోసం ఎంత పెట్టారు? పావలా వడ్డీకి ఎంత ఇస్తున్నారు? సహకార రంగంలో రుణాలు రీషెడ్యూల్ ఎప్పుడు చేస్తారు? ఎలా ఇస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.లక్ష్మీనారాయణః అధ్యక్షా, 2004-05 కి ఖరీఫ్‌కు రు.2200 కోట్లు ఎస్‌టీస్‌కు టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. ఎల్‌టిలకు రు.300కోట్లు టార్గెట్‌గా పెట్టుకున్నాము. మొన్న బడ్జెట్‌లో మాట్లాడుతూ చెప్పాను. గత సంవత్సరం కంటే ఎస్‌టిలకు 41 శాతం, ఎల్‌టిలకు 134 శాతం ఎక్కువ కేటాయించాము. డిస్‌బర్స్‌మెంట్ ఈ సంవత్సరం స్టార్ట్ కాలేదన్నారు. ఈ సంవత్సరం డిస్‌బర్స్‌మెంట్ ఎస్‌టిలకు రు.700 కోట్లు, ఎల్‌టిలకు రు.60కోట్లు స్టార్ట్ చేశాము. ఉమా మహేశ్వరరావు గారు దిగులు పడవలసిన అవసరం లేదు. పల్లెబాటలోకాని, మానిఫెస్టోలో కాని మా ముఖ్యమంత్రిగారు చె ప్పిన వాటికి సంబంధించి రైతుల పరంగా తీసుకోవలసిన చర్యలు మొత్తం తీసుకుంటారు. మాట్లాడితే తెలుగుదేశం వాళ్లు ముఖ్యమంత్రిగారు చేసిన బెనిఫిట్సు వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని చెప్పడానికి చూస్తున్నారు. ఆ విధంగా ఎక్స్‌పోజ్ చేస్తున్నారు. దాని వల్ల వారికి బెనిఫిట్ ఏమి ఉండదు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాపాన్ని ఇప్పుడు మోస్తున్నాము. పాపం చేశామని ఒప్పుకొని చెంపలు వేసుకుంటే ప్రజలు క్షమిస్తారు. లేదంటే ఈ సారి అసెంబ్లీలో ఆ 47 సీట్లు కూడా రావు. నిన్ననే ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేసి దీనికి సంబందించిన చర్యలలో 12 శాతం ఇంట్రస్ట్ ఉంది. దానిని 1 / 2 శాతం ఆప్కాబ్, 1 / 2 శాతం డిసిసిబి మార్జిన్‌లో తగ్గించుకొని, 1 శాతం గవర్నమెంట్ ఇచ్చేలా చర్యలు తీసుకున్నాము. 2004-05కి ఓవర్‌డ్యూస్ కట్టిన రైతులకు ఐదు శాతం వడ్డీకి రుణాలు ఇ చ్చేలా చర్యలు తీసుకున్నారు. ఆ విధంగా ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేయబోతున్నారని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

శ్రీ డి.ఉమా మహేశ్వరరావుః నాబార్డు నుండి మీకు ఏమైనా గైడ్‌లైన్స్ వచ్చాయా? రీ షెడ్యూల్ గురించి అడిగితే మీకు 47 సీట్లే వచ్చాయి. రేపు ఆ సీట్లు కూడా రావు అనడం ఏమిటి? మాకు ఆదేశాలు ఎలా ఇస్తున్నారో వారికి కూడా అలాగే ఆదేశాలు ఇవ్వండి. సహకార రంగంలో రీషెడ్యూల్ జరగడం లేదు. నాబార్డు నుండి గైడ్‌లైన్స్ వచ్చాయి. మీ పంట రుణాల లక్ష్యం ఎంత? పావలా వడ్డీకి ఇస్తున్నారా, లేదా? ఏదేదో చెబుతున్నారు.

ఉ.10.30

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : ఏదీ చెప్పలేదు. క్వశ్చన్‌కి రైతుల ఆత్మహత్యలకి సంబంధం లేదు. వారు స్ట్రెయిట్‌గా క్వశ్చన్ వేసి ఉంటే నేను కూడా స్ట్రెయిట్ గానే సమాధానం చెప్పి ఉండేవాడిని. మేము వచ్చేక 800 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని మాట్లాడుతున్నారు. ఈ రెండు నెలల్లో పంట పండిందీ లేదు, చేతికి వచ్చిందీ లేదు, అమ్ముకున్నదీ లేదు. We have taken up NABARD instructions. దాని మీద ఇష్యూ పెండింగ్ ఉంది. ఫాలోఅప్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. కరువు మండలాల్లో రీషెడ్యూల్‌మెంట్ జరుగుతోంది. నాన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో కూడా దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి ఫైనాన్స్ మినిస్టరు గారితో మాట్లాడేరు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, నాబార్డు జూన్ 29వ తేదీన గైడ్‌లైన్సు పంపించింది. ఇంతవరకూ మీరు జిల్లాలకు ఎందుకు పంపించలేదు? నెల రోజులైంది. ఫైనాన్సు డిపార్టుమెంటులో నెల రోజులు పెట్టుకు కూర్చున్నారు. ఇప్పుడు

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది. ఒక్క రూపాయి దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో మీరు రైతులను ఆదుకోవలసిన అవసరం లేదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఏదైతే గౌరవ సభ్యులు చెప్పారో అది పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము.

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఉమామహేశ్వరరావు గారూ, మీరు లెటర్ కాపీ నాకు పంపించారు. I have received a copy of it. I will forward it to the Government for necessary action. మీరు కూర్చోండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గొడవ చేయాల్సిన పని లేదు. NABARD has issued instructions for re-schedulement of loans. నేను ముందే చెప్పాను.

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. I have called Umamaheswara Rao Garu to speak.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, బైట అప్పులు దొరకడం లేదు. ఇది వాస్తవం. బ్యాంకులు సహకార రంగంలో ఒక్కరూపాయి రీషెడ్యూల్ చేయలేదు. రైతాంగం ఆవేదనతో, చాలా ఇబ్బందులలోఉన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి గారు పల్లెబాటలో బిజీగా ఉండే బదులు నాబార్డు ఛైర్మన్‌తోను, ఆర్థిక మంత్రి గారితోను మాట్లాడి వెంటనే రీషెడ్యూల్‌మెంట్ వచ్చే విధంగా రైతాంగానికి అప్పులు దొరికే విధంగా ప్రయత్నం చేయమని చెబుతున్నాను. దయచేసి ఆ పని చేయమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఇదే హౌసులో చాలాసార్లు చెప్పాను. ముఖ్యమంత్రి గారి ఫస్టు విజిట్‌లోనే ఢిల్లీ వెళ్లినపుడు నాబార్డు ఛైర్మన్ తో మాట్లాడి, ఢిల్లీ వెళ్లి ఫైనాన్సు మినిస్టరు గారితో మాట్లాడేరు. ఢిల్లీ వెళ్లడానికి ముందే నాబార్డు ఛైర్మన్ తో మాట్లాడేరు. నాబార్డు నుంచి వచ్చిన ఇన్‌స్ట్రక్షన్సు ఇంకా ఫాలో అప్ చేస్తున్నారు. నిన్న ముఖ్యమంత్రి గారు ఫైనాన్సు మినిస్టరు గారిని ఫోనులో ఇక్కడ నుంచే సంప్రదించారు. ముఖ్యమంత్రి గారు పల్లెబాటలో తిరిగినా, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, రైతుల ఇబ్బందులను కూడా రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేస్తున్నారు. పల్లెబాటలో తిరుగుతున్నా అది రాష్ట్ర ప్రజల కోసమేనని చెబుతూ, మీలాగా హెలికాప్టర్లలో తిరిగి ఎవరూ టైము వేస్టు చేయడం లేదు.

(అంతరాయం)

MR.SPEAKER: Please take your seats. I have received the paper. I will pass it on to the Government. మీరు అడిగేరు వారు చెబుతున్నారు. కూర్చోండి. ఉమామహేశ్వర రావు గారు అడిగిన దానికి వారు జవాబు చెబుతున్నారు. వారి వద్దనున్న సమాచారం వారు చెబుతున్నారు. ఒక్క నిమిషం కూర్చోండి. I called Uma Maheswara Rao.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, జూన్ 29న నాబార్డు గైడ్‌లైన్సు పంపించింది స్పష్టంగా. దాని మీద జిల్లాలకు సమాచారం ఎందుకు పంపించలేదు? ఎందుకు ఆర్డర్సు ఇవ్వలేదు? ఎందుకు రీషెడ్యూలు చేయలేదు? రైతాంగాన్ని ఎందుకు కాపాడలేదు? ముఖ్యమంత్రి గారు సభలోనే ఉన్నారు. స్పష్టంగా వారిని చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : వీళ్లకి బాగా అలవాటు. చేతిలో కాగితం పట్టుకుని, గాలిపోగు చేసుకుని .. ఏంటది? అధ్యక్షా, నాబార్డు వారు రాసినది రూ.1130 కోట్లు రొటీన్‌గా పంపించేదే పంపించింది. మిగతా రూ.500 కోట్ల కోసం సి.జి.ఎం. ఇక్కడ నుంచి బాంబేకి రికమెండ్ చేశారు. We are waiting for it. అంతే తప్ప నాబార్డు నుంచి వచ్చిన గైడ్‌లైన్సు ఈ ప్రభుత్వం వద్ద పెట్టుకుని రైతులకు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వలేదనడం సరి కాదు. డిస్‌బర్స్‌మెంటు స్టార్టు కాలేదన్నారు. ఆల్‌రెడీ జిల్లాలకు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. ఆల్‌రెడీ డిస్‌బర్స్‌మెంటు ఎస్‌టి రూ.700 కోట్లు, ఎల్‌టి రూ.60 కోట్లు జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది సింగిల్ సప్లిమెంటరీ. వారికి తగినంత టైము ఇచ్చాను. ఉమా మహేశ్వరరావు గారు నాకు డాక్యుమెంటు పంపించారు. I will forward it to the Government.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : వాళ్లు మాకు పంపించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్‌గా పంపించేదే. జిల్లాలలో డిస్‌బర్స్‌మెంటు జరిగింది. రీషెడ్యూల్‌మెంట్ మాత్రం కాదు.

MR.SPEAKER: The Government has replied.. క్వశ్చన్ వేశారు. సింగిల్ సప్లిమెంటరీ. మెంబర్ అడిగేరు.వారు లెటర్ నాకు పంపించారు. గవర్నమెంట్ రిప్లయి ఇచ్చింది. వారి వద్ద నున్న సమాచారం పంపించారు. I am sorry. డాక్యుమెంటు ఉందన్నారు.

డా.ఎన్. జనార్దనరెడ్డి : ప్రొటెస్టు చేస్తాం అధ్యక్షా.

MR.SPEAKER: If you want to protest, you do it. What is this?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : దేని మీద ప్రొటెస్టు చేస్తారు? నాకు అర్థం కావడం లేదు. Let me clarify. 2004-05 సంవత్సరానికి సంబంధించిన ఋణాలకు వడ్డీ గురించి ముఖ్యమంత్రి గారు ఈ రోజు ప్రకటించబోతున్నారు. దానికి భయం వేసి ఇంత గొడవ చేస్తే చేసుకోండి. అది వద్దని ప్రొటెస్టా? దేని మీద ప్రొటెస్టు? వడ్డీ రాయితీ ప్రకటించబోతున్నారు 2004-05వ సంవత్సరానికి. 12 శాతంనుంచి 1 శాతం కోఆపరేటివ్ సెక్టారు, ఒక శాతం గవర్నమెంటు భరించి, 7 శాతం రిలీఫ్ ఇచ్చి 5 శాతం ఎనౌన్సు చేయబోతున్నారు.

ఉ 10 . 40

2004-005 సంవత్సరానికి 5 శాతం వడ్డీ రుణాలపై ఇవ్వడానికి ఎనౌన్స్ చేయబోతున్నారు . దీనిమీద మీరు ప్రొటెస్ట్ చేయబోతున్నారా ? మీరు ఇంతకాలం రైతులకు మంచి చేయలేదు . మమ్ములను కూడా చేయవద్దు అని ఆపుతున్నారా ? మీరు ఎంత ఆపాలని చూసినా రైతుల మీద మా ముఖ్యమంత్రిగారు చాలా డిటర్మిండ్ గా ఉన్నారు . దీనిమీద ప్రొటెస్ట్ చేయాలని అనుకుంటే చేయండి .

మిస్టర్ స్పీకర్ ః ఇది సింగిల్ సప్లిమెంటరీతో ఉంది . మీరు కూర్చుంటే నేను చెబుతాను . ఒక్క నిముషం . సింగిల్ సప్లిమెంటరీ అని అడిగారు . గవర్నమెంట్ నుండి జవాబు వచ్చింది .

శ్రీ డి నరేంద్రకుమార్ (పొన్నూరు)ః సార్ ఇది కేవలం కాగితం . దీనిని లెటరు అంటారా ?

మిస్టర్ స్పీకర్ : నేను మాట్లాడిన తరువాత మీరు చెప్పండి. Please take your seat. You are not allowed. It is single supplementaries' time. Nothing will go on record. If you want to behave like this, you behave. మీరు అడిగేది అడిగారు . If you want to protest you have a right to protest. Devender Goud Garu, you can protest.

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మాకేమీ ప్రొటెస్ట్ చేయాలని కాదు . దీనికి సొల్యూషన్ కావాలి . మంత్రిగారు ప్రాపర్‌గా సమాధానం చెప్పాలి . మా ఆందోళన గ్రామాలలో రు 11 వేల కోట్ల కు ఈ సంవత్సరం క్రెడిట్ ప్లాన్ తయారు చేశారు . ఈ రు 11 వేల కోట్లు అవసరం అని అంగీకరించి, బ్యాంకర్లు ఒప్పుకున్న తరువాత ఈనాడు గ్రామాలలో ఎవరికీ అప్పు పుట్టడం లేదు . మీరు తీసుకుని వచ్చిన యాక్ట్ ఫలితంగా గ్రామాలలో ప్రైవేటు వారి దగ్గర అప్పు పుట్టడం లేదు . ఫెర్టిలైజర్ షాపులలో ఏమీ దొరకని పరిస్థితి చేశారు . ఆల్టర్నేటివ్ చూడకుండా మీరు చేసిన కార్యక్రమానికి రు 25 వేల కోట్ల నుండి రు 30 వేల కోట్ల వరకు అవసరం ఉంటే, రు 11 వేల కోట్ల వరకు క్రెడిట్ ప్లాన్ తయారుచేశారు . ఇంతవరకు ఎవరిదగ్గర కూడా బ్యాంకుల ద్వారాగానీ కోపరేటివ్ సెక్టారు ద్వారాగానీ రైతాంగానికి అప్పు పుట్టడంలేదు . దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ? మీరు నాబార్డ్ ఇచ్చిన గైడ్‌లైన్స్ క్రిందివరకు తీసుకుని పోకుండా , అమలుచేయడంలో ఏ మాత్రం సీరియస్‌నెస్ చూపించడంలేదు . ముఖమంత్రిగారి తరఫున 5 శాతం ప్రకటన చేయిస్తామని అంటే, మేము కూడా ఇచ్చాము . ఇది కొత్తదేమీ కాదు . ఇవ్వడానికి మాకు అభ్యంతం లేదు . ఇవ్వాల్సిన అవసరం ఉంది . మూడు శాతం, పావలా వడ్డీకి ఇస్తామని అన్నారు . దానిని వ్యతిరేకించడంలేదు. You must do it. గ్రామాలలో అప్పులు పుట్టనిదానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? ఏ బ్యాంకుల ద్వారా ఏ జిల్లాల్లో ఎన్ని అప్పులు ఇచ్చారు ? సభకు చెప్పాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : దేవందర్ గౌడ్‌గారు విన్నారో లేదో నాకు తెలియదు గానీ ఈ రోజు 2004-2005 కు రు 2002 కోట షార్ట్‌టెరం గాను, రు 300 కోట్లు లాంగ్ టెరం గాను టార్గెట్ పెట్టుకున్నాము . దానికి సంబంధించి ఇప్పటికి షార్ట్ టెరం రు 700 కోట్లు, లాంగ్ టెరం రు 60 కోట్లు జిల్లాల్లో డిసర్స్‌మెంట్ జరుగుతోంది . శ్రీకాకుళం జిల్లాలో రు 1129 లక్షలు, విజయనగరం జిల్లాలో రు 375 లక్షలు, విశాఖపట్టణంలో రు 3340 లక్షలు, కాకినాడ లో రు 9386 . 24 లక్షలు ...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీకు వినాలని లేదు .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : దేవేందర్ గౌడ్‌గారు అడిగినట్లు ........

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారూ, మీరు కూర్చోండి . ఇస్యూ క్లోజ్ అయింది .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రొటెస్ట్ చేశారు . మీరు నిరసన తెలిపిన తరువాత ఇస్యూ క్లోజ్ అయింది . ఎనిసార్లు దీనిపై మాట్లాడుతారు ? Government has replied. Now the issue is closed. మీరు చెప్పేది చెప్పారు . గవర్నమెంట్ రిప్లయి చేసింది . Devender Goud Garu, you registered your protest. It is over now. మీ ఇద్దరిలో ఎవరు ప్రొటెస్ట్

చెప్పాలంటే దేవేందర్ గౌడ్‌గారికి ఇచ్చాను . You are given mike to protest. నిరసన చెప్పడానికి ఇచ్చాను . మీరు చెప్పేది చెప్పారు . Government's reaction has come. Whatever they wanted to say, they have said. జనార్ధన రెడ్డిగారు ప్రొటెస్ట్ చేస్తామని అన్నారు . I have to set the record straight. మీకు అవకాశం ఇమ్మని అంటే ఇచ్చాను . ప్రొటెస్ట్‌కు సమాధానం ఉండదు. You should understand it. అందుకనే నేను కూర్చోబెట్టాను . You also have to understand certain practices. మీరు ప్రొటెస్ట్ చెప్పిన తరువాత ఇష్యూ క్లోజ్ అయింది . నిరసన తెలిపే పద్ధతి కూడా మీకు చెప్పాలంటే ఎట్లా ? The issue is closed. I am sorry. What is that you want to say now? మీరు ప్రొటెస్ట్ కావాలంటే మైక్ ఇచ్చాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మేము ప్రొటెస్ట్ చెప్పలేదు అధ్యక్షా .

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్‌గారూ, మీరు ప్రొటెస్ట్ చేస్తామని అంటే మైక్ ఇచ్చాను . సింగిల్ సప్లిమెంటరీ. మీరు అర్థం చేసుకోవాలి . మీరు ఆల్‌రడీ ప్రొటెస్ట్ చేశారు . మళ్లీ ఇంకొకసారి ప్రొటెస్ట్ చేస్తారా?

శ్రీ టి దేవేందర్ గౌడ్ : నిజంగా ఆందోళనగా ఉంది . ఈ హౌస్‌లో ప్రొటెస్ట్ చేయడానికి కూడా...

MR. SPEAKER: I am sorry. I have to set the record straight. Please take your seats now. నేను చెబుతున్నాను . నేను చెబుతాను మీరు కూర్చోండి ప్లీజ్ . జనార్ధన రెడ్డిగారు మీ నిర్ణయం తెలుపుతామని అన్నారు . మీరు వినండి . ఒక్క నిముషం . నిరసన తెలుపడానికి మీరు ఇద్దరు డెప్యూటీ లీడర్లు వున్నారు . ఇద్దరిలో దేవేందర్ గౌడ్‌గారికి అవకాశం ఇచ్చాను . మీరు సింగిల్ సప్లిమెంటరీలో వున్నారు . ఉమా మహేశ్వర రావుగారు నాలుగుసార్లు అడిగినా అవకాశం ఇచ్చాను . రిప్లయి మీకు అనుకూలంగా లేకపోతే, మీరు సంతృప్తిపడే విధంగా రిప్లయి రాకపోతే దానికి నిరసన తెలిపే అవకాశం మీకు ఇచ్చాను . మీరు ప్రొటెస్ట్ అడిగితే దేవేందర్ గౌడ్‌గారికి ఇచ్చాను . మీరు చెప్పేది చెప్పి నిరసన తెలిపారు . నిరసన తెలిపిన తరువాత ప్రభుత్వం నుండి జవాబు రాదు . మంత్రిగారు జవాబు చెపుతాను అనేదానికి వీలుపడదు . ఒకసారి ప్రొటెస్ట్ చేసిన తరువాత ఇష్యూ క్లోజ్ అవుతుంది . You have to understand this. ఒకసారి నిరసన అయిన తరువాత మళ్లీ మళ్లీ రాదు . మీ ఇన్ఫర్మేషన్ కొరకు ఇంత వివరంగా చెప్పాను, అవసరం ఉంది కాబట్టి చెప్పాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మా అభిప్రాయం ఒకసారి మీరు వినాలి . మీ ఛైర్‌కు మేము ఏమన్నా చెప్పుకోవాలి . మేము సరైన రిప్లయి రానప్పుడు ప్రొటెస్ట్ చేద్దామని లేచాను . ప్రొటెస్ట్ చేసినపుడు మంత్రిగారు రెస్పాండ్ అయ్యారు . సరైన సమాధానం దొరికితే కామ్‌గా ఉందామని మా ఉద్దేశ్యం . కానీ సరైన రిప్లయి రాలేదు . సెకండ్ టైం ప్రొటెస్ట్ చేద్దామని ఆలోచిస్తే, మాకు మైక్ ఇవ్వడానికి ఇంతసేపు అయితే మా పరిస్థితి ఏమిటి ఈ హౌస్‌లో ? అపోజిషన్‌కు ప్రొటెస్ట్ చేయడానికి మైక్ ఇవ్వడానికి కూడా ఇంతసేపు కొట్లాడాలా సార్ ?

ఉ.10.50

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మీరు అవకాశం ఇస్తేనే నేను మాట్లాడతాను. లేకపోతే బయటకు పోయి మేము చెప్పుకునేది అక్కడే చెప్పుకుంటాము.

MR. SPEAKER: PLease listen to me.  One minute please.  నేను మళ్లీ మరొకసారి చెబుతాను.  మీకు అవకాశం వస్తుంది. Definitely you are entitled. మీరు ప్రొటెస్ట్ చేసిన తరువాత, the isue is closed.  I am not stopping anybody.  మీరు ఏ పద్ధతులలో మీ నిరసన తెలుపాలన్నా, మీరు తెలుపవచ్చు. When once the protest is registered, the subject cannot be re-opened again.  That is what I wanted to convey to you.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :  అధ్యక్షా, మీరు ఒకసారి రికార్డ్స్ చూడండి.  నేను లేస్తూనే  అన్నాను మేము ప్రొటెస్ట్ చేద్దామని కాదు, మాకు ప్రాపర్ రిప్లయ్ రాలేదని చెప్పాను.  ప్రాపర్ రిప్లయ్ చెప్పడానికి వారు ప్రయత్నం చేసారు.  మేము దాంతో శాటిస్ఫై కాలేదు.  తరువాత మేము ప్రొటెస్ట్ చేస్తామని చెప్పాను.

మా యొక్క ఉద్దేశ్యం, రాష్ట్రంలో రైతాంగానికి ఎక్కడా కూడా అప్పు పుట్టడం లేదు.  ప్రభుత్వం యొక్క తొందరపాటు చర్యలు అనుకోండి, లేకపోతే సరియైన అవగాహన లేకుండా కొన్ని కార్యక్రమాలను తీసుకోవడం వల్ల రాష్ట్రంలో రైతాంగానికి ప్రైవేటుగా పుట్టే  అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడింది.  దాంతో రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో ఎక్కడా కూడా వారికి కావలసిన అప్పులు దొరకని పరిస్థితి వచ్చింది.  కనీసం బ్యాంకుల పరిస్థితిని చూసినట్లయితే, రు.11000 కోట్ల క్రెడిట్ ప్లాన్‌ను తయారు చేసారు.

ఇప్పుడే మినిస్టర్ గారు చెప్పారు, కోపరేటివ్ రంగంలో 2000 కోట్ల మేరకు అప్పులు ఇవ్వాలని నిర్ణయించినట్లు, అందులో రు.700 కోట్లు ఇచ్చామని జిల్లాల వారీగా మొత్తాలను చెబుతున్నారు.  మా ఉద్దేశ్యంలో మీరు చెప్పిన రు.700 కోట్లు కేవలం బుక్ ఎడ్జస్ట్‌మెంట్స్ చేస్తున్నవే, మీరు కావాలంటే, మీ అధికారులను కనుక్కోండి.  అవి కేవలం  బుక్ ఎడ్జస్ట్‌మెంట్స్ మాత్రమే.  రైతులకు ఇచ్చినట్లుగా చూపించి, మళ్లీ కట్టివేసినట్లుగా చూపిస్తున్నారు తప్ప, మీరు రైతాంగానికి చెప్పిన విధంగా చేయడం లేదు.

నాబార్డ్ వారి గైడ్‌లైన్స్‌ను ఈ ప్రభుత్వం క్రిందిస్థాయికి పంపలేదు, నిర్లక్ష్యంగా పని చేస్తున్నారు.  రైతాంగాన్ని వారి మానాన వారిని ఒదిలిపెట్టారు.  ఈనాడు మీరు  రిబేటు ప్రకటన చేస్తామని చెబుతున్నది మేము ఏనాడో ఇచ్చిన రిబేటే.  మీరు చెబుతున్న పావలా వడ్డీకే రుణాలు ఇంత వరకూ ఎవరికీ దొరకలేదు.  అప్పులు దొరకని కారణంగా ప్రభుత్వం రైతాంగానికి ఏమీ చేయకుండా నిస్సహాయ స్థితిలో వున్నందుకు మేము తీవ్రమైన ప్రొటెస్ట్‌ను చేస్తూ, మా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తోంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :  అధ్యక్షా, గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని పాలించిన తెలుగుదేశం ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసి, రైతులను పట్టించుకోక పోవడంవల్ల, రైతులు గత 5 సంవత్సరాలుగా కరువు పీడిత ప్రాంతాలలో కరువుతో పీడించబడడం జరుగుతోంది.  రైతులను పట్టించుకోకుండా గాలికి వదిలేసి గాలిలో తిరిగి, కబుర్లు చెబుతూ, ప్రచార ముసుగులో ఈ రాష్ట్రాన్ని దోపిడీ వ్యవస్థ క్రింద నడిపిన పెద్ద మనుషులు, సహకార వ్యవస్థకు గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎన్నికలు జరపకుండా సర్వ నాశనం చేసి, వున్న బాడీస్ వారే ఎవరికి ఎంత అందితే అంతా తినమని వదిలేసి, ఈ రోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా రైతుల గురించి మొసలి కన్నీరు కారుస్తున్నారంటే అది చాలా దురదృష్టకరం, అంత కంటే దురదృష్టకరమైంది ఏమీ లేదు.

ఎందుకంటే ప్రజలు చూస్తున్నారు, లైవ్ టెలికాస్ట్ వుంది.  సహకార వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని, దానిని మూసివేయాలనే ఉద్దేశ్యంతో నడిపిన పెద్ద మనుషులు వారు.  నేను ఈ అసెంబ్లీలోనే చాలా సార్లు చెప్పాను.  సహకార వ్యవస్థ

పూర్తిగా అవినీతిలో కూరుకుపోయి, నిర్వీర్యమైపోయిన పరిస్థితులలో రైతుకు ఏదైతే సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు మొట్టమొదట నుంచీ రైతును ఆదుకోవాలని చూస్తున్నారో, దాంట్లో భాగంగా అనేక రకాలైన చర్యలను తీసుకున్నారు. రాష్ట్ర పరిధిలో వుండే ప్రైవేటు రుణాల బారి నుండి రైతాంగాన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతోనే మారటోరియాన్ని ప్రకటించడం జరిగింది.

ఈ రోజు వారు ఏదైతే చేయలేకపోయారో, అది ముఖ్యమంత్రిగారు చేస్తున్నారనే అక్కసుతో, మీరు తీసుకున్న నిర్ణయం తప్పుడు నిర్ణయమని నిరూపించడానికి, ఈ అసెంబ్లీలో పదే పదే రైతుకు చేసిన మంచితనాన్ని చెడ్డ క్రింద చూపించడానికి, ఒక అబద్ధాన్ని పది సార్లు చెబితే అది నిజమవుతుందనే పద్ధతిలో ఈ రకంగా తెలుగుదేశం వారు మాట్లాడడాన్ని ప్రజలు హర్షించరు.

నేను ఇందాక అదే చెప్పాను, వారు వున్నపుడు కూడా అదే చెప్పాను. మీరు రాష్ట్ర రైతాంగాన్ని గురించి మొసలి కన్నీరు కారుస్తూ అబద్ధాలు చెబుతూ, ఆ అబద్ధాలను ప్రజలచేత నమ్మించాలని ప్రయత్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు, తాను చేసిన వాగ్దానాలకు కట్టుబడి వుండి, 5 శాతం వడ్డీకే రుణాలను ఇవ్వడానికి ప్రకటించబోతున్న విషయాన్ని తట్టుకోలేక, ఆపుకోలేక, ఎలక్షన్స్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పిన కమిట్‌మెంట్స్ అన్నిటినీ చేస్తున్నారు కాబట్టి, దానిని చేయనీయకుండా వుండడానికి వారు చేస్తున్న ప్రయత్నం నిలబడదు.

ఏ ఉద్దేశ్యంతో రైతును రక్షించాలని, చితికిపోయిన రైతు గుండెకు బలాన్ని, ధైర్యాన్ని ఇచ్చి, వారిని ముందుకు తీసుకువెళ్లాలని, ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని, రైతును కాపాడడానికి మా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పడం జరిగిందో, దానికి మా ప్రభుత్వం కట్టుబడి వుందని మరొకసారి ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. రైతులు మమ్మల్ని నమ్మారు. మిమ్మల్ని నమ్మలేదు. నేను ఇందాకనే చెప్పాను. మీరు చేసిన తప్పులకు చెంపలు వేసుకుని ఒప్పుకోవాలి. అటువంటి తప్పులు మళ్లీ జరగకుండా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే మా ప్రభుత్వ ప్రయత్నాలలో పూర్తిగా సహకరించమని నేను అందరినీ మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

## స్కాలర్ షిప్పుల పెంపుదల

ప్రశ్న నెం.200(621)

శ్రీ దేవినేని రాజశేఖర్ – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) ధరలలో పెరుగుదలకు అనుగుణంగా ఎస్.సి./ఎస్.టి./.ఇ.బి.సి. స్కాలర్‌షిప్‌లను పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా ?

బి) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి ?

**గౌ. సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ )ః**

ఎ) లేదండీ

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, నాన్ లోకల్ ఎస్.సి./ఎస్.టి./విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రు.200, డిగ్రీ విద్యార్థులకు రు.250, పి.జి. విద్యార్థులకు రు.400 ఇస్తున్నారు. అదే విధంగా ఇ.బి.సి. విద్యార్థులకు రు.150 ఇస్తున్నారు. అయితే ఈ రేట్లు పెరిగిన ధరలకు ఏ మాత్రమూ అందుబాటులో లేకుండా వున్నాయి కాబట్టి దీనిని పెంచవలసిన అవసరం వుంది.

అ దే కాకుండా గత సంవత్సరం విద్యార్థులకు ఇంత వరకూ పేమెంట్స్ ఇవ్వలేదు. అసలు ఎంతమందికి ఇవ్వాల్సి వుందో చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. అంతేకాదు, గత సంవత్సరం నుంచీ లోకల్‌గా వున్న వారికి ఇచ్చే రు.175, రు.200 స్కాలర్‌షిప్‌లను ఆపివేసారు. దానిని కూడా పునరుద్ధరించి ఎస్.సి./ఎస్.టి./ఇ.బి.సి./బి.సి. విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేసి, ఈ సమాజంలో వారిని బాధ్యులైన పౌరులుగా తీర్చి దిద్దాల్సిన అవసరం వుంది. వారిలో మెరిట్ స్టూడెంట్స్‌కు మెరిట్ స్కాలర్‌షిప్‌లను ప్రవేశపెట్టే ఆలోచన వుందా అని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, ప్రభుత్వ అటాచ్డ్ హాస్టల్ విద్యార్థులకు – ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., పి.జి., పిహెచ్.డి.లు చేసే విద్యార్థులకు నెలకు రు.525 చొప్పున ఇస్తున్నాము. డిగ్రీ చేసే విద్యార్థులకు రు.400, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ., ఒకేషనల్ కోర్సెస్ చేసే చేసే విద్యార్థులకు రు.400, ఇస్తున్నాము. డే స్కాలర్స్‌గా వుండే ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., పి.జి., పిహెచ్.డి.లు చేసే విద్యార్థులకు నెలకు రు.240, డిగ్రీ వారికి 150, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ. వారికి రు.115 ఇస్తున్నాము.

ఈ సంవత్సరమే కేంద్ర ప్రభుత్వం వారు కొత్త రేట్లను గురించి తెలుపుతూ మనకు లేఖ పంపడం జరిగింది. ఆ ప్రకారంగా ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ., ఎం.ఫిల్. ఎం.సి.ఎ.,చేసే విద్యార్థులకు రు.740, పి.జి., పిహెచ్.డి.లు చేసే విద్యార్థులకు రు.510, డిగ్రీ చేసే వారికి రు.355, ఇంటర్మీడియట్ చదివే వారికి 235, చొప్పున అందులో పేర్కొనడం జరిగింది. డే స్కాలర్స్‌కు రు.330, ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ., ఎం.ఫిల్. ఎం.సి.ఎ.,చేసే విద్యార్థులకు రు.330, డిగ్రీ వారికి రు.185, ఒకేషనల్ విద్యార్థులకు రు.140 చొప్పున ఇస్తున్నట్లుగా పేర్కొనడం జరిగింది. అంటే, ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ., ఎం.ఫిల్. ఎం.సి.ఎ.,చేసే విద్యార్థులకు తప్ప ఈసారి మిగతా వారికి ఎవరికీ పెరగలేదు. మిగతా వారికి గతంలో మనమే ఎక్కువగా ఇస్తున్నాము.

వాటిని ఏ విధంగా చేయాలి, పెంచాలా లేదా అనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది, దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇక, ఎంతమంది విద్యార్థులకు ఇస్తున్నారు, ఏమి ఇచ్చారని అడిగారు, లాస్ట్ ఇయర్ ఫాక్ట్స్ చెబుతాను. మన రాష్ట్రంలో మొత్తం 4139 కాలేజీలలో ఈ ఎస్.సి./ఎస్.టి. విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను ఇస్తున్నాము. 4139 కాలేజీలలో, 23 జిల్లాలలో 2,76,880 మందికి స్కాలర్‌షిప్‌లను ఇస్తున్నాము.

ఉ.11.00

దీనికి గత సంవత్సరం లెక్కల ప్రకారంగా రు.237 కోట్ల పైన ఖర్చు అయింది. గత ప్రభుత్వం బడ్జెట్‌లో రు.158 కోట్లు మాత్రమే పెట్టారు. ఆ తరువాత రు.175 కోట్లకు రిలీజు చేసింది. వ్యత్యాసం రు.61 కోట్లు. గత సంవత్సరం బకాయి చెల్లించవలసిన అవసరం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వం బడ్జెట్‌లో రు.65 కోట్లు ఎక్కువ పెట్టడం జరిగింది. గత

సంవత్సరం రు.158 కోట్లు బడ్జెట్‌లో పెడితే ఈ సంవత్సరం రు.223 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. దీనికి వ్యత్యాసం రు.11 కోట్లు ఉంది. గత సంవత్సరం బకాయిలు ఇవ్వడానికి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రు.39 కోట్లు రిలీజు చేయడం జరిగింది. ఇంకా రు.25 కోట్లు రిలీజు చేయవలసిన అవసరం ఉంది. త్వరలోనే అంటే ఈ నెలాఖరువరకూ అది కూడా రిలీజు చేసి వారందరికి స్కాలర్‌షిప్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎస్.సి విద్యార్థులకు పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్స్ అన్నీ ఇవ్వాలి. వారికి ఇన్‌టైమ్‌లోఇవ్వాలి. దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ దేవినేని రాజశేఖర్ః ఇంతకు ముందు లోకల్ వారికి ఇచ్చేవారు. గత సంవత్సరం ఇవ్వవలసింది ఇంతవరకూ ఇవ్వలేదు. దానిని పునరుద్ధరిస్తారా? వారిలో మెరిట్ వారికి ఈ మెరిట్ స్కాలర్‌షిప్స్ ఇంట్రడ్యూజ్ చేసి వారిని ఆదుకుంటారా, ఈ రెండిటికి సమాధానాలు చెప్పాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని గౌరవసభ్యులు కోరుతున్నారు. అది పరిశీలిస్తాము. లోకల్ విద్యార్థుల గురించి అడిగారు. అది కూడా పరిశీలిస్తాము.

## పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి

ప్రశ్న నెంః 25(170)

సర్వశ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, పాలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఎం. వెంకట రమణ – గౌ.న భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారాః

ఎ) రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానకి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఏ.పి.ఐ.ఐ.సి.ని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?
బి) అయితే, అభివృద్ధి చేసిన ప్రాంతాలు ఎన్ని, స్థాపించిన పరిశ్రమలు ఎన్ని?
సి) నెల్లూరులో పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

**భారీ పరిశ్రమల శాఖామాత్యులు ( శ్రీ బి. సత్యనారాయణ ):**

ఎ) అవునండి
బి) 1. అభివృద్ధి చెందిన ప్రాంతాలు – 264
2. స్థాపించిన పరిశ్రమలు – 12,701
సి) అవునండి

దొరవారి సత్రంలో 14.45 ఎకరాల విస్తీర్ణంలో లెదర్ పార్కును అభివృద్ధి పరచాలని ప్రతిపాదించడం జరిగింది. కృష్ణపట్నంలోనూ, దాని చుట్టు ప్రక్కల 1,329.43 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన

ఉన్నది కృష్ణపట్నంలో 148.89 ఎకరాల భూమి కేటాయింపు కోసం మెస్సర్సు చెమ్‌ప్లాస్ట్ క్లోరో కెమికల్స్ లిమిటెడ్ చేసిన ప్రతిపాదన ప్రాసెస్‌లో ఉన్నది. నెల్లూరులోని ఆటోనగరును విస్తరింప చేయడానికి డిమాండు మదింపు అధ్యయనం పురోగతిలో ఉన్నది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: మిగతాది వారు చెబుతారు. ఒక విషయం తమ ద్వారా మంత్రిగారికి తెలియచేయాలని కోరుతున్నాను. మెస్సర్సు చెమ్‌ప్లాస్ట్ క్లోరో కెమికల్స్ లిమిటెడ్, పేరు చదువుతుంటే నోరు తిరగడం లేదు. ఈ ఫ్యాక్టరీ వాస్తవంగా తమిళనాడుకి శాంక్షన్ అయింది. వారి అదృష్టమో, మా దురదృష్టమో ఇది మా ప్రాంతానికి వచ్చింది. దీనిని పెట్టవద్దు. ప్రజాభిప్రాయాన్ని అక్కడ బహిరంగంగా తీసుకోవడం జరిగింది. అన్ని పార్టీలు అక్కడ ఉన్న రైతులందరూ ఈ ఫ్యాక్టరీ ఇక్కడ పెట్టవద్దనే నిర్ణయానికి వచ్చి దీనిని వద్దన్నారు. కేవలం ఈ ఫ్యాక్టరీ వస్తుందంటే, చుట్టుప్రక్కల గ్రామాలలో అక్కడుండే భూముల విలువ, నిరుద్యోగ భృతి అన్నీ పెరుగుతాయనే ఆశతో ప్రజానీకం ఉంటారు. పర్యావరణం, వైద్య నిపుణులు అందరి రిపోర్ట్స్ ఆధారంగా దాదాపు ఈ ఫ్యాక్టరీ ఉండే చుట్టుప్రక్కల 50 కి.మీ. వాతావరణం కలుషితమవుతుంది. దాని తరువాత భూమి ఎందుకూ పనికి రాకుండా పోతుంది. గ్రౌండ్ వాటర్ ఏమీ పని చేయకుండా పోతుందని నిపుణుల నివేదికలో రావడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ అడవిలో ఉండవలసినదే. జనారణ్యంలో ఉండవలసిన పని లేదు. వినయల్ ఫ్లోరైడ్ మోనోమాల్‌అనే ముడి పదార్థాన్ని వాడతారు. దీనిలో వచ్చేదంతా విష వాయువుతో నిండి ఉంటుంది. నిపుణులు ఇచ్చిన దానిలోనే ఉంది. తమిళనాడులోని మెట్టూరులో దాదాపు 50 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఫ్యాక్టరీలో ఉండే వ్యర్థాలు ఎక్కడో ఒక చోట కలపవలసిన అవసరం ఉంది. అవుట్‌లెట్ పెట్టాలి. దానికి దగ్గరలో ఉండే సముద్రంలో వదిలితే అక్కడుండే సముద్ర జీవరాసులు చనిపోయే పరిస్థితి ఉంది. చుట్టుప్రక్కల గ్రామాలన్నీ కూడా ఈ రొయ్యల పంటలు వేసుకునే వ్యవసాయదారులున్నారు. ఇలా చేసినట్లయితే అక్కడ వారికి రొయ్యలు రాని పరిస్థితి ఉంది. ఆ తీర ప్రాంతంలోని మనుషులకు చర్మ వ్యాధులు, లంగ్ క్యాన్సర్ మొ.నవి వచ్చే పరిస్థితి ఉంది. గర్భిణీ స్త్రీలకు అబార్షన్ కావడం, పిల్లలు డిఫెక్టివ్ ప్రాబ్లమ్స్‌తో, జెనటిక్ ప్రాబ్లమ్స్‌తో ఉండడం జరిగింది. ఈ ఫ్యాక్టరీని ఇక్కడ అనుమతిస్తే, ఖచ్చితంగా అది మరో భోపాల్ అవుతుంది. కృష్ణపట్టణానికి అన్యాయం చేయవద్దని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాము. ప్రజల అభిప్రాయానికి విలువిచ్చి, వేరొక ఇండస్ట్రీని మాకు ఇప్పించమనండి కానీ ఇది కాదు. ఇది చాలా ప్రమాదమయినది. ఈ పరిస్థితి నుండి ప్రజలను కాపాడవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ: వారు చెప్పింది పూర్తిగా వాస్తవం కాకపోయినా, కొంతవరకూ పొల్యూషన్ గురించి పరిశీలించడం జరుగుతుంది. వారు చెప్పినట్లు, గతంలో మూడు కమిటీలు ఫ్యాక్టరీ పెట్టే ముందు పొల్యూషన్ గురించి క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. దానిలో ముందుగా పబ్లిక్ హియరింగ్ కూడా తెలుసుకోవడం జరిగింది. టెక్నికల్ కమిటి సర్వే చేయడం, క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. వారందరూ ఈ ఫ్యాక్టరీ పెట్టడం బాగుంటుందనే ఉద్దేశ్యాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఆ తరువాత అక్కడున్న ప్రజాప్రతినిధులందరూ ఇక్కడ పెడితే మాకు ఇబ్బందులు ఉంటాయనే విషయం ప్రభుత్వానికి తెలిపారు. ఆ విషయాన్ని పరిశీలించడానికిగాను, మళ్లీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌ని మరొకసారి పరిశీలించమని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ఫ్యాక్టరీని రు.450 కోట్ల పెట్టుబడితో పెడుతున్నారు. 2,500 మందికి ఉపాధి కలుగుతుంది. ఏది ఏమయినప్పటికీ, గౌరవసభ్యులు చెప్పిన సూచనను పరిగణనలో తీసుకొని ప్రజలకు ఎవ్వరికీ ఏ విధమైన ఇబ్బంది కలగని పరిస్థితిలో దానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.11.10

శ్రీ ఎ.రామనారాయణ రెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రశ్న నెల్లూరు పట్టణం లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ కి మరియు రాపూరు నియోజకవర్గ పరిధిలోని వెంకటాచలం ఇండస్ట్రియల్ ఎస్టేట్ కి సంబంధించింది. ఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్ 1,2,3, ఫుడ్ కాంప్లెక్స్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్ వారి సైట్స్ ఉన్నాయి. నెల్లూరుపట్టణంలో ఉన్న చిన్న చిన్న వర్క్ షాప్స్ ఈ ఆటో

నగర్‌కి మార్చబడ్డాయి. దీనికి మూడు ఫేజస్‌లో సైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. 700 వ ర్క్‌షాప్స్ దీంట్లోకి మార్చబడ్డాయి.ఇంకా 500వర్క్‌షాప్స్ నెల్లూరు టౌన్‌లో ఉన్నాయి. ఇవి మారకపోవడానికి కారణం ఆ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ లేదు. ఆటోనగర్ ఫేజ్ 1,2,3లో రోడ్లు, డ్రెయినేజీ, పవర్, స్ట్రీట్ లైటింగ్ లాంటి కనీస సౌకర్యాలు లేవు. వెహికిల్ రిపేర్స్‌కి వస్తే, త్రాగడానికి మంచి నీరు కూడా అక్కడ లభ్యం కాదు. ఫుడ్ కాంప్లెక్స్‌లో కూడా అదే పరిస్థితి ఉంది. వీట న్నిటికీ సదుపాయాలు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వ పరంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా, ఇండస్ట్రియల్ మునిసిపాలిటీ ద్వారా తీసుకోగలిగిన చర్యలు తీసుకొంటారా? లేదా? దీనికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరుతున్నాను. మంత్రి గారు క్రొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టారు కాబట్టి, ఈ సమావేశాలైన తరువాత, ఒక పర్యాయం ఆ ఆటోనగర్‌కి అధికారిక పర్యటన చేసి ఇన్స్‌పెక్ట్ చేసి, ఏ విధంగా డెవలప్ చేయదలచుకొన్నారో నిర్ణయం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ :- అధ్యక్షా, గౌరవనీయులైన వివేకానందరెడ్డి గారు అడిగినప్పుడే సమాధానం చెప్పాను. నెల్లూరు పట్టణంలో 8 పారిశ్రామిక వాడలు ఉన్నాయి. ముఖ్యంగా వారు నెల్లూరు టౌన్‌లోని ఆటోనగర్ గురించి, వారి నియోజకవర్గంలోని ఐ.డి.ఏ. వెంకటాచలం గురించి అడిగారు. ఆటోనగర్ ఫేజ్ 1,2 లో సుమారు 83 ఎకరాలతో 649 ప్లాట్స్ వేయడం జరిగింది. అందులో 518 ప్లాట్స్‌లో పరిశ్రమలు స్థాపించడం జరిగింది. ఇంకా 42 ప్లాట్స్ ఖాళీగా ఉన్నాయి. వాటికి కేటాయింపులు త్వరలో చేయడం జరుగుతుంది. ఫేజ్ 3 ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మౌలిక సదుపాయాలు లేవని చెప్పారు. అధికారులకు పరిశీలించమని ఇప్పుడే ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను. ఈ సమావేశాలైన తరువాత నన్ను ప్రత్యక్షంగా వచ్చి చూడాలని కోరారు. తప్పకుండా వారి రిక్వెస్ట్‌ను పరిశీలిస్తాను. నేను విజిట్ చేసే సమయంలో వారికి కూడా సమాచారం తెలియజేస్తాను. వారు అక్కడకి వస్తే అందరం కలిసి కావాల్సిన సదుపాయల గురించి చేద్దామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :- అధ్యక్షా, ఇండస్ట్రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి 264 ఏరియాస్ డెవలప్డ్ అని చెప్పారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లను, గత 30,40 సంవత్సరాలుగా డెవలప్ చేస్తూ వస్తున్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు, డ్రెయినేజీ, ఎలక్ట్రిసిటీ తదిరత సౌకర్యాలు కల్పించడం లేదన్నది వాస్తవం. ఇండస్ట్రియల్ ఎస్టేట్ డెవలప్ చేయడానికి గాను మన ఫండ్స్ కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి ఫండ్స్ వస్తున్నాయా? ఈ ఫండ్స్ అన్ని కొత్త ఇండస్ట్రీయల్ ఎస్టేట్స్ డెవలప్ చేయడానికి వినియోగిస్తున్నారు తప్ప, పాత వాటిని డెవలప్ చేయమనే వైఖరి ఎ.పి.ఐ.ఐ.సి. వారు తీసుకొన్న మాట వాస్తవమా? ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు మీరు డొనేషన్స్ ఇస్తే తప్ప డెవలప్ చేయమని నెగెటీవ్‌గా అంటున్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన విషయమై మీరు రెవ్యూ చేస్తారా ? గత ప్రభుత్వం కొత్తగా ఇన్‌వెస్టర్స్ వస్తారని కోట్లాది రూపాయలు ఖర్చు చేసింది. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ నాశనమయ్యాయి. మీరైనా రెవ్యూ చేసి ఆ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌ని డెవలప్ చేస్తారా ? లేదా? తెలియజేయండి.

శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి :- అధ్యక్షా, కెంప్లాస్ట్ కెమికల్స్ ఫ్యాక్టరీ మా నియోజక వర్గానికి వస్తుంది. అక్కడ ఉన్న ప్రజలు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. మొన్న ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు మేము దీని విషయమై రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దీనిని రానీయకుండా చేస్తామని అన్నారు. ఇప్పుడు దీన్ని రానీయకుండా చేయాలని కోరుతున్నాను. వంద ఉద్యోగాల కోసం వేలాది మంది ప్రాణాలుపోవడమన్నది మంచి పద్ధతి కాదు. అటువంటి ఫ్యాక్టరీ అవసరం లేదని జిల్లాలోని ప్రజలు చాలా గొడవలు, రాస్తారోకోలు చేయడం జరుగుతోంది. మంత్రి గారు ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని ఫ్యాక్టరీని రాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ :- అధ్యక్షా, ఆ ఫ్యాక్టరీని రానీయకుండా చేస్తామని నేను చెప్పలేదు. ఆ ఫ్యాక్టరీ తాలుక సాధ్యాసాధ్యాలు, వాస్తవాలు, అక్కడ ఫ్యాక్టరి వస్తే జరిగే లాభ నష్టాలను బేరీజు వేసుకొని, అది అవసరమా, కాదా అని పరిశీలించిన తరువాత, మీ లాంటి ప్రజా ప్రతినిధుల విన్నపాలు పరిశీలించిన తరువాత, వాస్తవాలు తెలుసుకొన్న తరువాతే దానికి పర్మిషన్ ఇస్తామని ఇంతకు ముందే చెప్పాను.

గఫూర్ గారు ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లోని మౌలిక సదుపాయాల గురించి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుండి వీటి అభివృద్ధి నిమిత్తం ఒక్క రూపాయి కూడా రాదు. దాని తాలుకా అభివృద్ధినంతా రాష్ట్ర ప్రభుత్వమె చేయాలి. దీని గురించి ఒక ఫండ్ క్రియేట్ చేయడం జరిగింది. ఐ.ఐ.ఎల్ సహాయంతో, రాష్ట్ర ప్రభుత్వం తాలుకా15శాతం, ఎ.పి.ఐ.ఐ.సి తాలుకా 30శాతం, లోకల్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్స్‌ది 30 శాతం మొత్తం కలుపుకొని అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు, భవిష్యత్తులో చేయాల్సిన అవసరం ఉంది. నీరు, డ్రెయినేజీ, రోడ్లు, విద్యుచ్ఛకి అభివృద్ధి చేయడానికి అవకాశం ఉందని తెలియజేస్తున్నాను.

## వ్యవసాయ పంపుసెట్లకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు

ప్రశ్న నెం.57( 204)

శ్రీ ధూళిపాల నరేంద్రకుమార్, శ్రీ కొత్తపల్లి సుబ్బరాయుడు (నరసాపూర్)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) రాష్ట్రంలో అక్రమ విద్యుత్ కనెక్షన్స్‌తో ఉన్న వ్యవసాయ పంపుసెట్ల సంఖ్య ఎంత ?
బి) ఆ వ్యవసాయ పంపుసెట్ల అక్రమ విద్యుత్తు కనెక్షన్స్‌ను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా వున్నదా?
సి) వ్యవసాయ పంపు సెట్లకు కొత్త విద్యుత్తు కనక్షన్స్ ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

**ముఖ్యమంత్రి గారి తరపున ఆర్థిక శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య ):**

ఎ) రాష్ట్రంలో 31.5.2004 తేదీ నాటికి అనధికార విద్యుత్ కనక్షన్స్ ఉన్న వ్యవసాయ పంపు సెట్లు 1,39,544 ఉన్నాయి.
బి, సి) పెండింగ్‌లో వున్న అనధికార వ్యవసాయ వినియోగదారుల దరఖాస్తుల నుండి, కొత్త దరఖాస్తుదారులు, తత్కాల్ పథకం క్రింద రిజిస్టరైన వారి నుండి ఈ సంవత్సరం 50,000 వ్యవసాయ సర్వీసులను విడుదల చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ డి.నరేంద్రకుమార్ :- అధ్యక్షా, అనధికార విద్యుత్ కనక్షన్స్ ఉన్న వ్యవసాయ పంపు సెట్లు 1,39,544 ఉన్నాయని మంత్రి గారు చెప్పారు. రెండవ ప్రశ్న, ఆ వ్యవసాయ పంపుసెట్ల అక్రమ విద్యుత్తు కనెక్షన్స్‌ను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా వున్నదా? అంటే సరైన సమాధానాన్ని ఇవ్వలేదు. రాబోయే రోజుల్లో ఇచ్చే 50 వేల కనక్షన్స్ ఏవైతే ఉన్నాయో, వాటిలో పరిశీలిస్తామని అన్నారు. ఆ విధంగా చేస్తే, 1,39,544 అక్రమ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం ఇప్పటిలో సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. రైతుల ఆల్‌రెడీ పెట్టుకొన్నారు. కాబట్టి ప్రత్యేకమైన పథకాన్ని తీసుకు వచ్చి రెగ్యులరైజ్ చేసే ఆలోచన చేస్తారా?

రెండవది, గతంలో తత్కాల్ పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. చాలామంది రైతులు దానిక్రింద ట్రాన్స్‌కోకి డబ్బు కట్టారు. ట్రాన్స్‌కో వాటికి అధికారికంగా మంజూరు చేసిన పరిస్థితులు ఉన్నాయి. దీనికి సంబంధించి, పోల్స్, మెటీరియల్ డ్రా చేశారు.

ఉ. 11.20

ఇప్పుడు కేవలం కనెక్షన్స్ ఇవ్వడం మిగిలిపోయింది. గతంలో రైతులు కొందరు డబ్బులు కట్టి, పోల్స్ తీసుకుని, వైరు మంజూరు చేయబడి , కేవలం కనెక్షన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఎవరైతే ఉన్నారో , వారికి 31-5-04 తేదీ తర్వాత , మీరు కొత్తగా కనెక్షన్స్ ఇవ్వకూడదని ఉత్తర్వులను ఇచ్చి, ఆదేశాలు జారీ చేయడం మూలంగా కరెంట్ కనెక్షన్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి వారికి మరియు గతంలో ఎవరయితే తత్కాల్ వల్ల కనెక్షన్ అనుమతి పొందడం జరిగిందో వారికీ, వెంటనే పవర్ కనెక్షన్స్ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేస్తారా అని అడుగుతున్నాను. ఇది వ్యవసాయ సీజన్. అగ్రికల్చర్ కనెక్షన్స్ ఇస్తే సరిపోతుంది. రైతులు పవర్ కనెక్షన్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీ ఆదేశాల వల్ల ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ కూడా మనం క్రియేట్ చేసినా వారు కనెక్షన్స్ లేక వాటిని పొందలేని పరిస్థితి ఉంది. తక్షణమే వారికి కనెక్షన్స్ ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ ఒక్క సందర్భంలోనే కాకుండా నిన్న, ఇంతకు ముందు కూడా వారు మాట్లాడటం జరిగింది. ప్రభుత్వ విధానం చాలా స్పష్టంగా ఉంది. అనాథరైజ్డ్ కనెక్షన్స్ అనే పేరుతో 1 లక్షా, 39వేల 544 కనెక్షన్స్ ఉన్నాయి. ఇవన్నీ కాకి లెక్కలే. ఇది కూడా కరెక్టు కాదు. ఇంకా రోజు రోజుకూ ఎన్నో వస్తున్నాయి. అయితే వీటన్నింటినీ ఒకేసారి రెగ్యులరైజ్ చేయడం సాధ్యం కాదు. సంవత్సరానికి , అంటే ఈ సంవత్సరానికి 8 మాసాలు మాత్రమే ఉన్నప్పటికీ 50 వేలు ఇస్తున్నాము. అలాగే ప్రతి సంవత్సరం 50 వేల కనెక్షన్స్ ఇస్తామని చెప్పాము. వారడిగిన ప్రశ్న ఈ విధంగా చేయడానికి చాలా కాలం పడుతుంది కదా, రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అది వాస్తవమే. రైతులకు ఇబ్బంది లేదని నేను చెప్పను. మీరు దయచేసి గతంలో ఎంత చేశారో, ఏ రీతిలో అగ్రికల్చరల్ కనెక్షన్స్ మంజూరు చేశారో ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

నేను చివరి నుంచి మొదలు పెడతాను. 2003-04 సంవత్సరంలో కొత్తగా ఇచ్చిన కనెక్షన్స్ సంవత్సరం మొత్తం మీద 51,636 మాత్రమే. ఆ రోజు ఎన్ని పెండింగ్‌లు ఉన్నాయి? వాటిని మీరు ఎందుకు రెగ్యులరైజ్ చేయలేదు? అంతకు ముందు 2002-03 సంవత్సరంలో 50,917 కనెక్షన్స్. నేను మనవి చేసేది ఒకటే. ఒక పద్ధతి ఉంది. కావలసి వారికి అందరికీ ఒక్కసారే రెగ్యులరైజ్ చేసే అవకాశం ఇదివరలో లేదు, ఇప్పుడూ లేదు. భావిలో సాధ్యపడుతుందని నేను అనుకోవడం లేదు. మనకు ఉన్నటువంటి ఎవైలబిలిటీని బట్టి అన్ని రకాలుగానూ చూసి ఒక క్రమమైన పద్ధతితో ఇవ్వాలని, ఒక పద్ధతి ప్రకారం ఇస్తున్నాము. తత్కాల్ స్కీం కింద ఉన్న వారందరికీ కూడా రాష్ట్రం మొత్తం మీద ఇప్పుడు 23 లక్షల 16 వేల పంప్‌సెట్స్ ఉన్నాయి. 31.5.2004 నాటికి ఇవి ,ఈ అక్రమాలు పెరుగుతూనే ఉన్నాయి. వీటితోబాటు ప్రపోర్షనేట్‌గా మనకు సరఫరా కూడా పెరగాలి. అయితే మా మనసులో లేక కాదు. ప్రభుత్వానికి నిర్లక్ష్యం చేయబడిన వ్యవసాయ రంగంపై ప్రత్యేక మైన శ్రద్ధ ఉంది. విద్యుత్ తో వ్యవసాయం చేసుకునే రైతుల పట్ల సంపూర్ణ సానుభూతి ఉండి కూడా మనకు ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకుని క్రమమైన పద్ధతిలో ముందుకు కొనసాగుతున్నాం .

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, ప్రశ్న ముఖ్యమైంది. ఆర్థిక మంత్రి సమాధానం చెప్పారు. అయితే ముఖ్యమంత్రి గారు కూడా కొద్దిగా దీనిని వింటే మంచిది అని నేను కోరుతున్నాను. ముఖ్యంగా మేము ప్రభుత్వాన్ని కోరేది ఏమిటి అంటే , ఈ నాడు 1 లక్షా, 39 వేల, 544 అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నాయని ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది. అంచనాల ప్రకారంగానే.

దీని కంటె తక్కువా ఉండవచ్చు, ఇంకా ఎక్కువా ఉండవచ్చు. నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది , ప్రభుత్వాన్ని వేరే కామెంట్ చేయడం కాదు. వారిని కోరేది గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినప్పటికీ డబ్బుతో బోర్స్ వేసుకున్నప్పటికీ విద్యుత్ కనెక్షన్ ఇవ్వక పోవడం మూలంగా , డబ్బులు నష్టపోయి, పంటలు పండించుకోలేక పేద రైతులు ఆత్మహత్యలు ఎక్కువగా చేసుకుంటున్నారు అని చెబుతున్నారు. మరి ఈ లక్షా, 39,544 మంది రైతులూ కూడా ఆల్‌రెడీ బోర్స్ వేసుకునేందుకు డబ్బు ఖర్చు పెట్టుకున్నారు. అయినా వారికి విద్యుత్ కనెక్షన్ దొరక పోవడంతో నష్టపోతున్నారు . ఆల్ రెడీ ఈ నాడు 1,39,544 మంది రైతులు ఇది వరకు కరెంటు ఇవ్వడం మూలంగా 2,3 పంటలను పండించుకున్నారు. మరి ఆ నాడు కరెంటు సప్లై ఉంది. ఈ నాడు వారికి పవర్ సరఫరాను నిలుపుదల చేయడం మూలంగా రైతాంగానికి అన్యాయం జరుగుతున్నదా లేదా? ఆ రైతాంగాన్ని ఈ ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుంది? మరి బోర్ బావులు వేసుకునేందుకు వారు ఆల్ రెడీ డబ్బులు పెట్టారు. కాబట్టి వారు నష్టపోతున్నారు. వారికి ఖచ్చితంగా కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయాలి. తత్కాల్ స్కీం లో 80,337 కనెక్షన్స్ ఇచ్చిన సమాచారం ప్రకారం వెంటనే వారికి సర్వీస్ ఇవ్వడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దీనిని 50 వేలలో పెట్టారా? తర్వాత పెడతామనడం కరెక్టు కాదు. అంతే కాకుండా ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో చెప్పారు. రైతాంగానికి అవకాశం ఉన్నంత వరకు అందరు రైతులకూ నీరు అందజేయాలన్నదే మీ ధ్యేయం అని చెబుతున్నారు. ఆ విధంగా 3 లక్షల 32 వేల మంది రైతాంగం ఆల్‌రెడీ కనెక్షన్స్ కావాలని డబ్బు కట్టినప్పటికీ పెండింగులో ఉన్నారు. వారికి నీరు అందుబాటులో ఉంది. మీరు అగ్రికల్చర్‌కు నీరు ఇస్తే వారందరికీ నీరు అందే అవకాశం ఉంది.

అదే విధంగా మేము అధికారంలో ఉన్నపుడు 2002-03 సంవత్సరంలో 2 లక్షల 52 వేల అక్రమ విద్యుత్ కనెక్షన్స్‌ను మేము రెగ్యులరైజ్ చేశామా లేదా? మా ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో సరాసరి 85 వేల అగ్రికల్చర్ కనెక్షన్స్‌కు ప్రతి సంవత్సరం ఇచ్చామా లేదా? నేను వాటిని మీరు ఖచ్చితంగా రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నాను. చేస్తారా లేదా? మీరు ఏదైతే చెప్పారో 23లక్షల 16 వేల అగ్రికల్చర్ కనెక్షన్స్ ఉన్నాయి. మీ ప్రభుత్వం రాక ముందు ఎన్నికలకు ముందు మీరు ఈ ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి అందిరికీ ఉచిత కరెంటును ఇస్తామని చెప్పారు. అందులో ఈ 23 లక్షల మందికి ఉచిత కరెంటు ఇస్తామని చెప్పలేదు. కాబట్టి భవిష్యత్తులో రైతాంగానికి ఉచిత కరెంటును సప్లయ్ చేస్తారా లేదా? లేకపోతే ఈ 23 లక్షల మందికే చేస్తారా అన్నదాని గురించి చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సుబ్బారాయుడు గారికి ఎంత సానుభూతి ఉందో , వారి సాను భూతితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అయితే ఈ రెండు మాసాలలోనే పరిస్థితంతా మారిపోయి ఇంత సానుభూతి వరదలై ప్రవహించడం బాగుంది. ఒక మాట అర్థం చేసుకోండి. 1990-91 సంవత్సరంలో 81,792 కొత్త అగ్రికల్చర్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. 1991-92 లో 80,610 కనెక్షన్స్, 1992-93 లో 1,24,077 కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. 1993-94 లో 1,06,925 ఇవ్వడం జరిగింది . 1995-96 లో ఈ ఉదారత ఏమయిపోయిందో తెలియదు? కేవలం 37,186 ఇవ్వడం జరిగింది ఇక చాలా ముందుకు పోయి ఇంతవరకే సరిపోతుందని చెప్పారు. అంతేగాకుండా 1997-98 లో 37 వేల నుంచి ఎంత ప్రోగ్రెస్ ఉందంటే 33,485 ఇవ్వడం జరిగింది ఇక చేయలేము, ఇంక ఎందుకు అని చెప్పారు. కనుక ఒకసారి రికార్డులు చూసుకోండి. దయచేసి మీకు ఉన్న సానుభూతి మాకూ ఉన్నది. మాకు లేదని భావించకండి. ఉదారత ఉంది అయితే జేబులో డబ్బు లేకుండా ఉదారత ప్రకటించడం సవ్యమైన మాట కాదు. మేము క్రమమైన పద్ధతిలో దీనిని చేస్తాము. దేవేందర్ గౌడ్ గారు చాలా మంచి సలహా చెప్పారు. ఈ సిస్టాన్ని డిస్ట్రాయ్ చేయకండి, కుప్పకూల్చకండి, జాగ్రత్తగా చేయండి అని హెచ్చరిక కూడా చేశారు. వారి హెచ్చరిక బహుశా మీకు వినబడక పోయినా నాకు వినబడింది. నేను విన్నాను. చెప్పారు. నేను వారి హెచ్చరికను మనసులో పెట్టుకుని మరీ తొందరపడకుండా చాలా జాగ్రత్తగా ఒక్కో అడుగు తీసి అడుగు వేసి , అడుగు వేసే ముందు నేల గట్టితనాన్ని చూసుకుంటూ ముందుకు పోదామనుకుంటున్నాను. ఒక వేళ దేవేందర్ గౌడ్ గారి సలహా కనక సుబ్బారాయుడి గారికి నచ్చకపోతే అది వేరే విషయం .

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని డైరెక్టుగా అడుగుతున్నాను. మేం అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో 6,76,278 అగ్రికల్చర్ కనెక్షన్స్ రైతాంగానికి ఇచ్చామా లేదా? ఇంకో విషయం ఈ రోజు రోశయ్య గారిని అడుగుతున్నాను 1989-94 వరకు జరిగిన వాటి గురించి రోశయ్య గారు చెప్పారు. నేను రాష్ట్రాన్ని కోరుతున్నది ఒకటే. 1983 వరకూ రాష్ట్రంలో మీరే ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 1983 వరకూ మీరే అధికారంలో ఉన్నారు. మరి అప్పుడు ఏమి చేశారు? ఆ సంవత్సరంలో ఉన్న సమాచారాన్నే నేను చెబుతున్నాను. అప్పుడు ఏ విధంగా కనెక్షన్స్ ఇచ్చారు? లేకపోతే 1983 నుంచి 1989 వరకూ మేము ఎంత ఇచ్చామనే పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఈ రోజు 1 లక్షా,39 వేల 544 సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేస్తారా లేదా? రైతులకు న్యాయం చేస్తారా లేదా? భవిష్యత్తులో మిగిలిన రైతాంగానికి కూడా మీరు ఉచిత కరెంటు ఇస్తారా లేదా తెలియజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.11.30

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నిన్న ఇవి అన్నీ చెప్పాను సుబ్బారాయుడుగారికి తెలుసు నాక ంటే ఎక్కువ. తెలిసి అడుగుతున్నారు. కనక్షన్సు సంగతి ఎలా వున్న 2000-01 సంవత్సరంలో ఒకచారిత్రాత్మకమైనది. ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనంత ఘనత 6660 కనక్షన్సు ఇచ్చారు. వారు ఇంకా మాట్లాడుతూ వుంటే ఎట్లా అధ్యక్షా, మన పంచంగాలు పోయినా నక్షత్రాలు పోవు సుబ్బారాయుడుగారు, అందువల్ల అంకెలు ఉంటాయి. దయచేసి అర్థం చేసుకోమని కోరుతున్నాను. ఈప్రభుత్వం చాలా సాహసమైన నిర్ణయం చేసి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని అనుకున్న తరువాత వేల సంఖ్యలో కొత్త కనక్షన్సు కావాలంటే ఇప్పుడు నేను చెప్పిన అంటే కాకి లెక్కలని చెప్పాను. లక్షా 39వేలు కరెక్టు అని చెప్పడం లేదు. చాలామంది దగ్గర సమాచారం సేకరిస్తువుంటే ఒక పంపు సెట్టు ఉన్న వాళ్లు రాజశేఖరరెడ్డిగారు ఉచితంగా విద్యుత్ అన్నారు కాబట్టి ఇంకా రెండు, మూడు పంపు సెట్లు వేసుకొనే వాళ్లు కూడా ఉన్నారు. ఒక పంపు సెట్టు వుంటే అతనికి ఉచిత విద్యుత్ అవకాశం వచ్చింది కదా అని దురాశ అని నేను అనను మరొక 2 పంపు సెట్లు వేసుకుంటున్నాడు. నేను కొంచెము మాగాణి ప్రాంతం కృష్ణా డెల్టా వాడిని మాకు కాలవలు రాగానే మొదటి రోజునే నీళ్లు వస్తాయి ఇబ్బంది ఏమి లేదు. మా అబ్బాయి వాళ్లు అంటున్నారు, నీళ్లు 15 రోజులు ఆలశ్యం అయినది కదా ఈ సంవత్సరం మనం ఒక 6 అంగుళాల బోరు వేసుకుందాము రాజశేఖరరెడ్డిగారు ఉచిత విద్యుత్ ఇస్తున్నారు కదా, మనం కూడా వాడుకుంటే ఏమి పోయింది అంటున్నారు. అందువల్ల వీటిని ఎక్కడో ఒకచోట రెగ్యులేట్ చేసుకోవాలి ఒక సిస్టమ్ ద్వారా సహాయం చేయాలి. పేద వారికి సహాయం చేయాలని అంటున్నాము. దేశంలో పేదరికాన్ని స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ఇవాల్టివరకు ఎన్నో ప్రభుత్వాలు కంటిన్యూస్‌గా ప్రయత్నం చేస్తున్నా అందరికి చేయగలిగామా? అలాగే ఉచిత విద్యుత్ ఒక సిద్ధాంతపరమైన నిర్ణయం తీసుకున్నాము. దీనిని చిత్తశుద్ధితో అమలుచేస్తున్నాము, ఒక క్రమమైన పద్ధతిలో అమలు చేస్తున్నాము. సుబ్బారాయుడుగారు ప్రభుత్వంలో ఉండగా 6,660 కనక్షన్సు ఇచ్చి ప్రతిపక్షంలోకి వెళ్లిన తరువాత ఎన్ని లక్షల కనక్షన్సు అయినా ఇచ్చివేయాలంటే, మనం వెనుకా ముందు చూడకూడదు అంటే ఏమి న్యాయం? దయచేసి అర్థం చేసుకోవసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ(రాజంపేట): అధ్యక్షా, చిన్న సబ్‌మిషన్, పార్లమెంటులో 33శాతం లేడీస్‌కు రిజర్వేషన్ కావడంలేదు. కనీసం కొశ్చన్ అవర్లో మీరు అయిన మా దిక్కు కాసేపు చూడండి. ఇప్పుడు ఎలక్ట్రికల్ సర్వీసెస్ గురించి మంత్రిగారు చెప్పారు. ఇన్ని లక్షలు, వేలు మొత్తం ఇవి అన్నీ కూడా గత ప్రభుత్వం మూట కట్టి నెత్తినపెట్టి మోస్తున్నటువంటి భారం ఈ భారాన్ని ఎక్కడో ఒకచోట దించుకోవలసిన అవసరం వున్నది. నా కోరిక ఏమంటే మీ ద్వారా మంత్రిగారికి తత్కాల్ సర్వీసెస్ రైతులకు ఆశ కల్పించి గత ప్రభుత్వం డబ్బులు కట్టించింది. గత ప్రభుత్వంలోని మంత్రిగారు పెద్ద ఉపన్యాసం చేశారు. సర్వీసెస్‌లు ఇచ్చి వుంటే ఈ గొడవే లేదు. ఈగొడవ వల్లనే కదా గత ప్రభుత్వంలోమిగిలిపోయిన సర్వీసెస్‌లు వచ్చింది. వాళ్లు మాట్లడినపుడు నేను మాట్లాడను, నేను మాట్లేడప్పుడు వాళ్లు మాట్లాడ కూడదు. మీరు ఏమైనా చెప్పండి. మీ ద్వారా

మంత్రిగారిని కోరేది ఏమంటే ఈ తత్కాల్ సర్వీసెస్ వెంటనే రిలీజ్ చేస్తారా? లేదా? నా నియోజకవర్గంలో 244 సర్వీసెస్ తత్కాల్ స్కీమ్‌కి డబ్బు కట్టి వెయిటింగ్. ఇవి చేయమని మేము కోరుతున్నాము, దయచేసి చేయించండి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయురాలైన ప్రభావతమ్మగారు ఒక మంచి సలహా చెప్పారు. తప్పనిసరిగా ప్రయారిటి బేసెస్ మీద ఆలోచిస్తాము. తత్కాల్ స్కీమ్ క్రింద ఎన్ని ఉన్నాయి? మొత్తం ఎక్కడ ఇవ్వగల్గుతాము ఏమిటి? తప్పనిసరిగా పరిశీలన చేయిస్తాను.

డా. ఎన్. జనార్దనరెడ్డి(నాగర్ కర్నూలు): అధ్యక్షా, లక్ష్యా 39 వేలు చెప్పినా, లక్షా 50 వేలు ఉన్నా బోర్లు వేయించడం, మోటార్లు కనక్షన్ తీసుకోవడం నడుస్తున్నాయి. దాదాపు వాటికి 400 నుంచి 500 కోట్ల రూపాయలు ఈ నాడు రైతాంగం ఖర్చు పెట్టింది. వాళ్లు అప్పులు చేసుకొని ఖర్చు పెట్టుకున్నారు. రోశయ్యగారిని పెద్ద మనస్సుతో ఆలోచన చేయమని అంటున్నాను. వాళ్ల అబ్బాయి చెబితే బోరు వేసుకోమని చెప్పండి. 6 అంగుళాలు కాకపోతే 8 అంగుళాల బోరు వేసుకోమని చెప్పండి మాకు ఏమి అభ్యంతరం లేదు. అది వేసేవుంటాడు ఇప్పుడు ఏదో దీనిని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నంలో సభలో చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. సామాన్యంగా రైతుల దగ్గర డబ్బు వుండదు. ఎక్కడో ఒక దగ్గర అప్పు తీసుకొని కనక్షన్ తీసుకున్నారు. మేము రైతుల పట్ల కఠినంగా ప్రవర్తించలేదు. వాళ్లకి కావలసిన ట్రాన్సుఫార్మర్లు ఇచ్చాము, పంటలు పండించాము. ఇవాళ డిస్‌కనక్టు చేస్తే రైతులు ఏ విధంగా చితికిపోతారో ఒకసారి పెద్ద మనస్సుతో ఆలోచించమని రోశయ్యగారిని కోరుతున్నాను. రైతుల తరుపున నేను దణ్ణం పెడుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలోనే ఈ అక్రమ కనక్షన్సు ఉన్నాయని వాళ్లు చెబుతున్నారు. అసలు సక్రమంగా ఎందుకు చేయలేకపోయారు. వాళ్లు చేయలేక నడిచే వాటిని అసలు రికవరీ కూడా చేయలేదని అంటున్నారు. స్టార్టర్లు పీకినారు, మోటార్లు పీకినారు. రైతులను ఇబ్బందుల పాలు చేశారు. స్వయంగా వారి ప్రభుత్వం చేసిందే.

(అంతరాయం)

వారి ప్రభుత్వం విపరీతంగా స్టార్టర్ల గడ్డలు తీసుకొనిపోయారు. మోటర్లు తీసుకనిపోయారు. ఇంకా కూడా అక్రమ పద్దతులు చేశారు. ఇవాళ ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి అధికార పక్షానికి ఏదో రకమైన పద్దతుల్లో నిలదీయాలని లేకుంటే రైతులను దూరం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇది సక్రమైన పద్దతి కాదు. నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే కనక్షన్సు నడుస్తున్నాయి మొత్తం వాటిని వారు చేయమన్నారు. తత్కాల్ పథకం క్రింద అనేక పథకాల క్రింద ఉన్నాయి. వాస్తవంగా పేద రైతులు ఉపయోగించేవి ఉన్నాయి. అందువల్ల 50 వేల కనక్షన్సు ఈ సంవత్సరం చేస్తామని అంటున్నారు. 50 వేల కనక్షన్సు కాదు అన్నిటిని కూడా వీలైనంతవరకు నడుస్తున్నాయి కాబట్టి ఈ ప్రభుత్వం కూడా పేద రైతాంగాన్ని ఆదుకొనే పద్దతులో వుంది కాబట్టి చేయవలసిన అవసరం వున్నది. మేము అక్రమ కనక్షన్సు అంటే వారు సక్రమంగా చేయలేకపోయారు, వారు ఎందుకు చేయలేదు. ఇప్పుడున్న ప్రభుత్వాన్నీ సక్రమంగా చేయమని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, చాలా మంది మాట్లాడారు, అందరు మంచి సలహాలు ఇచ్చారు. ఇచ్చిన సలహాలు జవాబు చెబుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డిగారు మీరు అడిగిన దానికి వారు జవాబు చెబుతున్నారు ఐయామ్ సారీ, మీ ప్రశ్నకు వారు జవాబు చెప్పాలా ? వద్దా?
ఉ.11.40

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రులు జనార్దనరెడ్డిగారికి చాలా కోపం వస్తోంది. ఎందుకంటే వాస్తవాలు చెప్పటానికి ప్రయత్నం చేస్తుంటే వినటానికి వారు తయారుగా లేరు. అంత ఆత్రంవద్దు. దయచేసి ప్రశాంతంగా ఉండండి. ఇందాక సుబ్బారాయుడుగారు 1989 నుండి 1994 వరకు అడిగారు. అంకెలు చెప్పారు. అథారిటేటివ్‌గా సుబ్బారాయుడుగారి అంకెలు వారికే చెబుతాను. 5 సంవత్సరాల్లో రూ.5,69,000 ఇచ్చాము. మీరు తొమ్మిదిన్నర సంవత్సరాల్లో 7,03,000 ఇచ్చారు. మీరు ప్రపోర్షనేట్‌గా లెక్కలు వేసుకోండి. నేను ఇందాక చదివి విన్పించాను. 2000-01 సంవత్సరంలో 6,600 కనెక్షన్స్ మాత్రమే ఇచ్చినటువంటి వారు కూడా..............

డా. ఎన్. జనార్దనరెడ్డి: అన్నీ దొంగ లెక్కలు.

శ్రీ కె. రోశయ్య: ఈ రాష్ట్రాన్ని మొన్నటివరకు, మే 14వ తేదీవరకు దొంగలు పరిపాలించి, దొంగలు లెక్కలు ఇచ్చిపోయారేమో నాకు తెలియదు. మీరు దొంగ లెక్కలంటే ఇవి దొంగలు ఇచ్చిన లెక్కలు, మేము చెప్పిన లెక్కలు కావు. ఒక్కమాట వారు పదేపదే చెబుతున్నారు. మొత్తం ఒకేసారి ఇచ్చేయండని చెబుతున్నారు. ఉదారత బాగుంది, సలహా బాగుంది, కాదని అనటంలేదు. మీరు పరిపాలన చేసిన నిన్నటివరకు ఎందుకు అనాథరైజ్డ్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయలేకపోయారు? ఎందుకు వదిలిపెట్టారు? నేను ఇందాకే చెప్పాను. పంచాంగాలు పోతాయి, నక్షత్రాలు పోవు. గుర్తుపెట్టుకోండి. వారి కాలంలో ఎన్ని ఇచ్చారు, ఎన్ని ఉన్నాయనేది వేరు. మేము క్రొత్తగా ఒక సిస్టమ్ పెట్టాము. ఉచితంగా వ్యవసాయరంగానికి విద్యుత్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాము. ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా ఆ భారాన్ని మోసేందుకు, వ్యవసాయానికి తోడ్పాటును ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఏది చేసినా ఒక సిస్టమ్ ఉండాలి. సిస్టమ్ ద్వారా చేస్తున్నామని చెప్పాము. 50,000 మాత్రమే కాకుండా కొంత అదనంగా ఇవ్వటానికి ప్రయత్నం చేయాలని గౌరవసభ్యులు చెప్పారు. అలాంటి సలహానే దయాకరరావుగారు కూడా చెప్పారంట. వారి సలహా కూడా ఆలోచన చేస్తాము. గతంలో చేసిందంతా ప్రజలు మర్చిపోయారు, జనానికి తెలియదులే అనుకుని మీరు అడ్డగోలుగా దయచేసి మాట్లాడకండి. వాస్తవాలు గ్రహించండి. మీ కాలంలో ఏమి చేశారో మననం చేసుకోండి. మా మీద దుమ్ముచల్లటానికి ప్రయత్నం చేస్తూ రైతులపట్ల ఎక్కడాలేని అపారమైన, సప్త సముద్రాలకంటే మించిన ప్రేమ పొంగిపొర్లినట్లుగా వ్యవహరిస్తే నమ్మేవారు ఎవరూ లేరు. మీకు రైతులపట్ల ఏ రకమైన భావన ఉన్నదో రైతాంగానికి తెలుసు. అనేకమైన అంకెలు చెబుతున్నాయి. వ్యవసాయరంగంనుండి వచ్చే ఆదాయం గత 7, 8 సంవత్సరాల నుండి గణనీయంగా పడిపోయింది. గ్రాడ్యువల్‌గా గ్రాఫ్ పడిపోయింది. మీరు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారు. కాబట్టి మరలా మంచి రోజులు పునరుద్ధరించటానికి ప్రయత్నం చేస్తాము.

MR. SPEAKER: The two Short Notice Questions 85-C and 80-T are postponed.

All the papers are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Accounts and Audit Report of Acharya N.G.Ranga Agricultural University for the year 1989-90, as required under Section 37(2) of the Andhra Pradesh Agriculture University Act, 1963, along with reasons for delay.

2. A copy of the 28th Annual Report of the Sponge Iron India Limited for the year 2002-2003, in compliance with Section 619-A(2) of the Companies Act, 1956.

Now, Tea break for ten minutes.

(Then the House adjourned at 11.44 AM).

**THE HOUSE REASSEMBLED AT 12.03 P.M.**
**WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR**

శ్రీ ఎమ్. ఎ. గఫూర్: సార్, ఈ రోజు జీరో అవర్ లేకుండా చేశారు.....ఏమిటి సార్ ఇది?

MR.SPEAKER: Yes it is very important, but due to time constraint, it is not being taken-up today. I took the liberty of not allowing it. From tomorrow onwards, definitely I will see that it will be there.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను గౌరవ సభ్యులందరికీ అపీల్ చేసేదేమంటే మామూలుగా మనం ప్రతిరోజూ జీరో అవర్ తీసుకుంటున్నాము. అయితే ఈ రోజు మాత్రం వద్దు. ఎందుకంటేడ్రాట్ మీద చాలా సీరియస్‌గా అందరు సభ్యులూ పార్టిసిపేట్ చేయడం, ఎన్నో విషయాలు చర్చించడం జరుగుతుంది. ఆ తరువాత దానిపై సంబంధిత మంత్రులందరూ సమాధానం చెప్పాలి. ఆ తరువాత ముఖ్యమంత్రి గారు కూడా సమాధానం చెప్పాలి కాబట్టి ఈ రోజు మాత్రం జీరో అవర్ వద్దనుకున్నాము. We will request the Chief Minister to give reply.

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XV (15) - క్రీడలు, యువజనసేవలు**

అభ్యర్థన నెం . **XVI** (16) – వైద్య, ఆరోగ్యం
అభ్యర్థన నెం . **XII** (12) – పాఠశాల విద్య
అభ్యర్థన నెం . **XIII** (13) – ఉన్నత విద్య
అభ్యర్థన నెం . **XIV** (14) – సాంకేతిక విద్య

(ప్రతిపాదించబడినవి)

SRI K.LAXMINARAYANA: Mr. Speaker Sir, On behalf of the Hon'ble Chief Minister I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 124,60,92,000/- under Demand No. XV (15) - Sports and Youth Services"

SRI K.ROSAIAH: Mr.Speaker, Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1658,58,47,000/- under Demand No. XVI (16) - Medical and Health"

SMT.N.RAJYALAXMI : Mr.Speaker, Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs.4238,38,62,000/- under Demand No. XII - School Education"

SRI K.ROSAIAH: Mr.Speaker, Sir, on behalf of the Hon'ble Minister for Higher Education, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.930,70,61,000/- under Demand No. XIII (13) - Higher Education".

SRI N.NARASIMHA REDDY: Mr.Speaker, Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.199,43,94,000/- under Demand No. XIV (14) - Technical Education"

MR.SPEAKER: All the Demands are moved. Cut Motions from 924 to 1065 are deemed to have been moved.

## ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that the working lunch has been arranged for the Members in the inner lobbies of the Assembly Buildings at 1.00 p.m. today. Members are requested to participate in the lunch. The Press is also requested to participate in the lunch arranged behind the Committee Hall No.1 of Assembly Buildings.

## లఘుచర్చ

## రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితి గురించి

Now, reply of Minister for Revenue on drought conditions prevailing in the State.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, రాష్ట్రంలో ఈనాడు నెలకొని వున్న కరువు పరిస్థితుల మీద శాసనసభలో వివిధ పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు గత రెండు రోజులుగా ప్రభుత్వానికి అనేకమైన సూచనలు చేశారు.

మ.12.10

చేసినటువంటి కార్యక్రమాలను కొంతమంది సభ్యులు ప్రశంసించారు. చేసినటువంటి కార్యక్రమాలే గాకుండా ఇంకా కొన్ని కార్యక్రమాలు చేయాలని కొంతమంది సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఇంకా కొంతమంది సభ్యులు ప్రభుత్వం ఇంకా సరిగా స్పందించలేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దురదృష్టం, ఈ రాష్ట్రం గత కొన్నేళ్లుగా కరువు బారిన పడుతూ వుండడం, వర్షాలు లేనందున అనేకమైన సమస్యలు ఈ రాష్ట్రంలో ఉత్పన్నం కావడం కొంత కాలంగా చూస్తున్నాం . ప్రతిపక్షంలో కూర్చున్న పుడు అనేక సందర్భాలలో వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన కార్యక్రమాల గురించి మేము కూడా మాట్లాడాము. ఆనాడున్న ప్రభుత్వానికి మేము అనేకమైన విజ్ఞప్తులు చేశాం . వాళ్లు కొన్ని చేయగలిగారు, కొన్నింటిలో వైఫల్యం చెందారనే విమర్శలు

వచ్చాయి, కొన్ని సందర్భాలలో ప్రజల నుంచి ఆందోళనలు, ఆకలి కేకలు వచ్చాయి. రైతాంగం ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు ఆనాడు వచ్చాయి. ఈనాడున్న పరిస్థితుల్లో వెంటనే పెద్ద మార్పు వస్తుందని ఈ ప్రభుత్వం చెప్పడం లేదు. మేము 70 రోజుల క్రితం బాధ్యతలు తీసుకున్నాం, గడచిన ఈ 70 రోజుల కాలంలో మీరు ఏమి చేశారని సభ్యులు అనేక విషయాలు లేవనెత్తారు. వ్యవసాయం మీద ఆధారపడిన ఏదేశమైనాగాని, ఏ ప్రాంతమైనా గాని, వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రం ఏదైనా దానికి అవసర మైన నీరు అటు వర్షం ద్వారా గాని, కాకపోతే మనం నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా గాని , బోర్‌వెల్స్ ద్వారా గాని ఇతరత్రా మన ప్రయత్నాల ద్వారా ఎక్కడైనా అందించగలిగితే తప్ప ఆ ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందిందన్నది రుజువు కాలేదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో దురదృష్టవశాత్తు నీరు లేకుంటే, ఆ రైతాంగానికి కేవలం ప్రభుత్వమే నీరు ఉన్నపుడు వారు పొందిన ప్రయోజనాన్ని కాంపన్సేట్ చేయడమన్నది సాధ్యం కాదు. దీన్ని గతంలో వున్న ప్రభుత్వం, ఈనాడున్న ప్రభుత్వం, రేపు వస్తున్న ప్రభుత్వం గాని చేయగలుగుతుందనే విశ్వాసం నాకు వ్యక్తిగతంగా లేదని మనవి చేస్తున్నాను. కాని అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ పరంగా కొన్ని కార్యక్రమాలతో వారిని కొంతమేరకు ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంటుంది. ఆ బాధ్యతను ఈనాడు ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పడానికి నాకు ఏమాత్రం సంకోచం లేదని మనవి చేస్తున్నాను.

ఈనాడు గత మూడు సంవత్సరాలలో పడిన వర్షాన్ని తీసుకుంటే, మనరాష్ట్రంలో నార్మల్‌గా రావలసిన రెయిన్ రాలేదు. 2001-2002 వ సంవత్సరంలో మన రాష్ట్రంలో సరిగా వర్షం రానందు వల్ల 999 మండలాలను drought affected Mandals గా ప్రకటించడం జరిగింది. 2002-2003 లో 1087 మండలాలు, 2003-2004 లో 453మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అప్పటికే ఎన్నికల ప్రక్రియలో పడిపోయారు గనుక తదుపరి విషయాలపై శ్రద్ధ చూపించే అవ కాశం ఆనాటి ప్రభుత్వానికి లేకుండా పోయింది. తర్వాత కూడా రాష్ట్రంలో పరిస్థితులు కొద్ది కొద్దిగా మెరుగైనా అనేక ప్రాంతాలలో డ్రౌట్ కండిషన్స్ వున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. రెయిన్ ఫాల్ తీసుకుంటే, ఈ రాష్ట్రంలో నార్మల్ రెయిన్ ఫాల్ 938 మిల్లీ మీటర్లు ఉండవలసిన అవసరం వుంది. మన రాష్ట్రంలో major portion of rain fall ఎప్పుడూ కూడా South-West monsoon నుంచే లభిస్తుంది. టోటల్ రెయిన్ ఫాల్‌లో 624 మిల్లీమీటర్లు కేవలం మనకు సౌత్‌వెస్ట్ మాన్‌సూన్ నుంచే ఈ రాష్ట్రానికి ఎప్పుడూ లభించవలసిన అవసరం వుంది. సౌత్‌వెస్ట్ అంటే జూన్ ఫస్ట్ నుంచి సెప్టెంబర్ 30 వరకు టైము వుంటుంది. ఇప్పటికే జూన్ నెల అయిపోయింది, జూలై చివరిలో వున్నాం , ఇంకా రెండు నెలల సమయం మనకుంది . ఇప్పు డున్న రెయిన్ ఫాల్ చూస్తే, కోస్టల్ ఏరియాలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో కొద్దిగా మెరుగ్గా వుంది యాక్చ్యువల్‌గా 170 మిల్లీమీటర్ల వర్షపాతం అవసరమనుకుంటే 200 మిల్లీమీటర్ల వర్షం ఇక్కడ కురిసింది. రాయలసీమను తీసుకుంటే నార్మల్ రెయిన్ ఫాల్ 114 మిల్లీమీటర్లుండాలి, అయితే 108 మిల్లీమీటర్ల వర్షపాతం వుందక్కడ . అంటే -6 ఎంఎం వుంది. తెలంగాణా రీజియన్ తీసుకుంటే నార్మల్ రెయిన్ ఫాల్ 221.2 మిల్లీమీటర్లుండాలి, యాక్చ్యువల్‌గా 141.6 ఎంఎం మాత్రమే వుంది. ఇక్కడ -36 ఎంఎం వుంది. స్టేట్ మొత్తం తీసుకుంటే ఇప్పటికి నార్మల్ రెయిన్ ఫాల్ 182 ఎంఎం వుండాలి, అయితే యాక్చ్యువల్ రెయిన్ ఫాల్ 168 ఎంఎం మాత్రమే వుంది, -13 ఎంఎం లో వున్నాం . నార్మల్ రెయిన్‌ఫాల్ వుండాల్సింటే అది మైనస్ లో వున్నట్లు రికార్డుల్లో కనిపిస్తోంది. సభ్యులు మొన్న చాలా విషయాలు మాట్లాడారు. గౌరవనీ యులు నాగం జనార్ధన్ రెడ్డి, నరసింహయ్య, వెంకటరెడ్డి, రాజయ్య, నరేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కిషన్ రెడ్డి, మురళీ, దయాకర్ రావు, కొమిరెడ్డి రాములు తదితర సభ్యులంతా మాట్లాడుతూ భిన్నమైన అభిప్రాయాలు చెప్పారు. ఇందులో ముఖ్యంగా వ్యవసాయానికి నీరు లేదని, రైతాంగమంతా వలసలు పోతున్నారని, కొన్ని ప్రాంతాలలో పశువులకు మేపు దొరకడం లేదని, తాగేందుకు కొన్ని ప్రాంతాలలో నీరు దొరకడం లేదని, వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం లేదని, వారికి బియ్యం సపోర్టు ఇవ్వాలని రకరకాల ప్రతిపాదనలు వచ్చాయి. ఈ యాక్టివిటీస్‌ను గతంలో చేశారు, ఇప్పుడుకూడా చేయవలసిన అవసరం వుందనే అభిప్రాయాలు వెలిబుచ్చారు. కృత్రిమంగా కూడా కొన్ని సమస్యలు ఎదురయ్యాయని కొంత మంది మిత్రులు చెప్పారు. రైతాంగం కష్టాలలో వుంది గనుక ఒక ఆరు మాసాల కాలం రైతులకు చట్టపరంగా రుణం ఇచ్చిన వారి నుంచి రైతుకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో మారటోరియం బిల్లు తీసుకొచ్చాం . ఆనాడు పెద్దలు రాజేశ్వరరావుగారు,

టిడిపి కి సంబంధించిన వాళ్లు మాట్లాడారు. ఇతర అనేక మంది పెద్దలు, సభ్యులు మాట్లాడుతూ దీనిపై సూచనలు చేశారు. అది అవసరమని భావించి ఆరోజు – ఆరు మాసాల కాలానికి రుణం ఇచ్చిన వారి నుంచి రుణం పొందిన రైతుకు చట్టపరంగా కొంత ఉపశమనం కలిగించాలని దాన్ని తీసుకొస్తే, దాని వల్ల పూర్తిగా ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో నష్టం వాటిల్లుతోందని అంటు న్నారు. Institutional finance అందరికీ అందించలేము గనుక ఈ బిల్లు తీసుకరావడం వల్ల గ్రామాల్లో ఈనాడు ప్రైవేటు ఫైనాన్స్ లేకుండా పోయిందని, దాని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఈ బిల్లును తీసుకొస్తున్న పుడు దీన్ని మరింత పకడ్బందీగా చేయాలని ఆనాడు మీరంతా చెప్పారు. మళ్లీ ఈనాడు ఇబ్బంది వస్తోందని చెబుతున్నారు. అందుకే కేవలం ఆరు మాసాల కాలానికే మారటోరియం ఇచ్చాం, ఇది శాశ్వతంగా ఇచ్చే మారటోరియం కాదు. ఆరు మాసాల కాలానికే తీసుకొచ్చాం . కొంత మంది రైతులను రక్షించాలని తీసుకొచ్చిన ఈ బిల్లు వల్ల అటువంటి పరిస్థితులు ఉత్పన్నమైతే మళ్లీ దాన్ని సమీక్ష చేస్తాం, అవసరమైతే మీ అందరి అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

మంచినీటిని అందించే విషయానికి సంబంధించి ఈ ప్రభుత్వం ఏమాత్రం వెనుకంజ వేసే అవకాశం లేదు. దానికి పూర్తిగా నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుంది. సభా నాయకులు ఇప్పటికే మొన్ననే కొంత మొత్తం రిలీజ్ చేయడం జరిగింది.

బియ్యం గింజల పంపిణీ ఉధృతం చేయాలని గౌరవ సభ్యులు నరేందర్ రెడ్డి గారు చెప్పారు. గతంలో ఈ విషయంలో అవినీతి జరిగిందని వారు అంగీకరించారు. అవినీతి జరిగినా చాలా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేశామన్నారు. అవినీతి వున్నా, లేకపోయినా మీరు కూడా ఈ కార్యక్రమాన్ని చేయాలని చెబుతున్నారు. ఎటువంటి అవినీతి లేకుండా ఈ కార్య క్రమాన్ని చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. గతంలో జరిగిన పొరపాట్లను రెక్టిఫై చేసి పేద ప్రజలకు చెందవలసినబియ్యం కొంత మంది కాంట్రాక్టర్లకు, దళారీలకు చెందకుండా గట్టిగా చేయాలనే అభిప్రాయంతో గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సూచ నలు అనేక సందర్భాలలో సంబంధిత మంత్రికి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కూడా అభినందిస్తున్నాం . ఇప్పటికే కొంత బియ్యం విడుదల అయింది, ఇంకా విడుదల కావడానికి మన రాష్ట్రంలో సౌత్‌వెస్ట్ మాన్‌సూన్ తాలూకు ప్రభావం పూర్తిగా అర్థం అయితే తప్ప మనం ఎంతమేరకు డిమాండ్ చేయాలి, ఎంతమేరకు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలి, ఎంతమే రకు ప్రతిపాదనలు చేయాలనే విషయంలో పూర్తిగా పిక్చర్ రాదని మనవి చేస్తున్నాను. నెల, ఇరభై రోజుల నుంచి అబ్జర్వేషన్‌లో వున్నాం . సహజంగా ఆగస్టులో భారీ ఎత్తున రాష్ట్రంలో వర్షాలు రావాలి, జూలై ఎండింగులో కూడా భారీ ఎత్తున రావాలి, కాని ఒక మాదిరిగా వచ్చింది. విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల వరకు వర్షం బాగానే ఉన్నట్లు సమాచారం వచ్చింది, మిగతా ప్రాంతాలలో కూడా బాగా వస్తుందనే ఆశతో వున్నాం .

మ.12.20

వర్షం సమృద్ధిగా లేకపోతే మొత్తం రాష్ట్ర ప్రయోజనాలను రక్షించడంలో పూర్తిగా ప్రభుత్వం యాక్టివిటీ చేస్తుందని చెబుతున్నాను. ఖరీఫ్‌కు సంబంధించి గోదావరి క్రింద ఉన్న రెండు ప్రాజెక్టులు తీసివేస్తే మిగతా ప్రాంతం అంతా దండిగా నీరుంది. అంతగా ఇబ్బంది లేదు. కృష్ణ బేసిన్ గురించి చర్చ జరిగింది. ఆలమట్టి గురించి వివాదం ఉంది. ఈ రోజు అన్ని పార్టీల వారు కలిసి ఢిల్లీకి వెళుతున్నారు. కృష్ణ బేసిన్‌కు సంబంధించిన ప్రయత్నం ఫలించాలని సభ్యునిగా ప్రభుత్వం తరపున కోరుకుంటున్నాను. ఇలాంటి సందర్భంలో డెబ్బై రోజులలో ప్రభుత్వం ఏమి చేయలేదని జనార్థన్ రెడ్డిగారు, దయాకర్‌రావుగారు అన్నారు. ఈ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారిని ఆదుకోవడానికి చాలా నిర్ణయాలు చేశారు. కొంతమంది ధనికులు ఏమైపోతుందని అంటున్నారు. ఆ విషయం మీ చెవిలో కూడా పడే ఉంటుంది. కరెంటు బాకీలు మాఫీ, ఉచిత విద్యుత్ నిర్ణయం తీసుకున్నాం . వాటికి సంబంధించిన ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ సభా నాయకులు డీటెయిల్డ్‌గా సమాధానం చెబుతారు. ప్రభుత్వం ఏమి చేయలేదని అనడం బాగాలేదు. విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నామని ఈ విధంగా మాట్లాడుతున్నారు. గ్రామీణ

ప్రాంతంలోని రైతులకు, కూలీలకు సహాయం చేయాలని, వారిని రక్షించాలని వ్యవసాయం మీద ఆధారపడిన వారు 70 శాతం ఉన్నారు కాబట్టి దానికి ప్రపోర్షనేట్‌గా రెవిన్యూ వెళ్లాలని, ఆ విధంగా వారిపై ఖర్చు పెట్టాలని ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. 70 రోజులుగా ఏమి చేయలేద ని ప్రతిపక్షంవారు అంటున్నారు.

(అంతరాయం)

విత్తనాలు అందలేదని చెప్పారు. దానికి సంబందించి వ్యవసాయ శాఖామాత్యులు బ్రీఫ్‌గా చెబుతారు. గ్రామీణ ప్రాంతాలకు రైతాంగానికి అవసరమైన నిర్ణయాలు సభా నాయకులు వారి సమాధానం కావాలని సభ్యులు కోరుకుంటున్నారు. కాబట్టి సమాధానం ఇస్తారు. గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం వర్షాలు మెరుగుగా ఉన్నా, వర్షం గురించి కొంత ఇబ్బంది కలిగింది. రాజయ్యగారు మాట్లాడుతూ పడవలసిన సమయంలో వర్షాలు పడకుంటే రైతాంగానికి ఇబ్బంది అవుతుందని, సరైన అదనులో పడకుంటే ఇబ్బందులు వస్తాయని అన్నారు. డ్రౌట్ ప్రాంతంలో యాక్టివిటీ సరిగా జరగడం లేదనే మాట చెప్పారు. నేను కూడా అంగీకరిస్తున్నాను. రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు కామన్ నార్మ్స్ పెట్టుకొని ఇన్స్యూరెన్స్ కంపెనీలతో మాట్లాడడం జరుగుతుంది. వాటిని పాటిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అటువంటివి తొలగించడానికి వెసులుబాటు ఉంటే పరిశీలన చేద్దాము. డ్రౌట్ పరిస్థితులు ఉండకూడదు. వ్యవసాయానికి సంబంధించి, సీడ్స్ సప్లైకి సంబంధించి, కల్తీకి సంబంధించి వ్యవసాయ శాఖామాత్యులు చెబుతారు. సభా నాయకులు కూడా డీటెయిల్డ్ రిపోర్ట్ ఇస్తారు. క్లారిఫికేషన్స్‌లో నాకు సంబందించినంత వరకు మరల నా సమాధానంలో తెలుపుతానని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, చాలామంది సభ్యులు షార్ట్ డిస్కషన్‌లో మాట్లాడారు. సీడ్ అవైలబిలిటీ, స్పూరియస్ సీడ్, కాంటిన్‌జెన్సీ ప్లాన్‌కు సంబంధించి చాలామంది మాట్లాడారు. విత్తన కొరత ఉందని చెబుతున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ ప్రకారం 5.13 లక్షల క్వింటాల్సు విత్తనం ఏర్పాటు చేయాలి. కాని మేము ప్లాన్ చేసింది 14.42 సోయాబీన్ , క్యాస్టర్, ఇక్కడ తక్కువగా ఉన్న పల్సెస్ లాంటి వాటిని ఇతర రాష్ట్రాలనుండి తెచ్చుకుంటున్నాము. మొత్తం సీడ్ 15.59 లక్షల క్వింటాలు ప్రొక్యూర్ చేయడం జరిగింది. లాస్ట్ ఇయర్‌తో పోల్చి చూస్తే ఖరీఫ్‌లో 10.70 లక్షల క్వింటాల్సు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. లాస్ట్ ఇయర్ కంటే దాదాపు యాభై శాతం 15.59 లక్షల సీడ్‌ను ప్రొక్యూర్ చేయడం జరిగింది. వాటిలో ఇదివరకే 9.72 లక్షల క్వింటాల్సు సీడ్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. కొన్ని సీడ్స్ మాత్రం షార్టేజ్ ఉన్నాయి. అందులో కొన్ని పల్సెస్, క్యాస్టర్ వాటి కోసం ఇతర రాష్ట్రాలతో కూడా సంప్రదించాము. నేషనల్ సీడ్ కార్పోరేషన్ వారితో సంప్రదించి కొంత సీడ్ తెచ్చాము. మిగిలినవి వస్తున్నాయి. సీడ్ కొరత అనేది లేదు. కాంటిన్‌జెన్సీ ప్లాన్ మీ దగ్గర లేదన్నారు. 15 వ తేది వరకు ఖరీఫ్ సీజన్ ఉంది. ఆ తరువాత వర్షాలు రాకపోతే , నీళ్లు రాకపోతే కాంటిన్‌జెన్సీ ప్లాన్ క్రింద ఆలోచన చేస్తారు. ఈ ఖరీఫ్ ప్లాన్ క్రింద ఈ అసెంబ్లీ మొదలైన 2, 3 రోజులలో సభ ముందు ఉంచడం జరిగింది. కాంటిజెన్సీ ప్లాన్ తయారుగా ఉంది. దానికి కావలసిన కృష్ణ నుంచి వాటర్ రావడం ఆలస్యం అయితే ఆ లోపల ఇచ్చే కార్యక్రమానికి, దానికి కావలసిన సీడ్ రెడీగా ఉంది. షార్ట్ డ్యూరేషన్ వరి వంగడాలను తయారుగా ఉంచాము. ఐదు లక్షల అరవై వేల క్వింటాల్సు సిద్ధంగా ఉంది. జొన్న మిగిలినవి అన్నీ యాజ్ ఆన్ నౌ 7,60,776 క్వింటాలు విత్తనం ప్రభుత్వం వద్ద తయారుగా ఉందని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో నలుమూలలా విత్తనం కొరత రాకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

మ.12.30

దానిలో ఎటువంటి అనుమానం వుండవలసిన అవసరం లేదు. సబ్సిడీ గురించి చెప్పినట్లయితే వేరుశెనగ, సోయాబీన్, మొక్కజొన్న అనేవి సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుంది. గతం కంటె చాలా ఎక్కువగా ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందనే విషయాన్ని కూడా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గ్రౌండ్ నట్ 5.42 లక్షల క్వింటాళ్లు ప్రొక్యూర్ చేయడం

జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 4.8 లక్షల క్వింటాళ్లు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. అదే విధంగా 56 వేల క్వింటాళ్ల సోయాబీన్‌ను ఇతర రాష్ట్రాల నుండి తెప్పించి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. మేజ్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. దానికి కూడా సబ్సిడీ ఇస్తున్నాము. ఇప్పుడు వున్న సీడ్ తక్కువ వస్తే దానిని ప్రొక్యూర్ చేయడానికి ఇదివరకు మీకు చెప్పినట్లు ఇతర రాష్ట్రాలతో, నేషనల్ సీడ్ కార్పోరేషన్‌ని అప్రమత్తం చేయడం జరిగిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఒక సభ్యుడు మాట్లాడుతూ విత్తనం వేసి వర్షాలు లేక ఎండిపోవడం వలన వాటి గురించి ఏమి ఆలోచన చేస్తున్నారని అడిగారు. ఆ విధంగా ఎండిపోవడం వలన పోయిన ఖరీఫ్‌లో మేము 70 శాతం సబ్సిడీ ఇచ్చాము, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇది చెబుతారా అని అడిగారు. ముఖ్యమంత్రి గారు ఇది వరకే చెప్పారు. ఏదైతే విత్తనం వేసి ఎండిపోయిందో దానిని ఎసెస్ చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ రిపోర్ట్స్ వస్తున్నాయి. ఎక్కడైతే విత్తనం వేసి ఎండిపోయిందో అక్కడ సబ్సిడీతో కాదు ఫ్రీగా నూటికి నూరు పాళ్లు విత్తనం ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరుగుతుంది.

సభ్యులు మాట్లాడుతూ క్షుపర్వ్యూలో ఎన్ని రకాల విత్తనాలున్నాయని అన్నారు. ఆ క్షుగురించి వాస్తవంగా మాట్లాడాలంటే అది విత్తన కంపెనీలకు అనుకూలంగా వున్నాయి కాని రైతులకు అనుకూలంగా లేదనేది నేను కూడా ఈ సభలో తప్పక ఒప్పుకోవాలి. సభ్యులు ఈ విత్తన చట్టం గురించి కూడా అడిగారు. సోయా సీడ్స్ గురించి అడిగారు. దీని గురించి అనేకమైన చర్యలు ఇదివరకే తీసుకున్నాము. ఈ రెండు మాసాలలోనే మా దృష్టికి వచ్చిన దాదాపు 30 వేల క్వింటాళ్ల సోయా సీడ్స్‌ను సీజ్ చేయడం జరిగింది. ఇప్పుడు వచ్చిన సమాచారం ప్రకారం దాదాపు 7 కోట్ల 66 లక్షల రూపాయల విలువ చేసే సీడ్‌ను సీజ్ చేయడం జరిగింది. ఇది ఇప్పటికీ కూడా కొనసాగుతూనే వుంది.

అధ్యక్షా, ఈ విత్తన చట్టములో చాలా లొసుగులు వున్నాయి. ఈ విత్తన చట్టాన్ని మార్చాలని ముఖ్యమంత్రి గారు మంత్రివర్గ సభ్యులను కూడా తీసుకువెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో, ప్రధాన మంత్రితో రిప్రజెంటేషన్ చేయడం జరిగింది. అయినా కూడా ఆలస్యమవుతుందేమో అని గట్టిగా చర్యలు తీసుకుంటూనే ఈ రాష్ట్రంలోనే మన ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి మనకు మాత్రమే ఒక నూతన చట్టాన్ని ఎందుకు తీసుకురాకూడదు అనే ప్రశ్న తలెత్తినప్పుడు ముఖ్యమంత్రి గారు ఆదేశాలు జారీ చేశారు. ఆ చట్టాన్ని లా డిపార్టుమెంట్‌లో లా సెక్రటరీ గారు రూపొందిస్తున్నారు. వీలున్నంతవరకు ఒక సమగ్రమైనటువంటి విత్తన చట్టాన్ని రైతుకు ఉపకరించేటటువంటిది ఈ శాసనసభ సమావేశాలు ముగిసే లోపలనే తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. ఏదైనా కారణాలతో అది సాధ్యం కాకపోతే ఆర్డినెన్స్ ద్వారా కుడా దానిని తీసుకురావడం జరుగుతుంది. వీటన్నింటిని ఒక పక్క చేస్తూనే అధికారులకు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మీరు ఎంతైనా తీవ్రంగా వుండాలి, ఎక్కడా కూడా మీరు స్పేర్ చేయవలసిన అవసరం లేదని చెప్పడం జరిగింది.

భారతదేశంలో ఈ నకిలీ విత్తనాల విక్రయాలకు సంబంధించి వున్న చట్టాలలో కేసులు బుక్ చేయడం లేకపోతే సీజ్ చేయడం జరుగుతుంది. భారతదేశంలోనే for the first time ఈ ప్రభుత్వం దీని యొక్క ప్రాధాన్యతను గుర్తించి, అధికారులు కూడా ఆ తీవ్రతను గుర్తించి నిన్నటి రోజే గుంటూరు జిల్లాలో జోజిరెడ్డి అనే వ్యక్తి మిరప విత్తనం లైసెన్స్ లేకుండా, నాణ్యమైనవి కాకుండా దాదాపు 32 లక్షల రూపాయల విలువ చేసే 160 కె.జిల మిరప విత్తనాలను అమ్మకం చేస్తూ వుంటే పోలీసులు వాటిని సీజ్ చేశారు. సీజ్ చేయడమే కాకుండా పి.డి. యాక్ట్ క్రింద అతనిని అరెస్ట్ చేసి, రాజమండ్రి సెంట్రల్ జైలులో వుంచడం జరిగింది. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఏ ప్రభుత్వం కూడా చేపట్టనటువంటి ఇటువంటి యాక్ట్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. రైతుల పైన, రాష్ట్రరైతాంగం పైన ఈ ప్రభుత్వం గట్టిగా దృష్టి పెట్టిందని మేము సభా దృష్టికి తీసుకువస్తున్నాము.

అదే విధంగా గ్రామంలోనే విత్తనాలు తయారు చేసే పరిస్థితి వుంది. ఈ రోజు ఏమైతున్నదని కొంతమంది సభ్యులు అడిగారు. వాస్తవానికి ఈ రోజు సీడ్ ఫార్మ్స్ అన్నీ కూడా వేకెంట్‌గా వున్నాయి. వాటిని రివైజ్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. ఈ సీడ్ ఫార్మ్స్‌ని, అక్కడి రైతులను ఎంకరేజ్ చేయడం ద్వారా భవిష్యత్తులో చేయడం జరుగుతుంది. కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ ఈ సీడ్ సర్టిఫికేషన్ అన్నిటికీ వుందా అని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని విత్తన చట్టం ప్రకారం దాని దృష్ట్యా ఇక్కడ మన అవసరం లేకుండానే వాళ్ళే అమ్ముకునేటటువంటి బహుళ జాతి కంపెనీలకు అవకాశం ఇచ్చింది. దానికి కూడా అక్కడ వున్న చట్టములో మార్పు చేయవలసిన అవసరముంది.

కొంతమంది గౌరవసభ్యులు ఇన్సూరెన్స్ గురించి అడిగారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంతవరకూ రాలేదు. మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి గారి పర్స్యుయేషన్ వలన అగ్రికల్చర్ కమీషనర్ గారిని ఒక వారం రోజులు ఢిల్లీలోనే వుంచి ఇన్సూరెన్స్ క్లెయింకు సంబంధించి జూలైలోనే 185 కోట్ల రూపాయల చెక్కును కూడా తీసుకురావడం జరిగింది. గత మూడు, నాలుగు రోజులలో రైతుల అకౌంట్స్‌లోకి కూడా వెళ్లడం జరిగింది. దీనిలో చాలా లోటుపాట్లు వున్నాయి. అది కూడా ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలంగా వున్నాయి. వాటిని కూడా సవరించడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నామనే విషయాన్ని మీకందరకూ మనవి చేస్తున్నాను. ఏది ఏమైనా రైతు పక్షపాతి అయిన గౌరవ ముఖ్యమంత్రి గారు మిగిలిన విషయాలకు రిప్లయ్ ఇస్తారు. సభ్యులు లేవనెత్తిన కొన్ని ముఖ్యమైన విషయాలకు నేను సమాధానం చెప్పాను. మిగిలిన విషయాల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

మ.12.40

Dr. Y.S. RAJASEKHARA REDDY: Sir, my appeal to the House and through you to all the Hon'ble Members of the House is that let us rise above party lines. All said and done the State is under the grip of severe agricultural crisis. ఎప్పుడూ లేని విధంగా అగ్రేరియన్ క్రైసిస్ ఉంది. వ్యవసాయ రంగం చాలా ఇబ్బందులలో ఉంది. ఇంతకు ముందే రెవెన్యూ మినిస్టర్ గారు, అగ్రికల్చర్ మినిస్టర్ గారు ఇప్పటికిప్పుడు తీసుకోవలసిన చర్యల గురించి చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చాలా మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇటువంటి రాష్ట్రంలో వ్యవసాయ రంగం గడచిన మూడు నాలుగు సంవత్సరాలలో కనీవిని ఎరుగని తీవ్రమైన కరవులో పడింది. ఎంత అన్యాయమైన సంక్షోభంలో పడిందని చెప్పడానికి ఇది ఒక మచ్చుతునక. ఇంతకు ముందు ఇదే హౌస్‌లో నేను చెప్పడం జరిగింది. గడచిన పది సంవత్సరాలలో వ్యవసాయం నుండి వచ్చే ఆదాయం జి.ఎస్.డి.పిలో 25 శాతం నుండి 13 శాతానికి పడిపోయింది. Even in real terms the incomes have fallen down. ఇటువంటి పరిస్థితులలో దీనికి కారణాలు ఏమిటి అనే విషయాలు కూలంకషంగా అధ్యయనం చెయ్యాలి. మళ్లీ మళ్లీ ఇటువంటి పరిస్థితులు రాకుండా ఉండడానికి తప్పసరిగా చర్యలు తీసుకోవాలి. ఇందులో ఏ మాత్రం తేడా ఉండదని మనవి చేస్తున్నాను. We cannot close our eyes to the reality. ... నిజమైన పరిస్థితులు ఏమిటి? ఇంత తీవ్రమైన సంక్షభంలో వ్యవసాయం ఉందని మనం గమనించకపోతే ఏ విధంగాను దీనికి సొల్యూషన్ దొరకదు. The disease has to be properly diagnosed. డిసీజ్ ఉందనే విషయాన్ని మనం నిర్ధారణ చేసుకోవాలి. అందులో భేషజాలకు పోవలసిన పని లేదు. తప్పనిసరిగా ఈ జబ్బును నయం చేసుకునే కార్యక్రమాలు చేయాలి. వేరియస్ షార్ట్ టర్మ్ మెజర్స్, ఇప్పటికిప్పుడు చేయవలసిన పనులను గురించి మంత్రులు చెప్పడం జరిగింది. ఇంకా కొన్ని ఉన్నాయి, వాటి గురించి నేను చెబుతాను. మన రాష్ట్రంలో ప్రతి చోట వ్యవసాయం ఏ విధంగా ఫెయిల్ అవుతుందని ప్రతి ఒక్కరూ ఒకసారి గమనించాలని మనవి చేస్తున్నాను. రివర్ వాటర్ సిస్టమ్‌లో నీళ్లు సక్రమంగా రావడం లేదు. డెల్టాస్‌లో నీళ్లు సక్రమంగా వినియోగించుకోకపోవడం వల్ల డెల్టా ప్రాజెక్టులోని ఏరియాలో వ్యవసాయం దెబ్బతింటుంది. అక్కడ వ్యవసాయం పూర్తిగా నాశనం అవుతుంది. మంత్రి గారు చాలా విశ్వాసంగా రెయిన్ ఫాల్ డెఫిసియెన్సీ గురించి చెప్పారు. కేవలం ఫిగర్స్ మట్టుకే మనకు అన్నీ చెప్పవు. ది ప్రొలాంగ్డ్ డ్రై స్పెల్స్, ఒక సారి విత్తనం వేసిన తరువాత ముప్పై, ముప్పై అయిదు రోజులవరకు వర్షం రాకపోతే నూటికి

నూరు పాళ్లు మెట్ట ప్రాంతాలలోని పంట ఎండిపోతుంది. కేవలం పది, పదిహేను, అయిదని లెక్కలు చెప్పినా Even dry spell of 30 to 40 days will kill the crop. ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిగా వ్యవసాయం మీదే ఆధారపడిన ఈ తరుణంలో వ్యయ ప్రయాసలకు తావు లేకుండా ప్రతి ఎకరాకి ఏదో విధంగా ఉన్న పైరుకి సరిపడా నీళ్లు ఇప్పించకపోతే We will not be doing justice to our farmers, to our villagers and to our farm labourers.

అధ్యక్షా, నేను ఇదే హౌస్‌లో 1978 సంవత్సరంలో పి. సుందరయ్య గారు చెప్పిన మాటలు విన్నాను. ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఆ మాటలు మరచిపోలేను. ప్రతి వ్యవసాయ భూమికి కనీసం ప్రతి ఎకరానికి, ఒక్క పైరుకైనా నీళ్లు ఇప్పించవలసిన అవసరం ఉందని ఆయన ఆనాడు చెప్పారు. అందుకు ఎంత డబ్బు ఖర్చు పెట్టినా ఫరవాలేదన్నారు. ప్రభుత్వం తప్పకుండా ఖర్చుపెట్టాలని ఆయన అన్నారు. For various reasons ఇంకా మనం ఈ కార్యక్రమాన్ని పూర్తిగా చేసుకోలేకపోతున్నాం. ఈనాడు మనం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నాము. వర్షాలు చాలా తక్కువగా వచ్చాయి. గడచిన రెండు మాసాలలో అంటే జూన్, జూలై నైలలో యాభై రోజులలో 197 టి.యం.సిల గోదావరి బ్యారేజ్ దగ్గర సర్‌ప్లస్ అయింది. ఆ నీరు సముద్రం పాలైంది. ఒక అధికారి in a jocularly way he was telling how Andhra Pradesh is positioned. పెద్దమనిషికి తల మీద వెంట్రుకలు లేవు, పెద్ద గడ్డం ఉంది అంట. నేను వేరే విధంగా మాట్లాడడం లేదు. గోదావరి నీళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయి. అవసరమైన మేరకు గోదావరి నీళ్లను మనం హార్వెస్ట్ చేసుకుంటే తప్ప, రాష్ట్రంలో ప్రతి చోటకి తీసుకెళ్తే తప్ప మన రాష్ట్రం పూర్తి స్థాయిలో బాగుపడదని తెలుపుతున్నాను. మా పార్టీకి సంబంధించిన ప్రతి శాసనసభ్యుడు అదే విశ్వాసంతో ఉన్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పడ్డా తప్పనిసరిగా ప్రతి చుక్క నీటిని హార్వెస్ట్ చేసుకోవాలి. చిన్న నీటివనరులను, పెద్ద నీటివనరులను తప్పనిసరిగా మనం హార్వెస్ట్ చేసుకోవాలి. ఆ కార్యక్రమంలో భాగంగా 26 పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఐడెంటిఫై చేసి అందులో 8 ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో పూర్తి చేసే కార్యక్రమంలో ఉన్నాం. మరో 18 ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలలో పూర్తి చేసే కార్యక్రమంలో ఉన్నామని తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, దీనికి రు.26 వేల కోట్లు ఖర్చవుతుంది. ఇప్పటికే ఈ రాష్ట్రంలో కాటన్ ప్రాజెక్టు లెక్కపెట్టకుండా మేజర్ ఇరిగేషన్ పొటెన్షియల్ క్రింద 65 లక్షల ఎకరాలు ఉంది. ఈ 65 లక్షలకు మరొక 65 లక్షలకు ఇరిగేషన్ సిస్టమ్‌ను స్టెబిలైజ్ చేస్తే తప్ప ఏ కొంచెం పూర్తవదని తెలుపుతున్నాను. అందుకే, ఈ26 ప్రాజెక్టులకు 26 వేల కోట్లు ఖర్చుపెట్టడమే కాకుండా మరో 26 ప్రాజెక్టులతో వచ్చే ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేసుకోవాలి. పెద్ద ప్రాజెక్టులైన ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం ప్రాజెక్టులకు మరో 24 వేల కోట్ల రూపాయలు అవుతాయి. We would like to harness every drop of water available in the State.

(ఇంటరప్షన్)

సుబ్బారాయుడు గారు ఏదో అడగాలనుకుంటున్నట్లున్నారు
మ. 12.50

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. సుబ్బారాయుడుః గౌరవ ముఖ్యమంత్రిగారిని డిస్టర్బ్ చెయ్యాలని కాదు. వారు చెబుతున్నప్పుడు మామూలుగా నేను డిమాండ్ చూసుకుంటూ, పోలవరం, ఇచ్చంపల్లి వీటి నాలుగు ప్రాజెక్టులకు ఈ సంవత్సరం బడ్జెటులో రు. 18 కోట్లు ఉన్నాయి అని అన్నాను. ఆ మాట విని ముఖ్యమంత్రిగారు చెప్పమన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టులకు రు. 18 కోట్లు ఈ సంవత్సరం పెట్టాము. చాలా తక్కువగా పెట్టాము. ఏ విధంగా త్వరగా పూర్తి చేసే ఆలోచన ఉందని తెలియచేస్తే మంచిది, నాకు అవకాశం ఇచ్చినందుకు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః సుబ్బారాయుడు గారు మంచి ప్రశ్న అడిగారు. మేమంటున్నాం. మొత్తం 26 ప్రాజెక్టులకు సొమ్ములు ఏర్పాటు చేసుకోగలుగుతున్నాము. తప్పకుండా చెప్పిన మేరకు రెండు సంవత్సరాలలో 8 ప్రాజెక్టులు, మిగతా 18 ప్రాజెక్టులు 5 సంవత్సరాలలో పూర్తి చేసుకోగలుగుతున్నాము. దానికి కావలసిన డబ్బు కేటాయించాము. పోయిన సంవత్సరం కేటాయించిన దాని కంటే 200 శాతం అధికంగా ఈ సంవత్సరం ఇరిగేషన్ బడ్జెటులో కేటాయించాము. ఆ వివరాల జోలికి పోదలుచుకోలేదు. మిగతా 4 ప్రాజెక్టులకు సంబంధించి, నిధులను సెర్చ్ చేసే ప్రాసెస్‌లో ఉన్నాము. అంతకు ముందు వారన్నారు. '' మా ముఖాలు చూసి బాగా, విపరీతంగా అప్పులు వస్తున్నాయి'' అన్నారు. వారిని చూసే అప్పులు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. కానీ తెచ్చిన ప్రతి పైసా కూడా సద్వినియోగం చేసేట్లు కూడా చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ సంవత్సరం, ఈ 50 రోజులలోనే 197 టి.ఎం.సిల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి కలిసిపోతోంది. ఈ ప్రకారం 3000 టి.ఎం.సిల నీరు సముద్రంలోని కలిసిపోతుంది. 750 టి.ఎం.సిల గోదావరి నీరు కూడా సక్రమంగా వాడడం లేదు. మరొక 750 టి.ఎం.సిల నీరు వాడుకోగలిగితే చాలా వరకూ సమస్యలు తీరిపోతాయి. ఆ సమస్యలు తీరడమే కాకుండా కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టుకి కూడా గోదావరి నీరు తెచ్చుకుంటే, ఈ రాష్ట్రానికి సంబంధించిన మిగతా ప్రాంతాలకు అంటే దక్షిణ తెలంగాణా, ప్రకాశం, రాయలసీమ జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్టులు శ్రీశైలం మీద ఆధారపడడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజున నీటి గురించి ఎన్నెన్ని రకాలుగా ఆశలు పడుతున్నామో, ఎన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నామో మళ్లీ ప్రత్యేకంగా చెప్పక్కర లేదు. పోలవరం ఒక్కటే పూర్తి చేసుకున్నా కూడా ఈ రోజు కృష్ణా డెల్టాకు వాడుకుంటే 180 టి.ఎం.సిల నీరు శ్రీశైలం నుంచి దక్షిణ తెలంగాణాకో , నాగార్జన సాగర్ కెనాల్స్‌కో, రాయలసీమకో, ప్రకాశం జిల్లాకో వాడుకునే అవకాశముంది. నాగార్జున సాగర్ ఆయకట్టుకి కూడా గోదావరి నీరు తెచ్చుకుంటే ఎంత బాగుంటుందో ఒక్కసారి ఆలోచించండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఇరిగేషన్ డిమాండ్‌లో మాట్లాడమనండి.

(ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః హంద్రీ-నీవా సుజల స్రవంతికి మేము గడిచిన రెండు మాసాలుగా చేసిన పనులు ....... చేసిన పనులు వినడానికి అంత భయం ఎందుకండీ? హంద్రీ-నీవా తెలుగు దేశం పార్టీ వారు ఏం చేశారో చెప్పకూడదు అనుకుంటున్నాను. మరీ తప్పనిసరయితే చెప్పమంటే చెబుతాను.

(ఇంటరప్షన్స్)

హంద్రీ-నీవాకు 1994వ సంవత్సరం ఎన్నికలలో, 1999 ఎన్నికలలో పునాది రాయి వేశారు. పునాది రాళ్లు సమాధి రాళ్లగా మారాయి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః పోలవరం గురించి చెప్పమనండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  హంద్రీ నీవాకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా రాలేదు. హంద్రీ–నీవా, గాలేరు–నగరికి చాలా పెద్దయెత్తున తీసుకోబోతున్నాము. సోమశిలకు సంబంధించిన ప్రాజెక్టు పూర్తయినా, కనీసం స్టోరేజీ కెపాసిటీ పూర్తిగా తెచ్చుకోడానికి ఓపిక లేకుండా ఉంది. కారణం ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి కాలేదు. ఈ సంవత్సరం పూర్తి చేస్తాము. ఎప్పుడు నీరు వచ్చినా పూర్తిగా నిలువ పెట్టే ఏర్పాటు చేస్తున్నాము. తెలుగు గంగకి గడచిన 15 సంవత్సరాలలో రు. 13 వందల కోట్లు ఖర్చు చేశారు. వచ్చే రెండు సంవత్సరాలలో మేము రు. 1500 కోట్లు ఖర్చు చేసే ప్రయత్నం చేస్తున్నాము.  వారు గడచిన 15 సంవత్సరాలలో రు. 13 వందల కోట్లు ఖర్చు పెడితే, మేము రెండు సంవత్సరాలలో రు. 15 వందల కోట్లు ఖర్చు చేస్తాము. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకి ఫస్ట్ ఫేజ్ పూర్తి కావడానికి రు. 170 కోట్లు ఇంకా అవసరం.  రు. 170 కోట్లు ఈ సంవత్సరం బడ్జెటులో పెట్టాము. శ్రీరాంసాగర్ రెండవ స్టేజ్‌కు రు. 160 కోట్లు, ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు  రు. 170 కోట్లు మొత్తం రు. 330 కోట్లు బడ్జెటులో కేటాయించాము. మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి దత్తత తీసుకున్నామనో, మరొకటో అన్నారు. వాటి గురించి పోదలుచుకోలేదు. రు. 570 కోట్లు మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి, భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడులకు కేటాయించాము. నిజామాబాదులో గుప్పాఅలీ సాగర్ ప్రాజెక్టు రెండు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రయత్నంలో ఉన్నాము. ఎల్లంపల్లి ప్రాజెక్టుకి అడ్మినిస్ట్రేటివ్  శాంక్షన్ ఇవ్వడం జరిగింది. రు. 900 కోట్లకు పనులు తీసుకునే ప్రయత్నంలో ఉన్నాము. ఈ నెల 22న పునాది రాయి వెయ్యాలని ఉంది. 28 వతేదీకి పోస్ట్‌పోన్ అయింది, ఢిల్లీ వెళ్లాలి కనుక.  అందులో 6 టి.ఎం.సిల నీరు మిగుల్చుకుంటే.....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్..

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః గుప్పా అలీ సాగర్, నిజామాబాదులో  రెండు ప్రాజెక్టులు కట్టుకోడానికి నీరు ఎవైలబిలిటీ ఉంది. నల్గొండలో ఎ.ఎం.ఆర్‌కు సంబంధించి బ్యాలెన్స్ వర్క్స్ రు. 620 కోట్లకు ఉంది. వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తాము. 2.2 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే ప్రయత్నం చేస్తాము. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఒకటి ఎప్పుడూ కూడా మరచిపోయింది. ఆల్‌మట్టి ప్రాజెక్టు కడుతుంటే కృష్ణా డెల్టాకు ఇబ్బంది, నాగార్జున సాగర్ డెల్టా ఇబ్బంది పడుతుందని ఆలోచించలేదు. అవతల వారు ప్రాజెక్టులు కడుతూనే ఉన్నారు. ఆల్‌మట్టి కట్టిన తరువాత కృష్ణ మీద ఎక్కువ ఆధారపడకుండా, కనీసం కృష్ణా డెల్టాకు నీరు ఇప్పించడానికి ఉపయోగిస్తుంది అనే ఉద్దేశంతో మేము ఒక వైపున పులిచింతల ప్రాజెక్టులో పనులు మొదలు పెడుతున్నాము పది, పదిహేను రోజులలో.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి ''కరవు మీద మాట్లాడమనండి'' అనే అభ్యంతరాలు)

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఎంతో కొంత చేసి, వచ్చే నాలుగయిదు సంవత్సరాలలో చేస్తాము. కృష్ణా డెల్టాకు సంబంధించి జూన్‌కి విత్తనాలు వెయ్యగలిగే వారు. పంట వెయ్యగలిగేవారు గడచిన వంద సంవత్సరాలలో.  ఆ పంట పండిన తరువాత మళ్లీ రెండవ పంటకు మినుముల పంట కార్యక్రమం చేసే వారు. గడచిన మూడు, నాలుగు సంవత్సరాలలో మన పుణ్యమా అని రెండవ పంట పండే పరిస్థితి ఏ మాత్రం లేదు. అటువంటి పరిస్థితి నుంచి పూర్వ వైభవం వచ్చే ప్రయత్నం తప్పకుండా చేస్తాము.

(ఇంటరప్షన్స్)

పోలవరం పూర్తి చేసుకోగలిగితే .......

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః గలిగితే ఏమిటి?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  స్టెబిలైజ్ కావడమే కాకుండా, ఉభయ గోదావరి జిల్లాలలో అప్ ల్యాండ్‌లో నీరు ఇవ్వడమే కాకుండా, శ్రీకాకుళం వరకూ ప్రతి ఎకరానికి నీరు ఇచ్చే కార్యక్రమం అవుతుంది. ఎస్. ఇది కాస్ట్‌లీ ఎఫైర్. పోలవరంకు రు. 9 వేల కోట్లు అవుతుంది. We will complete it. ఎక్కడో ఒక చోట నుంచి తెస్తాము. బెగ్, బారో ఆర్ స్టీల్. ఎక్కడ నుంచయినా తెస్తాము. We are committed to all the projects in Godavari. ఇరిగేషన్ మాత్రమే కాదు బోలెడంత పవర్ జనరేషన్ కూడా అవుతుంది. 900 మెగావాట్ల పవర్ జనరేట్ అవుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకర రావుః ఒక్క నిమిషం అధ్యక్షా..... కరవు గురించి చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి. మీరు అడిగారు కదా? లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ మెజర్స్ గురించి అని ముఖ్యమంత్రిగారు మొదలే చెప్పారు.
మ 1.00

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– ఇన్ని రకాలుగా కరవు కాబట్టి ఈ ప్రాజెక్టుల గురించి ఎందుకు ఇంతగా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. అంత బాధ ఎందుకో అర్థం కావడం లేదు. కరవు శాశ్వతంగా రూపు మాపుకోవాలంటే శాశ్వత ప్రాతిపదికన ప్రాజెక్టులు తీసుకోవలసిన అవసరం ఉన్నదా, లేదా? ఇటువంటి ఆలోచనలు మీరు ఎందుకు చేయలేదు? 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. దయాకర రావు గారూ మీ ముందు ఉన్న మీ నాయకుడిని అడగండి. మీ నాయకుడికి 9 సంవత్సరాల క్రితమే చెప్పాను. ఇరిగేషన్ ప్రాజెక్టులపైన జూబిలీ హాలులో ఎం.పి ల సమావేశంలో చెప్పాను. మాక్జిమమ్ అటెన్షన్ పే చేయమన్నాను. ఐటటజీఙ్బజో౹ ఇట్బ్పొచ్టిట జీట జాజీఙ్బజాజ్ఫీ ౹జ్టజ్ఫి ఖ్ఫ్బి. మరీ ముఖ్యంగా కృష్ణానదీ జలాలకు సంబంధించి 9 సంవత్సరాల క్రితమే చెప్పాను – మీ ముందు ఉన్న మీ నాయకుడి గారికి. ఈ ప్రాజెక్టులు పూర్తి చేసుకోలేకపోతే కృష్ణా నదికి సంబంధించి ప్రస్తుతం ఉన్న సర్‌ప్లస్ వాటర్ అంతా 2000 సంవత్సరం వరకూ వాడుకోవడానికి సంపూర్ణమైన అవకాశాలు మీకు ఉన్నాయి అని 1996 లో చెప్పాను. More than 8 years back ఇక్కడ జూబిలీ హాలులో ఎం.పి ల సమావేశంలో ఆ రోజునే చెప్పాను. ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన మాక్జిమమ్ కాన్‌సన్‌ట్రేట్ చేయండి చంద్రబాబు నాయుడు గారూ – ముఖ్యమంత్రిగా ఒక మంచి అవకాశం మీకు వచ్చింది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయగలిగితే మీ పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది లేకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతారేమో అని కూడా అన్నాను. Iam not hiding anything. ఇవ్వాళ నేను కూడా చెబుతున్నాను. రాష్ట్రానికి సంబంధించిన 26 ప్రాజెక్టులు వచ్చే 5 సంవత్సరాలలో పూర్తి చేస్తాము. గోదావరికి సంబంధించిన మరో నాలుగు ప్రాజెక్టులు పూర్తి చేసే ప్రయత్నం చేస్తాను అని చెప్పాను. మరొక నాలుగు, ఐదు సంవత్సరాలలో కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా ఉంటే నేను కూడా చరిత్రహీనుడిగా మిగిలిపోతాను. చరిత్రహీనుడిగా మిగలడానికి నేను సిద్ధంగా లేను.

(అంతరాయం)

వినడానికి ఇంత ఇబ్బందా వీళ్లకు. చరిత్ర సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాను. తప్పుని సరిగా సృష్టిస్తాను. We want to change Andhra Pradesh. ఆంధ్రప్రదేశ్ యొక్క రూపు, రేఖ, స్వరూపం మారుస్తాము అంటే ఇదే. It is what we are going to do. Yes, we will show that we have done it.

(అంతరాయం)

ఎందుకు అంత బాధపడుతున్నారు? ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజు నుంచి కూడా – అంతకు ముందు మేము చేసిన ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోవాలనే పద్ధతులలో ఉన్నాము. ఈ రాష్ట్రంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– పాయింటాఫ్ ఆర్డర్ సర్.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– రైతాంగం కరెంటు ఛార్జీలు కట్టలేని పరిస్థితులలో ఉన్నారు. కట్టలేకుండా ఉన్నారని ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన మరు క్షణమే ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతాంగానికి పూర్తిగా ఉచిత కరెంటు ఇచ్చే కార్యక్రమం చేస్తాము అని చెప్పిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం మాది. అంతే కాదు ––

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడుగుతుంటే ఇవ్వరా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– షార్ట్ డిస్కషన్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– ఈ ఒక్క సంవత్సరంలో రు.437 కోట్లు ఉచితంగా రైతాంగానికి కరెంటు ఇవ్వడం కోసం ఖర్చు పెడుతున్నాము. ఇదే కాదు, గడచిన కొన్ని సంవత్సరాలుగా బీద రైతాంగం కరెంటు బిల్లులు కట్టలేకపోతే – ఇవ్వాళ కూడా డిస్కషన్‌కు వచ్చింది. రైతాంగం కరెంటు బిల్లులు కట్టలేకపోతే వారికి సంబంధించిన మోటార్సు, స్టార్టర్స్ తీసుకు వెళితే ఇది ఏమి అన్యాయం – మోటార్సు, స్టార్టర్స్ తీసుకువెళుతున్నారు అని చెప్పి మా శాసనసభ్యుడు ఆరోజు అక్కడ కూర్చుని నిలదీశారు. ఆ నిలదీసిన క్రిష్ణారావు గారు ఇప్పుడు ఇక్కడ శాసన సభ్యుడిగా ఉన్నారు. శాసన సభలో నిలదీసిన వారి మీద కేసులు పెడితే వారు వారం రోజులు జైలులో ఉన్నారు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి షేమ్ షేమ్ అన్న మాటలు)

అటువంటి ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి నేను అధికారంలోకి వచ్చిన వెంటనే రు.13 వేల కోట్ల కరెంటు బకాయిలు మాఫీ చేశాను. ఆ ఘనకీర్తి మా రాష్ట్ర ప్రభుత్వానిది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అడుగుతుంటే కూడా ఇవ్వరా?

(అంతరాయం)

MR. SPEAKER: We are in Short Discussion. Can you read out the rule?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఒక డీవియేషన్ ఇక్కడ కనపడుతోంది. Please clarify one thing.

MR. SPEAKER: Can you please read out the rule?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– రూల్ 302. ఇక్కడ స్పష్టంగా డీవియేషన్ జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:– రూల్ చదవండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– రూలు 302 లో చాలా క్లియర్‌గా ఉంది. దీనిలో ఇక్కడ సబ్జెక్టు డీవియేషన్ జరుగుతోంది. హౌస్‌కి బిజినెస్ ఉంది. డ్రాట్ మీద డిస్కషన్ ఉంది. దీని తరువాత మళ్లీ డిమాండ్స్ పైన ఇమీడియట్‌గా మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు రిప్లయ్ చెప్పాలి. ఇది జరుగుతుందా, అది జరుగుతుందో, లేదో మాకు అర్థం కావడం లేదు. Please clarify it.

MR.SPEAKER: You made your point clear. I asked you to read out the rule for your own satisfaction.

(Interruptions)

MR.SPEAKER: You have quoted rule 302. It does not attract your intervention now. అందుకే రూలు చదవండి అని చెప్పాను. I asked you to read out the rule for your own satisfaction. నేను మీ సాటిసఫ్యాక్షన్ కొరకే చదవమని చెప్పాను. మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద వచ్చారు. మీరు రూలు 302 చెప్పారు. ఆ రూలు చదవండి. After that you will be satisfied that it does not come under rule 302.

SRI T.DEVENDER GOUD: Sir, please see rule 302(2). "Point of order may be raised in relation to the business before the House at the moment." I am raising that point of order, Sir. What is the business before the House? Speaker may clarify it. There are two items of business before us as per my knowledge. One is going on the subject of drought. The second is Hon'ble Minister for Major Irrigation is supposed to give reply, which was postponed yesterday. Whether you clubbed both of them or taken up separately so that we can prepare for them? అధ్యక్షా, ఇప్పుడు రెండూ క్లబ్ చేసి మేజర్ ఇరిగేషన్ డిమాండ్స్ పైన కూడా ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తున్నట్లా? అదే విధంగా డ్రాట్ పైన మాత్రమే ఇచ్చినట్లా? ఇరిగేషన్ ప్రాజెక్టులు 5, 10 సంవత్సరాలలో కట్టవచ్చు.

(అంతరాయం)

MR.SPEAKER: You have sought for my clarification. Please take your seats.

మ.1.10

నేను క్లారిఫై చేస్తున్నాను కదా. కరువుపైననే చర్చ జరుగుతోంది. The Chief Minister is explaining about the short-term as well long-term measures to tackle the drought. He has mentioned only with regard to that.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, now are we continuing with the discussion on the drought ?

మిస్టర్ స్పీకర్: మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు రిప్లయ్ వచ్చింది. You have asked as to whether we are having discussion on the drought or we are having reply to the Demand on Irrigation. I have made it clear.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, వన్ సబ్‌మిషన్.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు కరువుపైన చర్చ నడుస్తోంది. టేక్ యువర్ సీట్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మమ్మల్ని చెప్పనీయండి. వన్ సబ్మిషన్.

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా,

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్ : Kindly hear me please. చర్చ కరువుపైన జరుగుతోంది. చీఫ్ మినిష్టర్ గారు యినిషియేట్ చేస్తూ, షార్ట్ టెర్మ్, లాంగ్ టెర్మ్ మెజర్స్ గురించి చెబుతానని చెప్పారు. కరువుపై చర్చ అయిపోయిన తరువాత డిమాండ్స్ టేకప్ చేద్దాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఐ వెల్కం యిట్ సర్. గౌరవ ముఖ్యమంత్రిగారు లాంగ్ టెర్మ్, షార్ట్ టెర్మ్‌లో జరుగుతున్న పరిస్థితిని వివరించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని నేను ఆహ్వానిస్తున్నాను. గౌరవముఖ్యమంత్రి గారికి నా రిక్వెస్ట్ ఏమంటే , లాంగ్ టెర్మ్, షార్ట్ టెర్మ్‌లో తీసుకునే చర్యల విషయంలో మేము కొన్ని ప్రశ్నలు అడుగుతాము. వారు హౌస్‌లో వుండి మేము ప్రాజెక్టులను గురించి, లాంగ్ అండ్ షార్ట్ టెర్మ్ మెజర్స్ గురించి అడిగే ప్రశ్నలకు జవాబు చెబితేబాగుంటుంది.

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, దురదృష్టం , ఇప్పటికైనా వారు గాని వారి పార్టీ వారు గాని కొంచెం మైండ్ సెట్ మార్చుకుంటే మంచిది. వారు విజన్ 2020 అన్నారు అధ్యక్షా. అది ఎక్కడికి పోయిందో అర్థం కావడంలేదు కాని , వారికి లాంగ్ టెర్మ్ స్ట్రాటజీ వుండి వుంటే బాగుండేది. మేము ఈరోజు చెబుతున్న ఆలోచనలు కొత్తగా చెబుతున్నవి కాదు. రోశయ్య గారు నిన్న ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టుకు పునాది రాయి వేయడానికి పోయివచ్చారు. ' గత 20, 30 సంవత్సరాలుగా వింటూ వున్నాము. ఈ నాటికి మెటీరియలైజ్ అవుతోంది' అని ఆ ప్రాంతానికి చెందినవారంతా సంతోషంగా వున్నారు. మేమల్లా చెబుతున్నది ఏమంటే 8, 9 సంవత్సరాల క్రితం అధికారంలో వున్న ప్రభుత్వానికి ఈ ఆలోచన వచ్చి వుంటే ఈనాడు యింతటి కరువుతో బాధపడేవారం కాదు అధ్యక్షా. వారి విజన్ వేరే రకంగా వుంది. మా విజన్, వచ్చే ఐదు సంవత్సరాలకల్లా తప్పకుండా ఈ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నది. We are ready to answer their clarifications. క్లారిఫికేషన్స్ అడగమనండి. 'బడ్జెట్‌లో ఏమి ఒరగబెట్టారు? ఎల్లంపల్లికి ఎట్లా పునాది రాయి వేస్తున్నారు' అని అడగమనండి. చెబుతాను.

( ఇంటరప్షన్స్ )

We will stand by it. We want to transfer our State into Harithandhra Pradesh. We will do it. Sir, we are in the midst of severe agrarian crisis. ఇంత సీరియస్ ఆగ్రేరియన్ క్రైసిస్ వున్నప్పుడు, కొన్ని సంవత్సరాల క్రితమే కళ్లు తెరిచి వుంటే ఈ సమస్య యింతవరకు వచ్చేది కాదు. దురదృష్టం...We only want to close our eyes. అధ్యక్షా, ఈనాడు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీని పాపం ఎవరిది అధ్యక్షా?

( ఇంటరప్షోన్స్ )

అధ్యక్షా, ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఒకటిన్నర లక్షల ఎక్స్‌గ్రేషియా యిస్తున్నాము. అందులో మొదటి రు. 50 వేలు, రైతు చేసిన లక్ష రూపాయలో, రెండు లక్షల రూపాయలో అప్పులు కట్టడానికి – ప్రైవేట్ అప్పులు కాని, యిన్‌స్టిట్యూషనల్ అప్పులు గాని – రైతు దామాషా ప్రకారం అప్పులు కట్టడానికి బ్యాంకులు కూడా ఒప్పుకున్నాయి. బ్యాంకులు కూడా అదే ప్రపోర్షన్‌లో తీసుకోవడానికి ఒప్పుకున్నాయి. రైతు కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోకుండా , వారి భార్యాబిడ్డలను రుణ విముక్తులను చేస్తున్నాము ఈ రు.50 వేలతో. బ్యాంకులు కూడా యిందుకు ఒప్పుకున్నాయి. అంతే కాదు, యివన్నీ చూసి ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు బ్యాంకులను ఆదేశించారు. ఈయొక్క కుటుంబాలలోని వ్యక్తులలో స్వయం ఉపాధి కల్పనా కార్యక్రమాలకు అర్హులైన వారందరికీ, ఒక్కొక్క కుటుంబంలో ఒక్కరికైనా ఆల్టర్‌నేటివ్ వృత్తి చూపించవలసిందిగా ఆయన బ్యాంకులను కోరారు. ఆంధ్రా బ్యాంక్ 145 రైతు కుటుంబాలలోని వ్యక్తులకు, వారి పిల్లలకో, కుటుంబ సభ్యులకో 145 మందికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ యిచ్చి రుణం యిచ్చే ఏర్పాటు చేస్తున్నారు అధ్యక్షా. ప్రధానమంత్రి ప్రత్యేకంగా చూసి మేమిచ్చే రు. 1 లక్షా 50 వేలు కాకుండా మరొక రు.50 వేలు యిచ్చే ఏర్పాటు చేశారు అధ్యక్షా. నేను ప్రతిపక్షాన్ని అడుగుతున్నాను. ప్రతిపక్షాల వారు మేము రు.1 లక్షా 50 వేలు, మరొక రు. 50 వేలు అదనంగా యిచ్చిన తరువాత ఆత్మహత్యలు ఎక్కువ అయినాయని అంటున్నారు. మీరు ఆ మాట చెబుతారా? Are you wanting to say this ? మేము రైతాంగానికి ఎక్స్‌గ్రేషియా యిస్తూ వుంటే , ఈ యొక్క ఎక్స్‌గ్రేషియా యివ్వడం వల్ల రైతులు యింకా చనిపోతున్నారని మీరు అంటున్నారా? చెప్పండి. Do you want to say this ?

శ్రీ టి . దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఒక్క విషయం . మాకు అవగాహన లేకపోవచ్చు. ఎలక్షన్స్‌కు ముందు, వారు ప్రమాణ స్వీకారం చేయకముందు గత ఆరు నెలల డేటా తీసుకోండి. మీ దగ్గర ఆ డేటా వుండేవుంటుంది. వారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఈనాటివరకు 900 మంది రైతులు చనిపోయినట్లుగా మాకు సమాచారం వుంది. అధికారిక సమాచారం మీరు చెప్పండి. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు జరగడానికి వీలులేదని చెప్పిన తరువాతనే ఎందుకు ఆత్మహత్యలు పెరిగాయి? ఈరోజు కూడా 20 మంది చనిపోయారు

( ఇంటరప్షన్స్ )

మీ ప్రకటనలు, మారటోరియం ప్రకటనలతో గందరగోళాన్ని సృష్టించిన సంగతి వాస్తవం కాదా? లేనట్లయితే రైతులు ఎందుకు చనిపోతున్నారు? మీ ప్రమాణ స్వీకారం మరుసటి రోజు 15 మందో, 20 మందో చనిపోయారు. అంతకుముందు వన్ యియర్ డేటా తీసుకుంటే ఎంతమంది చనిపోయారనేది, రికార్డులు మీ దగ్గరే వుంటాయి, చూడండి. మీరు ప్రమాణస్వీకారం చేసిననాటి నుండి యిప్పటివరకు ఎంతమంది చనిపోయారు?

మ.1.20

ఆ ఫిగర్స్ ఉన్నాయి. ఆ ఫిగర్స్ ఎక్కడి నుండి వచ్చాయి, ఎందుకు వచ్చాయి? అవి మాకు అర్థం కాలేదు. మీకేమైనా అర్థమయితే మాకు ఎక్స్‌ప్లేయిన్ చేయండి తెలుసుకుంటాము. ఈ రెండున్నర నెలల లోపలే, అంటే ఈ షార్ట్ పీరియడ్‌లోనే 900 మంది ఎందుకు చనిపోయారో పోనీ మీరైనా ఎక్స్‌ప్లేయిన్ చేయండి, మాకు అర్థం కాకపోతే.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, జూలై 18వ తేది ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం పుస్తకంలో ఒక చిన్న పిట్ట కథ వచ్చింది. ఏమిటంటే :–

బాగా చదువుకున్న పండితుడు ఒకాయన ఒక రోజు నూనె గానుగ దగ్గరికి వెళ్లాడు.

నువ్వులు ఆడించే గానుగ అది. అప్పుడే కూర తిరగమాత పెట్టినట్టు కమ్మటి వాసన వస్తోంది. ఒక ఎద్దు తప్ప ఎవరూ కనిపించలేదు. దాని మెడలోని గంట శబ్దం తప్ప ఇంకే అలికిడి లేదు. వచ్చిన పెద్దాయన చుట్టూ చూసి రామయ్యా అని గట్టిగా పిలిచాడు. గానుగ యజమాని గుడిసెలో నుంచి పరిగెత్తుకుంటూ వచ్చాడు. నూనె కొన్న తర్వాత పండితుడు అతడ్ని అడిగాడు. ఎప్పుడొచ్చినా ఉండవు, అయినా పని నడుస్తూ ఉంటుంది ఎలా....... అని. ఎద్దు మెడలో గంట కట్టింది అందుకే కదయ్యా . గంట శబ్దం వినబడుతున్నంత సేపూ ఎద్దు తిరుగుతున్నట్లే, పని నడుస్తున్నట్లే . అది ఆగినప్పుడు నిద్రలో ఉన్నా తెలుస్తుంది. లేచి పరిగెత్తుకొచ్చి కాస్త పచ్చగడ్డేసి, నీళ్లు పెట్టి, మెడ నిమిరి మళ్లీ నడవడం మొదలుపెట్టాక నేనెళ్లి నా పని చూసుకుంటా ....అన్నాడు రామయ్య. పండితుడికి అనుమానం తీరలేదు. ఎద్దు ఒకే చోట నిలబడి తల మాత్రం ఆడిస్తుంటే నీకు గంట శబ్దం వినబడుతుంది కాని పని సాగదు కదా .....అప్పుడెలా అన్నాడు. నా ఎద్దు అలా చెయ్యదని రామయ్య నమ్మకంగా చెప్పాడు. ఎలా చెప్పగలవు అని పండితుడు సమాధానం కోసం పట్టుపట్టాడు. అది మీలాగా చదువుకున్నది కాదయ్య దానికా ఆలోచనే రాదు.......అని చెప్పాడు రామయ్య .

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వనాలు )

రైతులు నిజంగా అప్పుల వల్లే ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసం చేసుకుంటున్నారా అని రైతులు కాని వాళ్లంతా అనుమానాలు వ్యక్తం చేయడం విన్నాక ఈ కథ గుర్తొచ్చింది, అని ఈ విధంగా ఆదివారం సంచికలో చదువుమాంద్యం అనే శీర్షిక కింద వ్రాయబడింది. ...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు : చిన్న క్లారిఫికేషన్ అధ్యక్షా .....

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : దీనికి సంబంధించి ఇంతకు ముందు దేవేందర్‌గౌడ్‌గారు ......

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతునే ఉన్నారు )

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్‌గారు అడిగారు కాబట్టి ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. మీరు కూర్చోండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : .....ఈ రెండు మాసాల్లో ఆత్మహత్యలు పెరిగాయి మా లెక్కల ప్రకారం 900 మంది చనిపోయారన్నారు. మేము ప్రతి ఆత్మహత్యకు సంబంధించి కేసును గురించి కూడా డిటేల్డ్‌గా .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్ : వారు న్యూస్‌పేపర్లో వచ్చిన దానిని కోట్ చేశారండి. అంతే.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ప్రతి ఆత్మహత్యకు సంబంధించి కేసు కూడా డిటేల్డ్‌గా వెరిఫై చేయిస్తున్నాము. అది 900 కావచ్చు, లేకపోతే 90 కావచ్చు, లేకపోతే 1800 కావచ్చు. We are not going into the details. ఎంతైనా కానివ్వండి, దానికి సంబంధించి ఈవేళ ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగానికి సంబంధించి ఆ నంబర్ ఎంతో తేల్చమని చెపుతున్నాము....

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావుకు అవకాశం ఇవ్వాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి విజ్ఞప్తి మరియు అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారి రిప్లయ్ తరువాత మీరు అడగండి. Please take your seats.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : మాకేమి అభ్యంతరం లేదు అధ్యక్షా తేల్చడానికి. అసలు ఎన్ని ఆత్మహత్యలు జరిగాయి, నంబరు ఎంత ఉందో తేల్చబోతున్నాము. గడిచిన ఏడు సంవత్సరాలుగా ఎన్ని జరిగాయి, ఈ రెండు మాసాలుగా ఎన్ని జరిగాయి అని నంబరు తేల్చడానికి, నంబరే కాదు, కారణాలు కూడా తేల్చుతాము. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబ సభ్యుల నుండి వివరాలు అడిగి, కారణాలేమిటి, vis-a-vis, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కారణమా ? లేక, అంతకు ముందు ఉన్న ప్రభుత్వం కారణమా అనే విషయం కూడా తేల్చడానికి ఒక జ్యుడీషియల్ కమీషన్ వేశాము.....

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వనాలు ) (తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

కమీషన్ రిపోర్టు ఇస్తుంది. ఆ రిపోర్టులో మేమే కారణం అని తెలిస్తే , మా విధానాలే కారణమని రిపోర్టులో వస్తే, with all humility తప్పుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని కూడా తెలియచేసుకుంటున్నాను. We will be held responsible for this. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం పద్ధతి కాదు. ఇదెక్కడి పద్ధతండీ అని అడుగుతున్నాను......

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు ఇంకా నిలబడి ఉండే తనకు అవకాశం ఇవ్వాలని కోరడం, దానికి ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారి సమాధానం అయిన తరువాత మీకు క్లారిఫికేషన్ ఇస్తాను రాజేశ్వరరావుగారూ. ప్రతిదానికి మధ్యలో ఇంటరప్షన్ వద్దు. You will get opportunity. మీరు ఏది అడగాలనుకుంటున్నారో దానిని వారి జవాబు అయిన తరువాత అడగండి. He will come back to you. రిప్లయ్ తరువాత అడగండి.

(అంతరాయం )

క్రాప్ లోన్స్‌కు సంబంధించి, పోయిన సంవత్సరం యాక్చువల్‌గా 7500 కోట్ల రూ.ల క్రాప్ లోన్స్ డిస్బర్స్ అయితే, ఈ సంవత్సరం 11,200 కోట్ల రూ.ల క్రాప్ లోన్స్ డిస్బర్స్ చేయాలని మేము టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది......

(తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సభ్యులు లేచి నిలబడి అంతరాయం కల్గించసాగారు )

దాదాపు 45 శాతం అంటే అంతకు ముందు సంవత్సరం కంటే క్రాప్ లోన్స్ పెంచాలనే ఆలోచనలో మేము ఉన్నామనే విషయం తెలుసు. గతంలో చాలా మంది రైతులు ఋణం పొంది ఉండలేదు. ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్స్ వారికి లేదు. We have made an effort and collected applications from all those people. రైతాంగంలో ఎవరికయితే ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్స్ లేదో,

అటువంటి వాళ్లు దగ్గర దగ్గరగా 8 లక్షల 26 వేల మంది ఉన్నారో, వారందరి నుండి అప్లికేషన్స్ తీసుకొని బ్యాంకులకు పోస్ట్ చేశాము. ఆ 8 లక్షల 26 వేల మందిలో ఇప్పటికే 2 లక్షల 30 వేల మందికి లోన్స్ ఇవ్వడం కూడా జరిగింది.

అధ్యక్షా, కోఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి శ్రీకాకుళం, విజయనగరం జిల్లా డిసిసిబిల ఇబ్బందులు తీర్చడానికి ఆప్కాబ్ ద్వారా 21 కోటి రూ.లు ఇచ్చాము. ఇటువంటి కార్యక్రమాలను ఈ రోజే కాదు, ప్రతి రోజూ చేస్తున్నాము. ప్రతి రోజూ కూడా we are monitoring. ఛీఫ్ సెక్రటరీ లెవల్‌లో స్టేట్ లెవల్ బ్యాంక్ ఆఫీసర్లు ప్రతి వారం కలుస్తున్నారు. ప్రతి వారం ఆ మేరకు లోన్స్ వస్తున్నాయి. పోయిన సంవత్సరం ఇదే సమయంలో ఎన్ని లోన్స్ వచ్చాయి?
మ.1.30

ఈ సంవత్సరం ఎంత లోనింగ్ జరిగింది? పోయిన సంవత్సరం నిన్నటికి క్రాప్ లోన్ రూ.2,160 కోట్లు డిస్ట్రిబ్యూట్ అయ్యాయి. ఇది పోయిన సంవత్సరం నిన్నటికి. ఈ సంవత్సరం రూ.2,570 కోట్లు ఇస్తున్నాం. అంటే 20 శాతం ఎక్కువ . వడ్డీ విషయం కూడా చెబుతాను. ఇంతకు ముందు 12 శాతం కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సు రైతుల నుంచి ఛార్జి చేస్తూ వుంటే అందులో 5 శాతం ప్రాంప్ట్ రీపేమెంట్‌కి ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చారు. ఈవేళ మేము బ్యాంకులు ఛార్జి చేసే కోఆపరేటివ్ బ్యాంక్సు గాని, సొసైటీలు గాని ఛార్జి చేసే 12 శాతం నుంచి 11 శాతానికి తగ్గించి ఇచ్చాము. మేము ఇచ్చే సబ్సిడీ 5 శాతం నుంచి 6 శాతానికి పెంచి, నెట్‌గా రైతాంగం పైన కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా గాని, సొసైటీల ద్వారా గాని రుణాల పైన కేవలం 5 శాతం వచ్చే విధంగా చేశాము. ఇది గతంలో 7 శాతం ఉండేది.

డా.ఎన్. జనార్దన రెడ్డి : 3 శాతం చేస్తామన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : 3 చేస్తాం. It is our promise. మా బడ్జెట్ అయివుంటే తప్పనిసరిగా 3 శాతం చేసే వాళ్లం. వచ్చే సంవత్సరం చేస్తాం. మేము చేసే కార్యక్రమాలు చూసి మీరు కళ్లు తిరిగి కింద పడతారు.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం అన్ని రుణాలను కూడా రీషెడ్యూలు చేయమని బ్యాంకులను అన్నింటినీ ఆదేశించింది. రాష్ట్రానికి సంబంధించిన జిల్లాలలో ఉన్న ప్రతి రైతుకు సంబంధించి. పోయిన 5 సంవత్సరాలలో కనీసం 2 సంవత్సరాలు కరువు వచ్చిన 1,016 మండలాలే కాకుండా మిగిలిన మండలాలలో కూడా ఎక్కడైనా రైతుకు డిస్ట్రెస్ ఉంటే, లోన్ రీ షెడ్యూల్ చేయమన్నది.

మారటోరియం గురించి చూద్దాం. మారటోరియం మేము ఇచ్చాం కాబట్టి ప్రైవేటు వ్యక్తులు రుణాలు ఇవ్వడం లేదని కొత్త ఆర్గ్యుమెంట్ తెచ్చారు. మారటోరియం గురించి చాలా రకాలుగా ఆలోచించాము. నాకు తెలుసు, ఇది సెన్సిటివ్ ఇష్యూ. హౌసులో ఒక రోజంతా డిస్కస్ చేశాము. మా కమ్యూనిస్టు సోదరులైతే, 6 మాసాలు కాదు, ఒక సంవత్సరం పెట్టమని అడిగేరు. అన్ని రకాలుగా ఆలోచించాము. కనీసం క్రాప్ వచ్చినంత వరకూ రైతు ఏ ఒక్క అప్పూ కట్టలేని పరిస్థితి. పూర్తిగా అప్పు లిచ్చే వారికి, ఇతర వడ్డీ వ్యాపారస్థులకు నడవటం లేదని, ఒక సంవత్సరం డబ్బు వెనక్కి రాదని అనుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయోనని చాలా జాగ్రత్తగా ఆలోచించి, కేవలం 6 మాసాలు మాత్రమే మారటోరియం ఇచ్చాం. ఇచ్చినప్పటికీ కూడా నిన్నటి 'ఈనాడు' పత్రిక చూశాము. వడ్డీ వ్యాపారస్థులు కొంతమంది విపరీతంగా కొట్టడం వంటివి చేస్తున్నారని. ఈ వేళ మేము పెట్టిన మారటోరియం గురించి క్రిటిసైజ్ చేస్తున్నారు. అదే 'ఈనాడు' లో ఫ్రంట్ పేజీలో వచ్చింది, 6 మాసాలో 8 మాసాల క్రితమో – పోయిన సంవత్సరం ఒక రైతు అప్పు కట్టలేదని సొసైటీకి సంబంధించిన వారు రైతు ఇంటి తలుపును ఊడబెరుక్కుపోయారని

వచ్చింది. చూడలేదా మీరు? ఫొటోలు కూడా చూడరా? 'ఈనాడు' ఫొటోలు కూడా చూడరా? నిన్న 'ఈనాడు' పేపరును ప్రదర్శించారు. ఎందుకు ప్రదర్శించాలి?

ప్రతి విషయంలో రైతాంగానికి మేలు చేసే కార్యక్రమంలో ఉన్నాము. We have got all the contingency plans ready. Food For Work మొదలు పెట్టాం. మంచినీటి సమస్య ఎక్కడ వచ్చినప్పటికీ -- at any cost money should not be a problem. అవసరాన్ని బట్టి ఎంత డబ్బు అయినా ఖర్చు చేసి, మంచి నీటికి సంబంధించి అక్కలూ, చెల్లెళ్లూ మైళ్ల కొద్దీ నడిచి పోకుండా చూడాల్సిన కర్తవ్యం తప్పనిసరిగా చేస్తాము. పడాల అరుణ గారు తల అటూ ఇటూ తిప్పుతున్నారు. తిప్పినా, తప్పకుండా చేస్తాము. కంటెంజెన్సీ ప్లాను రెడీగా ఉన్నాము. సీడ్ సప్లయికి సంబంధించి కంటెంజెన్సీ ప్లానుకు రెడీగా ఉన్నాం. ఈ ఖరీఫ్‌లో ఒకసారి వేసుకున్న పంట ఎండిపోతే ఆ ప్రాంతంలో మళ్లీ పంట వేసుకోడానికి విత్తనం పూర్తిగా ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. This is a government, which belongs to the farmers, it belongs to the rural people, it belongs to the farm labourers. అవును, ఖచ్చితంగా చేస్తాము.

అధ్యక్షా, మీకు తెలుసు, మరొక లాంగ్ టెర్మ్ కార్యక్రమం – కరువు నివారణ దృష్ట్యా బయో డీజిల్ ప్లాంటేషన్ చాలా పెద్ద ఎత్తున చేస్తున్నాం. ఇప్పుడు చేసేవే కాని, ఫ్యూచర్‌లో చేసే కార్యక్రమాల గురించి వద్దు అని దేవేందర్ గౌడ్ గారన్నారు. ఏ ఇష్యూ అయినా టెక్నికల్‌గా చేయాలంటే ఇమీడియెట్‌గా చేసేవి, లాంగ్ టెర్మ్ కార్యక్రమాలు చాలా ఉంటాయి. బయో డీజిల్ పెద్ద ఎత్తున చేస్తున్నాం. గవర్నమెంటు సైడు నుంచి కనీసం ఒక రెండున్నర లక్షల ఎకరాలకు ఈ సంవత్సరం target పెట్టుకున్నాము. దానికి సంబంధించి, సీడ్ ప్రిపరేషన్ తయారవుతోంది. సీడ్ బెడ్స్ తయారు చేస్తున్నాం. విత్తనాలకు పంపించాం. రెండు మూడు రోజులలో వస్తాయి.

రెయిన్ షాడో కి సంబంధించి, మెదక్ జిల్లాను కూడా కలుపుకుని, ఆయా జిల్లాల్లో తప్పనిసరిగా ఈ కార్యక్రమం చేస్తున్నాం. దీనికి సంబంధించి, మైక్రో ఇరిగేషన్ ఫెసిలిటీలో 90 శాతం సబ్సిడీలో బయో డీజిల్ ప్లాంటేషన్‌లో 90 శాతం సబ్సిడీ ఇచ్చి, డ్రిప్ ఇరిగేషను ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాం. హార్టీకల్చర్‌కి సంబంధించి చెరుకు పంటకు సంబంధించి 50 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషను కార్యక్రమం తప్పనిసరిగా చేస్తున్నాం.

అధ్యక్షా, మా చిత్తశుద్ధి గురించి మాట్లాడాలంటే, మేము ఈ సంవత్సరం 'క్లౌడ్ సీడ్ ఎక్స్‌పెరిమెంట్' పోయిన సంవత్సరం మీరు చేసిన క్లౌడ్ సీడ్ ఎక్స్‌పెరిమెంట్ తో కంపేర్ చేసుకోండి. మీ చిత్తశుద్ధి ఎలా వుందో, మా చిత్తశుద్ధి ఎలా ఉందో, చంద్రబాబు నాయుడు గారు ఇక్కడ ఉండి,పోయిన సంవత్సరం ఏమి ఎఫర్ట్సు చేశారో, మేము ఏమి చేస్తున్నామో గమనించండి. మీ విజ్ఞతకే వదలి వేస్తున్నాము. పేపర్ స్టేట్‌మెంట్సు కాదు. A sincere effort has got to take place. క్లౌడ్ సీడింగ్ కి సంబంధించి దాదాపు రూ.12 కోట్లు ఖర్చు అవుతుందని అనుకుంటున్నాము. క్లౌడ్ సీడ్ ఎఫర్ట్స్ మొదలు పెట్టాము. ఇది శాశ్వత ప్రాతిపదికన చేయాలనుకుంటున్నాము. మొన్న మొన్నటి వరకూ ఇది కేవలం సౌత్ తెలంగాణా, రాయలసీమ, రెయిన్ షాడో ఏరియాలకు అనుకున్నాము. ఉత్తర తెలంగాణా జిల్లాలలో కూడా అదే పరిస్థితి ఉంది. అక్కడ కూడా వర్షపాతం 55 శాతం తక్కువ ఉంది. కరీంనగరులో ఉదయం 5 గంటలకు చీఫ్ సెక్రటరీతో మాట్లాడటం జరిగింది. ఉత్తర తెలంగాణా జిల్లాలలో పరిస్థితి ఆశాజనకంగా లేదు. 55 శాతం రెయిన్ డెఫిషియెన్సీ ఉంది.

మ . 1 . 40

ఈ రోజు మేఘమథనం ఆర్టిఫిషియల్ రెయిన్స్ గురించి ప్రయత్నం చేయాలి . దక్షిణ తెలంగాణాలో, రాయలసీమ ప్రాంతాలలో ఈ ప్రయత్నం చేస్తున్నాము . ఉత్తర తెలంగాణా విషయానికి వస్తే చేయించాలి . ఎంత ఖర్చయినా సరే, దీని

గురించి వెంటనే కార్యక్రమం చేయమని ఉదయం 5 . 00 గంటలకు, ఈ మీటింగ్ అయితే లేట్ అవుతుందని ఉదయమే చీఫ్ సెక్రటరీ తో మాట్లాడడం జరిగింది . ఒకటి రెండు రోజులలో దీనికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాము . మేఘమధనం చేయించినంత మాత్రాన వర్షాలు విపరీతంగా కురుస్తాయని అనడంలేదు . కానీ ప్రపంచవ్యాప్తంగా అనుభవం ఏమిటంటే, 30, 40 దేశాలలో ప్రస్తుతం మేఘమధనం జరుగుతున్నది . వారి ఎక్స్‌పీరియన్స్ 10, 20 శాతం ఎక్కువగా రైన్‌ఫాల్ వస్తుంది . ప్రతి సంవత్సరం అవసరమయితే రు 20, 30 లక్షలు ఖర్చుచేయడం పెద్దకష్టమైన పని కాదు . అవసరం అనుకుంటే , పర్మినెంట్‌గా దీనికి అరేంజ్ చేస్తాము . ఇప్పటికే నంద్యాలలో రాడార్ సెంటర్‌ను ఏర్పాటుచేయడం జరిగింది . అవసరమైతే మరొక సెంటర్‌ను రాష్ట్రంలో ఏర్పాటుచేయడం కూడా పెద్ద కష్టమైన పనేమీ కాదు . దీనిని పర్మినెంటగా చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము . 10 నుండి 20 శాతం వర్షాలు కురిసినా, వర్షాలు బాగా రావడానికి, రాకపోవడానికి ఎంత తేడా అనేది నేను వేరే చెప్పనవసరం లేదు . రైతాంగం పడే ఇబ్బంది, రాష్ట్ర స్థూల ఉత్పత్తి ఎంత పడిపోతుందనేది పెద్దగా చెప్పనవసరం లేదు . పవర్ ప్రొడక్షన్ If if it is done on a permanent basis -- ప్రాజెక్టులు నిండితే , జల విద్యుదుత్పత్తి కావలసినంత వస్తే రు 2000 కోట్లు ఆదాయం కేవలం ఎలక్ట్రిసిటీ బోర్డుకు అదనంగా వస్తుంది . కాబట్టి 10, 20 శాతం వర్షాలు ఎక్కువగా వస్తాయని అనుకున్నా, ఆ మేరకు తప్పకుండా చేయాలని అనుకున్నాను . పోయిన సంవత్సరం ప్రయత్నం చేస్తామన్నారు, ఎక్కడా ప్రయత్నం పెద్దగా జరగలేదు, కేవలం కంటినీటి తుడుపు చర్యగా జరిగింది . మన పక్క రాష్ట్రం కర్ణాటకలో పోయిన సంవత్సరం 90 రోజులు మేఘమధనం జరిపితే 59 రోజులు వర్షం కురిసింది . ఢిల్లీలో యూనియన్ అగ్రికల్చర్ మినిస్టరు శరదపవార్‌తో మాట్లాడితే he was so enthusiastic about it. పోయిన సంవత్సరం మహారాష్ట్రలో చేశాము . చాలా మంచి ఫలితాలు వచ్చాయి, ఈ సంవత్సరం జూలై 1 నుండే మొదలుపెడుతున్నాము . కర్ణాటకలో జూలై 1 నుండి ప్రారంభించాలని అనుకున్నా, కొత్త ప్రభుత్వం టెండర్ల ప్రాసెస్‌లో ఆలస్యం జరిగింది . వచ్చే సంవత్సరం నుండి జూలై 1 నుండి కాకుండా జూన్ నుండే ప్రారంభించి తప్పనిసరిగా కంటిన్యూ ప్రాసెస్ చేపడదాము . ఒకసారి చైనాలో 70 ఎయిరోప్లేన్స్ ఒకేసారి మేఘమధనం చేయడం జరిగింది . అమెరికాలో ఇన్స్యూరెన్స్ కంపెనీలు చేస్తున్నాయి . ఇటువంటి ఆలోచన ఎక్కడెక్కడ ఏమేమి జరుగుతున్నది ? వ్యవసాయానికి సంబంధించిన ప్రయోజనాలు ఎక్కడ ఉన్నా ఆలోచన చేయాలనే పవిత్రమైన ఆలోచన, కర్తవ్యం మా ముందు ఉంది . తప్పనిసరిగా చేస్తాము . తీవ్రమైన ఇబ్బందులలో రాష్ట్రం ఉంది . I want every one of us to raise above petty politics. పెద్దఎత్తున ఆలోచన చేద్దాము . రాష్ట్రన్ని ఎట్లా కాపాడుకుందాము అనే ఆలోచన చేద్దాము . చిన్న చిన్న ఆలోచనలు చేసి – అధికారంలోకి వచ్చి రెండు మాసాలు అయింది . ఈ రెండు మాసాలలో .....

డా ఎన్ జనార్థన రెడ్డి : పశుగ్రాసం గురించి చెప్పండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఫాడర్ గురించి ఆల్‌రడీ చెప్పాను . సీడ్ కూడా ఏర్పాటుచేశాము . కొంచెం ఓపిక ఉండాలి చంద్రబాబు నాయుడుగారూ, 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నారు . జనరల్‌గా ఎక్కడయినా కొత్త ప్రభుత్వం వస్తే 6 మాసాల అవకాశం ఇస్తారు . మాకు ప్రజలు మ్యాన్‌డేటరీ ఇచ్చారు . జనం మ్యాన్‌డేటరీ ఇచ్చారు 6 నెలలు మీ ఇష్టం వచ్చినట్లుగా బాగా పనిచేయండి, మేము మాట్లాడము అని ఎక్కడయినా అధికారం కోల్పోయిన ఏ పార్టీ అయినా చేస్తారు . మీరది చేసే ఉద్దేశ్యంలో లేరు . ఒక్క గంట కూడా ఆగే పరిస్థితిలో లేరు . చాలా అర్జెంట్‌గా మాకు అధికారం కావాలని ఆలోచన చేస్తున్నారు . ప్రజలు అధికారం నుండి తప్పించారు . , అధికారం నుండి తప్పించారంటే తప్పు మాది కాదు ప్రజలదే అనుకుంటున్నారు . ఇటువంటి ఆలోచన చేయడం చాలా తప్పు. ప్రతిపక్షంలో ఉన్నపుడు కొంత సంయమనం పాటించాలి . కనీసం మొదటి ఆరుమాసాల తరువాత మీ కార్యక్రమం చేయండి ప్రతిపక్ష, ప్రభుత్వపక్షం చేసే ప్రతి తప్పును ఎత్తి చూపండి, మాకు అభ్యంతరం లేదు . కేవలం విమర్శ విమర్శ కోసం చేయకుండా - let it be a constructive criticism, we are ready to take it with all humility. You behave like a constructive opposition and as a responsible opposition. నూటికి నూరు పాళ్లు ఈ రాష్ట్రప్రభుత్వం కరువుతో, తీవ్రమైన పరిస్థితిలో , ఇబ్బందులలో ఉన్న

పరిస్థితి, రైతాంగం, రైతుకూలీలు, గ్రామాలలో చేతిపని వృత్తివారు ప్రతి ఒక్కరినీ ఆదుకోడానికి ప్రత్యేకమైన కార్యక్రమం నిద్రపోకుండా, చిత్తశుద్ధితో చేస్తాము, ఇందులో ఏ మాత్రం తేడా ఉండదు . తప్పకుండా మేము చేసే ఈ ప్రయత్నంలో మమ్ములను ఆశీర్వదించవలసి ఉంది . ప్రతిపక్షం అంటే మీరొక్కరే కాదు . మిత్రపక్షం ఉంది వారందరి సలహాలు తీసుకుంటాము . ప్రభుత్వంలో లేని మిత్రపక్షం కమ్యూనిస్ట్ పార్టీ ఉంది . ఎక్కడయినా తప్పుచేస్తే మా తప్పులు చూపించి, ఏదన్నా చేయాల్సిన కార్యక్రమం ఏ కొంచెం తక్కువ చేసినా, ఫలానా చోట తక్కువ చేశామని చెప్పండి . మాకు ఎటువంటి అభ్యంతరం లేదు . బిజెపి మీకంటే మంచి రెస్పాన్సిబిలిటీ ఫీల్ అయింది . మీకంటే బెట్టర్‌గా వ్యవహరించింది . అందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను . అలాగే ఎం ఐ ఎం కూడా మంచి సలహాలు ఇచ్చారు . మాకయితే, With all humility, I urge upon the House to be positive, be creative. మేలైన సలహాలు ఇవ్వండి . తప్పనిసరిగా we will take all the needful advice. మేమేదో అన్నింటా నిష్ణాతులం, మాకు తెలుసు, మా అంత గొప్పవాళ్లెవరూ లేరు అని ఏ ఒక్కరోజు అనలేదు . చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము . రాష్ట్రం పరిస్థితి ఎలా మార్చాలి అని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము . మా ప్రయత్నాలను ఆశీర్వదించి, మీ మైండ్ సెట్ కొంచెం మార్చుకోవాలని మనివిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రసంగం కరువుకు సంబంధించిన అనేక అంశాలు పైన వారు ఇచ్చిన సమాధానం చాలా బాధ్యతగా, జాగ్రత్తగా విన్నాము . వారు చెప్పినట్లు, ప్రభుత్వానికి చిత్తశుద్ధితో వారు ప్రకటించిన కార్యక్రమాలు అమలుపరచితే, తప్పనిసరిగా మనం సంక్షోభం నుండి బయటపడే అవకాశం ఉంది . ఆస్కారం ఉంది . దానిలో తప్పులేదు . దీర్ఘకాలిక చర్యల గురించి చెప్పారు . దాని గురించి కొంత సంతృప్తి , విశ్వాసం కలగడానికి ఆస్కారం ఉంది . దానికి ఎవరం అభ్యంతరం చెప్పడం లేదు . అలాగే చాలా ప్రధానమయిన సందర్భాలలో, చిన్న చిన్న సమస్యలపైన వాటిని రాజకీయం చేస్తూ, సంయమనం కోల్పోయి, సునిశితమైన ప్రజా సమస్యల పరిష్కారంలో మన ఐక్యతలో ఏ మాత్రం చీలిక రాకూడదనీ, ఐక్యంగా సంక్షోభపరిస్థితులలో శత్రువును ఎదుర్కోవాలని విజయం సాధించాలనీ , మన రాష్ట్రప్రజలలో మన శాసనసభ పట్ల విశ్వాసం కలుగుతుందని వారు చేసిన అపీల్ చాలా సంతోషంగా స్వీకరిస్తున్నాము . అయితే, సవినయంగా సంయమనం తో గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను . జనరల్ సమస్య కాదు . ఈ కరువు ఆత్మహత్యల సందర్భంగా మొన్ననే చర్చించాము, నేను మనవి చేశాను, రోజు రోజు 5 మంది, 10, 15 మంది ప్రాణం అర్పణ చేస్తున్నారు . దానిని అరికట్టడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? సూటిగా ఇందులో రు 1 లక్ష 50 వేలు ఇవ్వడం గానీ రు 50 వేలు కేంద్రప్రభుత్వం ఇవ్వడం వద్దు ఆపమంటారా, ఆపమని చెబుతారా చెప్పండి అని చాలా గట్టిగా అడిగారు . వారు ఎంత గట్టిగా అడిగినా వద్దు అని చెప్పడానికి మేము తయారుగా లేమనే విషయం వారికి తెలుసు .

మ.1.50

వారికీ మాకూ ఇద్దరికీ తెలిసీ తెలియని విషయం ఒకటుంది. ఇద్దరమూ తెలియకుండా వున్నా తెలుసుకోవలసిన అగత్యం కూడా వుంది. మీరు ఇన్ని ప్రకటించినా, రోజురోజుకూ ఈ ఆత్మహత్యలు పెరిగిపోతూ, ఒక మనిషే కాదు, ఆయనతోపాటు ఇద్దరు బిడ్డలను, ముగ్గురు బిడ్డలను, భార్యను కూడా ఆత్మహత్యలకు గురి చేయడం జరుగుతోంది. నిన్న జరిగింది, ఈ రోజు కూడా జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి.

నేను ఒక్కటే అధికార పక్షానికి సవినయంగా మనవి చేస్తున్నాను. మీరు చేసిన చర్య తప్పనిసరిగా అభినందించదగిందే. మనం అంతా ఆశించాము. దీనివల్ల బ్రతికిన వారు, మిగిలిన వారు కొంత అప్పు తీర్చుకోవడానికే కాకుండా వ్యవసాయాన్ని పునర్నిర్మాణం చేయడానికి అవకాశం వుంటుందని చూసాము. మనం ఒక చట్టం చేసాము. 6 మాసాల వరకూ మారటోరియమ్ అన్నాము. అది ఏమైంది ? అప్పులు ఇచ్చేవారు, పుచ్చుకునే వారు మధ్య చూస్తే, పుచ్చుకునే వాడి కంటే ఇచ్చేవాడికే

భయాందోళనలు కలిగాయి. వాడు ఇచ్చే అప్పుల మీద మారటోరియమ్ పెట్టుకున్నాడు. 6 మాసాలైనా వాడు ఎవరికీ అప్పులు ఇవ్వ కూడదని అనుకున్నాడు.

వరంగల్ జిల్లా పరకాల మండలంలో, వార్తలు చూస్తూ వుంటే, అప్పులు ఇచ్చేవారు చాలా మొండితనంతో 'నువ్వు రు.2 లక్షలకు నీ భూమిని తాకట్టు పెట్టావు, లేక అమ్మావు, దానిని నా పేరు మీద రిజిస్టర్ చేయమని ' ఆ రుణగ్రస్తుడి మీద వత్తిడి తెచ్చి, నిందించి, ఇటుకలతో కొట్టడం వంటివి చేసి, వారు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి నెట్టడం కూడా మనకు అందరికీ కనువిప్పు కావాలి. ఇది ఎందుకు పెరుగుతోంది ? ఇలా అప్పులు ఇచ్చిన వారు తొందరపడి ఎందుకు అప్పులను వసూలు చేస్తున్నారు? మళ్లీ అప్పులు ఇవ్వడానికి ఎందుకు నిరాకరిస్తున్నారు ? దీంట్లో సైక్రియాటిస్ట్ సలహాలను కూడా తీసుకుని ఏ విధంగా ఈ విషమ పరిస్థితులలో అప్పులు ఇచ్చే వారిలో భయం కలిగించడం, అప్పులు పుచ్చుకునే వారిలో ఆత్మవిశ్వాసం కల్పించడం గురించి, ఆత్మహత్యలకు పూనుకోకుండా వుండేందుకు పునరాలోచన చేసే విధంగా మరింత, మరింత పెరగకుండా వుండే పద్ధతులలో మనం ప్రయత్నించాలి.

అటువంటి ఆలోచన చేసే అవకాశం వుండాలి. రు.2.5 లక్షలు మనం ఇచ్చేవి సరిపోతుంది అనేది సులభమైన నిర్ణయం కాదు. దాని గురించి పునరాలోచన చేయడానికి శాసన సభ జరుగుతుండగానే అవసరమైతే ప్రత్యేకంగా ఆలోచించి, అఖిలపక్ష సమావేశంతో కూడా ఆలోచించి, అప్పులు ఇచ్చిన వారు దౌర్జన్యం చేయకుండానూ, పుచ్చుకునే వారిలో రోజు రోజుకూ ఆత్మవిశ్వాసం కోల్పోయే పరిస్థితిని తొలగించి, వారిని పునరుజ్జీవింపజేయడానికి ఏమి ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వం ఆలోచించాలి.

కరువుకు సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా అడుగుతున్నాను, వారు దానిని క్లారిఫై చేయాలి. ' పల్లె కన్నీరు ' అని ' ఆంధ్ర జ్యోతి ' వార్తా పత్రికలో వ్రాసారు. దానిని మీరు ఒకసారి చూడండి. ఇది మన పక్షం, ఆ పక్షమని కాదు, మన చర్యలు ఉపయోగపడడం లేదు, నష్టానికే దారితీస్తున్నాయి, దీనిని ఏ విధంగా సంస్కరించుకుంటారని వారు బాధతో వ్రాసారు. ఆ ప్రయత్నాలను మరింతగా చేయాలి.

ముఖ్యమంత్రిగారు మొట్టమొదటగా మాట్లాడుతూ, గోదావరీ జలాల గురించి మాట్లాడారు. శాశ్వత ప్రాజక్ట్‌ల గురించి మాట్లాడుతూ చక్కని వివరణను ఇచ్చారు. ఇప్పుడు 26 ప్రాజక్ట్‌లను చేపడుతున్నామని అన్నారు. ఎల్లంపల్లి, దేవాదుల, ఎత్తిపోతల పథకం మొదలైనవి 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని, ఆ తరువాత కూడా చేస్తామని అన్నారు. చేస్తామనే మీ సంకల్ప బలంలో నాకు అనుమానం లేదు, నేను సంతోషాన్ని ప్రకటిస్తున్నాను కూడా. ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న సమస్యలు పరిష్కారం కావాలి కదా. ఆచరణలోకి రావాలి కదా.

ఈ దేశం, ఈ 50 సంవత్సరాల స్వరాజ్యం, విశ్వాశాన్ని ప్రకటించుకుంటూ, విశ్వాశాన్ని కల్పించుకుంటూ, నమ్మకాలను పెంచుకుంటూ గడిపాము కాని ఆచరణలో సాధ్యం కాలేదు. ముఖ్యంగా ఈ సందర్భంగా సునిశితమైన సమస్య వుంది. మీరు ఎల్లంపల్లి గురించి, మిగతా గోదావరీ జలాలకు సంబంధించి తెలంగాణా ప్రాంతాలలో వుండే ప్రాజక్ట్‌ల గురించి స్పష్టమైన విషయం చెప్పకుండా, లేక స్పష్టమైన విశ్వాసాన్ని ప్రకటించే పరిస్థితి లేకుండా, దాని తరువాత వచ్చే ప్రాజక్ట్స్ గురించి, ఇక్కడ నుంచి తీసుకువెళ్లి శ్రీకాకుళం వరకూ నీరు ఇచ్చి, అక్కడ ప్రాజక్ట్‌ల గురించి ఆలోచిస్తామని చెప్పారు.

ముఖ్యమంత్రి గారికి నా మనవి ఏమిటంటే, సమతూకంగా తెలంగాణా ప్రాంతంలో ప్రవహిస్తున్న గోదావరి క్రిందకు కూడా పోతోంది. యావదాంధ్ర దేశంలో ప్రవహిస్తోంది కాని తెలంగాణా ప్రాంతంలో మనం తలపెట్టిన ప్రాజక్ట్‌లను పూర్తి చేయడానికి

మొదటి ప్రాధాన్యతను ఇచ్చి, ఆ తరువాత కూడా నీరు తప్పకుండా వుంటుంది కాబట్టి దానికి రెండవ ప్రాధాన్యతనిచ్చే ఆలోచన చేయాలి తప్ప, పై ప్రాజక్ట్‌లు అన్నీ 5 సంవత్సరాల కార్యక్రమంలో వుంటాయనే భావన ఒక పొరపాటు సందేశాన్ని ఇచ్చే ప్రమాదం వుంది. కాబట్టి దానిని క్లారిఫై చేయమని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ప్రస్థుతం ఎన్ని మండలాలను మీరు కరువు మండలాలుగా గుర్తించారు ? ఇంకా నూతనంగా కరువు బారిన పడిన మండలాలు ఎన్ని వున్నాయి ? మీరు ఒకవేళ గుర్తించనట్లయితే ఎప్పటిలోగా వాటిని కరువు మండలాలుగా గుర్తిస్తారు ? అదే విధంగా పశుగ్రాసం కొరత ఏ మండలాలలోనైనా గుర్తించారా ? పశుగ్రాసం కొరతను అరికట్టడం కోసం ఏ రకమైన ఏర్పాట్లను చేసారు ? పశుగ్రాసానికి సంబంధించి మన ఆంధ్ర ప్రదేశ్ రైతులు, ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లా రైతులు కర్నాటక బోర్డర్ అయిన నారాయణపేటకు వెళ్లి తెచ్చుకుంటారు.

ఈ నెల 15వ తేదీన నారాయణ పేట టౌన్‌కు మన రైతులు పశుగ్రాసం కోసం వెళితే, అక్కడ కర్నాటక పోలీసులు మన ఆంధ్రప్రదేశ్ రైతులను అరెస్ట్ చేసి, విపరీతంగా కొట్టి, వారి వ్యాన్‌ను సీజ్ చేసి, సుమారు రు.8000 విలువైన చొప్పను తీసుకుని వారిని 2 రోజులు పోలీసు స్టేషన్‌లో పెట్టి వదిలేసారు. ఈ సందర్భంగా మన ఎం.ఆర్.ఒ. ఇచ్చిన సర్టిఫికెట్‌ను కూడా మీ ద్వారా పంపిస్తున్నాను.

కాబట్టి, పశుగ్రాసం యొక్క కొరతను ఎక్కడెక్కడ గుర్తించారు ? దానికి కావలసిన ఏర్పాట్లు మీరు ఏమి చేస్తున్నారు ? ఇతర రాష్ట్రాల నుంచి తెప్పిస్తున్నారా, లేక మన రాష్ట్రంలోనే ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తీసుకువెళ్లడానికి ఏమైనా ఏర్పాట్లు చేసారా అనేది చెప్పాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా అడుగుతున్నాను.

అదే విధంగా కరువు ప్రాంతాలలోని విద్యార్థుల యొక్క ఫీజులను మాఫీ చేయడం కోసం మీరు ఏమి చేసారు ? కరువు ప్రాంతాలుగా ప్రకటించని ప్రాంతాలలో బాంకులు తమ పాత రుణాలను తీర్చనిదే నూతనంగా రుణాలు ఇవ్వమని చెబుతున్నారు. ఆ ప్రాంతాలలోని రైతులను ఏ విధంగా ఆదుకుంటారు ?

ఫైనల్‌గా గోదావరీ నదీ జలాల మీద మా పార్టీకి, మా శాసన సభ్యులకూ పూర్తిగా క్లారిటీ వుందని ప్రభుత్వం చెప్పింది. మీ పార్టీ సభ్యులలో క్లారిటీ వుండవచ్చేమో కాని, మీ మంత్రివర్గంలో వున్న మంత్రులకు గోదావరీ నదీ జలాలను కృష్ణా నదికి లింకప్ చేసే విషయంలో క్లారిటీ లేదు. మీ మంత్రివర్గంలోనే భేదాభిప్రాయాలు వున్నాయి. ఈ విషయాల మీద ప్రజలకు సరియైన క్లారిటీ ఇవ్వాలని తమ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా సమాధానం చెబుతూ 8.26 లక్షల మందికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సిద్ధంగా వున్నారని చెప్పారు. మనకు 38 లక్షల మంది అర్హులైన రైతులు వున్నారు. ఇప్పటికీ 30 లక్షల మంది దిక్కుతోచని పరిస్థితులలో వున్నారు. కోపరేటివ్ బ్యాంకుల పరిస్థితి, వారి లోనింగ్ పరిస్థితిని గురించి మనం ఉదయమే చూసాము. దీనిని ఏ రకంగా కంపెన్సేట్ చేస్తారు ? ప్రత్యేకంగా అప్పులను గ్రౌండ్ చేయడంలో బ్యాంకులకు ఇబ్బంది వుంది. స్టాఫ్ కొరత వల్ల వారు రుణాలు ఇవ్వలేని పరిస్థితులలో వున్నారు. మరి ఈ సమస్యను ఏ రకంగా అధిగమిస్తారని అడుగుతున్నాను.

గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, విత్తనాభివృద్ధి కార్యక్రమం చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం రు.7, 8 కోట్లు ఖర్చు పెట్టింది. ఇప్పుడు ఈ విత్తనాల కరువు కూడా తీవ్రమైన పద్ధతులలో వుంది. కాబట్టి విత్తన విధానానికి సంబంధించి

ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందో స్పష్టం చేయాలని కోరుతున్నాను. కంటింజెన్సీ ప్లాన్‌కు సంబంధించి, షార్ట్ డ్యూరేషన్ క్రాప్స్ వేసుకోవాలంటే, షార్ట్ డ్యూరేషన్ క్రాప్స్‌కు ఇప్పటికే కాలం అయిపోయింది, మహా అయితే 10 రోజులు వుండవచ్చు. కంటింజెన్సీ ప్లాన్‌కు సంబంధించి, షార్ట్ డ్యూరేషన్ క్రాప్స్ అంటే, సన్ ఫ్లవర్ కాని, మినుములు కాని, మంచి శనగలు కాని, రావడానికి వీలుంది. దీనికి సంబంధించిన సీడ్స్ తెప్పించడానికి వీలుంది. గతంలో కరువు వచ్చిన సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన సీడ్‌కూ వేసిన పంటకూ సంబంధం లేకుండా వుంది. ఆ పరిస్థితి ఉత్పన్నం కాకుండా చూడవలసిన అవసరం వుంది. తోటలకు సంబంధించిన రైతుల పరిస్థితిని చూస్తే, తోటలతోపాటు రైతులు కూడా ఎండిపోయారు. ఉసిరి, నిమ్మ, బత్తాయి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వీరిని దోపిడీ నుంచి అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా లేదా ?
మ.2.00

వర్షపు భీమాకి సంబంధించి ఎకరానికి రు.1,200, రు.1,500 చొప్పున కొత్త పద్ధతిలో పెట్టాలనే ప్రయత్నం ఉందని చెప్పారు. దీనికి సంబంధించి ఏమి చేస్తారో తెలియదు. ప్రత్యేకంగా దీర్ఘకాలిక చర్యలు చేపట్టారు. వ్యవసాయ కార్మికులు ఇప్పటికీ పనులు లేక ఊర్లు వదిలిపెడుతున్నారు. ఇప్పుడు వారికి దిక్కుతోచని పరిస్థితి ఉంది. రైతుకు వ్యవసాయం లేదు. కూలీలు వలస పోతున్నారు. వారిని ఆదుకోవడానికి ఫుడ్ ఫర్ వర్క్అని మరొక పని పెట్టించి వెంటనే వారికి పనులు కల్పించకపోతే ఆకలి చావులకు, అనేక రకాల ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. దీనికి ప్రభుత్వం ఏ విధంగా ఆలోచించింది. చేతి వృత్తుల పనివారు పని లేక అనేక రకాల ఆకలి చావులకు గురవుతున్నారు. వారిని రక్షించడానికి ఏమయినా చర్యలు ఉన్నాయా? ముఖ్యమంత్రిగారు సంబంధిత చర్చ జరిగేటప్పుడు మంచికో, చెడుకో ఇప్పుడయితే హాస్యాస్పద పద్ధతిలో ఉండడం మాత్రం ప్రజలు ఏ విధంగానూ హర్షించరని నాకున్న అభిప్రాయం. ఇది సీరియస్‌గా ఉన్న సమస్య. ఇందాక రాజేశ్వరరావుగారు చెప్పిన మాట గతంలో ఒక మంత్రిగారు మహబూబ్‌నగర్ నుండి అని చెప్పారు. తిన్నది అరగక చనిపోతున్నారని పత్రికలు స్పష్టంగా హైలైట్ చేసి చెప్పాయి. అది సరయినది కాదు. దానికి ఏమయినా రిలేటెడ్ ఉందా, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అప్పు ఇచ్చిన వారికిగానీ, అప్పు తీసుకున్నవారికి సమస్యలుంటాయి. అసలు అధికారం పోతూనే ఇంత ఆవేశముంటే, ఇక ఆస్తి పోయి పంట లేక అప్పులపాలై, ఇబ్బందులకు గురవుతుంటే, దానికీ, దీనికి ఎలా ముడి పెడతారు. దీనిని సర్‌క్యాస్టిక్‌గా తీసుకొనడానికి వీలు లేదు. సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆచరణకు సంబంధమైన పద్ధతిలో మనం చేసే చర్యలు ఉండాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు మనం ఎన్ని చెప్పినా, పేపర్ మీద నుండి రైతు దగ్గర పోవడానకి చాలా దూరం ఉంది. ఈ చర్యలన్నీ రైతుల వరకూ పోవడానికి యంత్రాంగం సిద్ధంగా లేదు. వ్యవసాయానికి సంబంధించిన అధకారులనుకానీ, రెవెన్యూ అధికారులనుకానీ చూసినట్లయితే వారి దగ్గర సరయిన స్టాఫ్ లేదు. రెవెన్యూ శాఖ చూస్తే, యంఆర్ఓ., ఒక సూపరింటెండెంట్, ఒక టైపిస్ట్ తప్ప ఎవరూ ఉండరు. ఈ పరిస్థితిలో వ్యవసాయ అధికారి ఎక్కడ గాలిలో తేలుతున్నారో తెలియదు. ట్యాకల్ చేస్తామంటే ఎలా? ముందుగా యంత్రాంగాన్ని సరిచేయమనండి. పాత పద్ధతులు ఉన్నాయి. దానికి తగిన విధంగా చేయాలని కోరుతున్నాను. ఒక లెసన్ అనేది నేర్పవలసిన అవసరం ఉంది. ఆ రకంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డిః ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ శాఖ మంత్రిగారు, వ్యవసాయ శాఖ మంత్రిగారు జవాబు చెప్పడం జరిగింది. అందులో ఉత్తర తెలంగాణాలో కూడా మేఘ మధనం చేయడానికి నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే, చాలా ఎడారిగా మారుతున్న పరిస్థితి కనబడుతోంది. ముఖ్యంగా పశు గ్రాసానికి సంబంధించి కూడా సమస్యగా ఉంది. మనుషులైతే ఏదో ఒకటి చేస్తారు. పశుగ్రాసానికి 75 శాతం సబ్సిడి ట్రాన్స్‌పోర్టేషన్‌కి సంబంధించి ఎక్స్‌టెన్షన్ త్వరగా చేస్తె పశువులు బ్రతకడానికి అవకాశం ఉంటుంది. పశువులు లేకపోతే రైతు మరింత ఆవేదనకు గురయ్యే అవకాశం ఉంది. దాని మీద ప్రత్యేకంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చ జరుగుతోంది. దీనికి సంబంధించి మారల్ కరేజ్ కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఆగష్టు నెల మొదటి నుండి అయినా నియోజకవర్గ స్థాయిలో ఎం.ఎల్.ఏలు ఛెర్మన్లుగా, ఆర్.డి.ఓ కన్వీనర్‌గా, ఎం.ఆర్.ఓలు స్థానిక ప్రజాప్రతినిధులను

కోఆర్డినేట్ చేస్తూ, మండలాలలో, గ్రామాలలో పర్యటించి, రైతాంగానికి ఆత్మస్థైర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలి. మనం చెబుతున్న హెల్ప్ లైన్ అమలు జరగడానికి చర్యలు తీసుకోవడానికి సుదీర్ఘమైన ఆలోచనలు చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వర్షాలు వచ్చిన సందర్భంలో వెంటనే అప్పులు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ రోజు కూడా టెలిఫోన్ ద్వారా నాకు ఈ విషయమై కాల్స్ వస్తూనే ఉన్నాయి. బ్యాంక్ వారు లోన్స్ కొంతమందికి ఇస్తున్నారు, కొందరికి లోన్స్ ఇవ్వడం లేదని అంటున్నారు. నేను కూడా ఆంధ్రా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మొదలైన బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడాను. ఇదేమిటని అడిగితే, సిబ్బంది లేదు, ఇబ్బందుల్లో ఉన్నాము, సిబ్బంది ఉంటే మేము చేయడానికి ఉందని వారు చెబుతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని బ్యాంకర్స్‌ని ఆదేశించి ఉన్న పద్ధతిలో అర్హులైన వారికి ఇచ్చేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. విత్తనాలకు సంబంధించి మెట్ట ప్రాంతాల్లో, కరీంనగర్‌లో విత్తనాలు రెడీగా ఉన్నాయి. దానికి సంబంధించి ఎక్కువగా రెండు, మూడు నెలల్లో పండే మినుములు అలాంటి విత్తనాలు సిద్ధంగా ఉంచి , రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. ఎవరయితే మానసికంగా బాధల్లో ఉన్నారో, వారికి అండగా ఉన్నామని చెప్పడానికి సీడ్ సబ్సిడీ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: క్లారిఫికేషన్‌కి ముందుగా, తమ దృష్టికి ఒక విషయాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, రైతుల ఆత్మహత్యలు ఏ విధంగా జరిగాయనేది మాకు అర్థం కావడం లేదని వారి అభిప్రాయం తెలిపారు. ఏ విధంగా అర్థం కావడం లేదని, 'ఆంధ్ర జ్యోతి'లోని రిపోర్ట్‌ని చదివారు. ఈ డిబేట్‌కి వారు చదివిన దానికీ రెలవెంట్‌గా ఏముందో మాకు అర్థం కావడం లేదు. మేము అర్థం చేసుకున్న దాని ప్రకారంగా, రైతుల సమస్యలు అవగాహన లేనివారు, రైతులు కాని వారు రైతుల సమస్యలు మాట్లాడుతున్నట్లుగా చదివి వినిపించారు. నేను అనుకునేదేమిటంటే, ఎవరికి ఎంత అవగాహన ఉంది, ఎవరికి ఎంత అనుభవం ఉంది, ఎవరు రైతు, ఎవరు రైతు కాదు, డిక్షనరీలో రైతంటే ఎవరు అన్నది చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. సమయాన్ని నేను వృథా చేయదలచుకోలేదు. నార్మల్‌గా మా ప్రాంతంలోని గ్రామాలలో ఉన్న భూస్వాములు మాట్లాడే పద్ధతిలో వారు మాట్లాడుతున్నారు. నిజంగా మేమెంతో హర్ట్ అయ్యాము. లేదూ, పంచకట్టుకొన్నవారు రైతు, ఫాంటు వేసుకున్నవారు రైతు కాదు అంటే అది ప్రాపర్ కాదు. వారు ఈ సంధర్భంలో చెప్పవలసింది కాదు. ఈ సందర్భంలో చదవాల్సింది ఇది కాదని చెప్పదలచాను. వారు ఈనాడు ఎన్నో విషయాలు చెప్పారు. వారన్నీ ఫుల్‌ఫిల్ కావాలని కోరుతున్నాను. ఒక వైపు రాష్ట్రంలో నీరుంది. రెండవ వైపు నీటిని దాచుకోలేని పరిస్థితి ఉంది. ఉన్న ఇబ్బందులను అధిగమించారు, ఇంకా బాగా చేయాలని కోరుతున్నాను. అది సక్సెస్ కావాలని కోరుతున్నాను. ప్రాక్టికల్‌గా మనం మాట్లాడేదానికి, వాస్తవానికి రియలిస్టిక్‌గా ఉండాలి. దేనికయినా ఫండింగ్ కావాలి. టెక్నికల్‌గా సపోర్టింగ్ స్టాఫ్ కావాలి. ఈ రెండూ ప్రభుత్వంలో కొరతగా కనబడుతోంది. ఎల్లంపల్లి శంఖుస్థాపన చేస్తామన్నారు. రు.15 కోట్లు పెట్టారు. పోలవరంకి రు. 1కోటి పెట్టారు. ఇచ్చంపల్లికి రు.1 కోటి పెట్టారు. ఈ విధంగా గోదావరి పైన ఉన్న ప్రాజెక్టులన్నీ ఒకటి, రెండు కోట్లు పెట్టి 3,000 టియంసి తెస్తామని, ప్రయత్నం చేస్తున్నామని మాట్లాడారు. ఏ ధైర్యంతో మాట్లాడినా, మాకు ఎవరికీ తెలియకుండా ఏదయినా ఫండింగ్ ఏజెన్సీవారు అరేంజ్ చేస్తూ ఉంటే, మేము తప్పకుండా వారిని గౌరవిస్తాము. ఇక నేను చెప్పేదేమింటే గోదావరికి సంబంధించి రెండు ఇష్యూస్ ఉన్నాయి. సురేష్ ప్రభుగారి నాయకత్వంలో ఇంటర్ లింకేజ్ వచ్చినప్పుడు మేము ఒక అబ్జక్షన్ రైజ్ చేసాము. ఎట్టి పరిస్థితిలోనూ గోదావరి నీటిని వెనకబడిన ప్రాంతాలకు ఇవ్వాలి. దాదాపు 80 శాతం వరకూ గోదావరి నది తెలంగాణా జిల్లా నుండి పోతుంది. తీవ్ర దుర్భిక్ష ప్రాంతమైన తెలంగాణా ఎట్టి పరిస్థితిలోనూ ఎంటైర్ ప్లాన్ చేంజ్ చేస్తేతప్ప ఒప్పుకోమని చాలా క్లియర్‌గా చెప్పాము. ఆ విధంగా ప్లాన్ చేసి ఆ బ్యాక్‌గ్రౌండ్‌లో మాట్లాడుతున్నారా, లేదూ, ముఖ్యమైన ఫైనాన్స్ ఏజెన్సీల ద్వారా అప్రోచ్ అవుతున్నామంటే, ఆ ధైర్యం ఉంటే, మేము తమ ద్వారా వారిని కోరేదేమంటే, ఎట్టి పరిస్థితులో అయినా ఈ అప్ల్యాండ్‌లో ఉన్న ప్రాజెక్ట్ ఖచ్చితంగా ఈ ఇప్రాంతంలో ఇస్తున్నాము. పోలవరం కూడా కావాలి.

మ.2.10

కాకపోతే, ఈ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టులపై మీరు క్లారిటి ఇవ్వాలి. లిఫ్ట్ తప్ప మరో అవకాశం లేదు. ఖచ్చితంగా లిఫ్ట్ చేయాల్సిందే. ఇచ్చంపల్లి కట్టినా లిఫ్ట్ చేయాల్సిందే. లిఫ్ట్ ఒకటే దీనికి ప్రత్యామ్నాయం. గోదావరి వాటర్ ఒక్కటే నేడు అందుబాటులో ఉంది. తెలంగాణా జిల్లాల్లోని అప్‌ల్యాండ్స్‌లో కంప్లీట్ యుటిలైజేషన్ గురించి కాంప్రెహెన్సీవ్‌గా గా స్టడీ చేయించాము. గత రెండు, మూడు సంవత్సరాలుగా గ్రౌన్డ్ వర్క్ జరిగింది. స్పెసిఫిక్ ప్రాజెక్టు రిపోర్టు మీ దగ్గర ఉంది. ఫైనాన్సెస్ గురించి ప్రయత్నం చేయండి. వాటర్ అవేలబిలిటీ లేదు. లిఫ్ట్‌కి పవర్ కావాలని అంటున్నారు. పవర్ విషయం ప్రాజెక్టు ఇంటర్నల్ పార్ట్ గా చేయండి. పవర్ ప్రాజెక్టు కాస్ట్ కూడా ఇంటర్నల్‌గా, ప్రాజెక్టు కాస్ట్‌గా చేయండి. డ్యామ్స్ యొక్క స్ట్రక్చర్ కట్టాలంటే డబ్బు అవుతుంది. లిఫ్ట్‌కి డబ్బు అవసరం లేదు. పవర్‌ని ఇంటర్నల్ పార్ట్ గా చేయాలి. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని అడుగుతున్నాను. టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ ఏమిటి? ఫైనాన్స్ ఏమిటి? క్లియరెన్సెస్ చాలా వరకు ఉన్నాయి. వీటిపైన దృష్టి ఎట్లా కేంద్రీకరిస్తున్నారు. తెలంగాణా జిల్లాల్లోని ఈ అప్ ల్యాండ్స్ పై ఎట్టి పరిస్థితుల్లోనైనా వాటర్ రావాలి. ఆ తరువాత ఇంటర్ లింకేజీ గురించి ఆలోచన చేయాలి. ఆ పద్ధతిలో ఇంటర్ లింకేజీ గురించి ఆలోచన చేయండి. లిఫ్ట్ కావాలంటే, ఏ శ్రీశైలం ఇద్దామో, ఇంకో అప్ ల్యాండ్ తీసుకొని వెళదామో అని కాదు. ఈ ప్రాంతంలో ఖచ్చితంగా లిఫ్ట్ కావాలి. కావాల్సినంత వాటర్ ఇచ్చంపల్లి, దేవాదుల దగ్గర ఉంది. 150 నుండి 200 టి.ఎమ్.సి. ల నీటి ఫ్లో ఉంది. దానిని లిఫ్ట్ చేయడానికి కాంప్రెహెన్సీవ్ ప్రోగ్రామ్ ఏమైనా చేశారా? చేస్తే ఏ దశలో ఉంది? అటువంటి ఆలోచన ఉందా? ఒక్క పోలవరం కడతామని, ఇచ్చంపల్లికి పర్మిషన్ లేదు, ఇంటర్ స్టేట్ సమస్య లు ఉన్నాయని దాటవేసే ప్రయత్నం చేస్తారా? ఈ విషయాలు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, కరువు చర్చపై నేను ఈ రోజు వైండింగ్ అప్ చేయాలి. తమరి ఆదేశం ప్రకారం క్లారిఫికేషన్స్ వరకే పరిమితం అవుతున్నాను. మహబూబ్‌నగర్ శాశ్వత కరువు బారిన పడింది. ఆ జిల్లా వాస్తవ్యుణ్ణే నేను. కరవు వల్ల వచ్చే బాధలు తెలిసిన వ్యక్తిగా కొన్ని అంశాలు సవివరంగా మనవి చేస్తాను. ఈ సంవత్సరం కొన్ని విచిత్రమైన పరిస్థితులను చూశాము. ఈ సంవత్సరం ఏప్రియల్, మే, మాసాల్లో వర్షాలు రావడం జరిగింది. గత ప్రభుత్వం ముందస్తు, ముందస్తు అంటూ ఎన్నికలకు వెళ్లింది. అలాగే ఈ వర్షాలు కూడా ముందుస్తుగానే వస్తున్నాయి అనుకొన్నాము. జూన్, జూలై మాసాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం వల్ల, కరువు పరిస్థితులు రాష్ట్ర వ్యాప్తంగా మనం చూడడం జరుగుతోంది. తొలకరి వర్షాల వల్ల, మే మాసంలో కురిసిన వర్షాల వల్ల మెట్ట ప్రాంత రైతులు విత్తనాలు వేసుకోవడం జరిగింది. విత్తనాలు మొలకెత్తిన నెలా పదిహేను రోజులకే వర్షాలు లేకపోవడం వల్ల మొలకలు ఎండిపోయాయి. దాని తరువాత ఈనాడు కొద్దో గొప్పో వర్షాలు మొదలయ్యాయి. ప్రభుత్వం తరఫున మేఘ మదనం తో వర్షాలు కురిపించే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగబోతోంది. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు, ఈ నాడు కరవు చర్చపై సమాధానం చెపుతూ, ఎవరైతే తొలకరి వర్షాలకు విత్తనాలు వేసుకొని, అవి మొలకెత్తాక ఎండిపోయిన సందర్భంలో, వారికి పూర్తిగా నూటికి నూరు శాతం విత్తనాలు సబ్సిడి పై ఇస్తామని చెప్పడం చాలా సంతోషించదగ్గ విషయం. వారిని నేను అభినందిస్తున్నాను. మహబూబ్ నగర్ జిల్లాలో ఆముదం ఎక్కువగా పండిస్తారు. నెలాఖరుకి, వచ్చే నెల మొదటి వారంలో వచ్చే వర్షాలను ఆధారంగా చేసుకొని, ఈ ఆముదం తీసుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం ఆముదం పై సబ్సిడీ ఇవ్వలేదు. గత మూడు సంవత్సరాల నుండి ఉత్తర, దక్షిణ తెలంగాణా ప్రాంతాలు కరువు బారిన పడుతూనే ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాయలసీమలోని కడప జిల్లాని తీసివేస్తే, మిగతా కోస్తా, ఆంధ్రా రాయలసీమల్లో వర్షపాతం సాధరణంగా లేకపోతే, ఎక్కువగా ఉందని గణాంకాలు చెపుతున్నాయి. ఉత్తర తెలంగాణాను చూస్తే, నిజామాబాద్, వరంగల్, మెదక్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లో దాదాపుగా మైనస్ 50 వర్షపాతం ఉందని మనవి చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో మైనస్47, నల్గొండ లో మైనస్ 20 వర్షాపాతం ఉంది. ఇక్కడ ప్రధాన పంటగా ఆముదం ఉంది. కాబట్టి దీనికి సబ్సిడీ ఇవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వర్షాలు ఇంకా ఆలస్యమైతే, ఆగస్టులో వర్షాలు పడ్డా, చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో మడికట్టు పొలాల్లో ప్రొద్దు తిరుగుడు పువ్వు వేసుకోడానికి ఆస్కారం ఉంటుంది. ఆముదం, సన్‌ఫ్లవర్ లకు సబ్సిడీ ఇవ్వాల్సినదిగా కోరుతున్నాను.

సి.పి.ఐ. సభ్యులు శ్రీ వెంకటరెడ్డి గారు చెప్పినట్లు సీడ్ తోపాటు, క్రాప్‌లోన్స్ సకాలంలో అందిస్తే రాబోయే వర్షాలు, మేఘ మదనం వల్ల వచ్చే వర్షాల వల్ల, రైతులు పంటలు వేసుకోడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెపుతూ, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ప్రాజెక్టులకు ఈనాడు మోక్షం లభించబోతోందని చెప్పడం జరిగింది. ఇది గొప్ప విషయం. నీరు ఉండి వినియోగించుకోలేని పరిస్థితి ఇంత కాలం రాష్ట్రంలో చూడడం జరిగింది. కృష్ణా, గోదావరి నదులపైన ఈ ప్రాజెక్టులన్నీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఉండడం ఎంతో గర్వించతగ్గది. తప్పకుండా ఈ ఉద్దేశ్యం నెరవేరాలని కోరుతున్నాను. ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, ఈ ప్రాజెక్టులు కట్టినా, మనం వర్షాలపైన ఆధారపడాలి. వర్షాలు పడితేనే వ్యవసాయం జరుగుతుంది. ఈ నదుల్లో నీరు వచ్చి ప్రాజెక్టులు నిండాలి. చెట్ల కవరేజీ తక్కువ కావడం వల్ల, ఫారెస్ట్ ఏరియా తక్కువ కావడం వల్ల, వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫారెస్ట్ ఏరియాని 33శాతం పైగా పెంచుకొంటే వర్షాలు వస్తాయని తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌లో వర్షాభావ పరిస్థితులు కేవలం మైనస్ రెండు ఉంది. ప్రక్కనే ఉన్న రంగారెడ్డి లో మైనస్ 25 ఉంది. మహబూబ్ నగర్‌లో మైనస్ నాలుగు ఉంది. హైదరాబాద్‌లో గ్రీనరీ పెరగడం వల్ల వర్షాలు పడుతున్నాయనేది నా భావన. ఈ పరిస్థితులు ప్రతి జిల్లాలో రావాలి. ఫారెస్ట్ ఏరియాని 33శాతం పైగా పెంచాల్సిన అవసరం ఉంది. కరువుకి శాశ్వత పరిష్కారం ప్రాజెక్టులనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. కరువు శాశ్వత పరిష్కారానికి ఈ వర్షాలు పడడానికి ఈ 33% అడవులు పెంచాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా ట్రీ కవరేజీ పెంచుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వర్షాలు ఆలస్యమైతే కాంటిన్‌జన్సీ ప్లాన్ ఉందని వ్యవసాయ శాఖ మంత్రి గారు చెప్పారు. ఇది కాగితాలపై ఉందని చెప్పుకోవడం కాకుండా, ప్రభుత్వం తరపున, విశ్వ విద్యాలయాలు, వ్యవసాయ శాఖ, పత్రికల ద్వారా చెపుతూ వెళితే బాగుంటుంది. జూన్ మాసంలో వర్షాలు పడితే ఈ విత్తనాలు వేసుకోండని, ఆగస్టు మాసంలో వర్షాలు పడితే ఈ విత్తనాలు వేసుకోవచ్చు అని ప్రచార మాధ్యమాల ద్వారా చెప్పే ప్రయత్నం చేస్తే, రైతులు సంసిద్ధం కావడానికి ఆస్కారం ఉంటుందని మనవి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఆల్‌మట్టి నుండి నీటి విడుదల విషయమై రిప్రజంట్ చేయడానికి ఆల్ పార్టీ డెలిగేషన్ ఈ రోజు ఢిల్లీ వెళుతోంది. నేను కోరేదేమంటే, మన రాష్ట్రంలో ఉన్న ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టులను జాతీయ పార్టీలుగా గుర్తించాల్సిందిగా కేంద్రప్రభుత్వ చెపితే బాగుటుందని తెలియజేస్తున్నాను.
మ. 2.20

అదే ఫార్మర్స్ ఆత్మహత్యల విషయమై నేను తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకున్న ఫార్మర్స్‌కు దాదాపు రూ. లక్ష ఎక్స్‌గ్రేషియా, రూ. 50 వేలు లోన్స్ ప్రీ పేమెంట్ చేయడానికి ప్యాకేజీ ఇస్తున్నది. ఆ విధమైన ప్యాకేజీ ఉంది కాబట్టే రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, ఆత్మ హత్యలు పెరుగుతున్నాయని ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు. అది నిజం కాదు.

ఈ మధ్య శని, ఆది వారాలలో నేను మా నియోజకవర్గానికి వెళ్లడం జరిగింది. నా నియోజక వర్గంలోని హెడ్ క్వార్టర్‌లో ఒక పత్రికా విలేఖరి నాకు అగుపడి ఈ ప్రక్కన ఉన్న గ్రామంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు మీరు వెళ్లి వచ్చారా లేదా అని అడిగారు. సరే, అతను అడిగేడు కదా అని నేను ఆ గ్రామానికి పోతే, ఆ గ్రామంలో చనిపోయిన వ్యక్తి ఇంటి ముందు ఉన్నటువంటి వారు ఆ ఆత్మహత్య విషయంలో ఆ ప్రక్కనే ఉన్న వారిని ఎంక్వయిరీ చేస్తే, వారు చెప్పింది, రాత్రి అతను పొలానికి నీరు పెట్టేందుకు మోటరు వేయడానికి వెళ్లాడు. పొలంలో పడుకుంటే, పాము కరిచి చనిపోయాడని చెప్పారు. కాని వాస్తవం ఏమిటంటే, ఈ రోజు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు లక్షల రూపాయలు ఇస్తున్నదని, ఏ వ్యక్తి వ్యవసాయం చేసుకునే అతను చనిపోయినా అతను రోగం వచ్చి చనిపోయినా, వేరే కారణం వల్ల చనిపోయినా అక్కడి వారు దానిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దానివల్ల ఈ సంఖ్య ఎక్కువ అవుతున్నది. వీటిని మీరు తక్షణం పరిశీలించవలసి వుంది. ఎవరైతే వ్యవసాయానికి సంబంధించిన బాధల వల్ల, అప్పుల వల్ల చనిపోయారో అటువంటి వారికి తప్పకుండా ప్రభుత్వం

డబ్బు ఇచ్చే విధంగా ఆలోచించాలి. కేవలం సంఖ్య పెరిగింది. మీరు రూ. లక్షన్నర ఇస్తున్నారు కాబట్టి ఆ సంఖ్య పెరిగిందనడం వాస్తవం కాదు.

ఇక కరువు విషయంలో – పశు సంపద చాలా గొప్పగా ఉంది. వాటిని కాపాడుకోడానికి గడ్డి ఇవ్వవలసిన అవసరం ఉంది. బిజెపి సభ్యులు కిషన్ రెడ్డి గారు మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక ముఖ్యంగా మహబూబు నగరు జిల్లాలో విపరీతంగా గడ్డికి ఎద్దడి ఉందని ఇందాక తెలియజేశారు. ఈ గడ్డి రైతుకు మీరు ఇండివిడ్యువల్‌గా ఇవ్వాలి. అప్పుడే ఆ గడ్డి పశువులకు అందుతుంది. ఎక్కడైతే పశువులకు త్రాగడానికి నీరు ఉందో అక్కడ మీరు ఆ క్యాటిల్‌ను కాపాడవలసిన అవసరం ఉంది. దీని పైన శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది.

విత్తనాల విషయానికి వస్తే, సీడ్సు విషయంలో నా సలహా ఒకటి. ఈనాడు కల్తీ విత్తనాలు చాలా పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రధానమైన కారణం గవర్నమెంటు తరపున ఆంధ్రప్రదేశ్ సీడ్ కార్పొరేషన్ విత్తనాలను పండించి, సరఫరా చేసినా, లేదా ప్రైవేటు సంస్థలు విత్తనాలు సరఫరా చేసినా, దానిని సర్టిఫై చేయాల్సిన ఏజెన్సీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీ. ఎక్కువగా తప్పులు అక్కడే జరుగుతున్నాయి. అక్కడున్న కొంతమంది అధికారులు ఆ విత్తనాలు సక్రమంగా ఉత్పత్తి సరిగా జరగకపోయినా వాళ్లు సర్టిఫై చేయడంతో ఈ సీడ్ కార్పొరేషను వాళ్లు అదే విత్తనాలను డైరెక్టుగా తీసుకురావడం, విత్తనాలు సరఫరా చేసినపుడు మొలకెత్తకపోయినా, లేదా నాణ్యత లేకపోయినా మొత్తం బ్లేమ్ ఆ డిపార్టుమెంటు మీద పడుతున్నది. నా సలహా కేవలం, సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీ మీద ఆధారపడకుండా, మనకు సంబంధించిన అగ్రికల్చర్ ఆఫీసరును యూనివర్సిటీ తరపున ఉన్న సైంటిస్టును ఈ ముగ్గురనూ బాధ్యులను చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, వాస్తవంగా పంట వేసుకోవడానికి నాణ్యత ఉన్నదా లేదా అన్నది ఎ.ఓ. సర్టిఫై చేస్తారు. యూనివర్సిటీ సైంటిస్టుకు అవకాశం ఉంటుంది. రెగ్యులర్‌గా ఉండే సీడ్ సర్టిఫికేషను ఆఫీసరును – ఈ ముగ్గురకు బాధ్యతను పెడితే నకిలీ విత్తనాలను తగ్గించవచ్చు.

గత ప్రభుత్వం –ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారు మహబూబు నగరు జిల్లాను దత్తత తీసుకున్నానని చెప్పారు. కాని కరువు విషయంలో ఏమాత్రం ఒక అడుగు కూడా ముందుకు పడలేదు. ఎప్పుడూ కూడా జనార్దన రెడ్డి గారిని పక్కనే పెట్టుకుని ముఖ్యమంత్రి గారు తిరుగుతూ వుంటే ఆ జిల్లాలో కరువు ఉందని ఎవరూ అనుకోలేదు, జనార్దన రెడ్డి గారిని చూసిన తర్వాత. కాని వాస్తవంగా పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. చాలా గడ్డు పరిస్థితులలో మేమున్నాము. మా జిల్లాను ఆదుకోవాలని మీ ద్వారా గౌ. ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, ముందుగా క్లారిఫికేషన్స్ సైండింగ్ అప్ చేయగలిగినటువంటి మిత్రుల చాకచక్యానికి వారిని నేను అభినందిస్తున్నాను. అదే విధమైన సహకారాన్ని ఫ్యూచర్ మాకు అందించాలని కోరుతున్నాను. క్లారిఫికేషన్‌లో సైడింగ్ అప్ చేయగలిగినందుకు వారికి నా ధన్యవాదాలు.

అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. చాలా ఇంపార్టెంట్ విషయమై డిస్కషన్ జరుగుతోంది. కాబట్టి సభ్యులు ఎక్కువ మంది అడుగుతున్నారు తప్ప మేము ప్రెస్ చేయము. వారి సలహాలు తీసుకుంటాము. ఎందుకంటే హెడ్ ఆఫ్‌ది స్టేట్ ఇక్కడ ఉన్నారు. వారి డైరెక్షన్ వెళుతోంది. వారు ఈ రోజు సబ్జెక్ట్ పై ఇంటర్‌ఫియర్ అయ్యారు. బాగా ఆనందంగా ఉంది. అందరూ ప్రశ్నలు ఆనందంగా అడుగుతున్నారు. కాబట్టి ఇలా ప్రతి చర్చలో వారు పాలు పంచుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

ఈ రోజు మారటోరియం బిల్స్ చర్చకు తెచ్చాము. దానిని ఇంప్లిమెంటేషన్‌లోకి మనం తీసుకు వెళ్లినపుడు , అదే బిల్ తెచ్చే స్టేజ్‌లో మేము చాలా సార్లు ప్రెస్ చేశాం . మేము దీనిని ఆహ్వానిస్తున్నాము. కానీ ఇందులో కొన్ని డిఫెక్ట్స్ ఉన్నాయి. టైము తీసుకుని వాటిని రెక్టిఫై చేసుకొని రండని చెప్పాము. మా రాయలసీమలో ఒక సామెత ఉంది. ' ఒకడు ఆత్రపడి పెళ్లి చేసుకుంటే తీరిగ్గా ఏడ్వాల్సి ఉంటుంది ' అన్నట్లుగా ఈ రోజు మారటోరియం తెచ్చాం . దానిమీద కాన్సిక్వెన్సెస్ ఉన్నాయి. అయితే నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఈ బిల్లును ధిక్కరించిన వారిపై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నది. ఇంత వరకూ ఎవరిపైన అయినా తీసుకున్నదా? ఈ బిల్లు వల్ల రైతులకు ఈ సభ ఏదయితే ఆశించిందో , అన్ని పక్షాలూ కలసి ఆశించిన ఫలితాలను ఈ మారటోరియం బిల్లు సాధించిందా అని నేను స్పష్టంగా అడుగుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా 26 ప్రాజెక్టుల గురించి చెప్పారు. తమకు వాటిని పూర్తి చేయగలమనే కాన్ఫిడెన్స్ ఉందని చెప్పారు. ఆ విధంగా వారికి ఆ నమ్మకం ఉండాల్సిందే. అందుకు నేను వారిని అప్రిషియేట్ చేస్తున్నాను. వారికి ఆ నమ్మకం ఉంటేనే వారు దానిని సాధించగలరు. అయితే మేము , ఇక్కడ ఉన్న వాళ్లందరూ కోరుతున్నది కొంతయినా ఈ సభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని అప్రాప్రియేట్ టైమ్ లో సభ ముందు పెట్టడం సమంజసమైనదే. ఆ విధంగా సభ ముందు పెట్టడం వల్ల కొంతయినా మాకు స్వాంతన కలిగే పరిస్థితి ఉంటుంది. ఎందుకంటే ముఖ్య మంత్రి గారు హంద్రీ నీవా పై జిల్లాలో స్పష్టమైన ప్రకటన చేశారు. మూడు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ రోజు ఇక్కడ రూ. 11 కోట్లు కేటాయించడంతో కొంత అనుమానాలు వచ్చాయి. కానీ వారు స్పష్టంగా వాళ్లతో ఫైనాన్షియల్ టైయప్ చేశామని అంటున్నారు. 3 సంవత్సరాలు అనేప్పటికి రకరకాల ఆలోచనలు వస్తాయి. కాబట్టి కొంత స్పష్టంగా చెబితే బాగుంటుందని వారిని కోరుతున్నాం . జిల్లాలో స్పష్టంగా ప్రకటించాలి.

అనంతపురం ఇష్యూకు సంబంధించి వారికి స్పష్టమైన అవగాహన ఉంది. ముఖ్యమంత్రి గారు టిబిటి హై లెవెల్ కెనాల్ మీద వారికి బాగా అవగాహన ఉంది. ఉన్నా కూడా వారు చాలా సార్లు మాట్లాడారు. ఈ రోజు మోడ్రనైజేషన్ ఆఫ్ ఎంటైర్ కెనాల్ బోత్ ఆఫ్ ది స్టేట్స్ చేయవలసిన అవసరం ఉంది. దానిని ప్రతి ఒక్కరూ గుర్తించారు. ఈ విషయమై కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తారా? చర్చలలో ఇంక్రీజింగ్ కెనాల్ కారీయింగ్ కెపాసిటీ గురించి ఏమైనా ఆలోచిస్తున్నారా? లేకపోతే పేర్లల్ కెనాల్ గురించి ఆలోచిస్తున్నారా అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. దీనితోబాటు గత ప్రభుత్వం త్రాగు నీటి అవసరాల కోసం 5 టిఎమ్‌సి ని కేటాయిస్తూ జిఓ రిలీజ్ చేసింది. ఈ సంవత్సరం ఇంప్లిమెంటేషన్‌లోకి దానిని తీసుకు వస్తున్నారా అని ముఖ్య మంత్రి గారిని అడుగు తున్నాను.

లాంగ్ పెండింగ్ డిమాండ్‌గా ఉన్న ' పెన్నా అహోబల్ బ్యాలెన్సింగ్ ' రిజర్వాయరుకు 10 టిఎమ్‌సి ల నీరు కేటాయిస్తున్నారా అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ చెప్పారు. ప్రతి పక్షాలను ఒక ఆరు మాసాల పాటు సంయమనం పాటించమని అన్నారు. నిజంగా ఆ అవసరం ఉంది. అయితే మేము ఒకటే చెబుతున్నాము. ప్రతిపక్షాలు ఇక్కడ ఉన్నది, పాలక పక్షాలకు పెట్ డాగ్స్‌గా కాదు. We are watch dogs on the government. ఆరు నెలలు మేము మొరగకుండా ఉంటే ప్రజలు హర్షించరు. కాబట్టి ఎప్పటికప్పుడు అడగవలసిన బాధ్యత, మొరగవలసిన బాధ్యత మా మీద ఉందని మాత్రమే గుర్తు చేస్తున్నాను. ఎక్కడ పొరపాట్లు జరిగితే అక్కడ ప్రజలు వీటన్నింటి మీద ఈగర్‌గా ఉన్నారు. కాబట్టి స్పష్టమైన సమాధానం ముఖ్యమంత్రి గారు ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. కళా వెంకట్రావు (ఉనుకూరు): అధ్యక్షా, లోన్స్ రీ షెడ్యూల్ చేసి వారికి ఇస్తామని అన్నారు. లాస్ట్ ఇయర్ 400 మండలాల పై చిలుకు కరువు మండలాలు ఉన్నాయి. అయితే రెండు సంవత్సరాలు ఆ మండలాలు కరువులో ఉండాలని అంటున్నారు. అందువల్ల లాస్ట్ ఇయర్ కరువు మండలంగా ఉన్న దానికి ఈ సంవత్సరం దెబ్బతిని పోయే అవకాశం ఉంది.

కాబట్టి మా జిల్లా కలెక్టర్ గారు ఆ విధంగా వేసిన పాంప్లెట్స్ ఇవి . ఇందులో 6 మండలాలు దెబ్బతిని పోతున్నాయి. లాస్ట్ ఇయర్ వాటిని కూడా ఇందులో కలపడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? అదీ through out year.
మ.2.30

అధ్యక్షా, గత సంవత్సరం కరువు వచ్చినప్పుడు 400 మండలాలకు పైచిలుకు ఉన్నాయి వాటిని రిషెడ్యూలుచేసే అవకశాం వున్నదా? పోలవరం నీరు శ్రీకాకుళం మండలానికి ఇస్తామన్నారు మాకు సంతోషం . నాగావళి నుంచి పోయిన సంవత్సరం మద్దువలస రిజర్వాయర్ నుంచి 47 టిఎంసి నీరు సముద్రంలోకిపోయింది. అందువల్ల రెండు నదుల మీద ప్రాజెక్ట్సు ప్రతిపాదనలు ఉన్నాయి, నాగావళి నది మీద తోటపల్లి రిజర్వాయర్, వంశధార మీద ఉండే ప్రాజెక్టులను సత్వరమే మీరు అనుకున్నటువంటి టైమ్ బౌండ్ లో ఆ ప్రాజెక్ట్సును ఈ రెండిటిని పూర్తి చేస్తారా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రిగారు 14.42 లక్షల క్వింటాల్సు విత్తనాలు ప్రొక్యూర్ చేశామని చెప్పారు. సోయబీన్ కలిసిన తరువాత 15.59 లక్షల క్వింటాల్సు ప్రొక్యూర్ చేశామని చెప్పారు. కాని ఇంతవరకు 10.72 లక్షల క్వింటాల్సు ప్రొక్యూర్ చేశామని చెప్పారు. 9.72 క్వింటాల్సు డిస్ట్రిబ్యూట్ చేశామని చెప్పారు. అంటే రైతులకు డిస్ట్రిబ్యూట్ చేశారా? డిస్ట్రిబ్యూషన్ చేసినట్లయితే సబ్సిడీ ఇచ్చిందా? ఏ ఏ రకమైన విత్తనాలు ఎంత సబ్సిడితోటి మీరు ఇచ్చారు. నాగార్జునసాగర్ డ్యామ్, కె.సి. కెనాల్, ఆర్‌డిఎస్‌లలో నీరు రాని పరిస్థితులు ఉన్నప్పుడు ఆరుతడి పంటలకు పోతాము. దానిని దృష్టిలో పెట్టుకొని 7.607 లక్షల క్వింటాళ్లు ఇస్తున్నారని చెప్పారు. మీరు 9.72 లక్షల క్వింటాళ్లు డిస్ట్రిబ్యూట్ చేసిన తరువాత, ఒక లక్ష క్వింటాళ్లు వుంటే మళ్లీ 7 లక్షల టన్నులు అదనంగా ఎక్కడ నుంచి తెచ్చారు. మీరు ఏదో కాగితం మీద రికార్డ్సు మీరు వెరిఫై చేసుకోకుండా మీదగ్గర ఉన్నది ఏదో మాట్లాడుతూపోతే ఉంటే మేము వినేటందుకు ఇక్కడ సిద్దంగా లేము. మీరు మొక్క జొన్నకు 50 శాతం సబ్సిడీ ఇచ్చింది వాస్తవం కాదా? ఈసంవత్సరం కేవలం 33 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. ఎంతమంది రైతులకు ఇచ్చారు? కేవలం ఏదో కంటితుడుపుతో తెచ్చి ఇచ్చినామని చెప్పి అక్కడో లారీ ఇక్కడో లారీ పంపించి మొత్తం రైతులకు ఇచ్చినట్లు చూపించడానికి మీరు చేస్తున్నారు. వాస్తవంగా చిత్తశుద్ధి వుంటే ఎంతమంది రైతులు మొక్కజొన్న వేసిన వాళ్లు ఉన్నారు. ఎంత మీరు ఇచ్చారు? ఎంత బయటకు వెళ్లి తెచ్చుకున్నారు. ఒకవేళ బయటకు వెళ్లి విత్తనాలు తెచ్చివుంటే వాళ్లకి 50 శాతం డబ్బులు తిరిగి చెల్లిస్తారా? అని నేను అడుగుతున్నాను. మా జిల్లాలో పశుగ్రాసం కొరత సీరియస్‌గా వుంది పశుగ్రాసానికి ప్రక్క రాష్ట్రానికి వెళితే పోలీసులతో కొట్టించే పరిస్థితి అక్కడ వుంది. అక్కడ ముఖ్యమంత్రిగారు కాంగ్రేస్ వారే వున్నారు. అక్కడ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి పశువుల కోసం కొట్టే పరిస్థితి దేశంలో ఉండకూడదు. నేను ముఖ్యమంత్రిగారికి స్వయంగా మనవిచేసుకుంటున్నాను. పశుగ్రాసం ఏ రాష్ట్రం నుంచి అయినా తెప్పిస్తారా? లేకపోతే ఇక్కడ సర్‌ప్లస్ వుంటే తెప్పిస్తారా అని మనవిచేస్తున్నాను. మా జిల్లాలో 3, 4 సంవత్సరాల నుంచి కంటిన్యూస్‌గా కరువు వస్తుంది. 60 సంవత్సరాలు పైబడిన వారు ఎంతోమంది ఉన్నారు. మా జిల్లాలో ప్రత్యేకంగా గతంలో కరువు పెన్షన్సు ఇచ్చాము. విద్యార్థుల ఫీజ్ కూడా మాఫీ చేశాము, దానిని కన్సిడర్ చేయమని కోరుతున్నాను. రైతుల మీద ఆధారపడే ఆర్టిజాన్సును ఏ విధంగా ఆదుకొనే దానికి ప్లాన్ తయారు చేశారా?

(అంతరాయం)

ఒకవేళ అసమంజసం ఏమైనా మాట్లాడినానా? ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడితే మా క్రిందకెళ్లి నీరు వచ్చినాయేమో చూసుకుంటున్నాము. పంటలు వేసి వర్షాలు లేక పాడైపోయిన మొక్కలు ఉన్నాయో దానిని దృష్టిలో పెట్టుకొని నేను మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమంటే మీరు ప్లాన్ చేస్తున్నప్పుడు కురిసిన దగ్గర వర్షాలు కురుస్తావుంటే అవసరం ఉన్నా లేకున్నా ఐడింటిఫై చేసి మేఘమదనం జరిపించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను, శ్రీకాకుళం, ప్రకాశం, పాలమూరు, వరంగల్ జిల్లాల నుంచి వేలమంది ఈ నాడు 360 అడ్డాల లోపల కూలి లేక ఈ రోజు కనస్ట్రక్షన్సు ఆగిపోవడంవల్ల ఎక్కడ వర్షాలు, పంటలు లేక కూలి దొరక ఈ రోజు హైద్రాబాదు వస్తున్నారు. వాళ్లకి స్థలాలు లేవు

వాళ్లయొక్క పరిస్థితి హీనంగా వున్నది ముఖ్యమంత్రిగారు పల్లెబాట కార్యక్రమం బదులు ఈ పట్టణంలోని అడ్డాలను తిరిగమని చెప్పి సవినయంగా మనవిచేస్తున్నాను. పేద వాళ్లు ఏ విధంగా నివసిస్తున్నారు ఈ పట్టణంలో వాళ్ల స్థితిగతులు తెలుసుకోమనిచెప్పి సవినయంగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఐయామ్ సారీ జనార్దనరెడ్డిగారు.

శ్రీ ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను, లేబర్ డిపార్టుమెంటును పంపించి వాళ్లను ఎన్యూమరేట్ చేయించండి మనవి చేస్తున్నాను. నేను పేపర్లో చదివాను ముఖ్యమంత్రిగారు మూడు నెలల లోపల ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి చేయకుంటే ఏ పని ప్రారంభించలేము. దానికి 2300 కోట్ల రూపాయాలు కావాలి. దానికి బడ్జెటులో దానికి ఖర్చు చేస్తే దీనికి లేదు, దీనికి ఖర్చు చేస్తే దానికి లేదు. వెంటనే 3 నెలల లోపల ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాసెస్ పూర్తి చేయించండి. పూర్తి అయినప్పుడే ప్రాజెక్టులు స్టార్టు చేయగల్గుతాము. ల్యాండ్ ఎక్విజిషన్‌లో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి, ఎక్విజషన్ అధికారులు అలసత్వం చూపిస్తున్నారు. కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ కోసం కొంతమంది అధికారులు ఇబ్బందుల పెడుతున్నారు. 2300 కోట్ల రూపాయలు సమకూర్చి ఎక్విజిషన్ చేయమని కోరుతున్నాను. ఈ రోజు టిఆర్ఎస్, కాంగ్రేస్, రెండు పార్టీలు కలసిన ప్రభుత్వం ఉన్నది. ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచమని టిఆర్ఎస్ వాళ్లు అంటున్నారు, దానికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇప్పటికే కృష్ణా డెల్టా రైతులు ఈ నాడు ఉరి పెట్టుకొనే పరిస్థితులు ఉన్నాయి. ఈ నాడు ఢిల్లీలో విందులు చేసుకుంటున్నారు. ఇక్కడ ఉన్న రైతులు పస్తులు ఉంటున్నారు. టిఆర్ఎస్, కాంగ్రేస్ విధానాలు ప్రజలకు తెలియాలి రాష్ట్ర సమగ్రత అవసరం వున్నది దయచేసి దీని విషయంలో ముఖ్యమంత్రిగారిని నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

మ.2.40

శ్రీ ఇ. దయాకరరావు: ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. ఒన్ మినిట్‌లో కట్‌చేయండి. కాంట్రవర్సీలలోకి పోను.

MR. SPEAKER: Please take your seat. I cannot request a Member to talk. The Chief Minister is going to reply to your clarifications. When you are not allowed, how can you speak? You cannot force the Chair like this? I have called Chandrababu Naidu garu. Dayakar Rao garu, you are not the Leader of the Opposition. Please sit down. You cannot insist like that. This is becoming a bad precedent. You have to respect the Chair. Kindly take your seat. I have called the Leader of the Opposition. I allowed four Members from your party. Now, please take your seat. Apart from discussions, four to five Members sought clarifications. You cannot force the Chair. I will ask the Chief Minister to reply. I have called the Leader of the Opposition.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మనం కరువుగురించి మూడవ రోజు మాట్లాడుతున్నాము. మొన్న, నిన్న, ఈరోజు అందరి కన్‌సర్న్ చూశాము. అందరూ మాట్లాడారు. దీర్ఘకాలికంగా ఏమి చేయాలి, తాత్కాలికంగా ఏమి చేయాలనే విషయాలపై ఈ అసెంబ్లీలో చర్చ జరిగిన తరువాత ఏదైనా రిలీఫ్ వస్తుందేమోనని, ఏవైనా నిర్ణయాలు వెలువడతాయని ప్రజలు ఎదరుచూస్తున్నారు. దీనిపై ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తయారుచేసుకోవాలి. వేసిన విత్తనాలు ఎక్కడైనా ఎండిపోతే 100% సబ్సిడితో మరల వారికి విత్తనాలు ఇస్తామన్నారు. చాలా సంతోషం. మేజ్‌కు 33% ఇప్పుడు ఇస్తున్నారు. కనీసం 50% నుండి 75% వరకు సబ్సిడి ఇవ్వటానికి సీరియస్‌గా ఆలోచించాలి. మారటోరియం విధించిన తరువాత చాలా ప్రాంతాల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ లెండర్స్ అప్పులు ఇవ్వటంలేదు. బ్యాంకులు కూడా సకాలంలో ఋణాలు ఇవ్వకపోవటంవలన రైతులు చాలా బాధలుపడుతున్నారు. ఇప్పుడే చిన్నారెడ్డిగారు మాట్లాడారు. సీడ్ అంతటికీ 50%,

సన్‌ఫ్లవర్‌కు అయితే 75% సబ్సిడి ఇవ్వాలి. ఎండిపోయిన వాటికి ఉచితంగా ఇస్తామని చెప్పారు. అసలు ఇప్పుడు సబ్సిడీ ఇస్తే తప్ప విత్తనాలు వేసుకునే పరిస్థితి లేదు. ఈరోజు మారటోరియంగురించి మాట్లాడారు. నేను దానిని అపోజ్ చేయటంలేదు.

మీరు చాలా పేపర్లు కోట్ చేశారు. ''వరమే శాపంగా మారింది'', ''మారటోరియంతో అసలుకే ఎసరు వచ్చింది'', ''పాతవి వదలవు, క్రొత్తవి పుట్టవు'', ''అప్పుల సుడిలో అన్నదాత'' అని పేపర్లలో చాలా వస్తున్నాయి. చాలా గ్రామాల్లో అప్పులిచ్చే ప్రైవేటువారు ఇప్పుడు పూర్తిగా ఇవ్వటంలేదు. ఆ సమస్య ఉంది. కోఆపరేటివ్ బ్యాంక్స్‌వారు ఫుల్‌గా ఇచ్చే పరిస్థితి లేదు. కొన్ని జిల్లాలో కోఆపరేటివ్ వ్యవస్థ సరిగా పనిచేయటంలేదు. ఇంకా క్లోజ్‌గా మానిటర్ చేయాలి. ఇంతకుముందు గవర్నమెంట్ 5% సబ్సిడి వడ్డీరేటుకు ఇచ్చేది. మీరు ఈ రోజు 7% వరకు ఇచ్చి 5% అవుతుందన్నారు. చాలా సంతోషం. ఎలక్షన్ మేనిఫెస్టోలో మీరు, మేము పెట్టాము. ఆరోజు 4% వడ్డీకి అన్ని ఋణాలు ఇస్తామని మేము చెప్పాము. మీరు నాలుగు అణాలకు, అనగా పావల వడ్డీకే ఇస్తామని చెప్పారు. ఒక్క కోఆపరేటివ్ బ్యాంక్స్‌లోనే కాదు, కమర్షియల్ బ్యాంక్స్ అన్నీ అని కూడా చెప్పారు. కాని ఈనాడు ఒక్క కోఆపరేటివ్ బ్యాంక్స్‌కు మాత్రమే పరిమితం చేశారు. రైతులు బాధలలో ఉన్నారు కాబట్టి ఇప్పటికైనా మీరు ముందుకు వచ్చి మొత్తానికి ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ఈనాడు వ్యవసాయ పనులు లేనందువల్ల, కరవు విలయతాండవం చేస్తున్నందువల్ల చాలా గ్రామాల ప్రజలు వేరే ప్రాంతాలకు వలసపోతున్నారు. పనులు జరగటంలేదు. గ్రామాలవారీగా కూలీల లిస్ట్ తయారుచేయమని, గ్రామసభలు పెట్టాలని, అందుకు కావలసిన బియ్యం, మెటీరియల్ కాంపొనెంట్‌కు కావలసిన డబ్బులు మొదలైనవి అన్నీ ప్రొవైడ్ చేయాలని కోరుతున్నాము. ఇప్పుడు జిల్లాల్లో పంచాయితీలవారీగా ఎన్ని బియ్యం ఉన్నాయి, ఎంత డబ్బు ఉంది, వాటిని ఏవిధంగా పెంచాలి అనేది చూడాలి. ప్రత్యేకంగా వలసలు నివారించటానికి ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయాలి. దానికి కూడా నిర్దిష్టంగా డబ్బులు ప్రకటించాలి.

సీడ్ విషయానికొస్తే కల్తీ విత్తనాలు వస్తున్నాయి. చాలా కంపెనీలు ఇవన్నీ చేస్తున్నారు. కల్తీ విత్తనాలు వచ్చినప్పుడు అవి తయారుచేసిన వారివద్దనుండి లేక గవర్నమెంట్ అయినా సరే పూర్తిగా రైతులకు కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. అటువంటి చర్యలు తీసుకోవాలి. ఇంతకుముందు జూన్ 30వ తేదీని ఆప్కాబ్ ఇంట్రెస్ట్ సబ్సిడి రిబేట్‌కుగాని, రీపేమెంట్‌కుగాని షెడ్యూల్ డేట్‌గా ఇచ్చాము. జూన్ అయిపోయింది. ఈ గడువు సెప్టెంబర్ వరకు దీనిని పొడిగించాలి. చాలామంది ఈ ఫెసిలిటీని ఉపయోగించుకోలేకపోయారు. మీరు ఇచ్చే ఈ ఫెసిలిటీతోపాటు పాత ఋణాలకు కూడా దీనిని వర్తింపచేయవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా ప్రకటించాలి. టైమ్ ఎక్స్‌టెండ్ చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

త్రాగునీటి సమస్య ఉండదని చెప్పారు. డబ్బులు ఇవ్వకుండా ఉండదని చెప్పటం సరికాదు. అర్బన్, రూరల్ ఏరియాస్‌లో ఉన్న మంచినీటి సమస్య పరిష్కారానికి డబ్బు ఏమైనా ఇస్తున్నారా? పశుగ్రాసం, విత్తనాలు, దాణాకు డబ్బు రిలీజ్ చేస్తున్నారా? రాష్ట్రంలో చాలామంది పేదలు ఉన్నారు. కూలికోసం బయటకు వెళ్లిపోతే ఇళ్లల్లో ముసలివారు ఉంటారు. అటువంటి ముసలివారికి వృద్ధాప్యపు పెన్షన్‌లు ఇవ్వాలి. ఈ సమయంలో అటువంటి పెన్షన్‌లు ఎనౌన్స్ చేయాలి. అనంతపురం గురించి అందరూ మాట్లాడుతున్నారు. గత సంవత్సరం కరువు ఎక్కువగా వచ్చింది. అందువలన అక్కడ పంటలు పండించుకోలేకపోయారు. వారికి ఇన్‌పుట్ సబ్సిడి క్రింద దగ్గరదగ్గర రూ.50 కోట్లు ఇవ్వాలి. ఇన్‌పుట్ సబ్సిడి ఇమ్మీడియెట్‌గా మీరు రిలీజ్‌చేయకపోతే కనీసం విత్తనాలు కూడా కొనుక్కోలేరు. ఇంతకుముందు కూడా మేము ఎనౌన్స్‌చేశాము. ఆ ప్రోగ్రామ్ ఉంది. దయచేసి అది ఇమ్మీడియెట్‌గా రిలీజ్ చేయాలి. స్టూడెంట్స్ ఉన్నారు. ఎక్కడ చూసినా వారు ఫీజులు కూడా కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారు. వారికి కూడా ఇంతకుముందు ఎన్నో సందర్భాలలో సహాయం చేశాము. అది కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రోజు చాలా విషయాలు చెప్పారు. మేఘమథనంగురించి చెప్పారు. ఈరోజు మాట్లాడుతున్నప్పుడు ఈ స్కీమ్‌ను క్రొత్తగా తామే తెచ్చామని

మాట్లాడుతున్నారు. ఇది క్రొత్తగా రాలేదు. గత సంవత్సరం ఇదే కంపెనీవారు కర్ణాటకలో చేశారు. మనకు తక్కువ టైమ్ ఉంది కాబట్టి ఆ కంపెనీవారినే ఆరోజు అనంతపురంలో మనం ఉపయోగించుకున్నాము. రాడార్ కేంద్రం బెంగుళూరులో ఉంది. దాని ద్వారానే మనం ఉపయోగించుకున్నాము. ఎలక్షన్స్ అయిపోయిన తరువాత కొంచెం లేటు అయినప్పటికీ మీరు స్టార్ట్ చేశారు. రెండు రాడార్ కేంద్రాలుపెట్టి మీరు స్టార్ట్ చేశారు. పైలెట్ ప్రాజెక్టను ఆరోజే మేము స్టార్ట్ చేస్తే దానిని మీరు స్ట్రెంగ్థెన్ చేశారు. దానిని అపోజ్ చేయటంలేదు. దానిని పూర్తిగా సమర్ధిస్తున్నాము. అయితే ఒక్క మేఘమధనంతోటే మొత్తం సమస్య పరిష్కారం కాదు. ఆరోజు ఇక్కడ ఉన్నప్పుడు మీరు కూడా చెప్పారు. ఇది ఒక మంచి ప్రక్రియ అని చెప్పారు. ఈ ప్రక్రియను తీసుకుని ఏవిధంగా ముందుకుపోవాలో పోవాలిగాని ఆరోజు మేము చేయలేదు, ఈరోజు మీరేదో పెద్దగా చేస్తున్నారని చెప్పటం కరెక్ట్ కాదు. ఆరోజు ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్టను ఈరోజు మీరు ఉపయోగించుకుంటున్నారు తప్ప మరొకటి కాదు.

కరువు పరిస్థితుల్లో ధరలు పెరుగుతాయి. అవన్నీ కూడా ఆలోచించుకుని ఏవిధంగా చేయాలో చేయాలి. ఎన్నో కొటేషన్స్ చూపించారు. ఈరోజు ఆంధ్రజ్యోతి పేపర్లో ''పల్లె కన్నీరు'' అనే ఆర్టికల్ వచ్చింది. మీరు తీసుకున్న పాలసీలను మేము అపోజ్ చేయటంలేదు. ప్రజా ప్రభుత్వంగా మీరు అధికారంలోకి వచ్చారు. మీకు అవకాశం వచ్చింది, మీరు చేస్తున్నారు. మీరు 6 నెలలు చూడమని అడిగారు. మేము కూడా తొందరపడటంలేదు. మొన్న కూడా చాలా స్పష్టంగా చెప్పాను. మా కార్యకర్తల మీద విపరీతమైన దాడులుచేసి, కావాలని కాక్ష్య సాధింపు చర్యలకు దిగారు కాబట్టి దానిమీద గట్టిగా మాట్లాడాము. మూడు, నాలుగు నెలల సమయం ఇవ్వటానికి మేము సిద్ధంగా ఉన్నాము. కాని మీరు చేసే పనులు ఎక్కడికక్కడ చెప్పవలసిన బాధ్యత మాపైన ఉన్నది. ఆవిధంగా ఎక్కడికక్కడ రిమైన్ చేశాము. కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడినప్పుడు ఆ విషయాలు చెప్పాలి కాబట్టి చెప్పాము. అందుకనే ఈరోజు ఆ విషయాలు నేను మాట్లాడటంలేదు. తప్పకుండా ఈ ప్రభుత్వానికి సమయం ఇవ్వటానికి మేము సిద్ధంగా ఉన్నాము. మేమేదో ఈరోజే అధికారం కావాలనుకుంటున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారం కోసం ఏ రోజు ప్రాకులాడలేదు. ప్రజలకు సేవ చేయటానికే ఉన్నాము. ఆవిధంగా ముందుకుపోయాము. అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు దగ్గరగా ఉంటాము తప్ప సేవాభావంతో ముందుకుపోతాము తప్ప ఇంకొకటి కాదు. ఆవిధంగా ముందుకుపోతాము. ఇంతకుముందు చాలాసార్లు ఇదే హౌస్‌లో కరువుపై చర్చ ఎప్పుడు వచ్చినా ప్రజలు మన వైపు చూసేవారు. దానిపై ఒక నిర్దిష్టమైన కార్యక్రమం ప్రకటించేవారము. మీకు బాగా జ్ఞాపకం ఉండే ఉంటుంది. మీరు ప్రతిపక్ష నాయకుడిగా ఇక్కడ ఉన్నప్పుడు, మేము అధికారంలో ఉన్నప్పుడు కరువుపై చర్చ జరిగితే డ్రింకింగ్ వాటర్‌కు, పని కల్పించటానికి, సీడ్‌కు కొంత డబ్బు కేటాయించి నిర్దిష్టమైన ప్రణాళికలు ఇచ్చి ఆవిధంగా ముందుకుపోయేవారము.

మ.2.50

అధ్యక్షా, అందుకనే నేను ముఖ్యమంత్రి గారిని కోరేదిఏమంటే మీరు అన్నీ చేస్తామని చెప్పారు. కాని నిర్దిష్టమైన పనులు చెప్పలేదు.మాటలతో పనులు జరగవు.ఈ రోజు ఫీల్డ్ లెవెల్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఎక్కడా పనులు లేక వలసలు పోతున్నారు అలాంటి వారి కోసం మీరు నిర్దిష్టమైన చర్యలు చేపట్టవలసిన అవసరముంది. ఇక ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ గురించి కూడా చెప్పారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. మరొకసారి కూడా చెపుతున్నాను.1989-94 మధ్య మీరు రు.2300 కోట్లు ఖర్చు చేస్తే మేము రు.11,000 కోట్లు ఖర్చు పెట్టాము. ఈ రోజు మీరు ఇంకా ఎక్కువ ఖర్చు పెడతామంటున్నారు. నేను దీనిని కాదనడం లేదు. మీరు ఎంత ఖర్చు పెడతారో, ఏవిధమైన పనులు చేపడతారో మీరు చెప్పిన విధంగా ఈ పనులన్నీ ఏవిధంగా ఇంప్లిమెంట్ అవుతాయో, ఆ ఫలితాలన్నీ వచ్చిన తరువాత నేను మళ్లీ స్పందిస్తాను. ఈ కరువుపై చాలా సీరియస్‌గా డిస్కస్ చేశాము. ప్రతి సంవత్సరం కరువు వస్తున్నది. కరువుపై మనం ఇదే సభలో చాలా సార్లు చర్చించుకున్నాము. ఎలాంటి పనులు చేపట్టాలో చర్చించుకున్నాము.దీర్ఘకాలికంగా చేపట్టవలసిన పనుల గురించి నేను ఇప్పుడు చెప్పడం లేదు. ప్రస్తుత కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, గ్రామాలలోనిరైతులకు , రైతు

కూలీలకు, వ్యవసాయకార్మికులకు అదేవిధంగా కూలీలకు పని కల్పించడానికి, వారిని ఆదుకోవడానికి ఏవిధమైన చర్యలు చేపట్టాలో, ఏవిధంగా ముందుకు పోవాలో అలాంటి నిర్దిష్టమైన చర్యల్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, బీజేపీ సభ్యులు కిషన్ రెడ్డి గారు ఎన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు, ఇంకా ఎన్ని మండలాలనుకరువు మండలాలుగా ప్రకటించబోతున్నారు అంటూ, ఇంకా చాలా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాల్సిన అవసరముందంటూ మాట్లాడారు. నేను ముందే చెప్పాను.డ్రౌట్‌ను మనం కన్‌ఫర్మ్ చేసుకోవడానికి సౌత్ వెస్ట్ మాన్‌సూన్‌ను మనం పూర్తిగా పరిశీలించవలసివుంటుంది. ఈ సౌత్ వెస్ట్ మాన్‌సూన్ మనకు సెప్టెంబర్‌ఫస్ట్ వరకు వచ్చే వరకు అవకాశముంది కాబట్టి అప్పటి వరకు మనం అబ్జర్వ్ చేయవలసివుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో సౌత్ వెస్ట్‌మాన్‌సూన్ తాలూకు రేషియో ఏవిధంగా వుంటుందంటే టోటల్ రైన్‌ఫాల్‌లో 66 శాతం వుంటుంది. అలాగే గతంలో కూడా ప్రభుత్వం లాస్టియర్‌కరువు పరిస్థితులున్నట్లు అక్టోబర్ నాలుగో తేదీన ప్రకటించడం జరిగింది. ఇప్పుడు కూడా కరువు మండలాలను ప్రకటించడంఏం పెద్ద గొప్ప సమస్య కాదు. కరువు మండలాలుగా ప్రకటించకపోయినంత మాత్రానప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టకుండా ఏమీ లేదు.ఇప్పటికే లక్షా 82 వేల మెట్రిక్ టన్నుల రైస్‌ను రిలీజ్ చేయడం జరిగింది.దాన్ని అన్ని జిల్లాలకు పంపించడంకూడా జరిగింది.అదేవిధంగా డ్రింకింగ్ వాటర్‌కు అవసరమైన డబ్బు అన్ని జిల్లాలకు అందుబాటులో వుంచడం జరిగింది. ఎక్కడెక్కడ ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ వాటర్ అవసరమైతే ఆ ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశాలివ్వడం జరిగింది.డబ్బుకు ఎక్కడా కొరత లేదు.డ్రింకింగ్ వాటర్‌ను పూర్తిగా అందించడం కోసం అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతున్నది.

డ్రౌట్ మండలాలను ప్రకటించడమనేది కొంత కాలం అబ్జర్వ్ చేసిన తరువాత పూర్తిగా అసెస్‌మెంట్ వచ్చిన తరువాత చేయడం జరుగుతుంది. వెంకటరావు గారుబ్యాంకు రుణాలను రీషెడ్యూల్ చేసే విషయం గురించి అడిగారు. రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశంలేదు. రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం గడచిన ఐదేళ్ల కాలంలో రెండేళ్లు డ్రౌట్ వుంటే నే ఆ నియమం వర్తిస్తుంది. ఐదు సంవత్సరాల్లో రెండు సంవత్సరాలు వరుసగా కరువు పరిస్థితులు లేకపోతే ఆర్.బీ.ఐ. గైడ్‌లెన్స్ ప్రకారం అటువంటి అవకాశం లేదు. ఇకకేశవ్ గారుమాట్లాడుతూ మీరు తీసుకొచ్చిన మారటోరియం బిల్లు లో శిక్షాకాలం గురించిచెప్పలేదన్నారు. మనం ఆరోజు అనుకున్నాము. ఆరు నెలల పాటు శిక్షనా లేకపోతే వెయ్యి రూపాయల జరిమానానా లేక రెండూనా అనుకున్నాము. ఆవిధంగా అందరి అభిప్రాయం మేరకు దానిని నిర్ణయించుకోవచ్చు. ఈ బిల్లుకు సంబంధించి రూల్స్ ఫ్రేమ్ చేస్తూ గవర్నర్ గారికి పంపించాము. నిజానికి దాని ప్రభావం అప్పుడే కనిపిస్తున్నది. పీడించే వారి సంఖ్య బాగా తగ్గిపోయింది. ఆ బిల్లు ఇంకా అమల్లోకి రాకపోయినా దాని ప్రభావం అప్పుడేకనిపిస్తున్నదని చెప్పవచ్చు. ఇప్పటికిప్పుడే ఆ బిల్లుతయారు చేసి ఒక నెల అయ్యింది.ఇంకా ఐదు మాసాలటైమ్ దానిని అబ్జర్వ్ చేసిన తరువాత సంపూర్ణంగా తీసుకురావచ్చు. ఈ బిల్లు వల్ల అప్పులు అందడం లేదనే మాటను ప్రభుత్వం అంగీకరించడం లేదు.ఈ విషయంలో ప్రభుత్వం అధికారులను గేరప్ చేయడం జరిగింది. రైతులకు బ్యాంకులు అప్పులందించడంలో మధ్యవర్తులుగా వ్యవహరించితగిన సహాయ సహకారాలందించాలని అధికారులకుస్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగింది. అవసరమైన వారందరికీ రుణ సౌకర్యం అందేటట్లు చర్యలు తీసుకున్నాము.దానిలో ఎలాంటి అపోహలూ లేవు.వర్షాలు పడినంత మేరకు వారికి అవసరమైన రుణ సౌకర్యం అందించడం జరుగుతుంది. ఇక దీర్ఘకాలిక చర్యల గురించి ఇరిగేషన్ మినిస్టర్ గారు మరియు అగ్రికల్చర్ మినిస్టర్ గారు కూడా వివరిస్తారు.సభలోని చాలా మంది లీడర్లు ఢిల్లీ ఫ్లైట్‌కు వెళ్లవలసి వుంది కాబట్టి మిగిలిన విషయాలపై వారు క్లారిఫై చేస్తారు.ఇక సీడ్ సప్లై గురించిఅగ్రికల్చర్ మినిస్టర్ గారు క్లారిఫై చేస్తారు.ఈనాడు ప్రజానీకానికి ఈ కరువు పరిస్థితుల్లో ఏవిధంగా చర్యలు తీసుకోవాలో ఆ విధంగా తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్దంగా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. కళావెంకట రావుః అధ్యక్షా, రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ కమర్షియల్ బ్యాంకులకు వర్తిస్తాయి. కాని సహకార బ్యాంకులు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వుంటాయి కాబట్టి ఈనాడు కరువు పరిస్థితుల్లో వున్న 400 మండలాలలో సహకార రుణాల విషయంలో రీషెడ్యూల్ చేయడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఇంతకుముందే నేను చాలా విషయాలు చెప్పడం జరిగింది. అయినా గౌరవ సభ్యులు మళ్లీ అడిగారు కాబట్టి ముఖ్యమైన ఒకటి రెండు విషయాలపై మాత్రమే క్లారిఫై చేస్తాను. ప్రైవేట్ హైబ్రిడ్ సీడ్ సర్టిఫికేషన్ గురించి అడిగారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో వున్న చట్టం ప్రకారం ఈ ప్రైవేట్ హైబ్రిడ్ సీడ్స్, కాటన్, మెయిజ్, చిల్లీ, సన్ ఫ్లవర్ వీటన్నిటికి సర్టిఫికెట్ అవసరం లేదు. వీటిని కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము.

తరువాత కంటింజెన్సీ సీడ్ పరిస్థితి ఏమిటని అడిగారు. మెయిజ్ అవసరమైనంత వుంది. రెడ్ గ్రామ్, గ్రీన్ గ్రామ్, బ్లాక్ గ్రామ్ కొంతవరకు వుంది. అవసరమైతే ప్రక్క రాష్ట్రాల నుంచి ప్రొక్యూర్ చేస్తాము.అదేవిధంగా సన్‌ఫ్లవర్ ప్రైవేట్ సప్లై చాలా వుంది.గ్రౌండ్‌నట్‌సర్‌ప్లస్ వుంది. అదేవిధంగా ప్యాడీకి సంబంధించినంత వరకు ష్యార్ట్ డ్యురేషన్ వెరైటీ ఇస్తున్నాము. ఎంత అవసరమైతే అంత ఇస్తున్నాము. అదేవిధంగా వేకన్సీస్ గురించి అడిగారు. 491 వేకన్సీస్ వున్నాయి.వాటిని త్వరలో భర్తీ చేస్తాము.

ఈ సీడ్‌కు సంబంధించిన ఫిగర్స్ మీద మీరు కన్‌ఫ్యూజన్‌లో వున్నట్లున్నారు. టోటల్‌గా ఇప్పుడు 15 లక్షల 62వేల క్వింటాళ్లు ప్రొక్యూర్ చేశాము. అందులో తొమ్మిది లక్షలను అందుబాటులో వుంచడం జరిగింది. మిగిలినది ఇంకా వుంది. గ్రౌండ్‌నట్ లాస్టియర్ మూడు లక్షల 89 వేళ క్వింటాళ్లు రు. 16.60 ధరకు ఇస్తే ఈ సంవత్సరం నాలుగు లక్షల 75 వేల క్వింటాళ్లు రు.16కు ఒక కేజీ ప్రకారం ఇవ్వడం జరుగుతుంది.

మ.3.00

పోయిన సంవత్సరం సోయాబీన్ సబ్సిడీతో 33వేల క్వింటాళ్లు ఇస్తే, ఈసారి 54 వేల క్వింటాళ్లు ఇవ్వడం జరిగింది. మేజ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 6043 క్వింటాళ్లు ఇవ్వడం జరిగింది. గ్రౌండ్‌నట్, సోయాబీన్ లకు సంబంధించి sowing అయిపోయింది. ఇప్పుడు మేజ్ ఇంకా జరుగుతోంది. ఇప్పటికి ఆరువేల క్వింటాళ్లకు పైబడి విత్తనాలు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఇంకా ఎంత అవసరముందో అంత డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. We are taking all necessary steps. yes, మీరన్నట్లు అక్కడక్కడ అలసత్వం వున్న మాట వాస్తవం . మొన్న అనంతపూర్‌కు నేను, దివాకర్ రెడ్డి పోతే అక్కడ రైతులు వచ్చి అధికారులు రెడ్ గ్రామ్ విత్తనాలు లేవని చెబుతున్నారని చెప్పారు. అయితే నాకున్న సమాచారం ఏమంటే అక్కడ రెడ్‌గ్రామ్ వుంది. అక్కడికక్కడ అధికారులను పిలిపించి అడగడం జరిగింది. ఇంకా ప్రాసెస్ చేస్తున్నామని వాళ్లు చెబితే, ఏమయ్యా, రెడ్‌గ్రామ్ జూన్ ఫస్ట్ నుంచి వేస్తారు కదా, జూలై పది నాటికి కూడా రెడ్‌గ్రామ్ రెడీగా పెట్టకుంటే ఎలా అని నిలదీస్తే, రేపు ఒకటి, రెండు లోడ్లు వస్తాయనే కథలు చెప్పడం స్టార్ట్ చేశారు. అక్కడికక్కడ ఇమ్మీడియేట్‌గా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం మూలంగా, ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదు, రెండు రోజుల్లో పన్నెండు వందల క్వింటాళ్లు అక్కడికి చేరుకోవడం జరిగింది. అక్కడక్కడ ఈ విధమైన అలసత్వం వుంది, but we will not spare any one. రైతుల పక్షాన వుండి, రైతులకు అవసరమైన అన్ని రకాల కార్యక్రమాలు చేయడానికి వ్యవసాయ శాఖ తరపున సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు ఇంకొన్ని క్లారిఫికేషన్స్ అడగడానికి తమకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు. )

మిష్టర్ స్పీకర్ ః జనార్థన్ రెడ్డిగారూ, మూడు రోజుల నుంచి చర్చించాం, what ever you wanted, you have asked and the Government has given reply. We have to close it now. Now we have to get into demands.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా మొన్న అనంతపూర్‌కు వెళ్లి వచ్చారు. పోయిన సంవత్సరం కరువు వచ్చింది, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని అప్పుడే ఎనౌన్స్ చేశాం . అది దగ్గర దగ్గర రూ. 50 కోట్లు అవుతుంది. అది ఇంతవరకు రిలీజ్ చేయలేదు. అగ్రికల్చర్ మినిష్టర్ ఇక్కడే వున్నారు. మీకు ఇచ్చే ఉద్దేశ్యం వుందా, లేదా? లేకపోతే అవస్థలు పడే పరిస్థితి వస్తుంది. దీన్ని క్లియర్ చేయమని మినిష్టర్‌గారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా మేము ఉన్నపుడే ఆప్కాబ్ ఇంట్రెస్ట్ సబ్సిడీకి సంబంధించి జూన్ 30 వరకు టైము ఇచ్చాం , ప్రోగ్రామ్ ఇచ్చాం . దాన్ని ఎక్స్‌టెండ్ చేయవలసిన అవసరం వుంది. కరువు ఎక్కువగా వుంది. దానిపై ఏమి నిర్ణయం తీసుకున్నారు? ఏమి చేశారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ ఇస్తున్నాను. మార్చి 31 వరకు పాత ప్రభుత్వం ఇచ్చింది. కొత్తగా మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు దాన్ని జూన్ 30 వరకు ఎక్స్‌టెండ్ చేశారు. ఇప్పుడు కూడా దాన్ని ఎవైల్ చేసుకుంటున్నారు. బహుశా వారికి తెలియదేమో.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను అడిగిందేమంటే, జూన్ కూడా అయిపోయింది, ఇప్పుడు మనం జూలై నెలలో వున్నాం . క్రాప్ కూడా రాలేదు, క్రాప్ వచ్చేవరకు అంటే డిసెంబర్ వరకు దీన్ని ఎక్స్‌టెండ్ చేస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, this is the G.O. of 15th May, 2004 extended upto 30th June, 2004. అప్పుడు ఎవరు అధికారంలో వున్నారు? మేము ఇచ్చామంటే ఎలా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః ఇప్పటికే టైము అయిపోయింది . రైతులకు పంటలు రాలేదు, డబ్బులు కట్టే పరిస్థితి లేదు . కనీసం డిసెంబర్ వరకైనా ఎక్స్‌టెండ్ చేస్తారా? అని స్పెసిఫిక్ క్వశ్చన్ అడిగాను. రెండవదేమంటే, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి కూడా క్లారిటీ ఇవ్వవలసిన అవసరం వుంది. సీడ్ సబ్సిడీ ఇచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. పోయిన సంవత్సరం సీడ్ కోసం ఎంత సబ్సిడీ ఇచ్చాం, ఈ సంవత్సరం సబ్సిడీ ఎంత ఇచ్చారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే చేనేత వృత్తుల వారు చాలా సమస్యల్లో వున్నారు. వాళ్లు ఆకలి చావులకు గురవుతున్నారని పేపర్లలో చూస్తున్నాం . ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఏవిధంగానైతే మీరు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారో అదే విధంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న చేతి వృత్తుల వారికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. discrimination లేకుండా గ్రామీణ ప్రాంతాలలో ఇద్దరికీ ఇవ్వాలి. కల్తీ విత్తనాలను నిరోధించడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీదగ్గర గాని, కంపెనీల దగ్గర గాని కల్తీ విత్తనాలు వచ్చి నపుడు, వాటిని కొని నష్టపోయిన రైతులుకు పూర్తిగా నష్టపరిహారం ఇస్తారా? మళ్లీ వారికి విత్తనాలు ఉచితంగా ఇస్తారా? మేము అధికారంలో వున్నపుడు ఆవిధంగా ఇప్పించాం . ఎంతవరకైతే రైతులు నష్టపోతున్నారో ఆ మేరకు మనం నష్టపరిహారం పే చేయవలసిన అవసరం వుంది. దాని గురించి స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గత సంవత్సరం అనంతపూర్‌లో వేరుశనగ వేసి నష్టపోయినటువంటి రైతులకు రెండు విధాల అక్కడ సహాయం జరుగుతోంది. ఒకటి ఇన్సూరెన్స్ . రూ. 185 కోట్ల ఇన్సూరెన్స్ ఎమౌంట్ జూలై మొదటి వారంలో రైతులందరికీ చేరింది. It is a record. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా రాలేదు . We are the first people to

claim. గతంలో సెప్టెంబర్, అక్టోబరు లో వచ్చేది, ఇప్పుడు early గా వచ్చింది. ఎవరికైతే ఇన్సూరెన్స్ ఎమౌంటు రాలేదో ఆ రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, అయితే నికరంగా ఎంత ఎమౌంటు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నది ఇన్సూరెన్స్ వచ్చిన తర్వాత తెలుస్తుంది. ప్రాథమికంగా కలెక్టర్‌గారు రూ. 70 కోట్లు కావాలని ప్రతిపాదనలు పంపడం జరిగింది. అది ఫైనాన్స్‌కు వెళ్లింది, ముఖ్యమంత్రిగారు కూడా వారి కాన్‌సెంట్ ఇచ్చారు. May be, one or two days లో అది క్లియర్ అయి రైతులకు చేరుతుంది. MOU ల గురించి చెప్పారు, కల్తీ విత్తనాల ద్వారా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. వరంగల్ జిల్లాలో గాని, మహబూబ్‌నగర్ జిల్లాలో గాని మా నోటీసుకు వచ్చిన వెంటనే వాళ్లకు seed substitute చేయడం జరిగింది. ఎక్కడైనా మొల వని చోట కంపెనీలతో ఇప్పించడం జరిగింది. ఈ క్లెయిమ్స్‌కు సంబంధించి I too agree with the Leader of the Opposition. పోయిన మూడు సంవత్సరాల నుంచి ఈ ఎంఓయు లను చూస్తే, ఇవి కంపెనీలకు అనుకూలంగా వున్నాయి గాని రైతులకు అనుకూలంగా లేవు. సంవత్సరానికి రూ. 10, 12 లక్షలకు మించి కంపెనీల నుంచి రైతులకు ఇప్పించలేదు. అది దురదృష్టం . కొన్ని కోట్ల రూపాయల నష్టం జరిగితే లక్షలలో ఇప్పించారు. ఈ ఎంఓయు లలో లొసుగులున్నాయి, వాటిని అధ్య యనం చేస్తున్నాం . We have already initiated discussion with the Central Government.

అధ్యక్షా, చేతి వృత్తుల వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. మేము 9 సంవత్సరాలుగా పోరాడి వారిని ఈ విషయం గురించి అడిగితే పట్టించుకోలేదు . కనీసం ఇప్పటికైనా గౌరవ ప్రతిపక్ష నాయకులు ఒప్పుకున్నారు. ఆత్మహత్య చేసు కున్న రైతులకు ఏవిధంగానైతే ప్యాకేజీ ఇస్తున్నారో అదే విధమైన ఫెసిలిటీ ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు కూడా ఎక్స్ టెండ్ చేయమని అడిగారు, ఈరోజైనా మీకు కనువిప్పు కలిగింది. సంతోషం, మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తు న్నాను. ఆ విషయానికి సంబంధించి ప్రభుత్వం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుంది. ఏదేమైనా కరువులో వున్న రైతాంగానికి గాని, పంటలు వేసుకుని నష్టపోయిన వారికి చేయూతనిస్తాం .

Sir, one thing I want to clarify. Let me make it use of this time. ఎందుకంటే ఈ మేఘమథనం గురించి చాలా illusions వున్నాయి . వాటిని తొలగించుకోవలసిన అవసరం వుంది. కొత్తగా మనం మేఘాలను క్రియేట్ చేయ లేము, లేక అన్ని మేఘాల మీద ప్రయోగాలు చేయలేము. 20వేల అడుగుల పైన మైనస్ పది డిగ్రీస్‌లో వున్న మేఘాల మీద ఈ ప్రయోగాలు చేస్తే వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. గత సంవత్సరం కర్ణాటకలో సక్సెస్‌ఫుల్‌గా ఇది జరిగింది. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. మహారాష్ట్రలో కూడా జరుగుతోంది. ఇప్పటికే పది పన్నెండు మంది ఎంఎల్‌ఏ లు నాదగ్గరకు వచ్చి నా నియోజకవర్గానికి పంపించండి, నా నియోజకవర్గానికి పంపించండని అడుగుతున్నారు. అది మన చేతుల్లో వుండదు. రాడార్ కేంద్రం నుంచి సంకేతాలు వస్తాయి . గౌరవ ముఖ్యమంత్రిగారు ఈరోజు ఈ మేఘ మథన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దీన్ని ప్రారంభించడానికి మేము మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు కుషన్ పెట్టు కున్నాం . ఎందుకంటే సిగ్నల్స్ ఎప్పుడు వస్తాయో చూస్తున్నాం . రమారమి ఏ నియోజకవర్గంలో, ఏ మండలం దగ్గర ఆ మేఘం ఉందన్నది తెలుసుకోవడానికి కంట్రోల్ రూమ్స్ ఓపెన్ చేశాం .

మ.3.10

అది తెలిసినప్పుడు విమానం ఇక్కడ నుండి పైకి వెళుతుంది. మేఘ మథనం ప్రక్రియ జరుగుతుందని చెప్పాం తప్ప మనం ఇక్కడ కూర్చుని మేఘ మదనానికి అవసరమైన క్లౌడ్స్ ఉంటేనే సాధ్యమవుతుంది. మనకు కనిపించే మేఘాలు కాదు. మెంబర్స్ తెలియడం కోసం ఈ విషయాలు చెప్పడం జరిగింది. ఈ ప్రక్రియ ఇతర దేశాలలో కూడా జరుగుతూ ఉంది. చివరికి ఇన్‌స్యూరెన్సు కంపెనీలు వస్తున్నాయి. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రు.10 వేల కోట్లు నష్టపోతున్నారు. అందుకని మనం రు.10 లేక 12 కోట్లు దీనికి ఖర్చు పెడదామని ముఖ్యమంత్రిగారు డెసెషన్ తీసుకోవడం జరిగింది. కష్టాలలో ఉన్న రైతును ఆదుకోవడానికి ఇది ఒక చిన్న ప్రయత్నం మాత్రమే. ఇది సక్సెస్ అవుతుందని ఆశిద్దాము. ఇది జరిగితే మేఘ మదనాన్ని చాలా పెద్ద యెత్తున తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంత కాంట్రడిక్షన్ ఉంటుందని అనుకోలేదు. ముఖ్యమంత్రిగారు మేఘమదనం చాలా బాగా జరుగుతుందని చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. రివర్స్ అయితే శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో నీరు లేదు. రఘువీరా రెడ్డిగారు ఐదు నిమిషాలలో ఏ క్లౌడ్సు మీద ఉన్నాయో ఆ క్లౌడ్సు నుండి వర్షాలు వస్తాయని చెప్పడానికి భయపడుతున్నారు. రఘువీరా రెడ్డి చూస్తే పూర్తి బాధ్యత తను తీసుకోవలసి వస్తుందని భయపడుతున్నారు. ఇవన్నీ ప్రపంచంలో జరిగాయి. మేము ఎక్సపరిమెంట్‌గా పైలెట్ ప్రాజెక్ట్ చేశాము. మీరు కాంక్రీట్‌గా చేస్తామన్నారు. చేయండి తప్పు లేదు. సాధించామనుకుంటే కరెక్ట్ కాదు. దీనిలో కాంట్రవర్సీ అవసరం లేదు. మీరు చేసే ఈ ప్రయత్నం సఫలం కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము. మూడు రోజులు చర్చ జరిగిన తరువాత ఈ ప్రభుత్వం కొంతవరకైనా యాక్షన్ ప్లాన్ తీసుకుంటారని అనుకున్నాము. దీని గురించి గవర్నర్స్ అడ్రస్‌లో, బడ్జెట్‌లో మాట్లాడారు. ఇది అయిపోయిన తరువాత పి.లక్ష్మయ్యగారు ఇరిగేషన్ విషయంలో చెప్పబోతున్నారు. రైతులు కష్టాలలో ఉన్నప్పుడు కనీసం యాభై శాతం సబ్సిడీ విత్తనాలలో ఇవ్వమంటే ఇవ్వనందుకు నిరసనగా ప్రొటెస్ట్ చేస్తున్నాము. రైతులకు పావలా వడ్డీకి రుణాలు ఇప్పిస్తామని చెప్పారు. సహకార సంఘమే కాదు, కమర్షియల్ బ్యాంక్సు ఇవన్నీ కల్పిస్తామని అన్నారు. సహకార సంఘంలో బకాయిలకు ఇంట్రస్ట్ సబ్సిడీ జూన్‌కు అయిపోయిందని, దానిని ఎక్స్‌టెండ్ చేయమంటే చేయడం లేదు. మీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఆ విధంగా సబ్సిడీ డిసెంబర్ వరకు అడిగాము. అది కూడా చేయమంటున్నారు. పావలా వడ్డీకి ఇవ్వమన్నాము, ఇవ్వనిదానికి నిరసనగా, మంత్రిగారు మాట్లాడుతూ ఆత్మహత్యల విషయమై ఇప్పటికైనా రియలైజ్ అయ్యామని అన్నారు. మా పాలసీ మేము చెప్పాము. మీ పాలసీ క్రింద రు.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. దానిని వీవర్స్‌కు కూడా ఎక్స్‌టెండ్ చేయమన్నాము. గ్రామీణ ప్రాంతాలలో వీవర్సు ఉన్నారు. ప్రతిపక్షంగా ఆ పాలసీ గురించి ఫైట్ చేయడంలో తప్పు లేదు. కాబట్టి ప్రభుత్వంలో మీ సిద్ధాంతాలు మీకున్నాయి. దాని పైన అనేకసార్లు చర్చించాము. ఈ రోజు 830 మంది చనిపోయారు. మీరు చాలా పేర్లను డెలిట్ చేస్తే, వ్యవసాయం కోసం ఎవరైతే అప్పులు తెచ్చారో వారికే ఇస్తామన్నారు. ఎమ్ఆర్ఓ, ఆర్‌డిఓ వెళ్లి వ్యవసాయం కోసం కాకుండా వేరే విధంగా చనిపోయేరని చెప్పి మార్చే పరిస్థితి వచ్చింది. వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని అడిగాము. ఇవ్వమని అన్నారు. దానికి నిరసన తెలియ చేస్తున్నాము. వ్యవసాయం లేదు. వ్యవసాయ కూలీలకు పని లేదు. వలసలు పోతున్నారు. వలసలను నివారించి అటువంటి వారికి పని కల్పించాలని కోరుతున్నాను. దీనికి డబ్బులు పెట్టమంటున్నాము. రాష్ట్రంలో బియ్యం లక్షాయాభైవేల టన్నుల బియ్యం అది కూడా గ్రామీణ ప్రాంతాలలో అంటున్నారు. అది కూడా ఎక్కువ పెట్టాలని కోరుతున్నాను. డ్రింకింగ్ వాటర్, పశుగ్రాసం కోసం, కరువు పెన్షన్లు ఇవ్వడం కోసం నిరసన తెలియచేస్తూన్నాము. అనంతపురంలో యాభై శాతం సబ్సిడీ పెడితే ఇన్స్యూరెన్సు వచ్చాక చేస్తామని అంటున్నారు. ఇన్స్యూరెన్స్ రొటీన్‌గా వస్తుంది. అది రొటీన్‌గా చేస్తున్నాం . ప్రతి సంవత్సరం మనం చేసే పని చేస్తున్నాము. సబ్సిడీని పూర్తిగా ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. కాలయాపన చేస్తే రైతులు నష్టపోతారు. విద్యార్థుల ఫీజు రైట్ ఆఫ్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు చాలా కరువుతో చాలా బాధ పడుతున్నారు. దాని గురించి మూడు రోజులు చర్చించాము. వారికి అప్పీల్ చేశాము. చాలాసార్లు డిమాండ్ చేశాము. మీరు ఏ మాత్రం విననిదానికి నిరసనగా మా పార్టీ ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాము.

(అంతరాయం)

శ్రీ డి.ప్రసాదరావుః అధ్యక్షా, మూడు రోజులుగా సభ్యులు చెప్పిన విషయాలను విని, రాష్ట్రం అన్ని ప్రాంతాలలో కరువు బాధితులైన ప్రజలను ఆదుకోవడానికి రైతాంగానికి అనేక రకాలైన చర్యలను ప్రకటించినప్పటికి గౌరవ ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలియచేశారు. మాకు అర్థం కావడం లేదు. రైతాంగానికి విద్యుత్ ఇచ్చినప్పుడు, ఇస్తామని ఎన్నికల ముందు మేము

చెప్పినప్పుడు వారు అవహేళన చేశారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు అధికారంలోకి వస్తే విద్యుత్ తీగలు బట్టలు ఆరవేసుకోవడానికి పనికి వస్తాయని అన్నారు. విద్యుత్ రాయితీలను ప్రకటించిన తరువాత, బకాయిలను రద్దు చేసిన తరువాత, ఉచితంగా విద్యుత్ ఇచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, మాకు స్వాతంత్ర్యం వచ్చినట్లుగా ఫీల్ అవుతున్నామని, మా మా బోర్ల ఖర్చు మేము భరించుకుంటామని, మా బకాయిలు రద్దు చేసిన రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వానికి జేజేలు పలికిన రోజున మాజీ ముఖ్యమంత్రిగారు ఆ వైపు నుండి ప్రభుత్వం ఊబిలోకి దిగుతుందని అన్నారు. మీ పద్ధతులు మేము గమనిస్తున్నాము. రైతాంగానికి, పేద ప్రజానీకానికి చేసిన ప్రతి ప్రయత్నాన్ని బయట ఒక విధంగా దానిని ప్రజలకు ఇక్కడ చెప్పడానికి ఇంకొక విధంంగా ప్రయత్నం చేస్తున్నారు. మీరు హృదయపూర్వకంగా రైతాంగానికి, కూలీలకు, నీవర్సుకు ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలను అభినందించలేకపోతున్నారని ఈ ప్రభుత్వం గమనించిందని మనవి చేస్తున్నాను.

మ.3.20

ఎక్కడా త్రాగేందుకు నీరు ఈ రోజు లేదు అనే మాట రాకుండా వుండేందుకు ఈనాడు డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించి 43 కోట్ల రూపాయలను జిల్లా కలెక్టర్స్ దగ్గర వుంచామని మీకు మనవి చేస్తున్నాను. ఒక లక్షా ఎనభై మూడు వేల మెట్రిక్ టన్నుల గింజలను ఈనాడు కలెక్టర్స్ దగ్గర పెట్టి పేద ప్రజానీకానికి అందుబాటులో వుంచి పనులు చేపట్టే కార్యక్రమం చేస్తున్నాము. దీనికి మీరు నిరశన తెలియజేస్తున్నారా అని మనవిచేస్తున్నాను. చనిపోయిన రైతు కుటుంబానికి ఒక లక్షా యాభై వేల రూపాయలను అందజేయమని అక్కడ వున్న జిల్లా యంత్రాంగానికి చెప్పినదానికి, ఈ విధమైన నిర్ణయం తీసుకున్నదానికి మీరు నిరశన తెలియజేస్తున్నారా? రైతాంగం అప్పులలో కూరుకుపోతే రైతాంగానికి ఆరు మాసాల కాలం రుణదాతల నుండి విముక్తి కలిగించడానికి చట్టం తీసుకువచ్చినందుకు మీరు నిరశన తెలియజేస్తున్నారా? విద్యుత్ ఉచితంగా ఇచ్చినందుకు మీరు నిరశన తెలియజేస్తున్నారా? దేనికి మీరు నిరశన తెలియజేస్తున్నారు అని మనవిచేస్తున్నాను. కేవలం మీరు రాజకీయం చేసే కార్యక్రమం చేస్తున్నారు. నిజానికి ఈ రాష్ట్రంలో వున్న రైతాంగానికి, బీద ప్రజానీకానికి అవసరమైనటువంటి సూచనలు ప్రభుత్వానికి చేయడానికి మూడు రోజుల మీ ప్రయత్నంలో నాకు ఎక్కడా అర్థం కాలేదని మనవి చేస్తున్నాను. మీ ఈ నిరశనను ప్రజలు అర్థం చేసుకుంటారు. ఇది రాజకీయానికి పనికి వస్తుందే తప్ప నిజంగా కష్టాలలో వున్న రైతాంగానికి మీరు నిజంగా సూచనలు, సలహాలు చిత్తశుద్ధిగా ఇస్తున్నారో, లేదా అనే మెస్సేజ్ బయటకు పోతుందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. దీనికి మీరు నిరశన తెలియజేసినా, తెలియజేయకపోయినా ప్రభుత్వానికి బాధ్యత వుంది. మాకు అధికారం ఇచ్చారు. నిర్ణయాలు తీసుకొనే అధికారం మాకు వుంది. ప్రజల క్షేమాన్ని మేము పట్టించుకుంటాము. ఈ సందర్భంలో ఏ వర్గాలకు అయినా ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుందని మనవి చేస్తున్నాను. తరువాత కాలంలో వచ్చినటువంటి పరిణామాలకు తగినట్లుగా ఈ ప్రభుత్వం అనేక రకాలైన కార్యక్రమాలను చేపడుతుందని ఈ సందర్భముగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: I am going to discussion on Demands. Now reply by Minister for Major Irrigation.

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై - సాధారణ చర్చ

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇరిగేషన్ శాఖ పద్దు మీద, డిమాండ్ మీద సుమారు 23 మంది సభ్యులు మాట్లాడారు. ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవలసిన అవసరముంది. ఈ రాష్ట్రం ప్రధానంగా వ్యావసాయిక రాష్ట్రం. ఈ రాష్ట్రంలో వున్న జనాభాలో నూటికి 70 శాతం మంది ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడి వున్నారనే సంగతి గుర్తించవలసిన అవసరమున్నది. దీనికి అనుగుణంగానే వ్యవసాయం,నీరు ఈ రెండింటికి అవినాభావ సంబంధం వుంది. ఈ సంబంధాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ

రెండు మాసాల వ్యవధిలోనే ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండు ముఖ్యమైన అంశాల మీద ప్రాధాన్యతను గుర్తించింది. దానికి అనుగుణంగానే గౌరవ ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారు నీటిపారుదల రంగానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి శాశ్విత ప్రాతిపదికన ఈ రాష్ట్రంలో దారిద్ర్యాన్ని పోగొట్టడానికి, దారిద్ర్యాన్ని తగ్గించడానికి, ఉపాధి కలిగించడానికి జనాభాలో ఎక్కువలో ఎక్కువ శాతం మందికి ఉపయోగకరమయ్యే వ్యవసాయ విధానాల మీద, నీటిపారుదల మీద అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. అందుకు అనుగుణంగా ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకు మేజర్ ఇరిగేషన్ క్రింద 65 లక్షల ఎకరాలు, మీడియం ఇరిగేషన్ క్రింద 10 లక్షల ఎకరాలు, మైనర్ ఇరిగేషన్ క్రింద సుమారు 31 లక్షల ఎకరాలు అంటే మొత్తం ఒక కోటి ఆరు లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం వుంటే ఇది ఎప్పటి నుండో స్వాతంత్ర్యానికి ముందు నుండే వున్న ఈ సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని, ఈ మధ్య కాలంలో ఆశించిన మేరకు ఈ నీటిపారుదల రంగములో విశేష కృషి సల్పనందువలననే ఈ కరువు కాటకాలు, దుర్భిక్షాలు వచ్చాయి. వీటిని శాశ్వితంగా రూపుమాపడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు కంకణబద్ధులై ఈ రంగములో వచ్చే ఐదు సంవత్సరాలలో 65 లక్షల ఎకరాలకు నీటిపారుదల అంటే సేద్యపు నీరును అందించడానికి 30 ప్రాజెక్టులు తీసుకొనడానికి కంకణబద్ధులై సుమారు 43,46 కోట్ల వేల రూపాయల అంచనాల తోటి ఈ ప్రాజెక్టులు తీసుకొనడానికి ఉపక్రమించిన సందర్భంలో మొదటి రెండు సంవత్సరాలలో 8 ప్రాజెక్టులు, మిగతా ఐదు సంవత్సరాలలో 18 ప్రాజెక్టులు, గత కొన్ని సంవత్సరాల నుండి నిర్మాణానికి నోచుకోకుండా నిర్లక్ష్యం చేయబడ్డ 26 ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన ఈ ఐదు సంవత్సరాలలో పూర్తి చేయడానికి నిర్ణయించాము. దీనిలో అనేక విషయాలు ఇమిడి వున్నాయి. చాలా మంది సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. అపోహలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం..it is gearing up towards this goal. దీనిలో ఫండ్స్ మొబిలైజేషన్ గాని, scientific human resources, target oriented action for completing these projects చేస్తున్నాము. ఈ రాష్ట్రంలో వున్న ముఖ్యమైన నదులలో మొత్తం అవైలబుల్ అయిన ఎలొకేటెడ్ వాటర్ 2,764 టియంసిలు వుంది. ప్రస్తుతానికి 18 టియంసిల పైగా వాడుతున్నాము. ఇంకా 960 టియంసిలు వాడుకోవలసి వుంది. ముఖ్యంగా గోదావరి నీటిని సంవత్సరానికి మూడువేల టియంసిలు సగటున, సరాసరిగా సముద్రంలో కలుస్తున్న సందర్భంలో ఈ జలాలను వాడుకోవడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఎత్తైన ప్రాంతాలైన తెలంగాణా ప్రాంతాలకు నీళ్లు అందించే విధంగా, ఇతర ప్రాంతాలకు నీళ్లు మళ్లించే దిశలో కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాము. ఇక్కడ మాట్లాడిన వక్తలు గత పది సంవత్సరాల కాలంలో చేసిన ఖర్చు, అంతకు ముందు ఐదు సంవత్సరాలలో పెట్టిన ఖర్చును అంకెలలో చెప్పారు. ఇక్కడ ఒకటి గుర్తుంచుకోవాలి. ఈనాటి బడ్జెట్‌లో రాష్ట్రం యొక్క బడ్జెట్ ఎంత? ఆనాటి బడ్జెట్ ఎంత? ఆ బడ్జెట్‌లలో నీటిపారుదల రంగానికి ఆనాడు ఇచ్చిన పర్సెంటేజ్‌లో భాగంగా ఈ ప్రభుత్వ కాలంలో ఎంత ఇచ్చాము అనేది ఒకసారి ఆలోచించవలసిన అవసరముంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలా సందర్భాలలో కూడా రాష్ట్ర బడ్జెట్‌లో నీటిపారుదలకు, విద్యుత్ రంగాలకు 50 శాతం కంటె ఎక్కువ నిధులు కేటాయించినందు వలననే ఇప్పుడు వున్న పరిస్థితులలో జలాశయాలలో నీళ్లు వుండడం వలననే ఆహారధాన్యాల ఉత్పత్తికి గాని, పెరిగిన జనాభాకు అనుగుణంగా ఆహార పదార్థాల సరఫరా విషయం గాని ఈనాడు అర్థం చేసుకోవాలి. దీనికి అనుగుణంగా ఈనాడు 65 లక్షల ఎకరాల నీటిపారుదల సేద్యానికి నీరు అందించే విధంగా కార్యక్రమాలను రూపుదిద్దుకుంటున్నాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి ఐదు రోజుల శాసనసభ సమావేశాలలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. దాని మీద సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. ఈరోజు బడ్జెట్ పద్దులలో కూడా 23 మంది సభ్యులు మాట్లాడారు. దానికి ఇక్కడ కూడా చాలా వివరాలు ఇవ్వవలసిన అవసరముంది. చాలా మంది సభ్యులు చాలా సంశయాలు చెప్పారు. ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్‌లో కూడా ఈ రోజున శాశ్విత కరువు నివారణకు, దారిద్ర్య నిర్మూలనకు, నీటిపారుదల రంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడమే శ్రేయస్కరం, ముఖ్య ఉద్దేశం అని మరొక్కసారి నొక్కి వక్కాణించారు. దానికి అనుగుణంగా ఈ రోజు మాట్లాడిన వక్తలలో చాలా మంది 22, 23 అంశాల పైన మాట్లాడారు. గౌరవ సభ్యులు మారుతి గారు చాలా అంశాలు ప్రత్యేకించారు. గోదావరి వాటర్ యుటిలైజేషన్ గురించి సమగ్రమైన ఆలోచన కావాలని చెప్పారు. Comprehensive integrated plan ఇది ప్రభుత్వ పరిశీలనలో వుంది. దానికి అనుగుణంగా పోతున్నాము. డ్రింకింగ్ వాటర్, ఇండస్ట్రియల్ యూజ్ తరువాత ఇరిగేషన్ ఈ మూడు అవసరాలు కూడా ఈ ప్రాజెక్టులలో పొందుపరుస్తాము. అదే విధంగా టెండర్ల విషయంలో కూడా రేషనలైజ్ చేయమని

చెబుతున్నారు. This will be done rationally definitely. చాలా వరకు రిఫార్మ్స్ తీసుకువచ్చాము. ఇంకా వాటిని స్టడీ చేస్తున్నాము. అట్లాగే స్టాఫ్ విషయంలో కూడా చాలా చెప్పారు. ఇప్పుడు వున్న పరిస్థితులలో ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి గాని, వీటిని ఇన్వెస్టిగేషన్ చేయడానికి గాని సరైన స్టాఫ్ లేరనే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. I agree with him. We are taking steps in that direction. We already took action to recruit 300 A.Es. ఇది పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కి రిఫర్ చేయడానికి ప్రభుత్వ పరిధిలో ఆలోచన వుంది.

మ. 3.30

అధ్యక్షా, ఖాళీగా ఏ పోస్టులైతే ఉన్నాయో వాటిని సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు రామనారారుణ రెడ్డి గారు చాలా విషయాలు మాట్లాడారు. Contracting System is too high with 400 crores అని అన్నారు. It eliminates local contractors అనే మాట చెప్పారు. ఈ విషయంలో మేము ఆల్‌రెడీ నోటిఫికేషన్ కూడా ఇచ్చి యాభై నుండి వంద కోట్ల వరకు టెండర్లను పిలవడానికి ఆలోచన చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. దీంట్లో చాలా మంది పార్టిసిపేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇదే కాకుండా మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌లో అవకాశాలు చాలా ఉన్నాయి. ఈ రాష్ట్రంలో ప్రస్తుతం పని చేసే వాళ్లే కాకుండా గత కొన్ని సంవత్సరాల నుండి పనులు మానేసి బయట రాష్ట్రంలో పనిచేసే బిల్డర్స్ కాని కాంట్రాక్టింగ్ ఫర్మ్స్ కాని ఈ రాష్ట్రంలో పనిచేయడానికి సరైన ప్రయోజనం చేకూరుతుందని చెబుతున్నాను. ఈ టెండర్స్ ప్రాసెసింగ్‌లో C1 India will paid very heavily at 0.24% అనే మాట ప్రస్తావించారు. ఈ విషయంలో we are taking steps and we are reviewing also. స్క్రీనింగ్ కమిటీకి ఆల్టర్నేట్ ప్రాసెస్‌లో తగ్గించడానికి ఆ కమిటీకి పంపించాం. It is going into the details and it will give a positive report. ల్యాండ్ అక్విజిషన్ విషయంలో గౌరవ సభ్యులు రామనారాయణ రెడ్డి గారు చాలా విషయాలు మాట్లాడారు. ల్యాండ్ అక్విజిషన్ గురించి పూర్తి అవగాహనతో, మేజర్ ప్రాబ్లం అనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చాలా స్పష్టంగా చెప్పారు, వాళ్లకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది, వాళ్లకు ఇండిపెండెంట్‌గా అధికారాలు ఇవ్వడం జరిగింది. అనేక జిల్లాలలో ఇది తీసుకురావడానికి సరైన సిబ్బందిని ఇవ్వడానికి ప్రభుత్వం పనిచేస్తుందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ఎటువంటి అపోహలు లేవని మనవి చేస్తున్నాను. అట్లాగే సంఘంబండ బ్యారేజ్, పెన్నా డెల్టా గురించి అడిగారు. తప్పనిసరిగా detailed information for Sanghambanda is going on and works will be taken up on the receipt of detailed estimates. ఈ వర్క్స్ టేకప్ చేస్తామని చెబుతున్నాను. పి.ఏ.బి.ఆర్, బుగ్గవంక ప్రాజెక్టుల విషయమై గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు మాట్లాడారు. ఈ ప్రాజెక్టులు సరిగ్గా యుటిలైజేషన్ కావడం లేదన్నారు. We are taking up for necessary repairs. అదే విధంగా మునుగోడు వెంకట్‌రెడ్డి గారు చాలా విషయాలు ప్రస్తావించారు. ముఖ్యంగా పులిచింతల గురించి అడిగారు. Regarding Pulichintala, we are working on that we will complete it at the earliest opportunity. We are already in the process. At present, the tender process is going on. అదే విధంగా శ్రీ దివాకర్ రావు గారు పెద్ద వాగు, ప్రాణహితల గురించి మాట్లాడారు. కిషన్ రెడ్డి గారు సంఘంబండ గురించి మాట్లాడారు, దాని గురించి ఇప్పుడే చెప్పాను. గోదావరి జలాల వినియోగం మీద విశేష రీసర్చ్ జరిపి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి ప్రభుత్వం అమలు చేసే విధానాలను గురించి స్పష్టమైన సలహాలను శశిధర్ రెడ్డి గారు ఇచ్చారు. వీటిని తప్పనిసరిగా ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

దీంట్లో ఏ విధమైన తారతమ్యం లేదని, తెలంగాణాలో ఎత్తైన ప్రాంతాలకు గోదావరి జలాలను వినియోగించుకోడానికి తప్పనిసరిగా ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని మనవి చేస్తున్నాను. గతంలో నిర్వహించిన కన్‌సెప్చువల్ డిజైన్స్, ప్లాన్స్ ఏవైతే ఉన్నాయో వాటికనుగుణంగా గౌరవసభ్యుల సలహాలు కాని టోటల్ కాంప్రిహెన్సివ్ ప్యాకేజ్‌లో ఇమిడి ఉంటాయనే హామీ ఇవ్వడం జరిగింది. ఏది ఏమైనా తెలంగాణా ప్రాంతాలలోని ఎత్తైన ప్రాంతాలకు లిఫ్టే శరణ్యం కాబట్టి గోదావరి జలాలు సముద్రంలోకి పోతున్నాయి కాబట్టి ఆ వృధా నీటిని వాడుకోడానికి సరైన ప్రణాళికలు తెస్తామని మనవి చేస్తున్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు గురించి అడిగారు, దీనిలో 65 టి.యం.సిలు అవైలబుల్‌గా ఉన్నాయి. దీనిలో 20 టి.యం.సి కెపాసిటీ ఉందా

అని అడిగారు. 20 టి.యం.సిలైతే, ఎక్కువ ముంపు ప్రాంతం ఉంటుందని దాని గురించి ఆలోచిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితులలో 10 టి.యం.సి రిజర్వాయర్ కృపాసిటీ ఉంచి అక్కడి నుండి లిఫ్ట్ చేయడానికి 6.5 టి.యం.సి ఎన్.టి.పి.సికి ఇవ్వడానికి ఈ కార్యక్రములో పొందుపరచడం జరిగిందని మనవి చేస్తున్నాను. ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజీలలో నీటి నిలువ కృపాసిటీ అంత లేదని ఈ సంధర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గోదావరి ఈల్డ్ గురించి గౌరవసభ్యులు అడిగారు. గత 19 సంవత్సరాల నుండి స్టాటిస్టికల్ ఇన్ఫర్మేషన్ నా దగ్గర ఉంది I will send the data. ఎందుకంటే అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అంటున్నారు. ఆ మాట సరైనది కాదు. ఉన్న విషయాలను తెలపడం తప్పు కాదు. ఇది ఆవరేజ్‌గా 3038 టి .యం.సిలలో గత 19 సంవత్సరాల నుండి సముద్రం పాలైపోతుంది. ఆ విషయం గురించి సభ్యులు అడిగారు. అట్లాగే జి.ఎల్.ఐ.ఎస్ గురించి, వ్యాన్‌కో గురించి అడిగారు. It has given its report. సిడబ్లుసి ప్రాపర్ క్లియరెన్స్ ఇచ్చింది. అట్లాగే ఇ.ఐ.ఏ.ఆర్ అండ్ ఇ.యం.బి వీటి గురించి అడిగారు. This is entrusted to EPTRI. ఇది పెద్ద ప్రాబ్లం కాదు. అలాగే, ఆస్ట్రియా లోన్ గురించి స్పష్టమైన డీటెయిల్స్ ఇస్తే మంచిదన్నారు. ప్రభుత్వానికి దాచుకోవలసిన అవసరం లేదని, సభ్యులకు, ప్రజలకు చెప్పుకోకుండా చేసే కార్యక్రమాలు లేవని మనవి చేస్తున్నాను. సుమారు మూడు వేల కోట్ల రూపాయలు 4.9 శాతం ఇంట్రస్ట్‌కి ఆస్ట్రియా దేశం లోన్ ఇచ్చే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో సుమారు 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్, 60 శాతం క్యాష్ కాంపోనెంట్ ఉంది. ముఖ్యంగా ఈ ఆస్ట్రియా ప్రభుత్వం ఇచ్చే ఎక్విప్‌మెంట్ బేసికల్లీ మనకి పవర్ జనరేషన్ ఎక్విప్‌మెంట్‌కి, మోటర్స్‌కి ఇస్తుంది. వాళ్లు సప్లై చేసే దాంట్లో పారదర్శకత ఉంటుందని మన ప్రతినిధులు ఈ సెలక్షన్‌లో ఉంటారని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆస్ట్రియా దేశం గోదావరి జలాల వినియోగం కోసం పెద్ద ఎత్తున ముందుకు వస్తున్న సందర్భంలో ఇంకొక ప్రతిపాదన చేసారు. యల్లంపల్లి, దుమ్ముగూడం, పులిచింతల ఏదైనా ఒక ప్రాజెక్టుకు ఉచితంగా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇస్తామన్నారు. అదే విధంగా గౌరవసభ్యులు శశిధర్ రెడ్డి గారు సాధర్‌నాథ్ గురించి అడిగారు. 6.57 కోట్లు మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్‌కి ఫస్ట్ ఫేజ్‌లో ఉంది. Extension to that present capacity కి కన్సిడర్ చేస్తున్నారు. టౌన్ సిస్టమ్‌లో కూడా ఆర్ అండ్ బి ప్రాజెక్ట్ కావాలని సభ్యులు అడిగారు. దీనిని పరిశీలిస్తున్నాం. అలాగే కిషన్ రెడ్డి గారు చాలా విషయాలు మాట్లాడారు. టెండర్స్ గురించి అడిగారు. నేను మొదలే చెప్పాను, ఈ మొత్తం ప్రాజెక్టులలో అక్టోబర్ చివరి మాసం వరకు టెండర్స్ ప్రక్రియ పూర్తి చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ఉంది. Government is proposed to take up projects which have no problem of assured water. .. అనే మాట ప్రస్తావించాను. ఇందులో ఒకటి గుర్తించాలి. డ్రౌట్ ప్రోన్ ఏరియాస్‌లో వరద వచ్చినప్పుడు నీటిని వాడుకోడానికి ఆ ప్రాంతాలకు త్రాగునీరు, సాగునీరు ఇవ్వడానికి ఈ ప్రాజెక్టులకు రిజర్వాయర్లు ప్రపోజ్ చేయడం జరిగింది. అదే విధంగా 26 ప్రాజెక్టులలో 22 ప్రాజెక్టులకు క్లియరెన్స్ లేదని అన్నారు. అది వాస్తవం కాదు. దాదాపు 9 ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఉంది. మిగతా ప్రాజెక్టుల క్లియరెన్స్ గురించి ప్రభుత్వం ఢిల్లీలో ఒక స్పెషల్ సొల్యూషన్‌ని తీసుకురావడం జరిగింది.

మ. 3.40

అట్లాగే అచ్చన్నాయుడు గారు చెప్పారు. వంశధార ప్రాజెక్టుకి ఫీడింగ్ ఇస్తే బాగుంటుందని అన్నారు. ఇది గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉంది. నేరేడు బ్యారేజ్ గురించి ఒరిస్సా గవర్నమెంట్‌తో డిస్కస్ చెయ్యాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల జాయింట్ సర్వే కంప్లీట్ అయింది. మోడ్రనైజేషన్ విషయంలో సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్, పూనేలో జరుగుతున్నది. ఇది పూర్తయితే త్వరలోనే ఒరిస్సా గవర్నమెంటుతో డిస్కషన్స్ జరుగుతాయి. నేరేడు బ్యారేజ్ టేకప్ చెయ్యడం జరుగుతుంది. కేశవ్‌గారు అడిగారు. హెచ్.ఎల్.సి గురించి చెప్పారు. పూర్తి సామర్థ్యం వినియోగించడం లేదు, మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్ ఏదయినా ప్రభుత్వ పరిశీలనలో ఉందా అని అడిగారు. అది ప్రభుత్వ పరిశీనలో ఉంది. త్వరలోనే నివేదికలు తెప్పిస్తాము. ఇన్వెస్టిగేషన్ చేసి, పూర్తి చేస్తాము. జి.బి.సి – గుంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి అడిగారు. ఇన్వెస్టిగేట్ చేసి వెంటనే టేకప్ చేస్తాము. డిస్ట్రిబ్యూటరీ నెంబరు 6 లో 26 వ కి.మి వరకూ మోడ్రనైజేషన్ గురించి అడిగారు. చాలా చిన్న విషయము. ఇది వెంటనే చేపడతాము. రాములుగారు అడిగారు మొత్తం రెండు ప్రశ్నలలో కూడా ఒకటే మాట చెప్పారు. శ్రీరాంసాగర్ కెనాల్స్ నుంచి వారి

ప్రాంతంలో గల చెరువులను నింపడానికి కృషి చెయ్యాలని అంటున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉద్దేశం మొదటి దశలో ఈ చెరువులను నింపడానికి ఒరిజినల్ ప్రాజెక్టులో ప్రపోజల్స్ లేవు. త్రాగు నీటికి అవసరమయిన చోట తప్పకుండా కన్సిడర్ చేస్తాము. గౌరవ సభ్యులు వెంకట రావుగారు చెప్పారు. బేతపల్లి ట్యాంకు గురించి మాట్లాడారు. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వెంటనే తగిన నిర్ణయం తీసుకుంటాము. మోహన్ రెడ్డిగారు, చిత్తూరు రవీందర్ గారు కొన్ని విషయాలు చెప్పారు. సూరంపల్లి రిజర్వాయరు క్రింద 10 వేల ఎకరాలకు నీరు రావడం లేదన్నారు. అప్‌స్ట్రీమ్‌లో గల భూపతిపాడు రిజర్వాయరు వెంటనే చేపట్టడానికి అవకాశం ఉంది కనుక దీనికి శాశ్వత పరిష్కారం ఉంటుంది. దేముడుగారు, ఉదయభాను గారు మాట్లాడారు. ఉదయభాను గారు సిబ్బంది కొరత గురించి, అడిషినల్ ఛార్జెస్ గురించి, ప్రమోషన్స్ లేవు అని అన్నారు. కోర్టు కేసులలో గల ప్రమోషన్స్ విషయంలో కేసులు త్వరలోనే పూర్తి కావచ్చాయి. త్వరలో ప్రమోషన్స్ ఇచ్చి, అడిషనల్ ఛార్జెస్ లేకుండా చేస్తాము. సుబ్బారాయుడు గారు ఒక మాట చెప్పారు. చాలా విషయాలు పవర్ గురించి చెబుతూ, ఇరిగేషన్ గురించి చెప్పారు. నాకు కాస్త భయమేసింది. ఎందుకంటే వారు ఎప్పుడు మాట్లాడినా విన్నాము. మేము గతంలో చాలా సార్లు ఎన్ని విషయాలు మాట్లాడినా, వారు మాట్లాడిన వాక్చాతుర్యం – వెనక నుంచి మిత్రులు వోల్టేజి అంటున్నారు, దానికి తట్టుకోలేకపోయాము. ఏది ఏమయినా అంతటి వాగ్దాటి కూడా రైతులకు కానీ ఎలక్ట్రిసిటీ విషయంలో కానీ ఏ మాత్రం చేశారో తెలియదు కానీ ప్రజలు అర్థం చేసుకున్నారు. అందుకే బహుశా అటు వైపున ఉన్నారు. నీటి పారుదల రంగంలో వెలిబుచ్చిన అనేక విషయాల గురించి స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఇది రెండు మాసాల ప్రభుత్వం. మళ్లీ 5 సంవత్సరాల వరకూ ఎన్నికలు నాకేం కనిపించడం లేదు. రేపు మాత్రం ఎన్నికలు లేవు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ రంగం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, చిన్న నీటి పారుదలకు ఎక్కువ నిధులు కేటాయించడమే కాకుండా నిర్దిష్ట కాల పరిమితిలోగా పెండింగ్ ప్రాజెక్టులే కాకుండా, క్రొత్త ప్రాజెక్టులు కూడా తీసుకోడానికి రాజశేఖర రెడ్డిగారు కంకణబద్ధులయితే, అందులో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాటికి తావు లేదు. ఈ రంగానికి తప్పకుండా మేము కట్టుబడి ఉంటాము. ఈ రంగం ద్వారా రాష్ట్ర ప్రగతి ఆధారపడి ఉందని మరొక సారి హరిత విప్లవం తేవడం జరుగుతుందనే దానిలో అనుమానం అక్కరలేదని చెబుతున్నాను. 5 సంవత్సరాలు అసెంబ్లీలో, బయట కలుస్తాము. మేము ప్రతిపాదించిన ప్రాజెక్టులు పూర్తి చేశామా, లేదా అనేది చర్చించడానికి అవకాశం ఉంది కనుక , ఆ చర్చలోకి పోకుండా ఉండాలని కోరుతున్నాను. ప్రాజెక్టు తీసుకుంటామన్నారు, 5 సంవత్సరాలలో చేస్తామన్నారు, మరొక ప్రాజెక్టుకి రు. 12 కోట్లే కేటాయించారు, ఎప్పుడు పూర్తి చేస్తారు అని అంటున్నారు. అసలు కేటాయింపులే లేకుండా, ఎన్నికలకు ముందు, ఎవరి కోసమో పోటీ పడి, పునాది రాళ్లు వేసి, ఊరుకుంటే, ఆ పునాది రాళ్లను పట్టించుకోని గత ప్రభుత్వాలు ఉంటే, ఈ రోజున ఎన్నికలు లేవు, 5 సంవత్సరాలు ఈ ప్రభుత్వం అధికారంలో ఉంటుంది, అయినా కానీ 5 సంవత్సరాల వరకూ వేచి ఉండకుండా, శాశ్వత ప్రాతిపదిక మీద, ఏదేమయినా ఈ రంగాన్ని పటిష్టం చెయ్యాలని చూస్తున్నాము. శాశ్వత దారిద్ర్య నిర్మూలనకు, శాశ్వత కరవు పీడిత ప్రాంతాలకు మోక్షం కలిగించే విధంగా నీటి పారుదల ప్రాజెక్టులను రాబోయే సంవత్సరాలలో తీర్చిదిద్దడానికి అందరి ఆశీస్సులు ఉండాలని కోరుతూ అనేక సమస్యలను సభ్యులు రెయిజ్ చేశారు. తప్పకుండా ప్రభుత్వ సహకారంతో సమస్యలు పరిష్కరించడానికి పూనుకుంటాము. కొన్ని జిల్లాలలో ప్రజా ప్రతినిధులతో సమావేశాలను నిర్వహించాము. ఆయా జిల్లాలలో గల నీటి పారుదల పెండింగ్ సమస్యలు,ల్యాండ్ ఎక్విజిషన్ సమస్యలు అన్నిటినీ వెంటనే చేపట్టే విధంగా తీసుకునే చర్యలలో భాగంగా కొన్ని జిల్లాలలో సమావేశాలు ఇప్పటికే నిర్వహించాము. ఎటువంటి అనుమానాలకు, అపోహలకు తావు లేకుండా శాశ్వత ప్రాతిపదిక మీద వెంటనే చేపట్టి, కార్యక్రమాలను తప్పకుండా అమలు చెయ్యడానికి సభ్యులందరూ తమ అనుభవం, తమ విజ్ఞతను కూడా పరిగణనలోకి తీసుకుని ఇచ్చే సలహాలను తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని చెబుతూ ఈ డిమాండ్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్: అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని వెనుక బడిన ప్రాంతాలను, అదే విధంగా క్షామ పీడిత ప్రాంతాలయిన రంగారెడ్డి, మెదక్, చిత్తూరు, అనంతపూర్, ప్రకాశం, విజయనగరం జిల్లాలతో పాటు ఎక్కడయితే కమాండ్ ఏరియా లేని ప్రాంతాలున్నాయో వాటిన్నిటినీ కూడా చిన్న నీటి వనరులతో పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు దీనికి అధిక ప్రాధాన్యతనిచ్చి, గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించి, '' పల్లెకు ఒక చెరువు'' అని చక్కటి ప్రోగ్రాం చేపట్టి

కార్యక్రమాలను చేస్తున్న తరుణంలో, ఈ రోజున చిన్న నీటి వనరులను పెంచడానికి తక్కువ వనరులతో, అదే విధంగా తక్కువ ఖర్చుతో, మానవ వనరులను ఉపయోగించి, ప్రతి గ్రామంలో కూడా ఈ యొక్క నీటి వనరులను పెంచే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను చేపడుతున్న పరిస్థితులలో, ఇంచుమించు ఈ సంవత్సరానికి గాను ఒక లక్ష ఎకరాలను సాగులోకి తేవాలనే ఉద్దేశంతో క్రొత్త ఆయకట్టుగా 42 వేల ఎకరాలను అదే విధంగా గ్యాప్ ఆయకట్టును కూడా సుమారుగా 48 వేల ఎకరాలకి పెంచాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం ప్లాన్స్ తయారు చేశాము. అయితే గతంలో ఈ చిన్న నీటి వనరుల క్రింద 11,275 చెరువులు ఉంటే దాని క్రింద సుమారుగా 32 లక్షల ఎకరాలను సాగు చేస్తున్న పరిస్థితులలో, ఈ ఒక్క సంవత్సరంలోనే ఒక లక్ష ఎకరాలకు పెంచాలనే ఉద్దేశంతో నిధులు కేటాయించడం జరిగింది. మైనర్ ఇరిగేషన్ క్రింద రు. 343.31 కోట్లు, ఎ.పి.ఎస్.ఐ.డి.సికి రు. 196 కోట్లు, గ్రౌండ్ వాటర్ కోసం రు. 21 కోట్లు – మొత్తం రు. 561 కోట్లతో ఈ రోజున చిన్న నీటి వనరులకు ఈ సంవత్సరం పెంచుకోవడం జరిగింది. అయితే ముఖ్యంగా ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద గతంలో రు. 84 లక్షలు మాత్రమే కేటాయిస్తే, ఎన్నడూ లేని విధంగా ఈ సారి రు. 84 కోట్లు ట్రైబల్ ఏరియాలోని నీటి వనరులు పెంచడానికి డబ్బు కేటాయించడం జరిగింది. సెల్ఫ్ ఫైనాన్స్ క్రింద 10వ ప్రణాళికలో రు. 385 లక్షలు నాబార్డ్, ఆర్.ఐ.డి.ఎఫ్ క్రింద 12,142 లక్షలు ఇవ్వడం జరిగింది. ఎ.పి.ఇ.ఆర్.ఎస్ క్రింద 151 చెరువులను టేకప్ చెయ్యడానికి, ఎకరానికి రు. 100 చొప్పున వసూలు చెయ్యబడిన వాటిలో రు. 90 నీటి వినియోగదారుల సంఘాలకు ఇచ్చి, రు. 10 గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో చెప్పినట్లుగా ఈ రోజు క్షామ పీడిత ప్రాంతాలలోను, నాన్ కమాండ్ ఏరియాలలో గల ప్రతి గ్రామంలోను ఒక్కొక్క చెరువును నిర్మిస్తే, ఆ గ్రామంలో ఉన్న బావులలో, బోర్స్‌లో నీరు పెరగడమే కాకుండా, ఆ గ్రామంలో ఉన్న పశువులు మంచి నీరు త్రాగడానికి కానీ శుభ్రంగా బట్టలు ఉతుక్కోడానికి కానీ ఉంటుందనే ఉద్దేశంతో, ప్రతి గ్రామానికీ చెరువు తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

మ 3.50

అదే విధంగా గౌరవనీయులైన రంగారెడ్డి గారు సుమారు 70 వేల చెరువులు మరమత్తు కావలసిన అవసరం ఉంది అని చెప్పడం జరిగింది. అయితే 70 వేల చెరువులలో 11,270 చెరువులు మాత్రం మైనర్ ఇరిగేషన్ క్రింద ఉన్నాయి. మిగిలినవి పంచాయతీరాజ్ క్రింద ఉన్నాయి. నేను మొన్న ముఖ్యమంత్రి గారితో చాలా స్పష్టంగా చెప్పాను. పంచాయతీ రాజ్ క్రింద ఉన్న చెరువులు మరమత్తులు లేక పూర్తిగా నెగ్లెక్ట్ చేయబడ్డాయి కనుక వాటిని అన్నిటిని మైనర్ ఇరిగేషన్ క్రింద తీసుకుని మెయిన్‌టెయిన్ చేయాలని చెప్పడం జరిగింది. ఇది ఎపిఆర్ఎల్ క్రింద 4948 చెరువులు కూడా మరమత్తులు చేపట్టడం జరుగుతుంది.

అదే విధంగా గౌరవనీయులు వెంకట రెడ్డి గారు హైదరాబాదులో ఉన్న మూసీనది మురుగు నీరు వ్యవసాయానికి వాడాలని అన్నారు. ఆల్‌రెడీ 30 వేల ఎకరాలకు ఆ మురుగునీటిని వ్యవసాయానికి వాడుతున్నారు. బిల్లాయిపల్లె ఆయకట్ పొడిగించడం ద్వారా ఇంకా మిగిలిన నీళ్లను వ్యవసాయానికి వాడడానికి అవకాశం వస్తుంది. అచ్చెన్నాయుడు గారు శ్రీకాకుళం జిల్లాలోని చిన్న తరహా సాగునీటి వనరులపై శ్రద్ధ వహించాలని అన్నారు. డెఫినెట్‌గా ఎక్కడైతే వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయో చెరువులు కాని ఆనకట్టలు కాని ఉంటే మరమత్తు చేసి ఆయకట్టును పెంచడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

జలగం వెంకట్రావు గారు మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమత్తుల గురించి మాట్లాడారు. కె. రాములు గారు ఈ ప్రతి రోజు కూడా ఏదో ఒక సందర్భంలో ఇరిగేషన్ పైన మాట్లాడుతున్న సందర్భంలో వారి దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ రాళ్లవాగు కొరకు అడుగుతున్నారు. అతి తక్కువ భూమి మాత్రం రిజర్వ్ ఫారెస్టులో ఉంది కాబట్టి దానిని క్లియర్ చేసి వారు అనుకున్న రీతిలో చర్యలు చేపడతాము. నిధులు ఆల్‌రెడీ కేటాయించాము కాబట్టి ఆ ఒక్క లిటిగేషన్ పోయిన తరువాత వెంటనే ఈ సంవత్సరమే టేకప్ చేస్తాము.

గౌరవ స్పీకర్ గారు ఒక చిన్న మంచి ప్రాజెక్టు గురించి ప్రపోజల్ పంపారు. గట్టుపాడిచినవాగు. అది చాలా మంచి సోర్స్. ఆ సోర్స్ కొంత ఫారెస్టులో ఉంది. దానిని ఫారెస్టు వారి ఆధ్వర్యంలో చేయించి ఈ సంవత్సరం డబ్బు కేటాయించి వెంటనే టేకప్ చేస్తాము అని వారికి తెలియజేస్తున్నాను. ఇంకా మిగిలినవి అన్నీ కూడా ఎక్కడెక్కడైతే వాగులు, వంకలు ఉన్నాయో ప్రతి నీటిబొట్టు కూడా వినియోగించే దానిలో ఆల్‌రెడీ కలక్టర్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. శాసన సభ్యులకు ఇంకా ఏమైనా ప్రపోజల్స్ ఉన్నా కూడా మాకు పంపించండి. ముఖ్యమంత్రి గారు ఏదైతే ఆలోచన చేశారో ప్రతి పల్లెకు చెరువు నిర్మాణం చేయాలని దానిలో మీరు ఇచ్చిన సూచనలను అన్నిటినీ తప్పకుండా టేకప్ చేస్తాము అని సభాముఖంగా తెలియజేస్తూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:- డిమాండ్స్ పైన పార్టీకి ఒకరికి క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వాలని రాత్రి అనుకున్నాము. ఒక్కోపార్టీ నుంచి ఒక్కరు మాట్లాడండి.

శ్రీ కె. కళా వెంకట్రావు:- అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండ్‌లో పార్టీకి ఒక్కరే అనుకుంటే అయ్యేపని కాదు. కొంచెం లిబరల్‌గా ఉండండి. క్లారిఫికేషన్ పార్ట్-1: తోటపల్లి రిజర్వాయర్ 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని ప్రభుత్వం తన బడ్జెటులో చెప్పింది. దానికి రు.500 కోట్లు కావాలి. కాని ఎలకేషన్‌లో రు.50 కోట్లు మాత్రమే పెట్టారు. ఆ లెక్కన చూసుకుంటే 10 సంవత్సరాలు పడుతుంది. నార్మల్ ఎస్కలేషన్‌లో ఇంకో రెండున్నర సంవత్సరాలు అంటే 12 1/2 సంవత్సరాలు అవుతుంది. రు.50 కోట్లు పెట్టింది రు.100 కోట్లకు పెంచితేనే వారు చెప్పినట్లు పూర్తి అవుతుంది కనుక మంత్రి గారు ఆలోచించాలి.

పార్ట్-2 : మద్దివలస రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తి అయింది. లాస్టియర్ వాటర్ కూడా ఇచ్చారు. ఈ సంవత్సరం 35 వేల వరకు వెళుతున్నారు. కాని 65 వేల ఎఫ్ఆర్ఎల్ కి వెళ్లాలంటే 6 విలేజెస్ డిస్‌ప్లేస్ చేయవలసిన పరిస్థితి ఉంది. అందుకోసం కలక్టర్, శ్రీకాకుళం 15 రోజుల క్రితం రు.18 కోట్లు రిలీజ్ చేయమని ఫైల్ పంపించారు. ప్రాజెక్టు పూర్తి అయి ఉంది. 35 వేలకు పూర్తిగా వాటర్ ఇవ్వాలంటే 6 విలేజెస్‌ను వెకేట్ చేయించవలసిన పని ఉంది. కాబట్టి తమరి ద్వారా ఆ ఫైల్ క్లియర్ చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. 6 విలేజెస్ తీసుకున్నందువల్ల 10 వేల ఎకరాలలో ఈ సంవత్సరం పంట పండడానికి అవకాశం ఉంటుంది. కనుక రు.18 కోట్లు రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

పార్ట్-3: పోలవరానికి శ్రీకాకుళం రాదు. అది ఇస్తామని ఇక్కడ చెప్పి ఇప్పుడున్న ప్రాజెక్టు లేటు చేస్తే మేము ప్రమాదంలో పడిపోతామని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం):- అధ్యక్షా, విజయనగరం జిల్లాలో జంధ్యావతి ప్రాజెక్టు ఉంది. ఎప్పటి నుంచో ఇంటర్‌స్టేట్ ప్రాబ్లమ్ ఉంది. అది కాక జిల్లా ప్రాబ్లమ్ కూడా ఉంది. పార్వతీపురం, నాగూరు రెండు నియోజక వర్గాలకు చాలా ఇంపార్టెంటు. ఆ ఇంటర్‌స్టేట్ డిస్‌ప్యూట్‌ని గౌరవ మంత్రివర్యులు త్వరలో క్లియర్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. తోటపల్లి రిజర్వాయర్ ఈ మధ్యనే ప్రారంభించుకున్నాము. అది ఎంతవరకు పూర్తి చేయగలిగారు? విజయనగరం జిల్లాలో సుమారు 10 వేల వరకు చిన్న నీటి చెరువులు ఉన్నాయి. ఎందుకంటే విజయనగరం జిల్లా సంస్థానంలో ఉంది. చాలా మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ పూర్తి చేయాలి. ఇందాక గౌరవ మంత్రివర్యులు చిన్న నీటి చెరువులు బాగుచేస్తాము అని చెప్పారు. ఇంతవరకు డిమాండ్స్‌లో కాని గ్రాంట్స్‌లో కాని చాలా తక్కువ ఎమౌంట్ చెప్పారు. చాలా చేస్తాము అని చాలా ఎక్కువగా చెబుతున్నారు. త్వరలొ అవన్నీ చేయాలని గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను. నా నియోజక వర్గంలో ఆంధ్ర ప్రాజెక్టు ఉంది. రు.42 కోట్లతో 1998-99 లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇనాగ్యురేషన్ చేశారు. అదే విధంగా హై లెవల్ ఛానల్

సుమారు రు.1.20 కోట్లతో ప్రపోజల్ పెట్టడం జరిగింది. దానికి ఏవో అబ్జెక్షన్స్ పెట్టారు. రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. సుమారు 4 వేల ఎకరాలకు ఆయకట్ వస్తుంది. ఆ ఆయకట్‌ను సక్రమంగా వినియోగించుకోవలసిన అవసరం ఉంది. రైతులను కావాలని ఇబ్బంది పెట్టే పరిస్థితి. ల్యాండ్ అక్విజిషన్ కాలేదని ఇబ్బంది పెట్టే పరిస్థితి. త్వరలో హై లెవల్ ఛానల్ ఎక్కడైతే ప్రాబ్లమ్ ఉన్నదో దానిని క్లియర్ చేసి ఆ పని సత్వరమే పూర్తి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు వారి సమాధానంలో టెక్నికల్ బిడ్ క్వాలిఫికేషన్స్ పిలిచినవి రు.400 కోట్లు అన్నదాని మీద మళ్లీ వేరే ఆలోచన చేయండి. రు.50 నుంచి 100 కోట్ల వరకు టెక్నికల్ బిడ్ క్వాలిఫికేషన్స్ మళ్లీ కాల్‌ఫర్ చేస్తున్నాను అన్నారు. అది కూడా సరైన విధానం కాదు. వర్క్ కాంపోనెంట్‌ను బట్టి టెక్నికల్ క్వాలిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది కానీ మానిటరీ కాంపోనెంట్‌ను మీ ముందే నిర్ణయం చేయడం అన్నది సరైన పద్ధతి కాదు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడా కూడా లేని విషయం. ఇవ్వాళ మీరు రాష్ట్రంలో కాని దేశంలో కాని ఉన్నటువంటి ఫరమ్స్‌ను వారికి ఉన్నటువంటి టెక్నికల్ క్వాలిఫికేషన్స్ ఏమి ఉన్నాయి అన్నది వారిని సబ్మిట్ చేయమనండి. దాని తరువాత మీరు తీసుకోబోయే ప్రాజెక్టులలో వీరికి క్వాలిఫికేషన్స్ ఉన్నాయా, లేదా అన్నది నిర్ణయం చేస్తే బాగుంటుంది. ఒక సూచన.

సా.4.00

అదేవిధంగా తెలుగుగంగ, సోమశిల ప్రాజెక్టులకు కావలసిన బ్రాంచ్ కాలువల విషయం ప్రస్థావన చేశాను. నెల్లూరు జిల్లాలో కండలేరు రిజర్వాయర్ క్రింద వున్న బ్రాంచ్ కాల్వలకు సంబంధించి అటవీ శాఖ వారి ల్యాండ్‌ను ఆక్విజిషన్ చేయవలసి వున్నందున యిబ్బందులు వున్నాయి. ప్రత్యేకంగా అటవీ శాఖ అధికారులతో మాట్లాడి, అటవీ శాఖ నుండి క్లియరెన్స్ యిప్పించినట్లయితే ఈ ప్రాజెక్టు పనులు జరుగుతాయి, లేకపోతే లేదు. మంత్రిగారు తమ సమాధానంలో ఈ విషయం ప్రస్థావన చేయలేదు. అదే విధంగా పెన్నార్ డెల్టా మోడ్రనైజేషన్ గురించి ఆలోచిస్తామని అన్నారు. నేను యింతకుముందు కూడా చెప్పాను. సర్ ఆర్థర్ కాటన్ నిర్మాణం చేసిన గోదావరి, కృష్ణా, పెన్నార్ ప్రాజెక్టులలో రెండు ప్రాజెక్టులను వంద సంవత్సరాలు దాటినందున రికన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. గోదావరి, కృష్ణా ఆనకట్టల పునర్నిర్మాణం జరిగింది. నెల్లూరు జిల్లాలోని నెల్లూరు ఆనకట్ట, సంగం ఆనకట్టల పునర్నిర్మాణం వెంటనే చేయకపోతే నెల్లూరు డెల్టా ఎడారిగా మారే ప్రమాదం వుంది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మరొక మేజర్ ప్రాజెక్ట్ సోమశిల –స్వర్ణముఖి కెనాల్. ఈనాడు దీనికి సంబంధించి నెల్లూరులో సర్కిల్ ఏర్పాటు చేశారు. దానిగురించి బడ్జెట్‌లో ఎక్కడా ప్రతిపాదన లేదు. సోమశిల– స్వర్ణముఖి కెనాల్ ప్రాధాన్యతను గుర్తించి వెంటనే బడ్జెట్ కేటాయింపులు యివ్వవలసిన అవసరం వుంది. ఈనాడు పత్రికల్లో వచ్చిన విషయం మరలా ప్రస్థావన చేయవలసిన అవసరం వుంది. ' జీవోలు యిచ్చారు, అమలు మరచారు. కొనసాగుతున్న రిటైర్డ్ అధికారులు. జీతాలు పుచ్చుకుంటున్న కన్సల్టెంట్స్' . ఈ శాఖకు సంబంధించి నాలుగు వాక్యాలు మీకు చదివి వినిపించాలి. నీటిపారుదల శాఖలో పదవీ విరమణ చేసిన అధికారులదే అగ్రస్థానం . పదవీ విరమణ చేసిన ఛీఫ్ ఇంజనీర్ సీతాపతిరావును రోజుకు రు.1000 గౌరవ వేతనంపై నియమించారు. జూన్ 30 నాటికి ఆయన పదవీకాలం ముగిసింది. పదవీ కాలాన్ని పొడిగించేందుకు సంబంధించిన ఫైల్ భారీ నీటిపారుదల శాఖ మంత్రి దగ్గర పెండింగ్‌లో వుంది. మరొక అధికారి రామిరెడ్డి యిన్వెస్టిగేషన్ అధికారిగా ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ గా వున్నారు. నీటిపారుదల శాఖలో మొత్తం 41 మంది రిటైర్డ్ అధికారులు కన్సల్టెంట్స్‌గా వున్నారని పత్రికల్లో వచ్చింది. ఈ విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. కన్సల్టెంట్స్‌ను, అడ్వైజర్స్‌ను మీరు తప్పించకపోతే మీరు చేపట్టబోయే 26 ప్రాజెక్టులు వెంటనే చేపట్టడానికి అవకాశం వుండదని కూడా మేము చెప్పాము. దీనికి సంబంధించి మంత్రిగారు వివరణ యిస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నీటి పారుదల శాఖ మంత్రిగారు చెప్పిన చాలా విషయాలు విన్నాము. కానీ మాకు సంబంధించిన లిఫ్ట్‌ల విషయం బైటికి తీయలేదు. కుడి కాలువ మీద వున్న లిఫ్ట్‌లు ఒక రకంగా, ఎడమ కాలువ మీద వున్న లిఫ్ట్‌లు

మరొక రకంగా వున్నాయని గతంలో ఆందోళన జరిగిన తరువాత, గత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చి రెండూ సమానంగా చూస్తామన్నారు సర్. సమానం లేదు, చూసింది లేదు, ఇప్పటికీ ఆ లిఫ్ట్‌లకు రిపెయిర్స్ లేవు. పోయినసారి నీరు వస్తే కొన్ని లిఫ్ట్‌లు పనిచేయలేదు. ఆ లిఫ్ట్‌లు ఏమి చేయబోతున్నారు? ఏదో ఒక పద్ధతిలో నీరు వచ్చిన తరువాత అప్పటికప్పుడు లిఫ్ట్‌ల రిపెయిర్ అయ్యేది కాదు. దాహం వేశాక బావి తవ్వాలంటే అయ్యే పని కాదు. లిఫ్ట్‌లు ఏమయినా సరిచేసి నడిపిస్తారా, లేదా? మేము శ్రీరాంసాగర్ రెండవ దశకు సంబంధించి ల్యాండ్ యాక్విజిషన్ దాదాపుగా పూర్తవుతే , దాన్ని ఐదు సంవత్సరాలప్రోగ్రామ్‌లో చేర్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని కలిసి అన్ని విషయాలు చెప్పాము. దీన్ని రెండు సంవత్సరాల ప్రోగ్రామ్‌లో చేర్చవలసిందిగా కోరుతున్నాను. నీరు వున్న ప్రాజెక్టు యిది ఒకటే. నీరు లేని వాటి విషయంలో మెలకువతో వుంటే ప్రయోజనం లేదు. 190 టియంసి వాటర్ యిప్పటికే సముద్రంలో కలుస్తోంది. దీన్ని రెండు సంవత్సరాల ప్రోగ్రామ్‌లో చేర్చుతారా, లేదా? మూడవ అంశం యస్‌యల్‌బిసికి సంబంధించింది. దీనికి సంబంధించి ఉదయసముద్రం పనులు జరుగుతున్నాయి. దీనిమీద కట్ మోషన్స్ కూడా వేశాను. దీన్ని ఎన్నికలు వచ్చినప్పుడు పెద్దలు పనులు ముందుకు జరిపారు. ఎన్నికల తరువాత మూసి దాకా నీరు రాదన్నారు.తరువాత కొంత వస్తాయని అన్నారు. ఉదయసముద్రం పనులు స్పీడ్ అప్ చేసి కట్ట ఎత్తు పెంచకపోతే నీరు రాదు. చిన్న నీటివనరులకు సంబంధించి ఒక్క అంశం, ఏమంటే , మా నక్రెకల్ మండలంలో మంగలంపల్లిలో చెరువు వుంది. దీనికి సంబంధించి కట్ మోషన్ వేశాను. ఆ చెరువు తెగిపోయి 15 సంవత్సరాలు దాటింది. ఏపాటి వాన వచ్చినా చెరువు నిండుతుంది . జిల్లా అధికారులు కానీయండి, పై అధికారులు కానీయండి ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారు. కట్‌మోషన్ వేసినందున దీనికి సంబంధించి కొంత అయినా మంత్రిగారి నుండి ఊరట వస్తుందా? శాలిగౌడారానికి సంబంధించి, చెరువు మాదారానికి సంబంధించి , ఆసీఫ్‌నగర్ మూసీ నీటితో నిండుతుంది. అక్కడ క్యాచ్‌మెంట్ నీరు పూరికే పోతోంది. లోకల్ గా వున్న నీరు రావడం కోసం చిత్తలూరు నీరు దానికి రావడానికి ఫీడర్ ఛానల్ కోసం ప్రణాళిక వుంది. క ట్ మోషన్ వేశాము. వీటికి సంబంధించి స్పష్టమైన హామీ యివ్వాలి. లక్ష్మయ్యగారు ఐదు సంవత్సరాల ప్రోగ్రామ్‌లో చేర్చినందుకు మాజీ ఎంఎల్‌ఏ స్వరాజ్యంగారు ఆందోళనపడుతున్నారు. కనీసం రెండు సంవత్సరాల ప్రణాళికలో చేర్చాలి . జనగాం నియోజకవర్గం, తుంగతుర్తి నియోజకవర్గం, దాన్ని మూసీతో కలపడానికి మూడు కిలోమీటర్లు మాత్రమే మిగిలి వుంది. మూడు కిలోమీటర్ల లోతు తవ్వితే 25 కిలోమీటర్లు మీరు తవ్వకుండానే మూసీలోకి నీరుపోతాయి. ప్రత్యక్షంగా 50 వేల ఎకరాలు, పరోక్షంగా 40 వేల ఎకరాలు, మొత్తం 90 వేల ఎకరాలు లేదా లక్ష ఎకరాల భూమికి నీరు అందించినవారము అవుతాము. కాలువ మూడు కిలోమీటర్లే . దీని మీద కట్‌మోషన్ వుంది. మూడు కిలోమీటర్లు తిరుమల గిరి మండలం లోని ఈటూరు దగ్గర ఎక్స్‌టెన్షన్ చేయండి. వీటన్నింటికి వివరణ యిస్తే కొంత ప్రయోజనం వుంటుందని తమ ద్వారా ఆశిస్తున్నాము.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడదలచుకున్నాను. ఇప్పుడు దాన్ని తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు వస్తోంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని దేవరకొండ నియోజకవర్గానికి పొడిగిస్తారా? దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించిన దిండి ప్రాజెక్ట్ గత మూడు సంవత్సరాలుగా కరువు వుండడం వల్ల ప్రాజెక్టు నిండక అక్కడి ఆయకట్ దెబ్బతింటోంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని దేవరకొండ నియోజకవర్గానికి పొడిగించే విషయమై గౌరవ ముఖ్యమంత్రిగారిని కూడా అడగడం జరిగింది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని దేవరకొండ నుండి మునుగోడు ప్రాజెక్టు వరకు పొడిగించి , దిండి ప్రాజెక్టు ఆయకట్‌కు గ్యారంటీ యిచ్చి అక్కడున్న గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు యివ్వవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఎయంఆర్ ప్రాజెక్ట్, గుర్రంపోడు మండలానికి సంబంధించి 16, 17, 21 డిస్ట్రిబ్యూటరీ వుంది అధ్యక్షా. ఆయొక్క డిస్ట్రిబ్యూటరీ పనులు కాక ఈ సంవత్సరం అక్కడున్న చేపూరు, మోసంగి గ్రామాలలోని చెరువులకు నీరు రాక యిబ్బంది పడుతున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని దేవరకొండ నియోజకవర్గానికి పొడిగిస్తే తప్ప నీరు రావడానికి వేరే మార్గం లేదు. లేకపోతే శాశ్వత కరువు మండలంగా మారుతుంది. అందువల్ల కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పొడిగించడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

సా.4.10

డా.కె. నగేష్ (ఆలేర్): అధ్యక్షా, కృష్ణా జలాల కోసం మా నల్గొండ జిల్లా ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు. శ్రీశైలం నుండి టన్నెల్ ద్వారా నల్గొండ జిల్లా ప్రజలకు తాగునీరు,సాగునీరు అందించడం కోసం ఎన్నో సంవత్సరాల క్రితం దీనికి రూపకల్పన చేయడం జరిగింది. దీనికి కావలసిన పర్యావరణ, అటవీ శాఖ అనుమతులు కూడా రావడం జరిగింది. కాబట్టి అనుమతుల ఇబ్బంది లేదు. శ్రీశైలం నుండి టన్నెల్ ద్వారా నీళ్లను తీసుకుని వచ్చే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఇప్పుడు ఉన్నదా లేదా? ఎందుకంటే తక్కువ సమయంలోనే ఎక్కువ సాగునీరు ఇచ్చి, తద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడానికి గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు కంకణబద్దులై , ఎన్నో ప్రాజెక్టులకు ఈనాడు శ్రీకారం చుడుతున్నారు. కాబట్టి మా నల్గొండ జిల్లా ప్రజలు ఎందుకంటే ఈ ప్రాంతంలో ప్రపంచంలోనే ఎవరూ చూడని విధంగా ఫ్లోరిన్‌తో బాధపడుతూ, చేతులు, కాళ్లు వంకర్లుపోయి జీవనం సాగిస్తున్నారు. కాబట్టి టన్నెల్ ద్వారా శ్రీశైలం నుండి నీటిని తీసుకుని వచ్చినట్లయితే మీ డెల్టాకు కొంత భారం తగ్గుతుంది. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా వచ్చే నీటిని డెల్టాకు ఎక్కువుగా ఇవ్వడం వల్ల ఇది ఒక బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌గా ఉంటుంది. ఇక్కడ ఉన్నటువంటి ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టు నీటిని ఎత్తిపోతల ద్వారా ఇస్తున్నారు. దానికి నీళ్లు ఇవ్వాలంటే కనీసం 530 అడుగులు మేయిన్‌టేయిన్ చేయకపోతే, డెడ్ స్టోరేజ్ ద్వారా పోతుంది కాబట్టి, దీని మీద ఏ రకమైన చర్యలు తీసుకుంటారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

నల్గొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టు గురించి ఎప్పుడు నుండో చెపుతున్నారు. కాని దాని డీసిల్టింగ్ చేయడం లేదు. ఇంతకు ముందే మా నోముల నర్సింహయ్యగారు కూడా ప్రస్తావించారు. డీసిల్టింగ్ చేసినట్లయితే వర్షం ద్వారా వచ్చే మురుగు నీరు అంతా కనీసం అక్కడ ఆగి, అక్కడి రైతాంగానికి, వ్యవసాయ పనులకు ఉపయోగపడుతుంది. కాబట్టి మూసీ ప్రాజెక్టు యొక్క డీసిల్టింగ్ పనులను ఎప్పటిలోగా చేస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

దేవాదుల ప్రాజెక్టును చేపట్టి, తద్వారా మా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, సాగునీరు అందిస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అక్కడకు వచ్చినపుడు చెప్పడం జరిగింది. అంతేకాకుండా అక్కడ ఉన్నటువంటి మాజీ ఎం.ఎల్.ఏ. కూడా రకరకాలుగా చెప్పడమే కాకుండా ఈ అసెంబ్లీలో కూడా చాలా గొడవ చేశారు. మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి, మాకు మధ్యన ఒక వాగు మాత్రమే ఉంటుంది. జీవనదిలాగా ఉండే మా ఆలేరు వాగు అంతా ఎండిపోయి, ప్రజలు తాగు నీటికి ఇబ్బంది పడుతున్నారు. భూగర్భ జలాలు కూడా ఫ్లోరిన్‌తో కలుషితం అయిపోయి తాగడానికి వీల్లేకుండా ఉంది. ఎందుకంటే 1 పిపిఎం ఉండవలసింది ప్రస్తుతం 7 పిపిఎంలకు చేరుకుంది. అక్కడి పరిస్థితులు బాగా దారుణంగా ఉన్నాయి. కాబట్టి దేవాదుల ప్రాజెక్టును ఫస్ట్ ఫేజ్‌లో కాని, సెకండ్ ఫేజ్‌లో కాని తీసుకొని వచ్చి, ఆలేరు ప్రాంతంలోని శాశ్వత కరవును పారదోలడానికి మీరు ఏమి చేస్తారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

ఈ రోజే చెప్పారు క్లౌడ్ సీడింగ్ ద్వారా వర్షాలు పడుతున్నాయని . అది కూడా మేఘాలు రాడార్‌లో కనపడితేనే వర్షాలు కురుస్తాయి. రాడార్‌లో మేఘాలు కూడా కనపడని మా ప్రాంతం ఏదయితే ఉందో, గత 25,30 సంవత్సరాల నుండి డ్రాట్ ఏరియాగా, డార్క్ ఏరియాగా మిగిలిపోయింది. మరి అటువంటి ప్రాంతాన్ని ఏ ప్రాతిపదిక మీద మీరు తీసుకుని డార్క్ ఏరియా లేకుండా చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ (ముమ్మడివరం): అధ్యక్షా, నా ముమ్మడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో గోగుల లంక, భైరవ లంక అనే రెండు గ్రామాలు ఉన్నాయి. ఈ రెండు గ్రామాల చుట్టూ గోదావరి నది. గోతులు తవ్వితే ఉప్పునీరే బయటకు వస్తుంది. కాబట్టి ఈ రెండు గ్రామాల్లో మంచినీటికి కూడా అవకాశం లేదు. ఈ రెండు గ్రామాల్లో దాదాపు 3500 మంది హరిజన, గిరిజన,

బలహీన వర్గాల వారు ఉన్నారు. వాళ్లకు విద్యుత్ కాని, మంచి నీరు కాని లేవు. ఈ రెండు గ్రామాలకు తాగు మరియు సాగునీరు అందించేందుకుగాను గోగుల లంక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు రూపకల్పన చేయడం జరిగింది. దీనికి కేవలం అయిదున్నర కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు అవుతుంది. దీని ద్వారా రెండు గ్రామాలకు తాగు, సాగు నీరు రెండూ లభ్యమవుతాయి. గత ప్రభుత్వం గత ఎన్నికలప్పుడు ఈ ప్రాజెక్టుకు క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. అయితే ఇప్పుడు ఈ బడ్జెట్‌లో ఈ స్కీమ్ గురించి మెన్షన్ చేయలేదు. నేను తమరి ద్వారా కోరుతున్నాను--గోగుల లంక, భైరవ లంక గ్రామాలకు జీవనాధారమైన గోగుల లంక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి, త్వరితగతిన దానిని పూర్తి చేసి, నా ప్రాంత ప్రజల యొక్క జీవన విధానాన్ని మెరుగుపరిచి, నా ప్రాంత ప్రజల యొక్క చిరకాల స్వప్నమైన ఈ గోగుల లంక లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమకుమార్ రెడ్డి (కోదాడ): అధ్యక్షా, మీ ద్వారా మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారిని రిక్వెస్టు చేసేదేమిటంటే, మీరు పులిచింతల ప్రాజెక్టు కడతామని ప్రకటన చేస్తున్నారు. కాని పులిచింతల ప్రాజెక్టుకు ల్యాండ్ అక్విజిషన్ విషయంలో the Government needs to give a clear assurance. Presently they fixed land acquisition rate @ Rs.10,000/- per acre. అది చాలా తక్కువ. మీరు ఈ రేటుతో ల్యాండ్ అక్విజిషన్ చేయబోతే they feel that we have neglected at grass-root level. దయచేసి before you take up the project on a massive scale ఈ సబ్ మెర్షన్ ఏరియాకు, ల్యాండ్ అక్విజిషన్ రేటుకు అక్కడ ఉన్న మార్కెట్ రేటుకు మీరు ఒప్పుకున్నట్లుగా ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ మీద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల గురించి ఇప్పుడే నోముల నర్సింహయ్యగారు చెప్పారు. లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్స్ మీద ఉన్న లిఫ్టుల మేయిన్‌టెనెన్స్‌లో చాలా తేడాలు ఉన్నాయి. రైట్ కెనాల్ మీద ఉన్న లిఫ్టుల విషయంలో the Government is maintaining. లెఫ్ట్ కెనాల్ మీద ఉన్న లిఫ్టులను రైతులే మేయిన్‌టెయిన్ చేయాలని చెప్పి ఇప్పటి వరకు ఉన్న పాలసీ. అయితే లెఫ్ట్ కెనాల్ మిద ఉన్న లిఫ్టుల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు అయిదు కోట్ల రూ.లు అవుతుందని మీ డిపార్టుమెంట్ వాళ్లు ఎస్టిమేట్ వేశారు. దయచేసి ఈ అయిదు కోట్ల రూ.లను శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు( నర్సీపట్నం) : అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు మీరు చాలా మంచి వారు. కాని ఆ సీటులో కూర్చొన్నప్పుడు మా వైపే ఎందుకు చూడటం లేదో నాకు అర్థం కావడం లేదు.

అధ్యక్షా, మంత్రిగారిని మూడే ప్రశ్నలు అడుగుతాను. ఒకటి, తెలుగుగంగ ప్రాజెక్టు కొరకు ఈ రెండు సంవత్సరాల్లో సుమారు 1500 కోట్ల రూ.లు ఖర్చు పెడతామని ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చారు. కాని ఈ సంవత్సరపు బడ్జెట్‌లో కేవలం 200 కోట్ల రూ.లు మాత్రమే అలాట్ చేయడం జరిగింది. మరి వచ్చే సంవత్సరంలో అయినా మిగిలిన 1300 కోట్ల రూ.లు ఏమైనా అలాట్ చేస్తారా? రెండవది, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లేందుకు ఇరిగేషన్ చాలా ముఖ్యమైనదని ముఖ్యమంత్రగారు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు చెప్పారు. మరి మా విశాఖపట్టణం జిల్లా విషయం చూస్తే, కనీసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎంతో ముఖ్యమైన మా జిల్లాకు కొత్త ప్రాజెక్టులు ఏవీ కూడా టేకప్ చేయలేదు. మా జిల్లా మంత్రి రామకృష్ణగారు మంత్రి అయిన వెంటనే విశాఖ జిల్లాకు వచ్చి, శారదా నదిపైన, తాండవ నదిపైన కొత్త ప్రాజెక్టులు చేపడతాము, అది మా ప్రభుత్వం యొక్క కర్తవ్యం అని అనౌన్స్ చేశారు. కాని ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. ప్రక్కన ఉన్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు మాత్రం కోట్లాది రూపాయలు ఇచ్చారు. నేను అనుకుంటున్నాను--శ్రీకాకుళం జిల్లా మంత్రి ధర్మాన ప్రసాదరావుగారు, విజయనగరం జిల్లా మంత్రి మా సత్యనారాయణగారు ఇద్దరివీ కూడా పెద్ద పర్సనాలిటీస్, మరి వాళ్ల

పర్సనాలిటీస్ చూసి రోశయ్యగారు ఎక్కువ డబ్బులు ఇచ్చారేమో, మా మంత్రిగారు చాలా అమాయకులు, మొహమాటస్తులు, అందుకే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదేమో అని. కాబట్టి రివైజ్ చేసైనా సరే విశాఖ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం నిధులు కేటాయించాలని చెప్పి మీ అందరికీ మనవి చేస్తున్నాను.

మూడవది, పోలవరం ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. చూడండి మేము చేసే పనుల్ని. వాటిని చూసి మీరు కళ్లు తిరిగి పడిపోతారని చెప్పారు.
సా. 4.20

అచ్చన్నాయుడు గారికి శ్రీకాకుళం నుంచి ఇప్పుడే ఫోను వచ్చింది . ముఖ్యమంత్రి గారు చెప్పింది టీవీలో చూశారట. పోలవరం నీళ్లు శ్రీకాకుళం వస్తాయంటే, నిజమా అని కళ్లు తిరిగి పడిపోయారట. అంటే ముఖ్యమంత్రి గారికి పోలవరం నీళ్లు శ్రీకాకుళానికి వెళ్లవన్న విషయంలో కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎట్లా అధ్యక్షా, ఈ సభలో?

పోలవరం చాలా ఇంపార్టెంటు. గతంలో అంజయ్య గారు శంకుస్థాపన చేసి వదలి వేశారు. ఇప్పుడు దానిని టేకప్ చేస్తామంటున్నారు. 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామంటున్నారు. సాగు నీరే కాకుండా, కరెంటు ఉత్పత్తి కూడ చేయడానికి ఇది చక్కని ప్రాజెక్టు. చాలా సంతోషం. మేమందరం కూడా వ్యవసాయం చేస్తున్నాం. దీనిని మేము వెల్కమ్ చేస్తున్నాం. నిజంగా వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే చరిత్రలో చిరస్థాయిగా ఉండిపోతారు. ఆ నాడు ధవళేశ్వరంలో కాటన్ గారి పేరు ఇప్పటికీ ఎలా ఉండిపోయిందో, ఆ విధంగా ఈ ప్రాజెక్టు పూర్తి అయితే వై.ఎస్. రాజశేఖర రెడ్డి దొర గారి పేరు కూడా చరిత్రలో చిరస్థాయిగా ఉండిపోతుంది. శంకుస్థాపన చేయడం కాదు, ఆ ప్రాజెక్టు వాటర్ మా ప్రాంతానికి వచ్చినపుడు రాజశేఖర రెడ్డి గారి విగ్రహం పెట్టుకుని, దండ వేసి, ప్రతి సంవత్సరం పూజించుకుంటాం. ఆ విధంగా పూజించుకోవడం జరుగుతుందని, కాబట్టి చిత్తశుద్ధితో ముందుకు పోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్షా, మహబూబు నగరు జిల్లాలో బీమా ప్రాజెక్టుకు అన్ని క్లియరెన్సులూ ఉండి మొదలు పెట్టారు. దాదాపు రూ.1400 కోట్లు ఖర్చుపెట్టి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇంకా మొదలు పెట్టలేదు. మొదలు పెట్టి 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. నెట్టెంపాడుకు రూ.1200 కోట్లు, కల్వకుర్తికి రూ.1600 కోట్లు అదే విధంగా కోయల్‌సాగర్ ప్రాజెక్టు ఉన్నాయి. ఇవన్నీ పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. పూర్తి కావాలంటే డిపార్ట్‌మెంటల్ హర్డిల్సు చాలా ఉన్నాయి. మాకు తెలిసి డిపార్టుమెంటు వారు ఎక్కడి కక్కడ అడ్డంకులు వేస్తున్నారు. ముందుకు సాగనీయకుండా చేస్తున్నారు. మంత్రి గారిని కోరేది, ఈ జిల్లాల లెజిస్లేటర్సుతో కలిపి ఒక కమిటీని వేసి, ప్రతి నెల రెవ్యూ చేయాలని ప్రతిపాదిస్తున్నాను. తప్పకుండా కమిటీ వేయాలి. అప్పుడే ఆ ప్రాజెక్టులు అనుకున్న టైములో పూర్తి అవుతాయి. లేకపోతే అవి కావు. ఇవి కాక ఆర్‌డిఎస్, జూరాల, సంగంబండ, కల్వకుర్తి, కోయిల సాగర్, నెట్టెంపాడు వంటి 6-7 ప్రాజెక్టులు ఉన్నాయి. వీటన్నిటికీ కలిపి ఒక చీఫ్ ఇంజనీరు పోస్టును క్రియేట్ చేసి , మహబూబు నగరు జిల్లాకు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే ఆర్డీఎస్‌కు చాలా ప్రాబ్లెమ్సు ఉన్నాయి. దీనిని కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. దానిలో రావలసిన నీరు జిల్లాకు రావడం లేదు. ఇవన్నీ సాల్వ్ కావాలంటే ఒక చీఫ్ ఇంజనీరును వేయాలి. లెజిస్లేటర్సుతో కూడుకున్న ఒక కమిటీని వేయాలి. లేకపోతే ఈ ప్రాజెక్టులు కావు. నేను సవినయంగా మంత్రి గారికి మనవి చేస్తున్నాను, ఇవి మామూలు కోరికలు కాబట్టి తప్పకుండా ఒప్పుకుంటారని కోరుతున్నాను.

శ్రీ కె. రాములు : అధ్యక్షా, నేను కట్ మోషన్సు ఇచ్చాను. లక్ష్మయ్య గారు మెట్‌పల్లి నియోజకవర్గంలో అన్ని కుంటలు, చెరువులు సాగునీరు కోసం నింపడం కోసం, ఇంతకుముందు క్వశ్చన్ అవర్లో ఆన్సర్ చేస్తూ చెప్పారు. ఈ సంవత్సరం వాటిని కంప్లీట్ చేయాలి. చంద్రశేఖరరావు గారు ఈ ఆగస్టు 15 లోపున స్పీకరు గారిని, ఎంపీలను, యూనియన్ మినిస్టరును కలిసి

శకుస్థాపన రాయి వేస్తామన్నారు. వారికి ధన్యవాదాలు చెపుతూ, కట్‌మోషన్సును విత్‌డ్రా చేసుకుంటూ, ఈ డిమాండ్సును అప్రూవ్ చేయాలని హౌసును అపీల్ చేస్తున్నాను.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి : అధ్యక్షా, ఇది మెదక్ జిల్లాకు సంబంధించిన విషయం. గోదావరికి ఉపనది మంజీరా నది వద్ద సింగూరు ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. హైదరాబాదు కు త్రాగునీటి కోసం సింగూరు ప్రాజెక్టు కట్టారు. అప్పుడు 455 జీవో ఇచ్చారు. హైదరాబాదుకు నీటిని తరలిస్తూ అక్కడ రైతులకు 40 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది ఈ జీవో ఉద్దేశం. కాని ఇంతవరకూ కాల్వల నిర్మాణం చేపట్టలేదు. ముంపునకు గురైన 60 గ్రామాల ప్రజలకు కోట్లాది రూపాయలు కాంపెన్సేషను ఇవ్వవలసి ఉండగా మొన్న బడ్జెటు కేటాయింపులలో లక్షలలో కూడా కేటాయించలేదు. ఇప్పుడు హైదరాబాదుకు కృష్ణా నీరు త్రాగడానికి వస్తున్నందువల్ల ఇప్పుడైనా మా మెదక్ జిల్లాకు చెందిన ఈ మంజీరా నీటిని మెదక్ జిల్లా వాసులకు ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే గణపురం ఆయకట్టు ఉంది. ఇది పేరుకే గాని ప్రతి సీజనులో ప్రభుత్వం వద్దకు వచ్చి బిచ్చమెత్తుకునే పరిస్థితిలో అడుక్కుంటున్నాము. ప్రతి సారీ మా జిల్లా శాసన సభ్యులందరం వచ్చి రిప్రజెంటేషను ఇచ్చి, నీటి కొరకు అడగాల్సిన పరిస్థితి ఉంది. అలా కాకుండా టైం ప్రకారం నీళ్లు కేటాయించవలసిన అవసరం ఉంది. కలెక్టరు వంటి వారితో ఒక అథారిటీని ఇవ్వండి. టైము కేటాయించి నీరివ్వాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

మైనరు ఇరిగేషనుకు సంబంధించి, రామాయంపేట నియోజకవర్గంలో బోర్ల మీద ఆధారపడి ఉన్నాము. సాగునీటికి వేరే సోర్సు లేదు. హల్దీ ప్రాజెక్టు నిర్మించినా కాల్వల లెవెల్‌కు సరిపోవడం లేదు. ఆ ప్రాజెక్టు కట్టి వేస్టయింది. ఆ ప్రాజెక్టు చెరువులా ఉపయోగపడుతోంది. దీనిని 3 మండలాలకు ఉపయోగించడానికి 4 చెక్ డ్యాములు అవసరం. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వచ్చినపుడు 4 చెక్‌డ్యాములు కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రెండుసార్లు వచ్చి ప్రామిస్ చేశారు. రాజశేఖర రెడ్డి గారు మహా ప్రస్థానంలో అంశానంపల్లి వచ్చినపుడు చెక్‌డ్యాములు కట్టిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఇది చేయకుండా ఆ ప్రక్కన కూర్చుంది. నేను కోరేది, ఈ సారైనా రైతు బాంధవుడు రాజశేఖర రెడ్డి గారు, మైనర్ ఇరిగేషను మంత్రి గారు రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని చెక్ డ్యాములు నిర్మాణం చేసి, రైతులను ఆదుకోవాలని మీ ద్వారా కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, దాదాపు 12 మంది గౌరవ సభ్యులు క్లారిఫికేషన్సు అడిగేరు. ఇంకా చాలా మంది క్లారిఫికేషన్సు కావాలని కోరుతున్నారు. ఇప్పుడు అడిగినవే కాదు, ఎప్పుడైనా గౌరవ సభ్యులు క్లారిఫికేషన్సు నా దృష్టికి గాని, ప్రభుత్వ దృష్టికి గాని తీసుకువచ్చిన సందర్భంలో తప్పనిసరిగా సరైన సమాచారం అందజేయడం జరుగుతుంది.

(ఇంటరప్షన్)

ఛైర్మన్ : కూర్చోండి. ఇప్పటికే చాలా మందికి క్లారిఫికేషన్సుకి ఇచ్చాను.

సా. 4 . 30

ఎస్ మారుతి : స్పీకర్ సర్ I want clarification on Godavari Lift Irrigation scheme which is shown to be completed within two years. What is the scope of Godavari Lift Irrigation scheme? ఫస్ట్ ఫేజ్ తీసుకుంటున్నారా? మొత్తం ప్రాజెక్టు ఏమిటి అడిగాము . దీనికి క్లారిఫికేషన్ రావాలి . జిఎల్ ఐ ఫస్ట్ ఫేజ్ పెర్‌ఫామెన్స్ బడ్జెట్ బుక్‌లో చూపించారు . కంప్లీట్ చేస్తామని అన్నారు . Obviously you meant only first phase. But the remaining part -

టోటల్ స్కీం చూపించలేదు . రెండవది హంద్రీ నీవా సుజల స్రవంతి ఒరిజినల్ డ్రింకింగ్ వాటర్ స్టేజ్ వన్ చేయబడింది . Handri Neeva Sujala Shravanthi scheme is originally meant for 6.00 lakh acres with 40 TMC for all the districts of Rayalaseema whereas the left scheme is 5.5 TMC. ఆ రెండింటిలో ఏది టేకప్ చేసి కంప్లీట్ చేస్తున్నారు ? జిఎన్ఎస్ స్కీం గండికోట రిజర్వాయరు తీసుకున్నారు . దీనికి రు 3 కోట్లు అవుతుంది . Flood Flow Canal and GLI Canal ayacut clash అవుతుంది కాబట్టి సార్టవుట్ చేసి సమగ్రంగా చూడాలి . ఫ్లడ్ ఫ్లో కెనాల్ త్రవ్వితే, కరీంనగర్ జిల్లాలో మేతెవాగు దగ్గర రిజర్వాయరుకు ప్లాన్ చేశారు . సర్వే చేయడానికి గవర్నమెంట్ ఆదేశాలు ఇచ్చింది . రిజర్వాయరు సర్వే చేయడానికి వెళితే కొరటపల్లి, రామడుగు మండల హెడ్‌క్వార్టరులో సగం మునిగి పోతుంది . దాని గురించి అవగాహన లేక అక్కడకు వెళ్లిన సర్వేయర్స్ మొత్తం విలేజ్ మునిగిపోతుంది అనగానే అక్కడ 6 మాసాల నుండి ఎవరూ నిద్ర పోవడంలేదు . అల్లరి చేస్తున్నారు, ధర్నా చేస్తున్నారు . వారి భూములు ఎవరినీ అమ్ముకోనివ్వడం లేదు . ఆ గ్రామాలకు ఎవరూ పిల్లను ఇవ్వడంలేదు . దీనిని ఇప్పుడు సరిచేయాల్సిన అవసరం ఉంది . ఆ రిజర్వాయరు ద్వారా ఆ ఏరియా బెనిఫిట్ అవుతుందా లేదా అనేది నిర్ధారించాలి . దానికి బెనిఫిట్ చేస్తూ, ఆల్టర్నేటివ్ ఆలోచించాలి . ఈ విలేజెస్ ఎవాయిడ్ చేస్తూ, రిజర్వాయరు చిన్నగా కట్టాలా, లేక రెండు కట్టుకున్నా ఆల్టర్నేటివ్ చూడాలి . దీనికి చీఫ్ ఇంజనీర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్, చీఫ్ ఇంజనీర్ డిజైన్స్ ఇద్దరినీ పంపి సార్టవుట్ చేసి, రిజర్వాయరు ఎవాయిడ్ లేక ముంపు ఎవాయడ్ చేయడం, లేకపోతే ఆల్టర్నేటివ్ చూపెట్టడం లేకపోతే ఆర్ అండ్ ఆర్ ఒక ప్యాకేజ్ తీసుకుని ఆ రెండు విలేజర్స్‌ను ఒప్పించితే బాగుంటుంది . వారు 6 నెలల నుండి ఆందోళన పడుతున్నారు . ముకుంద రెడ్డిగారు నా ఫ్రెండ్ డి ఐ టి ఆరవఫేజ్ టైల్ ఎండ్ కాలువకు హామీ ఇచ్చారు మినిస్టరుగారు అన్నారు . తప్పకుండా ఇది డిఫికల్ట్ డిస్ట్రిబ్యూటరీ, ఇది 80 వేలు ఎకరాలు ఉంది . ఇది కాక ఫేజ్ 3కి 50 వేలు, ఫేజ్ 4 కు 1 లక్ష ఎకరాలు ఉంటుంది . కాబట్టి చీఫ్ ఇంజనీర్ ఎస్ఆర్ ఎస్పిని కరీంనగర్‌కు షిఫ్ట్ చేయాలని రెండు సంవత్సరాల క్రితం చెప్పారు . కాని ఇంతవరకు అది జరగలేదు . టైయిల్ ఎండ్‌కు నీరు రావాలంటే Chief Engineer, SRSP must be shifted to L&B. వారిని అక్కడకు తరలించకపోతే ఎస్ఆర్ ఎస్పి మేనేజ్‌మెంట్ ఇంపాజిబుల్ అవుతుంది . ఎల్లంపల్లి టేకప్ చేస్తామని ప్రామిస్ చేశారు . ఇక్కడ ఎల్లంపల్లి వాటర్, ఫ్లడ్‌ఫ్లో వాటర్ కలిపి చేయాల్సి ఉంటుంది . కాబట్టి ఎస్ ఇలను ఇద్దరినీ ఒకే చీఫ్ ఇంజనీర్ క్రింద ఉంచాలి . ప్రస్తుతం కరీంనగర్ హెడ్‌క్వార్టరుగా పెట్టి వరంగల్‌లో ఉన్నారు . నిజామాబాద్‌లో వర్క్ నడుస్తున్నది . కాబట్టి దీనిని షిఫ్ట్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . ఎస్ ఆర్ ఎస్పి టు రెండు సంవత్సరాలలో పూర్తవుతుంది ఇబ్బంది లేదు . దానిని రెండు సంవత్సరాల స్కీములో తీసుకోవాలి .

శ్రీమతి ఎస్ స్వర్ణసుధాకర్ : అధ్యక్షా, నాకు అవకాశం కలిగించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను . మహబూబ్ నగర్ జిల్లాలో నీటికి కరువు లేదు . జూరాల బ్యాక్ వాటర్ ద్వారా ఎన్ని నీళ్లు వున్నా, మిగిలిపోయిన ప్రాజెక్టులను అక్కడ పూర్తి చేసినపుడు, ఆంధ్రప్రాంతం ఎట్లా అయితే అభివృద్ధి చెందిందో, మా మహబూబ్ నగర్ అంతకంటే ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది . కాకపోతే మా ప్రాంతం అభివృద్ధి చెందడం ఇష్టం లేక మా ప్రాజెక్టులు పూర్తి కానివ్వకుండా అడ్డు తగులుతున్నారు . మీద్వారా మంత్రివర్యులకు తెలియజేసేది ఏమిటంటే, మా జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ చూపించి మిగిలిన ప్రాజెక్టులతో పాటుగా ఎత్తిపోతల పథకాలను పూర్తిచేయడానికి ఒక చీఫ్ ఇంజనీర్‌ను నియమించాలనీ, అంతేకాకుండా ఒక లెజిస్లేచర్ కమిటీని నియమించి అతి త్వరలో మా ప్రాజెక్టులను పూర్తిచేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎల్ రాజారావు (పాడేరు): అధ్యక్షా, మీకు ధన్యవాదాలు . మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి రు 500 కోట్లు మాత్రమే కేటాయించారు . ఇందులో ట్రైబల్ సబ్‌ప్లాన్ ఏరియా ఉందా ? ట్రైబల్ సబ్ ప్లాన్‌కు రు 85 కోట్లు కేటాయించారు . ఆ ప్రాంతాలలో భారీ వర్షాలు పడ్డప్పుడు భూములు చాలా తక్కువగా ఉంటాయి . వాగులు పక్కన చదును చేసుకుని సాగు చేసుకునే పరిస్థితి ఉంది . ఎండాకాలంలో వాగుల ద్వారా నీరు పారుతుంది . కాలువల పక్కన భూములు ఉండడం వలన భారీ

వర్షాలు పడ్డప్పుడు పొలాలు కొట్టుకుపోవడం జరుగుతుంది .  గత సంవత్సరం ఒకసారి తుఫాను, మరొకసారి భారీ వర్షాలు వచ్చాయి .  దాని వలన మొదటి పంట,  రెండవ పంట కూడా కొట్టుకుని పోవడం  జరిగింది .  తిండి లేని పరిస్థితి ఉంది . గిరిజన ప్రాంతాలలో వర్షాలు పడేప్పుడు ఖచ్చితంగా  దుక్కులు  దున్నాలి .  కానీ వర్షాలు లేవు . వర్షాభావ పరిస్థితి వలన గత రెండు మూడు సంవత్సరా నుండి  ఏజన్సీ ప్రాంతాలలో  అతివృష్టి, అనావృష్టి పరిస్థితి ఏర్పడింది .  గతంలో  చెక్‌డ్యాంలు,  లిఫ్ట్ ఇరిగేషన్ , మినీ రిజర్వాయర్లుగానీ  నిర్మించలేదు .  మనం రిజర్వాయర్లు నిర్మించగలిగితే  వేలాది  ఎకరాల భూమికి సాగునీటి సదుపాయం కలిగించడానికి అవకాశం ఉంటుంది .  విశాఖపట్టణం జిల్లా పాడేరు నియోజకవర్గంలో చూచినపుడు   ఐ టి డి ఎ పరిధిలో 11 మండలాలు ఉన్నాయి .   వీటికి రు  4 కోట్లు మాత్రమే కేటాయించారు .   ఇది  అక్కడ వున్న చెక్‌డ్యాంల మరమ్మతుకు సరిపోదు .  అక్కడ ఉన్న భూములకు నీరు లేదు .  చెక్‌డ్యాంలు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు  పెట్టాలి .  అరకొరగా ఉన్న  ఈ నిధులతో  ప్రస్తుతం అక్కడ వున్న  అవసరాలకు  ఏ మాత్రం చాలని పరిస్థితి ఉంది .  తమరిద్వారా మంత్రిగారిని కోరేది రు  560 కోట్లు కేటాయించారు .   దానిని కనీసం రు  2000 కోట్లు ట్రైబల్ సబ్ ప్లాన్  ఏరియాకు  కేటాయించి, యుద్ధప్రాతిపదికన  చెక్‌డ్యాంలు, మినీ రిజర్వాయర్లు, చెక్‌డ్యాంలు,  లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు  సరఫరా చేయాలి .   ఈ అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయించాలని తమద్వారా  ప్రభుత్వాన్ని, సంబంధిత  గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎం. శశిధర్ రెడ్డి (సనత్‌నగర్)ః  అధ్యక్షా,  నేను మీద్వారా మంత్రిగారిని   కొన్ని క్లారిఫికేషన్స్ అడుగదలచుకున్నాను . ఎవైలబిలిటీ  ఆఫ్ వాటర్  ఇంతకుముందు  ప్రస్థావనకు వచ్చింది .  ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్స్‌లో  ఉన్న  నోట్‌లో 75  శాతం ఎవైలబిలిటీ 1480 టిఎంసి  రాష్ట్రానికి కేటాయించబడింది  ఇందులో సగం వరకు  వినియోగించుకుని  మిగతాది సముద్రంలో కలిసిపోతుందని  అనేక సంవత్సరాలుగా మనం చెప్పుకునే మాట .  ఇది కాకుండా  పేజి నెం . 2 లో  రాస్తారు,  సగటున  3 వేల టిఎంసి  సముద్రంలో కలుస్తుంది .

సా.4.40

మన రాష్ట్రానికి సంబంధించిన వాటా 1480 టి.ఎం.సి.లు అనేది స్పష్టంగా వున్నపుడు 3000 టి.ఎం.సి.లు సగటున కలుస్తుందనే మాట చెబుతూ వుంటే, నేను మంత్రిగారిని క్లారిఫికేషన్ అడిగేది ఏమిటంటే, మనకు రైట్స్ వుండేది 1480 టి.ఎం.సి.లు అయితే, సగటున మీరు 3000 టి.ఎం.సి.లు వస్తాయి అంటే what does it imply for our State? అనేటటువంటిది కూడా చెప్పాల్సిన అవసరం వుంది. ఇటీవల గౌరవనీయులైన రాష్ట్రపతి గారు మనకు ఇచ్చిన సందేశంలో కూడా చెప్పారు. The Godavari river is close to the sea to the extent of 2500 TMC during floods and 750 TMC during normal conditions. ఇదంతా చాలా కన్‌ఫ్యూజన్‌గా వుంది. చాలా కాలంగా, అనేక సంవత్సరాలుగా నేను చేస్తున్న అధ్యయనంలో మనకు వుండేది, మనకు అలాటెడ్ వాటర్ 1480 టి.ఎం.సి.లు. 3000 టి.ఎం.సి.లు అనేది ప్రత్యేకంగా ప్రవేశపెట్టడంలో ఏమైనా దురుద్దేశ్యం వుందా అనేది నాకు అర్థం కావడం లేదు.

రెండో విషయం, కాంప్రహెన్సివ్ ప్లాన్ గురించి మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం.  కాంప్రహెన్సివ్ ప్లాన్ అనేదాంట్లో ఇప్పుడు మారుతి గారు పాయింట్ అవుట్ చేసిన దాంట్లో, ఫ్లడ్ ఫ్లో కెనాల్ అన్నారు.  అక్కడ ఒక చిన్న రిజర్వాయర్ నిర్మాణం చేయాలనేది ఒరిజినల్‌గా ఆలోచన చేసినపుడు, ఆ రిజర్వాయర్ వుందా లేదా ?  ఇప్పుడు కూడా గోదావరీ జలాలను పూర్తిగా వినియోగించుకోవడానికి  కాంప్రహెన్సివ్‌గా ఆలోచన చేయాలంటే, దాంట్లో వుండే వివిధ ప్రాజక్టులకు సంబంధించిన వివరాలు అన్నీ కూడా వున్నపుడు అది  కాంప్రహెన్సివ్‌గా చేసినట్లు అవుతుందనే విషయం మీ ద్వారా మంత్రిగారికి తెలుపుతున్నాను.

అంతే కాకుండా మంత్రిగారు ఒక మాట చెప్పారు.  తెలంగాణా ప్రాంతానికి సాగునీరు అందించాలంటే, అది లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారానే సాధ్యపడుతుందనే మాట చెప్పారు.  కాంప్రహెన్సివ్‌గా ఒక ప్రాజక్ట్ గురించి ఆలోచన చేసేటపుడు దానికి కావలసిన పవర్ జనరేషన్ ప్రాజక్ట్ కూడా కావలసి వుంటుంది.  లేకపోతే, పవర్ జనరేషన్ ఎక్కడెక్కడ సాధ్యపడుతుందో ఆలోచించకుండా వాటిని

ప్రైవేటు పరం చేసినపుడు, వారి నుంచే మళ్లీ  అధిక ధరలకు పవర్‌ను తీసుకునే అవకాశం వుంటుంది కనుక  కాంప్రెహెన్సివ్‌గా ఆలోచన చేసినపుడు అన్ని ప్రాజక్టులకూ వాటికి కావలసిన పవర్ ఎంత అవసరం వుంది, ఇతరులకు ఇవ్వకుండా పవర్ జనరేషన్‌ను ఇరిగేషన్ ఆధీనంలో వుంచుకోవలసిన అవసరం వుంటుంది.  మారుతీ గారు కూడా అదే మాట అన్నారు.  నేను మంత్రిగారిని నిన్న కూడా స్పష్టంగా అడగడం జరిగింది. What are the different components of this? What is the cost of each component?  What is the date of commencement?  What is the date of completion?

ఈ విధంగా మనం స్పష్టంగా చెప్పకపోతే అది సరిగా వుండదు.  ప్రజలలో నమ్మకం కలగాలి.  మనం ఎప్పుడు పూర్తి చేస్తామనే మాటలో స్పష్టత వుండాలి.  2 సంవత్సరాలలో పూర్తి చేస్తామంటే, 2 సంవత్సరాలలో ఏ మేరకు పూర్తి చేస్తారు ?  నిన్న జరిగిన చర్చ తరువాత కాని, ఈ రోజు మంత్రిగారు చెప్పిన సమాధానం తరువాత కాని అది స్పష్టంగా లేదు.  స్పష్టంగా చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.  అంతే కాకుండా మీరు అసెంబ్లీలో టేబుల్ చేసిన మెటీరియల్‌లో ' మెసర్స్ వ్యాబ్‌కో ప్రాథమిక నివేదిక సమర్పించవలసి వుందని ' పేర్కొన్నారు.  నివేదిక వచ్చిందని మంత్రిగారు చెప్పారు.

అసలు నివేదిక వచ్చిందా అనేది ఒకటి, తరువాత డిటెయిల్డ్ రిపోర్ట్ వచ్చిందా అనేది ఒకటి మంత్రిగారు స్పష్టం చేయాలి. మంత్రిగారు సమాధానంలో చెప్పిన విషయాలూ, ఇక్కడ టేబుల్ చేసిన సమాచారం, రెండూ పరస్పర విరుద్ధంగా వున్నాయి.  నేను అందుకనే  అన్నాను, అధికారులు సరియైన సమాచారం ఇవ్వడం లేదని.  నేను ఏదో ఆషామాషీగా గాలిలో ఏదో లైటర్ వేలో అన్న మాట కాదు.  ఎల్లంపల్లి ప్రాజక్ట్ గురించి చూస్తే, 65 టి.ఎం.సి.లు యుటిలైజ్ చేసుకునే వాటర్ అని ఇందులో పేర్కొనడం జరిగింది.  మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో availability of water is 65 TMC.  Avilability is a different aspect. యుటిలైజ్ చేసుకునేది వేరు.

నేను మంత్రిగారిని మీ ద్వారా కోరేది, అక్కడ హై ఫ్లడ్ లెవెల్ ఎంత వుంటుంది ?  ఆ లెవెల్ వరకూ మనం బ్యారేజ్ నిర్మాణం చేసుకుంటే, ఎంత స్టోరేజ్ వుంటుంది అనేటటువంటి విషయాలను మనం చెప్పలేని పరిస్థితులలో వుంటే, వచ్చే వారం అక్కడ మనం ఫౌండేషన్ స్టోన్ వేసుకుంటాము అంటే అది సరియైంది కాదు.

ఇక పులిచింతల ప్రాజక్ట్ ప్రస్తావన చేసినపుడు అక్కడ టెయిల్ పాండ్ విషయంలో ప్రభుత్వ నిర్ణయం ఏమిటి ?  అనేక క్లియరెన్స్‌లు వచ్చినా, ఎన్విరాన్‌మెంటల్‌గా అడ్డు పడని పరిస్థితులు వున్నా, తెలంగాణా, అదే విధంగా రాయలసీమకు కూడా అక్కడ నీటిసరఫరా చేసుకోడానికి, సాగునీరు అందించడానికి అవకాశం వుందని దీంట్లో చెప్పినా కూడా టెయిల్ పాండ్ విషయంలో ప్రభుత్వం ఆలోచన ఏమిటి అనే విషయం ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంది.

అదే విధంగా సమగ్రమైన ఆలోచన చేస్తున్నామని చెప్పినపుడు, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 ను 2 సంవత్సరాల ప్రాజక్ట్‌లో చేర్చమని దయాకర రావు గారు కాని, మారుతి గారు కాని అంటున్నారు.  అసలు స్టేజ్ 1 పూర్తి కాలేదు. Stage-II is an extention of Stage-I.  అది అవునా కాదా అనేది మంత్రిగారు క్లారిఫై చేయవలసిన అవసరం వుంది.

చైర్మన్ :  మినిస్టర్ గారూ, మీరు సమాధానం చెప్పండి.

శ్రీ ఎం.శశిధర్ రెడ్డి :  సర్, I have not completed.  శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ స్తోమత ఎంత వుంది, అక్కడ ఎంత వాటర్ మనం స్టోర్ చేసుకునే కెపాసిటీ వుంది, ఎంత నీరు అందించాలని ఆలోచన చేసాము, అది స్టేజ్ 2 కి సరిపోతుందా లేదా అనేది ఆలోచించుకోవాలి.  ఎందుకంటే, స్టేజ్ 2 మనం పూర్తి చేసుకోవాలి.  స్టేజ్ 2 కు కావలసిన ఏరియాను కవర్ చేసుకోవాలంటే, ఇది

లిఫ్ట్ ద్వారానే సాధ్యపడుతుంది. కాబట్టి లిఫ్ట్ అనే ఆలోచన లేకుండా ఇది కాలువలు త్రవ్వడంవల్ల స్టేజ్ 2 వస్తుందంటె అది సరియైంది కాదు. ఆ విషయంలో కూడా మంత్రిగారు సరియైన వివరణ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఇ.దయాకర రావు : అధ్యక్షా, నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది, దేవాదుల ప్రాజక్ట్‌ను 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు, కాని దేవాదుల ప్రాజక్ట్ 2 సంవత్సరాలలో పూర్తి కాదు. అది 2 సంవత్సరాలలో ఎట్లా పూర్తి చేస్తారో మంత్రిగారు సభకు తెలియజేయాలి. సెకండ్ ఫేజ్ గురించి పెద్దలు శశిధర్ రెడ్డి గారు చెప్పారు. వాస్తవంగా మెయిన్ కెనాల్ పూర్తి అయిపోతున్నది. ఫీడర్ ఛానెల్స్‌కు 1 సంవత్సరం 6 నెలలలో పూర్తి చేయవచ్చు. దానిని 2 సంవత్సరాల ప్రాజక్ట్‌లలో చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఫస్ట్ ఫేజ్‌లో ఎ.ఐ.బి.పి. క్రింద పర్వత గిరి రిజర్వాయర్‌కు టెండర్లు పిలిచారు. ఆ కాంట్రాక్టర్ 30 % లెస్‌కు తీసుకుని వర్క్ మొదలు పెట్టారు.

దయచేసి ఆ ఫండ్స్ ల్యాప్స్ అయిపోతే, ఆ వర్క్ కూడా ల్యాప్స్ చేస్తారా అనే విషయాన్ని తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
సా.4.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, దాదాపు పదిహేడు మంది గౌరవ శాసనసభ్యులు క్లారిఫికేషన్స్ అడిగారు. 294 మందరికి అవకాశం యిచ్చినా తప్పకుండా అడుగుతారు. జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. 2 సంవత్సరాలు, 5 సంవత్సరాలు కాలపరిమితి పెట్టుకొని పూర్తి చేస్తామని చెబితే ఐదు సంవత్సరాల్లో కాకుండా రెండు సంవత్సరాల్లో ఎందుకు చేయకూడదని అడుగుతున్న సందర్భంలో , యింతమంది గౌరవసభ్యులు అడుగుతున్న దానికి సాధ్యమైనంతవరకు సమాధానం యిచ్చే ప్రయత్నం చేస్తాను. సాంకేతికపరంగా, యితర కారణాల దృష్ట్యా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పుడు , లిఖిత పూర్వకంగా , సమీక్షా సమావేశాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పుడు మీరు ఆందోళనపడవలసిన పనిలేదు. మీరు లేవనెత్తిన అంశాల మీద జిల్లాలవారీగా లేదా ప్రాజెక్టులవారీగా లేదా అంశాల వారీగా సమీక్షల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పుడు సమాధానం యిచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వంలో వుంటుంది. కళావెంకటరావు గారు తోటపల్లి రిజర్వాయర్ గురించి మాట్లాడారు. 5 సంవత్సరాల్లో పూర్తి చేయడానికి ఎలకేట్ చేసిన డబ్బు సరిపోదని, యింకా కావాలని అడిగారు. దీన్ని ఎఐబిపి క్రింద యిన్‌క్లూడ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. దానికి సమస్య లేదు. మద్దివలస గురించి రు.18 కోట్ల కార్యక్రమం ప్రభుత్వం దగ్గర వుందని, దానికి ఎలకేట్ చేయండని అడిగారు. తప్పకుండా యిది పరిశీలిస్తాము. పడాల అరుణ గారు మాట్లాడుతూ జంఝావతికి క్లియరెన్సులు లేవని, క్లియరెన్సులు తెచ్చి త్వరగా పూర్తి చేయాలని అడిగారు. క్లియరెన్సులు లేని మాట వాస్తవం . అయినా వెంటనే క్లియరెన్సులు తెచ్చే విషయంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. 5 సంవత్సరాలవరకు ఆగవలసిన అవసరం లేదు. అతి త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆనం రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ టెండర్స్ విధానానికి సంబంధించి రు. 50 కోట్ల నుండి రు.100 కోట్ల వరకు డబ్బు రూపేణా కాకుండా వర్క్ కాంపొనెంట్ క్రింద వుంటే బాగుంటుందని సలహా యిచ్చారు. దీన్ని తప్పకుండా దృష్టిలో వుంచుకుంటాము. సోమశిల, కండలేరు ఫారెస్ట్ క్లియరెన్స్ టేకప్ చేస్తే తప్ప ఇవి టేకప్ చేయడానికి వీలులేవనేది నా దృష్టికి తెచ్చారు. సోమశిలమీద ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నారు. తప్పకుండా ప్రత్యేక దృష్టి సారిస్తాము. రిటైర్డ్ ఆఫీసర్స్ విషయంలో ప్రభుత్వం గతంలో యిచ్చిన జీవోకు కట్టుబడి వుంటుంది. నోముల నర్సింహయ్యగారు లిఫ్ట్ యిరిగేషన్ విషయం ప్రస్తావించారు. లెఫ్ట్, రైట్ కెనాల్స్ మీద వున్న లిఫ్ట్‌ల నిర్వహణకు సంబంధించి సమాన ప్రతిపత్తి కావాలన్నారు. రు. 6 కోట్లు రిపెయిర్స్ కొరకు యిప్పటికే ఖర్చుచేయడం జరిగింది. ఈ లిఫ్ట్‌లకు సంబంధించిన విషయంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపలే శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. ఇంకా అవసరమైతే మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి డబ్బు కేటాయించే విషయంలో వారి అమూల్య సలహాలను తీసుకుంటాము. యస్ఆర్‌యస్‌పి-2 గురించి మాట్లాడారు. ఉదయసముద్రం హైట్ పెంచడం గురించి

మాట్లాడారు. యస్ఆర్‌యస్‌పి-2 గురించి మారుతిగారు, దయాకరరావు గారు కూడా అడిగారు. నేను మొదటే చెప్పాను. ఐదు సంవత్సరాల ప్రోగ్రామ్‌లో యిన్‌క్లూడ్ చేస్తామన్నంత మాత్రాన ప్రభుత్వం ఐదు సంవత్సరాలు వేచి వుండదని, సాధ్యాసాధ్యాలను బట్టి వెంటనే పూర్తిచేయడానికి ప్రయత్నిస్తాము. 5 సంవత్సరాల కాలపరిమితిని ఔటర్ లిమిట్‌గా పెట్టుకున్నాము తప్ప 5 సంంవత్సరాల వరకు వేచి వుండకుండా త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. రవీంద్రకుమార్ గారు మాట్లాడుతూ దేవరకొండవరకు పొడిగించాలని కోరారు. జిల్లా సమీక్షా సమావేశాల్లో కూడా ఈ ప్రశ్న ఉత్పన్నమైంది. దీని సాధ్యాసాధ్యాలను గురించి సాంకేతికపరంగా ఆలోచన చేస్తాము. అలాగే గౌరవ శాసనసభ్యులు నగేష్ గారు దేవాదుల పథకాన్ని తమ ప్రాంతానికి వర్తింపజేస్తారా అని అడిగారు. తమది శాశ్వత కరువు పీడిత ప్రాంతమని వారన్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఏరియాలో కొంతభాగం 30 వేల ఎకరాలకు ప్రతిపాదన వుంది. ఏది ఏమయినా ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో ఆ ప్రాంతాన్ని దృష్టిలో వుంచుకొని పరిశీలిస్తాము. అదేవిధంగా ముమ్మిడివరం ఎంఎల్‌ఏ గోగులలంక లిఫ్ట్ గురించి అడిగారు. వారు ఈ మధ్యనే ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఆ విషయం పరిశీలిస్తాము. ఉత్తమకుమార్ రెడ్డిగారు ల్యాండ్ యాక్విజిషన్ గురించి, మార్కెట్ రేటు గురించి లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్స్ గురించి అడిగారు. రు. 5 కోట్లు అదనంగా కావాలని స్పష్టంగా చెబుతున్నాము. కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చి, వారికి అధికారాలు యిచ్చి ల్యాండ్ యాక్విజిషన్ కన్సెంట్ అవార్డ్‌కు అనుగుణంగా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకునే చర్యలలో భాగంగా వారికి అధికారాలు , ఆదేశాలు యివ్వడమే కాకుండా వారికి కావలసిన సిబ్బందిని కూడా యిస్తున్నాము. ఇది యితోధికంగా తోడ్పడుతుందని చెబుతున్నాను. ల్యాండ్ యాక్విజిషన్ సమస్య లేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. మాజీమంత్రి, శాసనసభ్యులు అయ్యన్నపాత్రుడు గారు విశాఖ జిల్లా గురించి, తెలుగుగంగ గురించి ప్రస్తావించారు. వారి మాటలను నేను కాదనలేను. గతంలో రైవాడ విషయంలో చెప్పింది వారికి గుర్తు చేస్తున్నాను. తెలుగుగంగకు రు. 1500 కోట్లు అవుతే ఈ సంవత్సరం రు. 200 కోట్లు మాత్రమే ఎలకేట్ చేశారని అన్నారు. ప్యాకేజ్ డిసైడ్ చేయడంతోబాటు, భిన్న భిన్న ఫైనాన్షియల్ అరేంజ్‌మెంట్స్ వస్తున్న సందర్భంలో త్వరగా పూర్తి చేయడానికి ఈ పథకాన్ని గురించి తప్పకుండా విభిన్న కోణాల్లో ఆలోచిస్తాము. తప్పకుండా పూర్తి చేయడానికిక ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. శ్రీ నర్సిరెడ్డిగారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను గురించి, భీమా గురించి మాట్లాడారు. భీమాకు క్లియరెన్సులు వున్నాయని, త్వరగా పూర్తి చేయండని కోరుతున్నారు. ఎంఎల్‌ఏల కమిటీ ఈ ప్రాజెక్టుల విషయంలో రెవ్యూ చేయడానికి వుంటే బాగుంటుందని, గతంలో శాసనసభ్యుల సమావేశంలో, జిల్లా సమావేశంలో కూడా చెప్పారు. ప్రాజెక్ట్స్ వైజ్ ఛీఫ్ ఇంజనీర్లు కావాలని వారు కోరుతున్నారు. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. కేవలం శాసనసభ్యులు అడుగుతున్నారని యిచ్చే ప్రక్రియ కాకుండా ప్రభుత్వమే ప్రాధాన్యతను బట్టి , రెండు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలు అని ఒక నిర్ణయం తీసుకున్నాము కాబట్టి ఆయా ప్రాజెక్టులను ఏ రకంగా త్వరితగతిన పూర్తి చేయడానికి అవకాశాలు వుంటాయో ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నిస్తుందని చెప్పడం జరుగుతోంది. గౌరవసభ్యులు రాముడు గారు క్లారిఫికేషన్స్ అడిగే సందర్భంలో కొద్దిగా వక్రీకరించి చెప్పారు. నేను 'త్రాగునీటికి అవసరమైనప్పుడు , అవసరమైన సందర్భాల్లో తప్పకుండా యస్ఆర్‌యస్‌పి వాటర్ వాడుకోవడానికి ప్రయత్నం చేయడంలో ప్రభుత్వం ముందుంటుంది' అని చెప్పాను గాని చెరువులు కుంటలు నింపుకొని త్రాగునీటితోబాటు సాగునీరు అందించడానికి చేసే ప్రయత్నం వీలు కాదు. అది ఈ ప్రాజెక్టు పరిధిలో లేనిది అని స్పష్టంగా చెబుతున్నాను. శ్రీమతి పద్మ గారు మాట్లాడుతూ 450 జీవో గురించి, అలాగే 40 వేల ఎకరాలకు యిరిగేషన్ సౌకర్యం గురించి అడిగారు. దీని గురించి ఆల్‌రెడీ ఆర్డర్స్ యిస్యూ చేశాము. Orders are issued for preparing the proposals అధ్యక్షా. మారుతి గారు జియల్ఐయస్ గురించి అడిగారు. ఇది ఫస్ట్ ఫేజ్ అనేది రెండు సంవత్సరాల క్రిందట అని స్పష్టంగా చెప్పడం జరుగుతున్నది. దీని గురించి అపోహలు వుండవలసిన అవసరం లేదు. గండికోట గురించి, ఫ్లడ్ ఫ్లో గురించి, మోతె వాగు గురించి , ఎల్లంపల్లి గురించి , యస్ఆర్‌యస్‌పి - 2 గురించి అడిగారు. మోతెవాగు విషయంలో డి.ఇ., యస్ఆర్‌యస్‌పి, సిఇ, డిజైన్స్, వీరిని ఈ వారంలో పంపించి పూర్తి నివేదికను తెప్పించి, సాధ్యాసాధ్యాలను గురించి పరిశీలించి ఆచరణాత్మక కార్యక్రమాన్ని తప్పకుండా అమలుచేస్తామని హామీ యిస్తున్నాను. అలాగే స్టేజ్ వన్ డిఐటి సిక్స్ గురించి , అదనంగా టెయిల్ ఎండ్‌కు నీరు రావడానికి , వాటర్ మేనేజ్‌మెంట్‌కు యస్ఆర్‌యస్‌పి సిఇ కరీంనగర్‌లో వుంటే బాగుంటుందనే సూచన మంచి సూచన. అట్లాగే

యస్ఆర్‌యస్‌పి గురించి ఇంతకుముందే చెప్పాను. శ్రీమతి స్వర్ణ సుధాకర్‌రెడ్డి లిఫ్ట్ స్కీమ్స్‌కు సంబంధించి స్పెషల్ యింటరెస్ట్ తీసుకోవాలని అడిగారు. గతంలో ఈ ప్రస్తావన తీసుకురావడమే కాకుండా ఆమె వ్రాత పూర్వకంగా కూడా యిచ్చారు. శశిధర్‌రెడ్డిగారు అనేక విషయాలు ప్రస్తావించారు. గత కొద్ది సంవత్సరాలుగా ప్రత్యేకంగా దీనిపైన నైపుణ్యత సాధించి అనేక సలహాలు యిస్తున్నారు. వారి సలహాలను, వారి అనుభవాన్ని, వారి రీసెర్చ్ విషయాలను ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుంది. 3000 టియంసి, 1480 టియంసి గురించి అడిగారు. గత 19 సంవత్సరాలుగా వున్న విషయాలను వారికి పంపిస్తాను. పులిచింతల, టెయిల్‌పాండ్, ఎల్లంపల్లి గురించి 65 టియంసి వాటర్ ఎవెలబుల్‌గా వుంది. అందులో 49.5 టియంసి యుటిలైజేషన్ కోసం ప్రతిపాదిస్తున్నాము. దీనిలో 6.5 టియంసి యన్‌టిపిసికి సప్లయ్ చేయడం జరుగుతుంది. అందువల్ల యస్ఆర్‌యస్‌పిలో డిస్ట్రిబ్యూటరీ 83, 86 ఏదయితే వుందో అక్కడ టెయిల్ ఎండ్ ఆయకట్ స్థిరీకరణ జరుగుతుంది కాబట్టి చాలా ఉపయోగకరంగా వుంటుంది. అట్లాగే గౌరవ శాసనసభ్యులు దయాకరరావు గారు స్టేజ్ టు గురించి త్వరలో పూర్తి చేయవలసిందిగా కోరారు. దానికి సమాధానం చెప్పాను. వారికి ఆందోళన కలిగించే పర్వతగిరి టెండర్స్ విషయం నా దృష్టికి తీసుకురాగానే అధికారులను ఆదేశించడం జరిగింది.

సా.5.00

రీ టెండర్లు పిలిచి త్వరలో పనులు పూర్తి చేయడానికి గతంలోనే ఆదేశించడం జరిగింది. ఆందోళన అవసరంలేదని వారికి హామీ ఇస్తున్నాను. అనేక సమస్యలపై సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగారు. తమ తమ ప్రాంతాల్లోని సమస్యలను సభ్యులు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈ రంగాన్ని ముందుకు తీసుకువెళుతుంది. నీటి పారుదల రంగానికి పెద్ద పీట వేస్తున్నాము. బడ్జెటు ప్రతిపాదనల సందర్భంగా ఈ మాటలు చెపుతున్నానని అనుకోకండి. ముఖ్యమంత్రి గారు ప్రతి జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు, నీటి పారుదల విషయంలో చేపడుతున్న చర్యల విషయంలో చెపుతూ వస్తున్నారు. గుండ్లకమ్మ వాగు ట్రైబల్ ఏరియా ఆరు వేల గ్రామాలకు 40 సంవత్సరాల నుండి కోరుతున్న ఈ ప్రాజెక్టుకి సాంకేతిక సాంక్షన్ ఇవ్వడమే కాకుండా పనులు ప్రారంభించారు. చలివాగు ప్రాజెక్టు గత 15 సంవత్సరాల నుండి స్టెబిలైజేషన్ గానీ, ఆధునికీకరణకు నోచుకోకుండా ఉంటే, మూడు వేల ఎకరాలకు ఉపయోగపడుతుందని వెంటనే ఆమోదం తెలిపారు. కృష్ణా జిల్లాలో పోలంపల్లి దగ్గర 110 సంవత్సరాల క్రింద ఆనకట్ట కట్టబడి ఉంటే, ఆయకట్టుకి నీరు రాకుండా ఉంటే, ఈ రోజు కొద్ది డబ్బులు మాత్రమే మంజూరు చేసే, 16వేల ఎకరాలకు అక్కరకు వచ్చే ఈ కార్యక్రమాలు ఈ సంవత్సరం చేపట్టడం జరుగుతోంది. ఒంగోలులో గుండ్లకమ్మ కు భూమి పూజ చేశారు. వెస్ట్ గోదావరిలో గోదావరి కెనాల్ నుండి ఏలురు పట్టణానికి కేవలం పది కోట్ల 20 లక్షల రూపాయలతో, దాదాపు 11 వేల ఎకరాలకు నీరు అందించడమే కాకుండా, నాలుగు లక్షల జనాభా కి మంచినీటి సౌకర్యాం కల్పించే విధంగా ప్రతిపాదనలు చేయడం,సాంక్షన్ చేయడమే కాకుండా కార్యక్రమాలు తీసుకొంటున్నాము. అదిలాబాద్ మత్తడి వాగు, చీక్‌మన్ చెక్‌డ్యామ్ కానీ, అలాగే 28వ తేదీన ఎల్లంపల్లి శంకుస్థాపన చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఈ ప్రభుత్వం డా. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో మధ్యతరహా నీటి వనరులకు, అలాగే శాశ్వతంగా కరువు పీడిత ప్రాంతాల నుండి దుర్భిక్షా న్ని తొలగించే కార్యక్రమాలు చేసుకొంటూ ముందుకు వెళుతున్నాము. ఈ బడ్జెటుని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్ :- అధ్యక్షా, సోదరి పడాల అరుణ గారు మైనర్ ఇరిగేషన్ గురించి చాలా తక్కువ ఫండ్స్ కేటాయించారని చెప్పారు. బ్రీచ్‌డ్ ట్యాం కులు, చిన్నతరహా ట్యాంకులు చాలా ఉన్నాయని చెప్పారు. తక్కువ సమయంలో, తక్కువ డబ్బుతో ఎక్కువ సాగునీరు చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఈ మైనర్ ఇరిగేషన్ ఉంది. డబ్బులకు కొదవలేదు. అగ్రికల్చర్, ఇరిగేషన్ విషయంలో, ఎక్కువగా నిధులు పెంచే అవకాశం ఉందని ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. గౌరవ సభ్యులు నా దృష్టికి తెచ్చిన అన్ని స్కీమ్స్‌ని టేకప్ చేస్తానని తెలియజేస్తున్నాను. నర్సింహయ్య గారు మంగల్‌పల్లి పెద్ద చెరువు గురించి, చెరువు మాదారం ఫీడర్ ఛానల్ గురించి, తెగిన చెరువుల మరమ్మత్తు పనులు చేయాలని చెప్పారు. మా ఇరిగేషన్ శాఖ ఇంజనీర్స్‌కి ఈ విషయాలు చెప్పడం జరిగింది. తెగిపోయిన చెరువుల మరమ్మత్తులు చేయాలని మేము అనుకొన్నాము. మీ దృష్టికి వచ్చిన

వాటిని మాకుచెపితే వాటన్నిటిని కూడా ఇంక్లూడ్ చేస్తాము. నెగ్లెక్ట్ చేయము. డా. నగేష్ మాట్లాడుతూ, మూసి ప్రాజెక్టు డీసిల్టింగ్ గురించి చెప్పారు. అది మేజర్ ఇరిగేషన్ మంత్రిగార్కి పంపిస్తాను. దాన్ని కూడా డెఫినెట్‌గా టేకప్ చేసే విధంగా చేస్తాము. గొలుసుకట్టు ఛానల్ కోసం, దీనిపై ఒక కెనాల్‌పై చెక్ డ్యామ్ కావాలని అడిగారు. ఎన్ని చెక్‌డ్యామ్స్ అవసరమైతే అన్ని చెక్ డ్యామ్స్ కట్టడానికి తప్పకుండా సర్వే చేయించి అన్ని చర్యలు ఈ సంవత్సరంలో తీసుకొంటామని తెలియజస్తున్నాను. పద్మగారు హల్దీ వాగు గురించి చెప్పారు. ఆ హల్దీ వాగుపై గతంలో తీసుకున్న ప్రాజెక్టు పని లేకుండా పోయింది. కాబట్టి దానిపైన నాలుగు చెక్‌డ్యామ్స్ నిర్మిస్తే అది అందరికి ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ నాలుగు చెక్‌డ్యామ్‌ల గురించి సర్వే చేయించి అవసరమైతే వాటన్నింటిని తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. రత్నాకరరావు, రామనారాయణరెడ్డి గారు కొన్ని రిటెన్‌గా వ్రాసి నాకు ఇచ్చారు. మోహనరావు పేట్ చెక్ డ్యామ్ గురించి రత్నాకరరావు గారు అడిగారు. సర్వే చేయించి డెఫినెట్‌గా టేకప్ చేస్తాము. రామనారాయణరెడ్డి గారు కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరించాలని చెప్పారు. నిన్ననే ఇంజనీర్స్‌తో మాట్లాడాను. తప్పకుండా తీసుకొంటాము. రాజారాం గారు మైనర్ ఇరిగేషన్‌కి తక్కువ బడ్జెట్ కేటాయించిట్లు చెప్పారు. ఏజన్సీ ప్రాంతంలో గతంలో ఉన్న దానికంటే, నాలుగింతలు ఎక్కువగా రూ.24 కోట్లు ప్రభుత్వం బడ్జెటులో ప్రతిపాదనలు చేసింది. ఈ రూ.24 కోట్లకు సరిపడే విధంగా ఈ ఏజన్సీ ప్రాంతంలో తీసుకొంటున్నాము. ఐ.టి.డి.ఏ. క్రింద రూ.84 కోట్ల రూపాయలు ఈ సంవత్సరానికి కేటాయింపులు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు నిన్న అనుకొన్న ప్రకారంగా సభని నడుపుకొందాము. మంత్రి గారు ఢిల్లీకి వెళ్లాలి. 5గంటలకు మంత్రి గార్ని పంపిద్దాము.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, In the recently held district meetings, the Hon'ble Chief Minister was kind enough to complete all the district projects in three years. All the district projects included Kalwakurti Lift Irrigation, Nettempad Lift Irrigation and Bhima Lift Irrigation. It is also agreed to create one Chief Engineer post for the entire district projects. And he also agreed that he will call tenders for the entire amounts of these projects. ఈనాడు కల్వకుర్తికి, నెట్టంపాడుకి కావాల్సిన పనులన్నింటికి కలిపి ఒకే టెండరుని పిలుస్తామని అన్నారు. సభలో రోశయ్య గారు ఉన్నారు. కాబట్టి వారు అనుమతిస్తే, ఒకే టెండరులో పిలవడానికి అభ్యంతరం లేదు. Chief Minister was very kind enough. He was actually very posititve. మా జిల్లాపై అధికమైన ప్రేమ చూపించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కల్వకుర్తికి సంబంధించిన టెండర్లను పీస్‌మీల్ గా పిలిచారు. ఎల్లూరు దగ్గర మొత్తం ఒకటే సారి పిలవండి. ఒక సి.ఇ. గార్ని అక్కడకు పంపి సూపర్‌వైజ్ చేస్తే బాగుంటుంది. భీమా ప్రాజెక్టుకి సంబంధించి అన్ని క్లియరెన్సులు ఉన్నాయి. నెట్టెంపాడు ప్రాజెక్టుకి కేవలం 65 కి.మీ.లు వేస్తే రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో 250 కి.మీ కృష్ణానది ప్రవహిస్తుంది. రైపేరియన్ రైట్స్ ఉన్నాయి. నర్శింహయ్య గారు మన మంతా ఆనాడు పాద యాత్రలు చేశాము. ఇక్కడ ఉన్న శాసనసభ్యులంతా శాశ్వతంగా కరువు కి గురౌతున్న జిల్లాని బలపరుస్తున్నారు. ఈ ప్రాజెక్టులన్ని ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తారా? లేదా? టెండర్‌లన్ని మొత్తం ఒకే అమౌంట్‌కి పిలుస్తారా ? లేదా? ఒక సి.ఇ. పోస్టుని మా జిల్లా కోసం క్రియేట్ చేయాలని కోరుతున్నాను.
సా. 5.10

డా. పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు జనార్ధన రెడ్డిగారు చేసిన సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటాము. త్వరలోనే వారిచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకుని పూర్తి చేయడానికి, ఏవిధంగా అవకాశం ఉంటే ఆ విధంగా కార్యక్రమాలను తప్పనిసరిగా చేస్తాము.

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XXXIII** (33) – **భారీ, మధ్య తరహా నీటిపారుదల**
**అభ్యర్థన నెం . XXXIV** (34) – చిన్న తరహా నీటిపారుదల
( ఆమోదించబడినవి)

CHAIRMAN: The question is:

"That the Government be granted a sum not exceeding Rs.5471,32,31,000/- under Demand No. XXXIII (33) - Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.561,64,16,000/- under Demand No.XXXIV (34) - Minor Irrigation."

(Pause)

The motion was adopted and the demands were granted.

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావు : రోడ్లు, భవనాలు, ఓడ రేవులు.

2004-05 సంవత్సరానికి డిమాండు నెం . XI - రోడ్లు, భవనాలు, ఓడరేవుల కింద రూ. 1471,16,85,000 /- లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసినదిగా సభ వారిని కోరుతున్నాను.

2004-05 బడ్జెటులోని ఈ డిమాండ్లలో, భవనాలు, సిబ్బంది ఛార్జీల కింద రూ. 95,79,94,000 /-లు , గృహ నిర్మాణం ( ప్రభుత్వ అధికారుల నివాస భవనాలు ) కోసం రూ. 10,50,17,000/- లు , సచివాలయ ఆర్థిక సర్వీసులకు రూ. 2,04,68,000/- లను , పౌర విమానయానం కోసం రూ. 10,65,000/- లను, ఓడ రేవుల కోసం రూ. 6,46,70,000/- లను, ప్రణాళికేతరాల కింద కేటాయించడం జరిగింది. ప్రణాళికేతరాల కింద రోడ్లు , వంతెనల కోసం రూ. 564,52,17,000/- లను కేటాయించడం జరిగింది.

ప్రణాళిక కింద రోడ్లు వంతెనల అసలు పనుల కోసం రూ. 410,18,22,000/- లను, ప్రణాళిక కింద ఓడరేవుల కోసం రూ. 51,50,00,000/- ల మొత్తాన్ని , భవనాలకోసం రూ. 37,40,35,000/- ల మొత్తా న్ని, గృహనిర్మాణం ( ప్రభుత్వ నివాస భవనాలు ) కోసం రూ. 9,42,00,000/- ల మొత్తాన్ని, శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కోసం, ఆంధ్ర ప్రదేశ్‌లోని ఇతర విమానాశ్రయాల అభివృద్ధికోసం రూ. 184,15,00,000/- ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

శ్రీమతి పి. అరుణ : అధ్యక్షా, రాష్ట్రంలోని పంచాయత్ రాజ్ రోడ్స్‌ను ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ టేకోవర్ చేసుకున్న తర్వాత ప్రతి జిల్లా నుంచి సుమారు 100 నుంచి 500 కి.మీ వరకు రోడ్సు వేయవలసిందిగా వారికి ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు కూడా ఆ రోడ్స్ చేయలేదు. అలాగే నాబార్డ్ ప్రపోజల్స్ ప్రకారం ఉన్న రోడ్స్‌ను కూడా చేయలేదు. ఇది చాలా ముఖ్యమైన విషయం . దూర ప్రాంతాల నుండి ప్రయాణం చేయడంలో ప్రయాణీకులు చాలా ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. రోడ్స్‌ను తొందరలో పూర్తి చేయడానికి అవకాశం ఉందా? మంత్రి గారు డిమాండ్సులో కూడా చెప్పారు. రూ. 400 కోట్లు ఆర్ అండ్ డిపార్టుమెంట్‌కు ముఖ్యమంత్రి గారు ఇచ్చారని వారు చెప్పారు. 200 , 300 కి. మీ. పొడవున రోడ్సు పూర్తి చేయవలసి ఉంది. వాటిని ఎప్పటిలోపు చేస్తారు? జిల్లాకు ఎన్ని కి. మీ అని ఇస్తారు? రోడ్సు సరిగా లేక పోవడం మూలంగా

స్కూల్ బస్‌లు కూడా వెళ్లలేని పరిస్థితులున్నాయి. వ్యాపారస్తులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే చాలా రోడ్స్ రిపేర్స్ చేయవలసిన పరిస్థితులలో ఉన్నాయి. రోడ్డుపైని గుంతల మూలంగా ట్రాఫిక్ చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. కాబట్టి మీ ద్వారా మంత్రి గారిని మా ప్రాంతంలోని ఈ రోడ్సును త్వరగా పూర్తి చేసి ఇబ్బందులను తొలగించవలసిందిగా కోరుతున్నాను.

నా నియోజక వర్గంలో NH 43 దేవరపల్లి రోడ్సుకు సంబంధించి లాస్ట్ టైం నాబార్డులో పెట్టడం జరిగింది. ప్రపోజల్స్ వెళ్లినప్పటికీ ఇంకా శాంక్షన్ రాలేదు. వాటికి సంబంధించి మేము అడిగితే మంత్రి వర్యులు గతంలో ఉన్న ప్రపోజల్స్‌ను క్యాన్సిల్ చేశాము. కొత్తవాటిని ఇస్తామన్నారు. కొత్త వాటిని ఎప్పుడు ఇస్తారు? కనీసం రోడ్లను రిపేర్స్ అయినా చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేనడిగేది డిమాండుతో సంబంధం లేని విషయం . నా స్పెషల్ సబ్మిషన్ అండీ. మేము ఢిల్లీ వెళ్ల వలసి ఉంది. నిన్న ఒంగోలులో దళితుడి ఆత్మ హత్య సంఘటనకు సంబంధించి నేను ఇక్కడ చెప్పడం జరిగింది. ఆ సంఘటన విషయమై ఈ రోజు ప్రభుత్వం నుంచి మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారని ఈ రోజు ఉదయం నుంచి నేను ఎదురు చూశాను. నేను అడిగిన విషయానికి సంబంధించి మంత్రి గారు క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం ఆ విషయమై స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగానే ఉంది. కానీ డిమాండ్సు జరగడం మూలంగా ఇవ్వడానికి వీలు కాలేదు. మంత్రి గారు రాలేదు. గవర్నమెంట్ ఈ విషయంలో చెప్పడానికి రెడీగానే ఉందని, స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.దేముడు(చింతపల్లి) : అధ్యక్షా, నా నియోజక వర్గానికి సంబంధించిన రోడ్స్ గురించి తెలియజేస్తున్నానండీ . అల్లూరి సీతారామరాజు గారు పోరాటం చేసిన నర్సీపట్నం , చింతపల్లి మీదుగా సీలేరు వరకు రోడ్డు వేశారు. అది చాలా చారిత్రాత్మకమైన రోడ్డు. 116 కి.మీ. రోడ్డు . కోట్లాది రూపాయలను ప్రపంచ బ్యాంకు, నాబార్డు నుంచి రోడ్ల కోసం తీసుకున్నప్పటికీ మా నియోజక వర్గంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదు. కనీసం రోడ్లను వెడల్పు కూడా చేయడం కూడా జరుగ లేదు. ఇది చారిత్రాత్మకమైన రోడ్డు. దీనిని వెడల్పు చేస్తారా? అలాగే అంతర్జాతీయ సమస్య కూడా ఉంది. సీలేరు , చిత్రకొండ మధ్య రహదారి . ఒరిస్సా రాష్ట్రం వారు వాళ్ల బిట్ వారు పూర్తి చేసుకున్నారు. మన ఆంధ్ర బిట్ రోడ్ పాడయిపోయింది. ఇంతవరకూ దానిని రిపేర్ చేయలేదు. దానిని తక్షణమే రిపేర్ చేయించవలసిందిగా కోరుతున్నాను. అలాగే పంచాయత్ రాజ్ రోడ్స్‌ను ఆర్ అండ్ బి వారికి ఇవ్వడం జరిగింది. ఒక్క రోడ్డును కూడా పూర్తి చేయలేదు. తారు రోడ్డుగా కూడా చేయలేదు. వర్షాల మూలంగా తారు రోడ్లు కూడా పాడై పోతున్నాయి. ఎప్పటి లోగా ఈ రోడ్లను రిపేర్ చేయిస్తారు? రిపేర్స్ నిమిత్తం అయినా మాకు ఎక్కువ గ్రాంటును మంజూరు చేస్తారా లేదా?

నా నియోజక వర్గం హెడ్‌క్వార్టర్‌లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఒకటే ఉంది. వేరే లాడ్జీలు ఏమీ లేవు. ఈ ఉన్న గెస్ట్ హౌస్ వంద సంవత్సరాల క్రితం నిర్మించబడినటువంటిది. ఇప్పుడా భవనం పాడయిపోయి, పడిపోయే స్థితిలో ఉంది. విదేశాల నుంచి వచ్చే వారు గాని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారు గానీ ఎవరు వచ్చినా ఉండేందుకు ఆ గెస్టు హౌస్ ఒక్కటే మా నియోజక వర్గానికి ఆధారం . అలాగే నర్సీపట్నం, పాడేరు గెస్ట్ హౌస్‌లు కూడా శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని కూడా తక్షణమే రిపేర్ చేయవలసి ఉంది. వీటన్నిటినీ తక్షణమే రిపేర్ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో మంత్రుల గురించి పెద్ద ఎత్తున నివాస భవనాలు కట్టడం జరిగింది. అలాంటి మంత్రుల నివాస భవనాల సముదాయంలో కాంపౌండ్ వాల్‌ను నిర్మించడంలో పెద్ద ఎత్తున్న కక్కుర్తి పడటం మూలంగా కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరగడం నిజమేనా? గోడ మొత్తం కూలి పోయిన విషయం వాస్తవమేనా? అయితే ఈ విషయమై తమరు ఏమి చర్య తీసుకున్నారో తెలుపవలసిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను. గత ప్రభుత్వం హయాంలో సైన్ బోర్డుల కొనుగోలు విషయంలో కూడా కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింది. వనపర్తిలో ఆర్ అండ్ బి డివిజన్‌లో పని చేస్తున్న ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈ సైన్ బోర్డుల కొనుగోలులో కోట్లాది రూపాయల దుర్వినియోగం కుంభకోణంలో ఉండటంతో అతనిని సస్పెండ్ చేయడం జరిగింది.

సా.5.20

ఆ మాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది అధికారులు సస్పెండ్ కాబడ్డారు. అప్పటి అధికార పార్టీ ఒత్తిడివల్లనే అధికారులు బలైపోయినారు. ఆ విషయం నిజమేనా మంత్రిగారిని తెల్పవలసిందిగా కోరుతున్నాను. తారు ట్రాన్సుపోర్టు విషయంలో ఆర్ అండ్ బి విజయవాడ డివిజన్‌లో 20 మంది సస్పెండ్‌కావడం జరిగింది. ఈ విషయంలో ఎసిబి దర్యాప్తు అంతా జరిగింది. దాదాపు 40 లక్షల రూపాయల కుంభకోణం ఇది 26-11-1999 నాడు జరిగిన విషయం వాస్తవమేనా చెప్పవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వం 19-4-99లో ఆర్ అండ్ బి డిపార్టుమెంటు రిఆర్గనైజేషన్ చేస్తూ సర్కిల్ ఆఫీసులు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మహబూబ్‌నగర్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలిపి ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని జిఓ కూడా ఇవ్వడం జరిగింది. ఈ నాటికి కూడా సర్కిల్ ఆఫీస్ మహబూబునగర్‌కు రాలేదు. వెనుకబడిన జిల్లా దాదాపుగా ఈ జిల్లాలో 3,317 కిలో మీటర్ల రోడ్డు ఆర్ అండ్ బి పరిధిలో వున్నది. అలాంటి జిల్లాకు సర్కిల్ ఆఫీస్ రావలసిన అవసరం వున్నది. గత ప్రభుత్వ తప్పిదనాన్ని సరిచేసి సర్కిల్ ఆఫీస్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో స్టేట్ హైవే రోడ్డును నేషనల్ హై వే రోడ్డుగా మారుస్తూ దాదాపుగా 1992లోనే ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఏ ఒక్కటికి కూడా ఈ నాటికి అనుమతి పొంది రాలేదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా బళ్లారి నుంచి విజయనగరం వరకు వయా ఆదోని, రాయచోటి, మక్తల్, మహబూబ్‌నగర్, కల్వకుర్తి , దేవరకొండ, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాచలం ద్వారా వేళ్లే ఈ రోడ్డుకు ప్రతిపాదన పంపడం జరిగింది. హైద్రాబాదు నుంచి నంద్యాల వయా ఆమన్‌గల్, కల్వకుర్తి, దిండి, మన్ననూర్, శ్రీశైలం, డోర్నాల, ఆత్మకూరు ద్వారా రోడ్డు 1998లో ప్రతిపాదన పంపడం జరిగింది. అది కూడా నేషనల్ హై వే 9, చింతూరు నుంచి కోదాడ వరకు వయా తాండూరు, కొడంగల్, కొస్గి, మహబూబ్‌నగర్, భూత్పూర్, బిజనేపల్లి, నాగర్‌కర్నూలు, అచ్చంపేట, దిండి, దేవరకొండ, మిర్యాలగూడ, ద్వారా వెళ్లేటటు వంటి రోడ్డు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ ప్రతిపాదనలు మాత్రం రావడం లేదు. మిగతా అన్ని రోడ్ల ప్రతిపాదనలు మాత్రం మంజూరు అయి వస్తున్నాయి. వెనుకబడిన ప్రాంతంపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ రోడ్లకు అనుమతి ఇప్పించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, షామీర్‌పేట వద్ద వంతెన నిర్మాణం చేయడం జరిగింది. టోల్‌గేట్ వసూలు ఆ బ్రిడ్జి నిర్మాణం కంటే అధిక మొత్తంలో వసూలు చేయడం జరిగింది. టోల్‌గేట్‌ను ఎత్తి వేయడానికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రం మొత్తంలోటోల్‌గేట్ వల్ల ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం కేవలం 14 కోట్ల రూపాయలు మాత్రమే. టోల్‌గేట్‌ను ఎత్తివేయడానికి త్వరలోనే ఒక విధాన నిర్ణయం తీసుకోబోతున్నామని చెప్పి ఇదే సభలో చెప్పడం జరిగింది. గౌరవ మంత్రిగారు ఎప్పటి నుంచి టోల్‌గేట్‌ను ఎత్తివేయబోతున్నారు. హైద్రాబాదు నుంచి కరీంనగర్ జిల్లా కేంద్రమైన మంచిర్యాల సమీపంలో ఎన్‌హెచ్ 7 కలుస్తుంది రాజీవ్ రహదారి, ఏషియన్ డెవలప్‌మెంటు బ్యాంకు నుంచి 70 కోట్ల రూపాయల ఆర్థిక సహాయంతో దాదాపు దశాబ్దం కాలం క్రితం ఆ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు 10 సంవత్సరాల నుంచి ఆ రోడ్డుపైన ఎటువంటి మరమత్తులు చేయకపోవడం వల్లనే ఆ రోడ్డు పూర్తిగా నాణ్యత లోపించింది. గౌరవ మంత్రిగారు రాజీవ్ రహదారి కరీంమ్‌నగర్ జిల్లా కేంద్రంతో కలుపుతూ కేవలం అది ఒకటే రోడ్డు కాబట్టి దాని నాణ్యత

మెరుగుపడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడానికి తగు నిధులు కేటాయించడం, ఎన్‌హెచ్ 7 లింక్ కాబట్టి దయచేసి నేషనల్ హై వే రోడ్డుగా మార్చగల్గినట్లయితే బాగుంటుందనే భావన అని మీ ద్వారా మనవిచేస్తున్నా ను. కడప జిల్లాలో కమాలాపురం నియోజకవర్గంలో టోల్‌గేట్ 77 లక్షల రూపాయలకు నడుస్తావుంటే అది 10 శాతానికి పెంచి పాత కాంట్రాక్టరుకు నామినేషన్ పైన అనుమతి ఇవ్వడం జరిగింది. ఏ విధమైన టెండర్సు నిర్వహించకుండా టోల్‌గేట్ నిర్వహణ ఇవ్వడం అవినీతికి కల్పించినట్లు అవుతుంది దయచేసి మీరు టోల్‌గేట్ ఎత్తి వేయడానికి తగుచర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాజీవ్ రహదారి నాణ్యత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు నిధులు కేటాయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులైన మా మిత్రులు చిన్నారెడ్డిగారితో నేను విబేధిస్తువుంటాను. దీంట్లో నేను ఒక దానికి మాత్రం వారితో ఏకీభవిస్తున్నాను. ఈ రోజు పేపర్లో ఒక ఐటమ్ వచ్చింది. గోడ కూల్చారా, మేడ కట్టండి. అదే సంస్థకు ముఖ్యమంత్రిగారి నివాస నిర్మాణ పనులు. నిబంధనలకు నీళ్లు, ఒక సంస్థ కొన్ని ఏళ్ల క్రితం మంత్రుల క్వార్టర్ల చుట్టూ ప్రహరీగోడ నిర్మించింది. కట్టిన పది నెలలకే వర్షానికి గోడ కొంత భాగం కూలిపోయింది, చిన్నారెడ్డిగారుచెప్పిన విధంగా. ఆ పనులలలో నాణ్యత లేదు. గోడ నిర్మాణంలో ప్రమాణలకు తిలోదకాలు ఇచ్చినట్లు అధికారులు తేల్చారు. ఇప్పుడు అదే సంస్థ భారీ భవన నిర్మాణం చేపట్టింది. అది సామాన్య నిర్మాణంకాదు , సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు నివాసం ఉండబోయే భవనం . ఈ కాంట్రాక్టు కూడా ముందు వెనుక ఎన్నో మతలబులు, ఇంతకి ఆ సంస్థకి ఈ కాంట్రాక్టు ఎలా దక్కింది? ఏమిటి అసలు కథ తెలియాలని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి(నిర్మల్):అధ్యక్షా, ముఖ్యంగా నేషనల్ హైవే 7 అదిలాబాదు నుంచి అనంతపూర్ రోడ్డు వున్నది. బోయినపల్లి , మేడ్చేల్ వరకు 10 కిలోమీటర్ల రోడ్డు దాదాపు మూడు సంవత్సరాల నుంచి చూస్తూ వుంటే ఒక పద్మవ్యూహంలాగా వుంటుంది. ఏ రోడ్డులో ఎక్కడ మల్పు వున్నదో ఎక్కడ తిరగాలో మాకు అర్ధ కాదు. హైద్రాబాదు ప్రక్కనే వుంది కాబట్టి మీరు ప్రత్యేకంగా అధికారులను తీసుకువెళ్లి చూడండి ఆర్ అండ్ బి కంట్రోల్ ఉన్నది. ఇప్పుడు నేషనల్ హైవే అథారిటి వాళ్లు టేక్‌ఓవర్ చేస్తున్నారు.కొత్త టెక్నాలజి పెరిగి, ఇంజనీర్సు, కొత్త మార్పులు, రూపురేఖలు మారుతున్నా ఈ 10 కిలోమీటర్ల రోడ్డు 3 సంవత్సరాల నుంచి మార్పు కాలేదు. మా అదిలాబాదు జిల్లాలో సౌత్ ఇండియన్సును నార్త్ ఇండియన్సు కల్పే గోదావరి నదిపై 75 సంవత్సరాల క్రితం నిజాం కాలంలో నిర్మించిన బ్రిడ్జి కూలిపోయే ప్రమాదంలో ఉన్నట్లు , ఇప్పటికే ఇంజనీర్సు చూడడం జరిగింది. బ్రిడ్జి పడిపోతే మాత్రం రహదారి క్లోజ్ అయిపోతుంది. దీని విషయంలో ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. లక్సెట్‌పేటకు స్టేట్ హైవేను నేషనల్ హైవేగా మార్చడానికి గత 5 సంవత్సరాల క్రితం ప్రతిపాదనలు పంపడం జరిగింది వయా నిర్మల్ కుండా పోవాలి దాని గురించి నేషనల్ హైవేగా మార్పుచేయాలనిచెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

సా.5.30

శ్రీమతి పి. రాజేశ్వరీదేవి(నాగారము): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు. మాది ఈస్ట్ గోదావరి జిల్లా నగరం నియోజకవర్గం. మాది అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గం. ఇప్పటివరకు మాకు మట్టి రోడ్లు ఉన్నాయి తప్ప తారు రోడ్లు లేవు. ఎంతోమంది మహిళలు డెలివరి టైమ్‌లో ఇబ్బందులుపడుతున్నారు. మావన్నీ లంక గ్రామాలు, మారుమూల గ్రామాలు. దయ ఉంచి మంత్రివర్యులు మా నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో నదీ కోత ఎక్కువగా ఉంటుంది. కోట్లాది రూపాయల విలువైన భూములు నదీ కోతలో పోతున్నాయి. వాటికి రివిట్‌మెంట్ కట్టించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పాసర్లపూడి–బాడిగపూడి బ్రిడ్జ్‌ను చిరకాలంగా మా నియోజకవర్గ ప్రజలు వాంఛిస్తున్నారు. ఆల్‌రెడి దానికి రూ.50 కోట్లతో

ప్రతిపాదన పంపటం కూడా జరిగింది. ఇప్పటివరకు దానిని పట్టించుకోలేదు. మా కోనసీమనుండి ఓ.ఎన్.జి.సి. వారు కోట్లాది రూపాయలు తీసుకువెళుతున్నారు. వారిద్వారాగాని, ప్రభుత్వం ద్వారాగాని అతి త్వరలో మా కొరకు ఆ బ్రిడ్జ్ నిర్మించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్): అధ్యక్షా, ఇది మా కమలాపూర్ నియోజకవర్గానికి సంబంధించినది. హుజూరాబాద్ నుండి పరకాలకు వెళ్లే రోడ్డు ఒకటి ఉన్నది. భూపాలపల్లి నుండి వచ్చే బొగ్గు అంతా ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో డంప్ చేయటానికి అక్కడ ఒక డంపింగ్ యార్డ్ ఏర్పాటుచేస్తున్నారు. అది సింగిల్ రోడ్డు. 10 టన్నుల లారీపోతే పగిలిపోతుంది. రోజుకు 50 టన్నుల లారీలద్వారా బొగ్గును రవాణా చేయించటానికి ప్రయత్నం చేస్తున్నారు. 6 నెలల్లో కంప్లీట్ అవుతుంది. బొగ్గు గనుల డిపార్ట్‌మెంట్‌వారు డబ్బు ప్రొవైడ్ చేస్తామని అంటున్నారు. దానిని స్వీకరించి మా రోడ్డును డబుల్ రోడ్డుగా చేయాలి. జమ్మిగుంటలో ఫ్లైఓవర్ బ్రిడ్జ్ గతంలో శాంక్షన్ అయినది. మన డిపార్ట్‌మెంట్‌నుండి డబ్బు శాంక్షన్ చేయకపోవటంవల్ల అది అట్లాగే ఆగిపోయింది. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా ఈ బ్రిడ్జ్‌ను శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం): అధ్యక్షా, ధర్మపురి అనే పిలిగ్రిమ్ సెంట ర్ ఉన్నది. అక్కడ గెస్ట్‌హౌస్ లేకపోతే రూ.20 లక్షలతో గెస్ట్‌హౌస్ శాంక్షన్ ఇచ్చారు. అందులో రూ.10 లక్షలు మాత్రమే ఇచ్చారు. మిగిలిన రూ.10 లక్షలు శాంక్షన్ చేయలేదు కాబట్టి పనులు అక్కడే ఆగిపోయాయి. ఇదికాకుండా నిజామాబాద్-జగ్దల్‌పూర్ నేషనల్ హైవే శాంక్షన్ అయినది. అది మా కోర్రుట్ల మున్సిపాలిటి మధ్యనుండి పోతుంది. 100 ఫీట్స్ వెడల్పుతో రోడ్డు వేయటం జరిగింది. రూ.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ శాంక్షన్ చేశారు. దానికి పర్మిషన్ ఇవ్వటంలేదు. దయచేసి పర్మిషన్ ఇవ్వాలి. అట్లాగే రోడ్లకు సంబంధించినంతవరకు మా ప్రాంతంలో కల్లూరు రోడ్డు రూ.48 లక్షలతో శాంక్షన్ అయినది. టెండర్స్ పిలిచారు. ఆరు నెలలు అయినది. పనులు స్టార్ట్ కాలేదు. పైప్స్ తీసుకువచ్చి అక్కడ వేశారు. అవి అక్కడే ఉన్నాయి. దయచేసి తొందరగా స్టార్ట్ చేయించాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.పి. భంజ్‌దేవ్: ఇది నా నియోజకవర్గానికి సంబంధించిన అతి ముఖ్యమైన సమస్య. సాలూరు పట్టణం రాయ్‌పూర్-విశాఖపట్నం ఎన్.హెచ్-43 నడిబొడ్డులో ఉంది. ఈ రోడ్డునుండి ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌లకు చెందిన వందల, వేల వాహనాలన్నీ ఈ రోడ్డుగుండా ప్రయాణంచేస్తాయి. దీనివల్ల సాలూరు పట్టణంలో రద్దీ ఎక్కువగా ఉండి ఎప్పటికప్పుడు యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ఇది దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వ హయాంలో సాలూరు బైపాస్ రోడ్డు కోసం అనేక అప్లికేషన్స్ పెట్టటం జరిగింది. ప్రభుత్వం సర్వేచేసి రూ.20 కోట్ల అంచనా విలువతో ఒక ప్రతిపాదన కూడా తయారుచేయటం జరిగింది. ఆ ప్రతిపాదన ప్రభుత్వం వద్దనే ఉన్నది. ఆ బైపాస్ రోడ్డు వీలైనంత తొందరగా మంజూరుచేయించాలని తమరిద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను. ఎప్పటిలోగా దీన్ని పూర్తిచేస్తారు? రామభద్రాపూర్‌నుండి పార్వతీపురం మీదుగా నాయగల్ పోయే ఆర్ అండ్ బి రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉన్నది. గిరిజన గ్రామాలైన నాగూరు, సాలూరునుండి పాచిపెంట మండలంవైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. ఈ రోడ్లను వీలైనంత తొందరగా కనీసం రిపెయిర్ అయినా చేయించి బస్సులు నడిచే విధంగా తయారుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, మా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో కొన్ని ఇంపార్టెంట్ బ్రిడ్జెస్ ఉన్నాయి. మిర్యాలగూడ-కోదాడ వెళ్లే రోడ్డులో మూసిపైన ఎప్పుడో 100 సంవత్సరాలకు పూర్వం బ్రిడ్జ్ కట్టారు. ఆ బ్రిడ్జ్ చాలా narrowగా ఉన్నది. అక్కడి క్రొత్త బ్రిడ్జ్ కట్టవలసిన అవసరం ఉన్నది. రోజూ ఆ బ్రిడ్జ్‌పై చాలా ట్రాఫిక్ వెళుతూంటుంది. అక్కడ క్రొత్త బ్రిడ్జ్ అవసరమని ఇప్పటికే అధికారులు రెండు, మూడుసార్లు ప్రతిపాదనలు పంపించారు. దాని విషయంలో గవర్నమెంట్ ఎటువంటి శ్రద్ధ చూపటంలేదు. దయచేసి మిర్యాలగూడ-కోదాడ వెళ్లే రోడ్డులో మూసిపైన క్రొత్త బ్రిడ్జ్ నిర్మించటానికి చర్యలు తీసుకోవాలి.

మిర్యాలగూడ–నాగార్జునసాగర్ రోడ్డులో తుంగపాడుబంధం ఉన్నది. అక్కడి బ్రిడ్జ్ పూర్తిగా దెబ్బతిని ఉంది. ప్రతిరోజు వెహికిల్స్ రాకపోకలు ఆగిపోతున్నాయి. ఈ రెండు బ్రిడ్జెస్‌ను తప్పకుండా టేకప్ చేయాలి. పంచాయితీరాజ్‌నుండి కొన్ని రోడ్లు పేపరు మీద బదిలీచేసుకున్నారు. కాని వాటికి రిపెయిర్స్ చేయటంలేదు, వైడెనింగ్ చేయటంలేదు. నేరేడుచర్ల–జానపాడు రోడ్డు, ఈతలవారిగూడెం–కొక్కిరాయి రోడ్డువంటి ఇంపార్టెంట్ రోడ్లు ఉన్నాయి. వాటన్నింటినీ తీసుకుని మరమ్మత్తులు చేయాలి. వాటిని వైడెన్ చేయాలి. దయచేసి మంత్రిగారు ప్రత్యేకంగా నోట్ చేసుకుని అవి మంజూరుచేయించి, పూర్తిచేయించాలని కోరుతున్నాను.

శ్రీ జె. రామ్మోహనరావు: అధ్యక్షా, సమాధానం అయిపోయిన తరువాత ఇంకా అడుగుతున్న సభ్యులకు అవకాశం ఇవ్వండి. అప్పుడు సంపూర్ణమైన సమాధానం రావటానికి అవకాశం ఉంటుంది. గౌరవసభ్యులకు నా రిక్వెస్ట్ ఏమంటే ఎన్ని ప్రశ్నలు అడిగినా సమాధానం చెప్పటానికి వీలుగా మెటీరియల్ పెట్టుకుని కూర్చున్నాము. నెమ్మదిగా అన్ని సమాధానాలు చెబుతాము.
సా.5.40

అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది నిన్న, ఈ రోజు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. దాదాపు 20 మంది సభ్యులు మాట్లాడారు. వారిలో ఆనం రామ్ నారాయణ రెడ్డి గారు, వెంకటరెడ్డి గారు, దివాకర్ రావుగారు, రంగారెడ్డి గారు, జూపల్లి కృష్ణా రావు గారు, సుబ్బారాయుడు గారు, మిత్రులు కేశవ్ గారు, కిషన్‌రెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు, కొమిరెడ్డి రాములు గారు, రవీందర్ గారు, ఉదయభాను గారు, అచ్చన్నాయుడు గారు, అలాగే ఈ రోజు మాట్లాడిన వారిలో పడాల అరుణ గారు, కిషన్ రెడ్డి గారు, దేముడు గారు, చిన్నారెడ్డి గారు, నాగం జనార్ధన్ రెడ్డి గారు, జీవన్ రెడ్డి గారు, పాము రాజేశ్వరి గారు, ఇంద్ర కరణ్ రెడ్డి గారు, రత్నాకర్ రావు గారు, భంజ్ దేవ్ గారు, రాజేందర్ గారు వున్నారు. అలాగే పడాల అరుణ గారు మరియు కిషన్ రెడ్డి గారురిటన్ రెప్రజెషంటేషన్స్ కూడా ఇచ్చారు.కాబట్టి ఆ విషయాలన్నిటిపైనా దయచేసి నన్ను కూలంకషంగా చెప్పనివ్వండి. ప్రధానంగా అందరూ అడిగిందేమిటంటే టేకోవర్ రోడ్స్ ఏవైతే వున్నాయో అవన్నీ చాలా అధ్వాన్న పరిస్థితుల్లో వున్నాయన్నారు. చాలా పెద్ద ఆశయంతో గత ప్రభుత్వం వీటిని డెవలప్ చేయాలని దాదాపు 20 వేల కిలో మీటర్ల రోడ్డును ఆర్ అండ్ బి కి దఖలు పరచడం జరిగింది. అయితే వారి కాలంలో ఆరు వేల కిలోమీటర్ల రోడ్డును మాత్రమే పూర్తి చేయడం జరిగింది. మిగిలిన రోడ్లను పూర్తి చేయవలసిన బాధ్యత ఇప్పుడు మా మీద పడింది. మేము వచ్చి రెండు నెలలు కూడా కాలేదు. మాకు కొంత సమయం ఇవ్వండి. ప్రతి ఒకరు రోడ్లుఎంతో అధ్వాన్నకర పరిస్థితులో వున్నాయని అంటున్నారు. దానికి కారణమెవరో చెప్పండి? గతంలో మీ ప్రభుత్వం వున్నప్పుడు కనపడలేదా ఈ పరిస్థితి? అప్పుడు మీ ప్రభుత్వంలో వున్నప్పుడు వాటిని బాగు చేయించుకోవడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదు? మేము వచ్చి రెండు నెలలు కూడా కాకముందే అన్నీ ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి. మాకు కొంత టైమ్ ఇవ్వండి. ఇక సుబ్బరాయుడు గారైతే ఏమిటీ మీ శాఖకు చాలా తక్కువ నిధులు కేటాయించారు, రాజశేఖర రెడ్డి గారిని మరిన్ని నిధులు అడక్కపోయారా, ఒకవేళ అడిగితే వారు ఇవ్వలేనన్నారా అనే ధోరణిలో మాట్లాడారు. ప్రణాళికా పరమైన కేటాయింపుల విషయంలో మీ లాగా కేవలం కాగితాల మీద ఎక్కువగా చూపించి వాటినిఏమాత్రం ఖర్చు పెట్టకుండా వుండే పరిస్థితిని మేము అవలంచబించము. మనకున్న యంత్రాంగం అమలు పరచేందుకు వీలుగా అవసరమైన అన్ని ముఖ్యమైన పనులు చేపట్టి వాటిని ఖచ్చితంగా పూర్తి చేసే విధంగా మేము నిధులు కేటాయించుకోవడం జరిగింది. ఆర్థిక శాఖామాత్యులు పెద్దలు రోశయ్య గారు బడ్జెట్ కేటాయింపుల గురించి సంప్రదించడానికి మాతో, మా శాఖ అధికారులతో ఒక సమావేశం నిర్వహించారు. అందులో మన రా ష్ట్రంలో పెద్దయెత్తున రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి, అందువల్ల మన రాష్ట్రంలో ఇరిగేషన్‌కు, వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది కాబట్టి ఆ దిశలోకేటాయింపులు చేయవలసి వుంటుందని, అందువల్ల ఇతర డిపార్ట్‌మెంట్లు కొంత త్యాగానికి సిద్ధం కావలసి వుంటుందని చెప్పడం జరిగింది.అందువల్ల అవి ప్రాధాన్యతా అంశాలుగా భావించడం జరిగింది. ఆర్ అండ్ బి శాఖకు కేంద్రం నుండి కాని, నబార్డు నుండి కాని ఇతరత్రా కాని అనేక నిధులు గ్రాడ్యువల్‌గాతీసుకురావడానికిఎన్నోరకాల అవకాశాలుంటాయి.

ఎలాగూ ఎస్. ఆర్. ప్రోగ్రామ్ కింద రెగ్యులర్ కార్యక్రమాలు టేకప్ చేయవచ్చు. పైగా ఇటీవల నబార్డు మూడు వందల కోట్ల రూపాయలు శాంక్షన్ చేసింది. గత ప్రభుత్వం రోడ్ల విషయంలో చేసిన నాసిరకం పనుల వల్ల అప్పుడు నబార్డు వారు శాంక్షన్ చేసిన మొత్తాన్ని కేన్సిల్ చేయడం జరిగింది. మళ్లీ ఈ ముఖ్యమంత్రి గారు ఇన్ఫ్లుయన్స్ చేసి ఎలాగో మూడు వందల కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించడం జరిగింది.

కాబట్టి నిధుల విషయంలో ఏదో మార్గాన తెచ్చుకోగలం. కాబట్టి మీరేదో మా డిపార్ట్ మెంటుకు ఎక్కువ నిధులు కేటాయించలేదని కాని, నిధులు లేవని కానిబెంగపెట్టేసుకొని నా మీద జాలి పడవలసిన అవసరం లేదు. గతంలో మీరు ఖర్చు పెట్టిన దానికన్నా ఎక్కువగా మేము ఖర్చు చేసి ఎక్కువ పనులు చేపట్టడం కచ్చితంగా జరుగుతుంది. ప్రధానంగాపడాల అరుణ గారు, కిషన్ రెడ్డి గారు రిటన్‌గా రెప్రజెంటేషన్స్ కూడా ఇచ్చారు. వారిచ్చిన రెప్రజెంటేషన్స్‌లో రోడ్స్ అన్నీ అధ్వాన్నంగా వున్నాయి. వాటి మీద బస్సులు, లారీలు తిరిగే పరిస్థితి లేదు. వాటిని వెంటనే రిపేర్ చేయించకపోతే ఆ రోడ్ల మీద నడిచే పరిస్థితి లేదు అంటూ రాసుకొచ్చారు. మీరు ప్రధానంగా సూచనలు చేస్తే బాగుంటుంది కాని ఏకంగా క్రిటిసైజ్ చేస్తూ రాయడం కాని మాట్లాడడం కానిఎంతవరకు ధర్మం? ఎందుకంటే మొన్నటి వరకూ మీరేగా ప్రభుత్వంలో వుంది. అప్పుడు కనిపించని అధ్వాన్న పరిస్థితులు ఈ రెండు నెలలకే కనిపించాయా? మీ ప్రభుత్వం వున్నప్పుడు వాటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఎందుకు బాగు చేయించుకోలేదని నేను అడుగుతున్నాను. మేము వచ్చి కేవలం రెండు, రెండున్నర నెలలు కూడా కాలేదు.మాకు కొంత సమయం ఇవ్వండి. ఇక దేవుడు గారు చెప్పిన విషయాన్ని రెక్టిఫై చయించడానికి చర్యలు తీసుకుంటాము. ఇక చిన్నా రెడ్డి గారు వారి రాజకీయ ప్రత్యర్థి నాగం జనార్ధన రెడ్డి గారు ఇద్దరూ ఒకే విషయం గురించి చెప్పారు. మినిస్టర్ క్వార్టర్స్ గోడ కూల్చివేతకు కారణమైన కాంట్రాక్టర్‌కే మళ్లీ ముఖ్యమంత్రి గారి బంగళా నిర్మాణం కాంట్రాక్ట్‌ను అప్పగించారన్నారు.ఆ గోడ కూల్చివేతకు కారణమైన కాంట్రాక్టర్‌కుఅప్పుడు పని అప్పగించింది ఎవరండీ? మీ హయాములో ఆగోడ కూల్చివేత జరిగితే మరి ఆ కాంట్రాక్టర్‌పై విచారణజరిపి అతన్ని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా వుంచింది ఎవరండీ? మరి అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు? అతన్ని బ్లాక్ లిస్టులో వుంచకుండా వున్నందుకు అతను తిరిగి మేము బహిరంగంగానిర్వహించిన టెండర్స్ ద్వారా ఆ కాంట్రాక్ట్ పొందాడు. మరి మీ టైమ్‌లోనే అతన్ని విచారణ చేసి యాక్షన్ తీసుకోవడమో, బ్లాక్ లిస్టులో పెట్టడమో చేయవచ్చు కదా?ఈ విషయం అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు? ఇప్పుడు ఎవరో ఏదో రాసిచ్చారని చెబుతున్నారు. మేము మా ముఖ్యమంత్రి గారికిఒక బంగళా నిర్మించాలనే వుద్దేశంతో ప్లాన్ చేసి ఎస్టిమేషన్ వేసిఆయన ఆమోదానికి పంపితే, అది వద్దు ఇద వద్దు ఆడంబరాలేమీ లేకుండా సింపుల్‌గా వుండాలని చాలా వరకు కోతలు పెట్టి అప్రూవ్ చేశారు. కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టే విషయంలో టెక్నికల్‌గా సరియైన గైడెన్స్ అధికారుల నుండి తీసుకోలేదని మీ నిర్వాకం సంబంధిత ఫైలులో తేటతెల్లం చేస్తుంది. మీరు చేయకపోయినా ఇలాంటి అవకతవకలపై రేపు విచారణ జరిపించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇక ఆ భవనం కాంట్రాక్ట్‌ను బహిరంగ టెండర్స్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఇందులో అక్రమాలున్నాయని మీ వద్ద తగిన ఆధారాలుంటే చెప్పండి.

డా. ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, నేను 16 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికౌతూ వస్తున్నాను. ఎవరో, ఏదో రాసిస్తే దాన్ని చదవడానికి నాకు అంత ఓపిక లేదు, తీరిక అంతకన్నా లేదు. అధ్యక్షా, ఇవన్నీ పేపర్లలో వచ్చాయి.గతంలో ఆనంద నిలయంను ముఖ్యమంత్రులుగా వున్న వారు తమ నివాసంగా వాడుకోవడం కోసం కట్టించడం జరిగింది. ఆ తరువాత కారణాలేమైతే నేమి, అలా జరగడం లేదు. అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రి గారి బంగళా కోసం ఇద్దరు మినిస్టర్ల క్వార్టర్స్‌ను కూల్చివేయడం జరిగింది. ఆకూల్చివేతకు కారణమైన కాంట్రాక్టర్‌కే మళ్లీ ముఖ్యమంత్రి బంగళా నిర్మాణ కాంట్రాక్ట్‌ను ఇచ్చారు. మేము అంతా ట్రాన్స్పరెంట్‌గాబహిరంగ టెండర్స్ ద్వారా ఇచ్చామంటున్నారు. అసలు పది లక్షల రూపాయల విలువైన కాంట్రాక్టుకు సంబంధించిన టెండర్లను బహిరంగ టెండర్ల ద్వారా పిలవాలి, ఆ టెండర్‌ప్రకటన వివరాలు కనీసం రెండు పత్రికలలో, ఒకటి తెలుగు, ఒకటి ఇంగ్లీషు దినపత్రికలలో ఇవ్వాలి. మీరు నిర్వహించిన టెండర్లలో ఇద్దరు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అందులో ఒకరు

27 పర్సెంట్ ఎక్సెస్, ఇంకొకరు 29 పర్సెంట్ ఎక్సెస్ కోట్ చేస్తే మీరు వారితో నెగోషియేట్ చేసి టెన్ పర్సెంట్ ఎక్సెస్‌కు మాత్రమే కాంట్రాక్ట్ ఇచ్చారు. ఈ విషయంలో బహిరంగ టెండర్స్ పిలిచామని చెప్పడం ఎంతవరకు వాస్తవంఅధ్యక్షా?ఈ ప్రభుత్వం వచ్చాక టెండర్ల విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. E.Tenders విషయంలో కూడా చాలా గోల్‌మాల్ జరుగుతున్నది. ఈవెన్ పి.ఎమ్.జి.ఎస్.వై. విషయంలో కూడా అనేక అక్రమాలు జరుగుతున్నాయి.(మైక్ కట్ అయ్యింది.)

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావుః మీ ప్రభుత్వంలో కాంట్రాక్టులన్నీ ఎల్ అండ్ టీకి, లేకపోతే నాగార్జునా కన్‌స్ట్రక్షన్స్‌కు మాత్రమే ఇచ్చేవారు. తరువాత ఏదో బెడిసికొట్టినట్లుంది అందుకే వారికి ఇవ్వడం మానేశారు.

డా.ఎన్. జనార్థన రెడ్డిః అధ్యక్షా, నేను ఇంకా కంప్లీట్ చేయలేదు. నాకు మైక్ ఇవ్వండి........ అధ్యక్షా, దయచేసి నన్ను కంప్లీట్ చేయనివ్వండి. (మైక్ ఇవ్వబడిన తరువాత.....) అధ్యక్షా, ఒకవేళ మీరు బహిరంగ టెండర్స్ పిలిచివుంటే ఏయే కంపెనీల వారు అందులో పాల్గొన్నారో చెప్పమనండి. ఈ ప్రభుత్వంలో టెండర్స్ విషయంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. పంచాయతి రాజ్ మినిస్టర్ గారు కూడా వున్నారు. పంచాయతిరాజ్‌కు సంబంధించన టెండర్ల విషయంలో కూడా ఎంతో గోల్‌మాల్ జరుగుతున్నది. అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు పని చేశారు. నీలం సంజీవరెడ్డి గారు, కాసు బ్రహ్మానంద రెడ్డి గారు, జలగం వెంగళ రావు గారు, అంజయ్య గారు, కోట్ల విజయభాస్కర రెడ్డి గారు, భవనం వెంకట్రామ్ గారు, ఎన్.టి. రామారా వు గారు ఇంతమంది ముఖ్యమంత్రులు పని చేశారు. అధ్యక్షా, మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నివసించేందుకు మహరాజసౌధాలు నిర్మించాలా?

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావుః అధ్యక్షా, సొంతింట్లో వుంటూనే మెయింటెనెన్స్ క్రింద సంవత్సరానికి కోట్లాది రూపాయలు డ్రా చేసుకునే సంస్కృతి మా ముఖ్యమంత్రి గారికి లేదు కాబట్టే ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రులకు పర్మనెంట్‌గా ఒక బంగళాను నిర్మించాలనిఅనుకున్నాము. అదీ సగం పడిపోయినబిల్డింగును కూలగొట్టి అక్కడ కట్టిస్తున్నాము. అధ్యక్షా, ఆ బిల్డింగును పడగొట్టిన మాట వాస్తవం. అది సగం పడిపోయిన బిల్డింగ్ అని వారికీ తెలుసు. అధ్యక్షా వారి ప్రభుత్వ హయాంలో వాళ్లు ఎటువంటి టెండర్స్ పిలిచారు, మేము ఏవిధంగా టెండర్స్ నిర్వహిస్తున్నాము అనే విషయాల గురించిఅవసరమైతే కంపేర్ చేసుకుని వారివద్దకే వెళ్లి చర్చించడానికి నేను సిద్ధంగా వున్నాను. పత్రికలలో రాసిందే పట్టుకుని మాట్లాడితే ఎలా? పత్రికలలోఏవిధంగా రాయించాలో, పత్రికల ద్వారా ఏవిధంగా చెప్పించుకోవచ్చో అవన్నీ మాకు కూడా బాగా తెలుసు

సా.5.50

సార్, ఆయన ముందు( తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు నుద్దేశించి) టేకు కర్ర, రోజ్‌వుడ్ కూడా పని చేయదు, అంత అందంగా నైస్‌గా కనబడుతున్నారు. మీ గొడవ కూడా ఇప్పుడు చెబుతాను . ఇప్పుడు ఓపెన్‌గా చెబుతాను. ఈయన 1995-96లో ఆర్ అండ్ బి మినిష్టర్‌గా చేశారు. కమలాపురం నియోజకవర్గంలో టోల్‌గేట్ ఎలాట్ మెంటు కోసం అక్కడ చేస్తున్న ఎగ్జిస్టింగ్ కాంట్రాక్టర్‌కు రూ. 77 లక్షలకు పది శాతం ఎన్‌హ్యాన్స్ చేసి, ఎటువంటి టెండర్ లేకుండా ఎలాట్‌మెంటు చేస్తే, నెక్స్ట్ టైమ్ పాట పాడితే రూ. 3.90 కోట్లకు వచ్చింది. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఆవిధంగా జరగ లేదు. ఎన్నో టోల్‌గేట్సు నడుస్తున్నాయి. ఎన్‌హ్యాన్స్‌మెంట్ చేసి ఇచ్చే కార్యక్రమాలు ఆయన గారు చేశారు. ఎవ్వరూ ఆవిధంగా చేయలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఆర్ అండ్ బి మినిష్టర్‌గా నాకుంది. కావాలంటే ఆయ నను కూడా చెప్పమనండి అధ్యక్షా, సైన్ బోర్డుల కుంభకోణం గురించి అడిగారు. సైన్ బోర్డుల పేరు చెప్పి ఎటువంటి అధికా రాలు ఇచ్చారంటే, ఒక్కొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రూ. 30 లక్షలు, 40 లక్షలు డ్రా చేసి సావులా సరుకు రూపాయికి కొని దుర్విని యోగం చేశారు. ఎవరి రాజకీయ హస్తం లేకుండా, ఎవరి ప్రమేయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున ఇది జరిగిందా? పెద్దపెద్ద కుంభకోణాలలో వున్న వారికి మంచి మంచి పోస్టింగ్స్ ఇచ్చివ్యవహారాలు నడిపారు.

గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు టోల్‌గేటు కుంభకోణం గురించి, అలాగే గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు తారు కుంభ కోణం గురించి అడిగారు. తారు కుంభకోణంకు సంబంధించి , దగ్గర దగ్గర 20 మంది విజయవాడ నుంచి విశాఖపట్నంకు ట్రాన్స్‌పోర్టు చేసి రూ. 50 లక్షల తారును మాయం చేశారు. వాళ్ల మీద ఇంతవరకు క్రిమినల్ కేసు నమోదు చేయడం గాని, రెవెన్యూ రికవరీ చట్టం క్రింద వారి నుంచి వసూలు చేసే కార్యక్రమాలు గాని ఎవరైనా చేపట్టారా? వెనకాల నాలాంటి వాళ్లో, మీలాంటి వాళ్లో లేకపోతే ఇంత కాలం ఫైలును అలా అటిపెట్టుకుని కూర్చుంటారా? ఏ పత్రికల వాళ్లో దాన్ని పరిశోధన చేసి బయ టకు తీస్తే తప్ప, లేకపోతే విజిలెన్స్ , ఎసిబి వాళ్లు పట్టుకుని బయటకు తీస్తే తప్ప నేరుగా మీ ప్రభుత్వం ఒకరి పైనైనా యాక్షన్ తీసుకుందా? మేమూ ఆనాడు ప్రతిపక్షంలో వుండి గొడవ చేస్తే, లేకపోతే పత్రికలలో కథనాల క్రింద వస్తే అప్పుడు ఒకరిద్దరిని సస్పెండ్ చేసి సరిపెట్టుకునే కార్యక్రమం చేశారు. ఇలా చెప్పుకుంటే పోతే చాలా విషయాలున్నాయి.

రాజీవ్ రహదారి గురించి చెబుతూ, దానికి సంబంధించి చాలా రిపేర్లున్నాయని గౌరవ సభ్యులు చెప్పారు. వాటిని తొంద ర్లోనే రిపేర్ చేసి ఆ రహదారిని బాగు చేస్తాం . టోల్‌గేటు రద్దు గురించి అడిగారు, అది పరిశీలనలో వుంది. పూర్తి స్థాయిలో దాన్ని వర్కవుట్ చేసి ఈ అసెంబ్లీ సమావేశాలు అయ్యేలోగా, లేక ఇంకా ముందే నిర్ణయం తీసుకుంటాం . వీలైనంతవ రకు వాటిని ఎత్తేయడానికి ఆలోచన చేయడం జరుగుతోంది. దాని గురించి ముఖ్యమంత్రిగారి స్థాయిలో నిర్ణయం తీసుకోవాలి. ఫైలు ఆయన దగ్గరికి వెళ్లింది. అలాగే సభ్యులు ఇంద్రకరణ్ రెడ్డిగారు బ్రిడ్జి లైఫ్ గురించి చెప్పారు. వెంటనే దాన్ని చెక్ చేయించి నిజంగా ప్రమాదకరంగా వుంటే కొత్త ప్రపోజల్స్ పెడతాం . గౌరవ సభ్యురాలు రాజేశ్వరి గారు నగరం నియోజకవర్గంలో రోడ్ల గురించి, వైంతేయ బ్రిడ్జి గురించి చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రిగారు అఖిలపక్షంతో ఢిల్లీకి వెళుతున్న సందర్భంగా అక్కడ ఓఎన్‌జిసి వారి నుంచి ఇతరత్రా కొంత నిధులు రాబట్టడానికి, మిగిలింది బిఓటిలో తక్కువ రేట్లతో టెండర్లు పిలవాలనే ఉద్దే శ్యంతో, గెయిల్, ఓఎన్‌జిసి లకు సంబంధించి నోట్స్ తయారుచేసి వారికి వెళ్లేటపుడు ఇవ్వడం జరిగింది. రాజేందర్‌గారు, రత్నాకర్ గారు గెస్ట్ హౌస్‌ల గురించి, రోడ్ల గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రి రోశయ్యగారు ఏమి చెప్పారంటే, కొత్త గెస్ట్ హౌస్‌లాంటివి ఈ సంవత్సరానికి ప్రక్కన పెట్టి చిన్న, చిన్న రిపేర్లుంటే చేసుకోండి, వచ్చే సంవత్సరం అవసరాన్ని బట్టి నిర్మించు కోవచ్చు, మనం హైటెక్‌కు పోవద్దు, చాలా జాగ్రత్తగా వెళ్లి చిన్న చిన్న వాళ్లకు ఉపయోగపడే కార్యక్రమాలు చేద్దామని చెప్పారు. అందుకని గెస్ట్ హౌస్‌ల నిర్మాణం వద్దు . కాని గెస్ట్ హౌస్‌ల నిర్మాణం కోసం చాలా మంది వినతి పత్రాలు ఇచ్చారు. ఇప్పు డున్న వాటికి చిన్నచిన్న రిపేర్లుంటే చేసుకోవడం తప్ప కొత్త గెస్ట్ హౌసుల నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు ఇవ్వొద్దని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. తప్పని పరిస్థితి వుంటే ఆలోచిద్దాం, ప్రభుత్వ పాలసీ చెబుతున్నాను. గౌరవ సభ్యులు భంజ్ దేవ్ గారు సాలూరు బైపాస్ రోడ్డు గురించి చెప్పారు. దాన్ని పరిశీలించి ఏమాత్రం అవకాశం వున్నా చేస్తాం . రంగారెడ్డిగారు మిర్యాలగూడ బ్రిడ్జి నిర్మాణం గురించి, తుంగపాడు బ్రిడ్జి గురించి చెప్పారు. వాటిని స్టడీ చేసి ఎసన్షియల్ అనుకుంటే వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. కట్ మోషన్స్ ఏవైనా వుంటే వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ పద్దులను ఆమోదించ వలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి : అధ్యక్షా, ఆ రెండు బిల్డింగులు ఏవైతే వున్నాయో అవి ఒకటి రూ. 50 లక్షలు, ఇంకొకటి రూ. 50 లక్షల విలువ చేస్తాయి. 20 సంవత్సరాల క్రితం కట్టిన బిల్డింగులు అవి. మొన్నటి వరకు ఒక దాంట్లో మండవ వెంకటేశ్వ

రరావుగారు, ఇంకొక దాంట్లో కోడెల శివప్రసాద రావుగారు వున్నారు. మేము కూడా ఆ బిల్డింగులను చూడడం జరిగింది. అవి పాత భవనాలు, ఒక ప్రక్క కూలిపోయిన భవనాలని మంత్రిగారు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. ఈ సభను తప్పు దోవ పట్టించవద్దు . దాని మీద ఎంక్వైరీ వేయండి, ఈనాడు రూ. 3.12 కోట్లు అంటున్నారు, కాని దాదాపు రూ. 4 కోట్లు ఉంటుంది. ముఖ్యమంత్రిగారికి ఇంద్రభవనాలు కడతామంటే అది వారిష్టం, కట్టుకోమనండి, మేము వద్దనడం లేదు. కాని మేము అడుగుతున్నదేమంటే, రాష్ట్రంలో ఒకవైపు తీవ్ర కరువుంది, ఉన్న బిల్డింగులు కూలగొట్టకుండా వేరే స్థలంలో కట్టవచ్చు కదా . ఎందుకు ప్రభుత్వానికి ఆ ఆలోచన రాలేదు? దీని మీద ఎంక్వైరీ చేయించండి. అవి పాత బిల్డింగులా, కొత్త బిల్డింగులా, ఎన్ని సంవత్సరాల క్రితం కట్టారో చెప్పమనండి.

శ్రీ జక్కంపూండి రామ్మోహన్ రావు : అధ్యక్షా, అది పర్మనెంట్ సి.ఎం . రెసిడెన్స్ . శాశ్వతంగా ఒక్కరే ముఖ్య మంత్రిగా ఉండకూడదు. ఉదాహరణకు వారే. సెక్యూరిటీ యాస్పెక్ట్స్‌లో , ఊరికి చివరన నగర శివారుల్లో ఉండకుండా ముఖ్య మంత్రి అందరికీ అందుబాటులో వుండాలనే ఆవిధంగా చేశాం . సొంత ఇంటి మెయిన్‌టెనెన్స్‌తో ఎక్కువ మొత్తాలు డ్రా చేసు కునే ఉద్దేశ్యం ఉందో లేదో నాకు తెలియదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, this is very objectionable. మొత్తం కుంభకోణం వుంది, మొత్తం అన్యాయం చేస్తున్నారు, ఈవిధంగా మామీద బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు : ఎన్‌టిఆర్ గార్డెన్‌కు రూ. 100 కోట్లు ఖర్చు పెట్టారు, అది పేద ప్రజలకు అవస రమా? చివరికి అతను ఏవిధంగా చచ్చిపోయే పరిస్థితికి తీసుకొచ్చారు? పైకేమో అతని పేరు మీద రూ. 100 కోట్లు ఖర్చు పెట్టా రండి . ఇది అవసరమా?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, ఆర్ అండ్ బి మినిష్టర్‌గార్కి జనార్ధన్‌రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సూటిగా సమా ధానం చెప్పడం చేతకాక దాన్ని వక్రీకరించి ఈ కేసులున్నాయని, అవి వున్నాయని చెబుతున్నారు. నేను ఆర్ అండ్ బి మినిష్టర్‌గా వున్నపుడు ఏవిధంగా వ్యవహరించానో అందరికీ తెలుసు . టోల్‌గేటు విషయం గురించి చెప్పారు. ఇప్పుడు మీరు అధికారంలో వున్నారు కదా, ఫైళ్లను బయటకు తీయించండి, రూల్స్‌కు వ్యతిరేకంగా మేము చేసింటే మాపై మీరు ఏ చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఏదైతే ఇప్పుడు సి.ఎం . గారి కోసం బంగ్లా కడుతున్నారో దాని మీద కూడా ఎంక్వైరీ వేయించండి. ఈరోజు తూర్పు గోదావరి జిల్లాలో ఈ ఆర్ అండ్ బి మినిష్టర్ గారి మెంటాలిటీ ఏమిటో , నడక ఏంటో జనాలకు బాగా తెలుసు . అటువంటి వారు మామీద కామెంట్ చేయడమన్నది దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది. అధి కారం మీచేతుల్లో వుంది, పెద్దలు రోశయ్యగారు కూడా ఇక్కడే వున్నారు. ఫైళ్లు తీయించండి, మేము తప్పు చేసినట్లు రుజువైతే మామీద, అప్పుడున్న అధికారుల మీద చర్యలు తీసుకోండి. మీకు సమాధానం చెప్పడం చేతకాక అందరి మీద బురద జల్లడం పద్ధతి కాదు. కొత్త మంత్రి అని అంటున్నారు, కాని మాకు తెలుసు మీరు చాలా ముదురు. మంత్రిగా కొత్తయినా జిల్లాలో మీరు ముదురు, మాకావిషయం తెలుసు . ఇప్పటికైనా సరే సమాధానం చెప్పడం నేర్చుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా.**6.00**

నేను హైకోర్టులో అడవి దొంగల మీద పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ పిటిషన్ వేశాను. జిల్లా స్థాయి అధికారులు పేపర్లలో పుంఖాను పుంఖాలుగా ఐటెమ్స్ వేస్తూ ఉంటే పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ పిటిషన్ వేశాను. ఇటీజ్ స్టిల్ గోయింగ్ ఆన్. అది ఎవరు మంత్రిగా ఉన్నప్పుడు జరిగిందో త్వరలో తెలుస్తుంది. అది హియరింగ్‌కు వస్తుంది. మన నియోజక వర్గంలో మనం చాలా గొప్ప. బై ఎలక్షన్సుకు వెళ్లాము. పోలీసులతో తరిమి తరిమి కొట్టించాడు ఈయన. పరుగుపెట్టించాడండి. ఇంకా అక్కడక్కడ దెబ్బలు కూడా ఉన్నాయి. అధికారాన్ని ఉపయోగించడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన చుట్టూ ఉండి మెయింటెయిన్ చేసే జనం మామూలుగా ఉండరు. అదంతా చెప్పాలంటే చాలా కథ అవుతుంది. నేను సూటిగా సమాధానం చెప్పలేనన్నాడు ఆయన. ఏ రూల్సు ప్రకారం రు.3కోట్లు టెండర్సు యాక్సెప్ట్ చేశారు? అది టెండర్ కాదు. ఎక్సెస్‌కు ఇచ్చారు. నామినేషన్ మీద పది శాతం ఎన్‌హాన్స్ చేసి ఆర్డర్ ఇచ్చిన విషయం గురించి సూటిగా చెప్పమనండి. నేను 12 గంటల వరకు ఉండైన సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాను. దాని గురించి చెప్పకుండా వాళ్లకు తెలుసు, వీళ్లకు తెలుసు అంటాడేమిటి? ఆయన. ఇంకా ఆయన చెప్పే సీన్ లేదని నాకు అర్థమైపోయింది. కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని బడ్జెట్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN : Now, the question is "

Cut Motions Nos. 236 to 334 are before the House.

(Pause)

The motion was negatived and cut-motions Nos. 236 to 334 were lost.

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XI (11) - రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు**

**( ఆమోదించబడినది)**

MR. SPEAKER : Now, the question is :

" That the Government be granted a sum not exceeding rs.1471,16,85,000/- under Demand No.XI - Roads, Buildings and Ports for the year 2004-2005."

( Pause)

The motion was adopted and the Demand was granted.

## ప్రకటన

## ఒంగోలు కలెక్టరేటులో 19-7-2004న ఆరుగురు దళితుల ఆత్మహత్య ప్రయత్నం మరియు అందులో ఒకరి మృతికి సంబంధించిన సంఘటనపై హోం శాఖామాత్యుల ప్రకటన

19-7-04 మధ్యాహ్నం సుమారు 2-15 గంటలకు ఆరుగురు దళితులు అనగా 1.నత్తల ఆంజనేయులు 22 సం .లు 2. చుండి శాంసన్ 22 సం .లు 3. నత్తల అనిల్ 20 సం .లు 4. నత్తల హన్మంతరావు 28 సం .లు అందరూ వెంగముక్కపాలెం నివాసులు, 5 .కసుకుర్తి రజనీకాంత్ 24 సం .లు 6. చుండి బాబురావు, మామిడిపాలెం నివాసులు తమతో తెచ్చుకున్న పురుగుమందును జిల్లా కలెక్టరు కార్యాలయంలోని మొదటి అంతస్తు వరండాలో త్రాగి ఆత్మహత్యకు ప్రయత్నించినారు.

ఫిర్యాదుల దినం సందర్భంగా బందోబస్తులో వున్న 2 వటౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఇది గమనించి వెంటనే పై ఆరుగురు వ్యక్తులను ప్రభుత్వ హెడ్ క్వార్టర్ ఆసుపత్రి, ఒంగోలు నందు చికిత్సకై చేర్పించినారు. ఈ ఆత్మహత్య ప్రయత్నానికి కారణం ఏమనగా గతంలో వెంగముక్కల పాలెం మరియు మామిడి పాలెం ఒంగోలు మండల గ్రామముల నివాసులైన 21 మంది దళితులకు 31 ఎకరాలు 1970వ సంవత్సరంలో 122/10, 122/12 సర్వే నెంబర్లలో వ్యవసాయం నిమిత్తం అప్పగించిన భూమిని తదుపరి రెవిన్యూ అధికారులు వేరే వ్యక్తులకు ఇళ్ల పట్టాల కొరకు మరియు ఇతర పనులకు ఇచ్చినందున అదే భూమిని తిరిగి దళితులకు అప్పగించవలెనని ఆందోళనలో భాగంగా తమ కోర్కెల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఆత్మహత్య ప్రయత్నం చేశారు.

ఈ సందర్భంగా ఒంగోలు రెండవ టౌన్ పోలీసులు క్రైం నంబరు 112/2004, 309 మరియు 109 ఐపిసి సెక్షన్ల క్రింద మధ్యాహ్నం 3.30 గంటలకు 19.7.2004న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇందులో ఐదు మందిని అనగా నత్తల ఆంజనేయులు, చుండి శాంసన్, నత్తల అనిల్, కసుకుర్తి రజనీకాంత్, చుండి బాబురావులను అదే రోజు రాత్రి మెరుగైన వైద్య సదుపాయం కొరకు గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించడమైనది. నత్తల హనుమంతరావు ఆరోగ్య పరిస్థితి బాగులేనందున వారిని గుంటూరుకు పంపడం వీలు కాలేదు. వారికి ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం జరిపించినారు. చికిత్స జరుగుతుండగానే 19-7-04న రాత్రి 10 గంటల 55 ని.లకు ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినారు.

/తెలుగు దేశం సభ్యుల నుండి తీవ్ర అంతరాయం/

4-604 నుండి దళిత రైతు భూపోరాట సమితి సుదర్శన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట సదరు భూమిని తిరిగి తమకు ఇప్పించవలెనని జిల్లా కలెక్టరును కోరుతూ రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా 21-6-04 తేదిన కలెక్టరు కార్యాలయం ఎదుట 200 మంది దళితులు ధర్నా కార్యక్రమం నిర్వహించి తమకు

గతంలో కేటాయించిన భూమిని ఇప్పించవలసిందిగా కోరుతూ ఒంగోలు జిల్లా కలెక్టరుగారికి వినతి పత్రం అందచేశారు. జిల్లా కలెక్టరుగారు తగు విధంగా విచారణ చేసి వారి కేసును పరిష్కరిస్తామని చెప్పినారు. కాని అదే రోజు మధ్యాహ్నం 3.30 గం .లకు కలెక్టరు కార్యాలయం ఎదుట చుండి శాంసన్ మరియు 8 మంది దళితులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశారు. కాని పోలీసులు ఆ ప్రయత్నాన్ని ఆపారు. ఈ సందర్భంగా పోలీసులు వారిపై క్రైమ్ నెం .119/2004, 309 ఐపిసి సెక్షన్ల క్రింద ఒంగోలు ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడమైనది.

మరియు 19-7-04న మధ్యాహ్నం 1.45 గంటలకు దళిత భూ పోరాట సమితి నాయకులు జిల్లా కలెక్టరును కలిసి తమ భూ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరినారు. జిల్లా కలెక్టరుగారు దాని విషయమై సంబధిత అధికారులతో దర్యాప్తు చేసినందున దళిత రైతుల భూపోరాట సమితి నాయకులకు ఈ క్రింది పరిష్కారములు సూచించారు.

సర్వే నెం .122/10, 122/12లో ఇళ్ల పట్టాల నిమిత్తం ఇతరులకు కేటాయించినప్పటికి స్వాధీనం చేసుకొనని, వారి హక్కు భుక్తములో లేని పది ఎకరాల భూమిని వారికి అప్పగించడానికి, మరియు ఏ.ఆర్.పోలీసు గృహ నిర్మాణ సొసైటీకి జి.వో.ఎమ్.ఎస్ నెం .541 రెవిన్యూ /అసోసియేషన్-2/ డిపార్టుమెంట్, తేది. 25.4.03లో ఇచ్చిన భూమి తిరిగి తీసుకొని వారికి ఇచ్చుటకు సూచించినారు. లేనిచో ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా వారికి కావలసిన భూమి కొనుగోలు చేసి ఇస్తామని కలెక్టరుగారు సూచించగా దళిత భూ పోరాట సమితి నాయకులు కలెక్టరుగారి ప్రతిపాదనలకు ఒప్పుకొనక తమకు మొదట కేటాయించిన 31 ఎకరాల భూమిని వెంటనే అప్పగించవలెనని డిమాండు చేస్తూ కలెక్టరుగారి గది నుండి నిష్క్రమించారు. బయటకు వెళ్లిన వెంటనే పురుగుమందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు.

/తెలుగుదేశం సభ్యులు పోడియం దగ్గరకు వెళ్లి అభ్యంతరం వ్యక్తం చేశారు./

తేది 20.7.2004న చనిపోయిన నత్తల హనుమంతరావు కేసు విషయంలో పోలీసు అధికారులు శవ పంచాయితీ మరియు పోస్టుమార్టం చేసి పరిశోధన ముగించుటకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా మృతిని రక్త సంబంధీకులు భార్య, తల్లి మరియు దళిత భూ పోరాట సమితి నాయకులు ఎవరూ కూడ పోలీసులతో సహకరించలేదు. తర్వాత దళిత రైతు భూ పోరాట సమితి, మరియు అనేక ప్రజా సంఘాల నాయకులు ఈ విషయంలో కలుగ జేసుకుని ప్రభుత్వం ఈ క్రింది డిమాండ్లు అంగీకరిస్తేనే గాని శవ పంచనామాకు అనుమంచితమని చెప్పారు.

1. చనిపోయిన హనుమంతరావు కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు.
2. మృతుని భార్య శ్రీలతకు ప్రభుత్వ ఉద్యోగం.
3. మృతుని కుటుంబానికి పక్కా గృహం
4. మృతుని కుటుంబానికి 2.5 ఎకరాల వ్యవసాయ భూమి
5. విషం త్రాగి ఆత్మహత్యకు పాల్పడి గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 5 మంది దళితులకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు.
6. ఈ విషయల్లో కేసును పరిష్కరించనందుకు జిల్లా కలెక్టరు మరియు ఎమ్.ఆర్.ఒలను సస్పెండు చేయుట.
7. ఈ విషయంలో వేరే వ్యక్తులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చుటలో ఎమ్.ఆర్.ఒ, ఒంగోలుకు సహకరించిన వెంగముక్కల గ్రామ సర్పంచు, రంగారెడ్డి పై ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీస్ యాక్టు కింద కేసు నమోదు చేయుట.

ఈ విషయంలో జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్.పి, జాయింట్ కలెక్టరు, ఆర్.డి.ఒ మరియు ఇతర సంబంధిత అధికారులు ఆందోళన జరుపుతున్న నాయకులతో చర్చించగా కొన్ని డిమాండ్లపై అంగీకారం కుదిరినప్పటికీ, కొన్నిటి విషయంలో అంగీకారం కుదరనందున ఈ కేసులో ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉన్నది. పోలీసు దర్యాప్తు ముందుకు కొనసాగలేదు.

తేది 20.7.2004న వివిధ సంఘాల పై డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ ఒంగోలు పట్టణంలో రాస్తారోకోలు మరియు ప్రదర్శనలు జరిపినారు. ఈరోజు అనగా 21.7.2004న ఒంగోలు పట్టణములో బంద్ జరుపుటకు పిలుపి ఇచ్చారు.

/తెలుగుదేశం సభ్యులు పోడియం దగ్గర నుండి వారి సీట్లకు వెళ్లి సీట్లలో నిలబడి అభ్యంతరం తెలిపారు./

శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

పై సమస్యను సమగ్రంగా విచారించి ప్రశ్నించాకే విచారణ కమిషన్ తీసుకోవడానికి నిర్ణయం జరిగింది.

/తెలుగు దేశం సభ్యులు మరలపోడియం దగ్గరకు వెళ్లి తీవ్ర అంతరాయం కలిగించారు./

సా.6.10

( తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి హోం మినిష్టరు గారు ఇచ్చిన స్టేట్మెంట్పై చర్చకు అనుమతించాలని కోరసాగారు )

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, హోం మినిష్టరు గారు స్టేట్మెంట్ చదివే సమయంలో హౌస్ ఆర్డర్లో వుందా? లేదు కాబట్టి స్టేట్మెంట్ ఎలా చదువుతారు.

ఛైర్మన్ : దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, రేపు ఉదయం చర్చకు అనుమతిస్తామని మీరు రూలింగ్ ఇవ్వండి.

ఛైర్మన్ : స్టేట్మెంట్ పైన డిస్కషన్ ఏమీ వుండదు, దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఈ స్టేట్మెంట్ చాలా అసంబద్ధముగా వుంది. దీనిలో చాలా అవాస్తవాలు వున్నాయి కాబట్టి దీని మీద చర్చ జరగాలి. దయచేసి రేపు ఉదయం పెట్టమని అడుగుతున్నాము. లెజిస్లేటివ్ మినిష్టరు గారిని, మిమ్ములను అడుగుతున్నాము. సభా సాంప్రదాయాల ప్రకారం హౌస్ ఆర్డర్లో వున్నప్పుడు మాత్రమే స్టేట్మెంట్ చదవాలి. వారు స్టేట్మెంట్ ఇచ్చినప్పుడు హౌస్ ఆర్డర్లో వుందా? అని అడుగుతున్నాము.

ఛైర్మన్ : ప్రతి రోజూ హౌస్‌ను మీరు డిసార్డర్‌లో పెట్టి ఆర్డర్‌లో వున్నప్పుడు జవాబు ఇవ్వాలంటే ఎలాగండీ? What is this? ఇప్పుడు మినిష్టరు గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. యాక్చువల్‌గా స్టేట్‌మెంట్ పైన క్లారిఫికేషన్స్ వుండవు. రూల్స్ గురించి మీకు నేను చెప్పనక్కరలేదు. మీరు ఇంపార్టెంట్ అంటున్నారు కాబట్టి రేపు క్వొశ్చన్ అవర్ తరువాత....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మినిష్టరు గారు చెప్పారు కాబట్టి రేపు డిమాండ్స్ తరువాత క్లారిఫికేషన్స్‌కి మాత్రమే అనుమతిస్తాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇప్పుడు మిత్రులు జనార్ధన రెడ్డి గారు, దయాకర్‌రావు గారు, కేశవ్ గారు మాట్లాడారు. ఇది ఒక సెన్సిటివ్ విషయం కాబట్టి ఆందోళనగా వుంది. కొన్ని క్లారిఫికేషన్స్ అడగాలని వారు చెప్పారు. సాధారాణంగా స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చర్చ వుండదు. అప్పుడప్పుడు క్లారిఫికేషన్స్‌కు మాత్రం అనుమతిస్తారు. అలాగే రేపు డిమాండ్స్ అయిన తరువాత ...

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

దయాకర్‌రావు గారు వచ్చి నాతో ఏమి చెప్పారో అడగండి. నాతో ఏమి మాట్లాడారో అడగండి. అధ్యక్షా, దయాకర్‌రావు గారు నాతో మాట్లాడిన దానికి నేను అంగీకరించాను. రేపు డిమాండ్స్ అయిన తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి, హోం మినిష్టరు గారు జవాబు చెబుతారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

డా.యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రేపు క్వొశ్చన్ అవర్ తరువాతని ఒకసారి మీరు రూలింగ్ ఇచ్చారు. ఇక్కడ వున్న ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు, బహుజన సమాజ్‌వాది పార్టీ కూడా క్వొశ్చన్ అవర్ తరువాత అని చెప్పారు. క్వొశ్చన్ అవర్ తరువాత క్లారిఫికేషన్స్ అడగడానికి మీరు అనుమతిస్తే మాకు ఏమీ అభ్యంతరం వుండదు. స్పీకర్ గారు అనౌన్స్ చేసిన తరువాత మరలా ఈ విధంగా అనడం భావ్యం కాదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను అయితే వినలేదు కాని జనార్ధన రెడ్డి గారు మీరు అనౌన్స్ చేశారని చెబుతున్నారు. మీరు అనౌన్స్ చేస్తే నేను మీ ఆదేశాన్ని శిరసావహిస్తాను. ఒకవేళ మీరు ఆలోచన చేసేది వుంటే దయాకర్‌రావు గారు అంగీకరించినట్లుగా రేపు సాయంత్రం డిమాండ్స్ అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.

CHAIRMAN : After consulting the Legislative Affairs Minister..... రేపు డిమాండ్స్ అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. దాని మీద చర్చ జరుగుతుంది. Now, the House is adjourned to meet again 8.30 A.M. tomorrow.

**(Then the House adjourned at 6-16 PM, to meet again at 8-30 AM on Thursday, the 22nd of July, 2004)**